# సూక్ష్మీకరణ సాధన

యుగద్రష్ట, తపోనిష్ఠ, వేదమూర్తి
పండిత శ్రీరామశర్మ ఆచార్య

# సూక్ష్మీకరణ సాధన

సావిత్రి సాధన, పంచకోశ సాధన అదే కుండలినీ జాగరణ సాధన.
దీనినే వేదాంతభాషలో సూక్ష్మీకరణ సాధన, పంచీకరణ సాధన అంటారు.
గాయత్రి సాధనను నాకు నిర్దేశించిన గురుదేవులే సావిత్రి సాధనకూడ చేయించారు.
నాతోపాటు, ఇతర ప్రసుప్త దేవమానవులలో కూడ శక్తిని జాగృతం చేయటం జరిగి అందువల్ల వాస్తవరూపాన్ని గ్రహించి, ఆత్మికప్రగతితో సమిష్టిగత హితసాధన చేయవలసివచ్చింది.

(పుట -3, కుండలినీ మహావిజ్ఞానము)

పండిత శ్రీరామశర్మఆచార్య

**శాంతికుంజ్, హరిద్వార్**

# సూక్ష్మీకరణ సాధన

హిందీ మూలము : పండిత శ్రీరామశర్మఆచార్య
అనువాదము : డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణ

వెల : 00000000000

అక్షరకూర్పు : శ్రీమతి లక్కరాజు లక్ష్మీగోపాల్
శ్రీమతి బిట్రగుంట రాజ్యలక్ష్మి
శ్రీమతి టంగుటూరి వల్లీప్రసాద్

ప్రతులకు : 000000000000000000

ముద్రణ : 0000000000000000

‘ నాయొక్క వ్యక్తిగత సంబంధము అదృశ్యజగత్తులో వున్న ఒక విశాల సంస్థతో వున్నది. ఇది ఏవిధంగా, ఎప్పుడు, ఎలా, ఏది చేస్తుందో అందరికీ తెలియజేయడం వలన రానున్న అతి గొప్ప మార్పులతో వారు ఏవిధమైనటువంటి కార్యక్రమములు చేపట్టవలసి వున్నదో తెలుసుకోగలుగుతారు’.

‘నిజమైన ఆధ్యాత్మికతలో పెట్టుబడి నష్టపోవుట అనేది జరుగదు. పెట్టింది, వేయిరెట్లు అయ్యి తిరిగి లభిస్తుంది. ఆత్మవైభవ సంపాదనయే జీవితసార్థకత. నేను నా ప్రియజను లందరికి ఈ సలహా నిచ్చి ప్రోత్సహిస్తాను. ఇపుడు కూడా నా అనుభవాల నుదాహరణగా ఇచ్చి, నాతో తిన్నగా సంపర్కము లేకపోయినా వారు నాకుగాని, నా సలహాకుగాని, ఏవిధమైన ప్రాముఖ్యత నివ్వదలచినా, తమ జీవనవిధానానికి ఆత్మికప్రగతి సాధనకూడ తప్పనిసరిగా కలుపుకొనండి. దీనివల్ల వారు ఏమీ నష్టపోరు. ఇంకా చాలా లాభంలో వుంటారు’.

‘..కానీ సూక్ష్మశరీరము మూడువేలనూట ఇరువదియైదు రెట్లు పెరిగి, సామర్థ్యము పెంచుకొని అత్యద్భుతంగా మారుతుంది’.

‘ఇకముందు దేశ, జాతి, లింగ, ధర్మ, భాషా బంధములు లేకుండ ఎక్కడ, ఎప్పుడు, ఎటువంటి అవసర మేర్పడుతుందో అక్కడ నా సామర్థ్యమును సమయానుకూలముగా ఉపయోగిస్తాను’.

‘2000 AD వరకు అమాయకులుమాత్రమే నేను చనిపోయాననుకుంటారు. నాయొక్క ఈ దృశ్యమాన స్థూలశరీరముతో దర్శన-పరామర్శ కార్యక్రమాలు జరుగకపోయినా, నేను నా నిర్ధారిత కార్యక్రమములోని బాధ్యతలను పూర్తిచేయటానికి ఇంకా అనేకరెట్లు తత్పరతతో పని చేస్తాను అని విజ్ఞులు గుర్తుంచుకొండి’.

'భగవంతుడు అనేక దైవీఘటకముల సముచ్ఛయము. అనేక కెరటాలు కలసి సముద్రమౌతుంది. అనాచారము ప్రబలియున్న ఈ కాలములో దైవీశక్తుల ఒక పెద్ద సమూహము కార్యరంగంలోనికి దిగింది. ఆ సముదాయంలోని ఒక భాగమే నేను'.

'అణుయుద్ధము ఆగిపోవటమేగాక వర్గాలు, రాజనీతిజ్ఞులు, తమతమ సామర్థ్యానుసారము ఆక్రమించుకొన్న దేశవిభజన రేఖలన్నీ చెదిరిపోతాయి. ఈనాడు ప్రపంచపటములో ఏ దేశం ఎక్కడ కనిపిస్తున్నదో అవేమీ అచ్చట కనపడవు. ఒక 'విశ్వరాష్ట్రము' నిర్ధారించబడి దానికి కావలసిన శాసన, పారిశ్రామిక, రవాణాసౌకర్యాలకు అవసరమయ్యే విభజన జరుగుతుంది.'

'సమాజములో ఈనాడున్న అనేక దుష్ప్రవృత్తులకు కారణము స్వతంత్ర ధన ఉపార్జన. దానిని ఇష్టమొచ్చినట్లు ఖర్చుపెట్టగలిగే వీలు. దుష్ప్రవృత్తులను తగ్గించటానికి రక్షకభటులు, సేన, న్యాయస్థానాలు సరిపోవు. ఈనాడున్న ధనసంబంధమైన స్వేచ్ఛ మీద అంకుశము ఏర్పడాలి. రాబోయే అర్థతంత్ర స్వరూపము ఇలాగే వుంటుంది'.

## భూమిక

ఈ కాలంలో దేవతలుకూడా ప్రపంచ చరిత్రలో ఇదివరకు ఎన్నడూ జరగని గొప్ప మహత్తరమైన మార్పులకొరకు ఎదురుచూస్తున్నారు. మరి మనిషి. అతను దేనికొరకు ఎదురుచూడాలి? అతను దానికొరకు ఏమి చేయాలి? అన్నదే ఈ పుస్తకం యొక్క ముఖ్య ఉద్దేశ్యము.

దీనికి మొదట వ్యక్తి తన దృష్టిని అంతర్ముఖం చేసుకోవాలి. ఇప్పటి వ్యక్తికి తనగురించి 1/10 వంతు కూడా తెలియదు. తన వ్యక్తిత్వపులోతులను తరచి, తరచి తనలోని ఒక దివ్యమైన శక్తి కేంద్రాన్ని గుర్తించాలి. అది ఈ అనంత అవిరామ క్రియాకలాపాలకు సాక్షిగా వుంటుంది, మార్గదర్శనము చేస్తూ వుంటుంది(కూటస్థ చైతన్యం). ఇక్కడ నుండి ఆ వెలుగులో తన సంపూర్ణ, సమగ్ర వ్యక్తిత్వాన్ని 'దాని' నిర్దేశాలకు మాత్రమే స్పందించేటట్లు మలచుకోవాలి. ఆ తర్వాత ఆ కేంద్రంలో వుంటూ ప్రతిప్రాణిలో, అణువులో ఉన్న ఆ కేంద్రమును స్పర్శిస్తూ, ఆ సార్వత్రిక శక్తిధారకు అనురూపంగా పయనిస్తూ వారిలో కూడా ఈ మార్పు తేవడానికి 'సూక్ష్మ' ఒత్తిడిని తేవాలి.

చాలారోజుల క్రిందట శ్రీఅరవిందో ఇలా వ్రాశారు. హిమాలయాలలో ఒక యోగి ఒక కల కన్నాడు. ఆధ్యాత్మిక కల కన్నాడు. తన సమాధిస్థితిలో Liberty (స్వేచ్ఛ), Equality (సమానత్వము), Fraternity (సౌభ్రాతృత్వము) యొక్క స్వప్నం చూశాడు. అది ఐరోపాలో ఫ్రెంచి విప్లవంగా కొన్నిరోజుల తర్వాత రూపుదాల్చింది. ఆలోచనాతరంగాలు, ఆలోచన శక్తి, ఆత్మిక చేతనత్వము మిధ్యకాదు. Ideals (ఆలోచనలు) శక్తివంతమైనవి. ఆధ్యాత్మిక సత్యాలకు రూపమైన, ఆలోచనలు ఇంకా శక్తివంతమైనవి. ప్రపంచములోని కొన్ని కేంద్రాలలో ఈ సూక్ష్మీకరణ సాధన వేరువేరు స్థాయిలలో అభ్యసించబడితే నరపశువు(Animal man), దేవమానవుడి(Divine man)గా మారే ప్రక్రియ చాలా తొందరగా జరిపించవచ్చు.

అనేకమంది మేధావులు, మహనీయులు భారతదేశం యొక్క భవిష్యభూమికను అద్భుతంగా ఊహిస్తున్నారు. దీనికొరకు మొదట వారందరి లక్ష్యం 1857 నుండి ఈ

పుణ్యభూమి యొక్క రాజనీతిక స్వాతంత్ర్యము. భారతదేశము రాజకీయంగా స్వాతంత్ర్యము అగుటకు 1857 లో రొట్టె-కమలము గుర్తుగా ఏర్పడిన స్వాతంత్ర్య సమరబీజాలు, 1905 లో శ్రీరామకృష్ణపరమహంస, వివేకానంద, యోగి అరవిందుల తపశ్శక్తితో, దీనికి స్పందించగలిగిన వ్యక్తుల బృహత్తర క్రియాకలాపాల ద్వారా ప్రోదిచెంది, చివరకు 1947 ఆగష్టు 15 నాటికి స్వాతంత్ర్యము సిద్ధించినది. కానీ ఇదికూడ సాక్షికమే. ఆగష్టు 15 యోగి అరవిందుల జన్మదినం కాకతాళీయం కాదేమో!) సమగ్రమైన అఖండ భారతం ఏర్పాటు, తద్వారా దేవసంస్కృతి దిగ్విజయము, భారతదేశము తిరిగి జగద్గురుపీఠాన్ని అధిరోహించడము అనే ఋషుల దర్శనమును ప్రచండ సాధనా పురుషార్థము చేయగల వ్యక్తులకు, సమూహాలకు అందజేయటమే 1984 నుండి జరుగుతున్న పూజ్యగురుదేవుల సూక్ష్మీకరణ ప్రక్రియ. దీనినే 'పంచవీరభద్ర సాధన' అంటారు. మనకు తెలిసినంతవరకు ఈ సాధన ఒకప్పుడు కుంతీదేవి మహాభారత సమరసాధనములను తయారుచేయుటకు చేసినది. తిరిగి మహాభారత నిర్మాణముకొరకే, ఈవిశిష్ట సూక్ష్మీకరణ సాధన చేయబడుతున్నది. ఆధ్యాత్మికతయొక్క వైజ్ఞానికతను అర్థము చేసికొని ఎలా వుపయోగించుకోవాలో తెలుసుకొనదలచినవారికి ఈ పుస్తకము ఒక కరదీపికయై, కనువిప్పు కాగలదు.

# సందేశము

పరమపూజ్యగురుదేవుల ఆధ్యాత్మిక జన్మదినమైన వసంతపంచమినాటికి 13 అశ్వమేధ యజ్ఞములు పూర్తైనాయి. మొదట ప్రారంభించిన 10 అశ్వమేధముల శృంఖల ముందుకుసాగి, అర్ధపూర్ణాహుతినాటికి భారతదేశములో ప్రపంచమంతట జరుగబోయే 24 అశ్వమేధయజ్ఞములు, 21 వ శతాబ్దపు బ్రహ్మముహూర్తము లోపల 108 అశ్వమేధ యజ్ఞములు, సంస్కార మహోత్సవములు సంపన్నమైనపుడు, విధ్వంసకారి ఆసురీశక్తులను నాశనము చేయటానికి జరుగుతున్న విశ్వవ్యాప్తమైన ఈ సాధనాపరాక్రమము ఎంత అనివార్యమో అర్థమౌతుంది. సంపాదకీయంలో 'కుండలినీకేంద్రము యొక్క పరస్పర సహకారి' ప్రకరణములో ఈ విశిష్ట యుగసంధియొక్క ఐతిహాసిక సమయమునందు సాధన ప్రక్రియ ఇంకను తీవ్రతరము చేయబడినదని పేర్కొన్నారు. రాష్ట్ర దేవాత్మశక్తి యొక్క మహాకుండలిని జాగరణ దీనియొక్క ఒక స్వరూపమే. దీనిలో కర్తయొక్క మనోరథము ఏమీ లేదు. ఇది స్పష్టంగా యుగపరివర్తన కొరకే. ఈ అదృశ్య కార్యములు దృశ్యరూపములో ప్రతిభలను మేలుకొలిపేటందుకు, అధిక ప్రఖల ఆత్మబల సంపన్నులుగా తీర్చిదిద్దేందుకు, సాధారణ స్థాయినుండి అసాధారణ స్థాయికి తీసికొని వెళ్ళుట చూడవచ్చు.

విశ్వవ్యాప్తముగా జరుగుతున్న అశ్వమేధయజ్ఞములు 'మేధా'(ఇన్ట్యూషన్) విజ్ఞానమయకోశ జాగరణకొరకు జరుగుతున్న విలక్షణమైన ప్రయోగములు. 21 వ శతాబ్దిలో భారతదేశము అతి ఉచ్చస్థాయికి చేరుకొనుటకు భారతీయసంస్కృతి-దేవసంస్కృతి - విశ్వసంస్కృతిగా రూపొందటానికి ఏ ప్రతిభలు అవసరమౌతాయో వారు ప్రజ్ఞాపరివారంలో వున్నారు. ప్రజ్ఞాపరివారము ఒక బహుమూల్యమైన మణిహారము. ఈ మణిహారంలోని మణులకొరకు చాలా లోతుగా వెదకి వెదకి ఏకత్రితము చేసి సుదృఢ రత్నమణిసూత్రంగా రూపొందించబడినది. పరమపూజ్య గురుదేవుల శరీర తపస్సు వారిని వెదికేందుకు సవ్యమైన దిశలో వినియోగించేందుకు వుపయోగించబడినది. పూర్వము త్రేతాయుగంలో విశ్వామిత్ర ఋషి అసురత్వ నాశనము కొరకు, సత్యయుగస్థాపన ఉపక్రమించినవిధంగానే; ఇప్పుడు 'సూక్ష్మశరీరధారి గురుసత్తా' 1984 వ సంవత్సరంలో పూజ్యగురుదేవుల ద్వారా

ప్రారంభించబడిన సూక్ష్మీకరణ సాధన 1990 గాయత్రీ జయంతినాటికి సుసంపన్నమై, పరమపూజ్య గురుదేవుల స్థూలశరీరము, సూక్ష్మజగత్తులో సంవ్యాప్తమైనది. గత 3 సంవత్సరాలుగా పరిజనులు దీని ప్రభావమును చూస్తున్నారు. వీరి సూక్ష్మశరీరసత్తాయే విశ్వంలో మారుమూలలకు కూడ దేవసంస్కృతియొక్క నిర్ధారణను పంపేందుకు, జనుల మనస్సులలో సత్ప్రవృత్తులపై అనురాగము పెంచేటందుకు జరుగుతున్న ప్రయత్నములుగా క్రియాశీలమగుట కానవచ్చును. పూజ్యగురుదేవులు స్వయంగా ఇలా వ్రాశారు. 'నేను 1985 నుండి 90 వరకు చేసిన 5 సంవత్సరముల సాధనలోని ఒక అంశమును సంపన్నము చేయటానికి సామాన్య సాధకులకు కనీసము 50 సంవత్సరాలు పడుతుంది. ఇంత సమయము, ధైర్యము ఎవరి దగ్గరా లేవు. సమయము కూడా ఆపత్తికాలీనమైనది (emergency).

విశ్వస్థాయిలో జరిగిన కుండలినీ జాగరణయొక్క తీవ్రపురుషార్థము ముందుముందు అతి వ్యాపకమై, అనేకానేకమంది వ్యక్తులు నేను వితరణ చేస్తున్న అనుదానము(Blessings) లను గ్రహించి లాభాన్వితులౌతారు. ఈ ఉచ్చస్తరీయ తపశ్శక్తి వితరణనను గ్రహించేందుకు వసంతపర్వమునుండి సూర్యోదయానికి ఒక గంట ముందునుండి సూర్యోదయానికి ఒక గంట కాలం తర్వాత కనీసము కనీసము 15 నిమిషముల సాధన వీలైనప్పుడు చేయవలసివుంటుంది. సవిత యొక్క ప్రఖర తేజమును ధ్యానిస్తూ, ప్రాణాయామము ద్వారా ప్రాణ ఊర్జాను రోమరోమమునందు గ్రహిస్తున్నట్లు భావనతో గాయత్రీ మంత్రమును మనస్సులో జపించాలి. ఆత్మబల జాగరణకొరకు పరిజనులకు ఈ సాధన అనివార్యము. అనేక స్థానములలో జరుగుతున్న శక్తిసాధనలు, భూమిపూజలు, సంస్కారమహోత్సవములు, అశ్వమేధ మహాయజ్ఞములలో ఉత్పన్నమౌతున్న తపశ్శక్తికి మూలము గురుసత్తాయొక్క సూక్ష్మశరీర తపస్సాధన మాత్రమే. ఇది ఆధ్యాత్మిక ధృవకేంద్రమైన హిమాలయాలలో నిరంతరము జరుగుతున్నది. రాబోయేరోజులలో దేవసంస్కృతి దిగ్విజయము అంచలంచలుగా ముందుకు సాగుతూవుంటే సమర్పిత ప్రజ్ఞావంతులు కార్యక్షేత్రంలోకి దిగుతారు. వీరి జాగృతమైన బ్రహ్మవర్చస్సు వల్ల యుగపరివర్తన యొక్క రెండువిధములైన ప్రయోజనములు పూర్తవుతాయి. 1. సత్ప్రవృత్తి సంవర్ధన, 2. దుష్ప్రవృత్తి నిర్మూలన. బాధలు పెడుతున్నవారి దమనము, బాధపడేవారికి సంరక్షణము ఈ రెండు పనులు అనివార్యమే.

అశ్వమేధ యజ్ఞములద్వారా ఆవిర్భవిస్తున్న చక్రవాతములు(Tornados) వాతావరణ

పరిశోధన చేసి సూక్ష్మ ప్రకృతి ప్రవాహములు ప్రకృతిలో తెస్తున్న సక్రియ(Dynamic) మార్పుల్ని మెల్లమెల్లగా సంపూర్ణ విశ్వములో మారుతున్న విలువల ఆలోచనల రూపంలో గమనించవచ్చు. అర్ధపూర్ణాహుతి 1995 నవంబరులో జరుగుతుంది. అప్పటికి ప్రపంచములో వచ్చిన మార్పులు అశ్వమేధ పరాక్రమ పురుషార్థముగా స్పష్టముగా గుర్తించగలుగుతారు. ఈనాడు సర్వమును తన ప్రవాహ వేగముతో త్రోసివేస్తున్న అనీతి శక్తిధారలు సమసిపోయి, నీతిని, సత్ప్రవృత్తులను పాటించేవారిమీద లోకులకు నమ్మకము పెరుగుతుంది. ధర్మం యొక్క విజ్ఞానసమ్మత స్వరూపమును తెలుసుకొని ప్రచ్ఛన్ననాస్తికులు(ఈనాడు భక్తి ముసుగులో వున్నవారు) ఆస్తికులుగా మారటం చూస్తాము. మనలోనుంచే ప్రఖర మేధాసంపన్నులు లోకనేతృత్వమును చేపట్టుతారు. రాబోయే 8 సంవత్సరములలో భారతదేశ సంస్కృతి సంపూర్ణ విశ్వంమీద తన ఆధిపత్యాన్ని స్థాపిస్తుంది. సకాలములో ఈ విషయమును గుర్తించనివారు పశ్చాత్తాపపడతారు. ఎవరు శాస్త్రోక్తమైన, విజ్ఞానసమ్మతమైన అశ్వమేధ పరాక్రమము గురించి టీకా తాత్పర్యములు, వాదోపవాదములు చేస్తూ కూర్చుని వుంటారో, వారు తరువాత పశ్చాత్తాపపడతారు. సమయం వుండగానే మేలుకొన్న ప్రజ్ఞావంతులు, దూరదర్శులు జాగృతమైన మేధ కలవారుగా శ్రేయస్సు నార్జించుకుంటారు.

ప్రతి సంవత్సరము వసంతపర్వము, నూతన సందేశము అందజేస్తుంది. అది గురుసత్తా నిర్ధారణల ప్రకారము నడుచుకొనుటకు, అందివ్వబడిన ఆదర్శాలను పాటించుటలో ఎవరు ఎంత ఉత్సాహముతో పోటీపడ్డారో ముఖ్యపాత్ర వహిస్తుంది. తమ ప్రతిభ, కాలము, రాష్ట్రం యొక్క నవనిర్మాణము కొరకు ఇచ్చిన వ్యక్తే వరిష్ఠుడు అనిపించుకుంటాడు. 2001 AD నుండి 2005 AD వరకు పూజ్యగురుదేవుల సూక్ష్మసత్తా మన మధ్య సక్రియముగా వుంటుంది. ఆ తరువాత ఆయన కారణసత్తా సక్రియమౌతుంది. దానికి తగిన సాధనాలను, ప్రతిభలను ఉత్పాదన చేయుటయే ఈరోజులలో మన కర్తవ్యము. బద్ధకము దరిరానీయకుండా ఈ వసంతపర్వమునాడు ఈ లక్ష్యసాధనకు ఉల్లాసముగా పనిచేస్తాము అని ప్రతిజ్ఞ తీసుకోండి.

ప్రజ్ఞా అభియాన్ 18 ఫిబ్రవరి 1994

# విషయసూచిక

పుటసంఖ్య

1. సూక్ష్మముయొక్క గొప్ప సామర్థ్యము
2. తృతీయ విశ్వయుద్ధము - దానిని ఆపే ప్రయత్నము
3. మనీషీ-ఋషిరూపంలో నా పరోక్షభూమిక
4. బాగుచేయుటయే కాదు - నిర్మాణము కూడ అవసరమే
5. సమర్థ అగ్రదూతలకు నాయొక్క వర్చస్సు, బలము లభిస్తుంది.
6. ఆత్మసత్తలో నిహితమైన విభూతుల రహస్యోద్ఘాటన
7. పురుషార్థము-విరాట్‌తో సంబంధము పెట్టుకునే ప్రయత్నము
8. భూతములు - ఒక భ్రమ, ఒక వాస్తవికత కూడ
9. పరోక్షజగత్తు యొక్క విధివ్యవస్థ - తథ్యంతోకూడిన ఆధారాలు
10. సాధన-యజ్ఞముల సూక్ష్మీకరణ
11. ఆత్మబలము-శాశ్వతము-ఫలసహితముకూడ
12. ఈనాటి విషయపరిస్థితుల నివారణ కొరకు రాష్ట్ర వ్యాపీ యజ్ఞ ఆయోజనములు
13. పరిజనులకొరకు విశేషసాధన-ఉపక్రమము
14. గాయత్రీ నగరంలో నివసించటానికి భావపూరిత ఆహ్వానము-సత్యయుగ స్వప్నమును మనమే సాకారము చేద్దాము
15. సుసంస్కారముల సంవర్ధన కొరకు స్వావలంబనయే ప్రధాన శిక్షణ
16. నవయుగ ఉద్యానం ఏర్పరచగలిగే విద్యావిధానము
17. ప్రతిభావంతులకు మొదటి ఆహ్వానము

అనుబంధము 1

అనుబంధము 2

# సూక్ష్మముయొక్క (మహత్) గొప్ప సామర్థ్యము

స్థూలము ప్రత్యక్షము కనుక ఇంద్రియజ్ఞానము, యంత్ర ఉపకరణముల సహాయముతో చూడగలుగుతాము. వీటికి నామము, రూపము విలువలు వుంటాయి. అయినప్పటికి స్థూలజగత్తు స్థాయి సీమితమై దాని సామర్థ్యము స్వల్పముగ వుంటుంది. కానీ మనుష్యులు దీని పరిచయాన్ని ప్రత్యక్షముగ పొంది తద్వారా హాని, లాభము, శోకము, హర్షము అనుభవిస్తూ వుంటారు.

సూక్ష్మము యొక్క ప్రకృతి భిన్నము, అది ప్రాణముల లాగే ఇంద్రియముల ద్వారా అనుభూతిలోకి వచ్చేది లేక బోధగమ్యము(experience) కాదు. శరీరము ప్రత్యక్షముగ కనిపించినా ప్రాణము యొక్క ఎత్తు, పొడుగు, వెడల్పు, బరువు కొలవలేము. కానీ శరీరములో కనిపించే శక్తి, బుద్ధి మొదలగువానికి ప్రాణమే ఆధారభూత కారణమని అందరికి తెలుసు. ప్రాణము పోయినతర్వాత శరీరము ఒక చిల్లుగవ్వంత విలువకూడ చేయదు.

పృథ్వియొక్క గురుత్వాకర్షణశక్తి అదృశ్యము. కానీ సౌరమండలములో తన స్థానాన్ని అందువలననే నిలుపుకొని వున్నది. ఈ గురుత్వాకర్షణశక్తి లేకపోతే, పృథ్వి ఒక గడ్డిపోచవలె, ఎండుటాకువలె, విశాల అంతరిక్షంలో ఎక్కడికో కొట్టుకుపోయేది.

మనిషి పశువర్గానికి సంబంధించిన ప్రాణి. కాని అతని సూక్ష్మశరీర సామర్థ్యమునకు అంతులేదు. మహామానవుల, ఋషుల, దేవతల లాంటి ప్రతిభలు తమ సూక్ష్మశరీరము యొక్క అద్భుత సామర్థ్యము వల్లనే ఆవిధంగా కాగలిగారు. గాంధి, బుద్ధుడు కూడ వారి శారీరిక సామర్థ్యము వలనగాక, వారి అంతరంగిక వర్చస్సు

వల్లనే వారి కాలమును కాయకల్పము చేయగలిగారు. ప్రకృతి యొక్క సూక్ష్మశరీరము అదృశ్యము. వేడి, ధ్వని, ప్రకాశము, అయస్కాంతము లాంటి శక్తులు అదృశ్యస్థితిలోనే తమ అస్థిత్వాన్ని తెలుపుతాయి. అతి శక్తివంతముగా గుర్తించబడే లేసర్‌కిరణాలు అదృశ్యమే. పరమాణువు యొక్క విఖండిత కణములు, అదృశ్యమైనప్పటికి అనంతశక్తి భాండారాలు.

మనుష్యుడు స్థూలస్థితిలో ఎముకలు, మాంసముతో ఏర్పడ్డ మూర్తి. కానీ అతడే పరిష్కృత సూక్ష్మజగత్తులో ప్రవేశించినప్పుడు దేవాత్ముడై ఈశ్వరుని అంత సామర్థ్యము గలవాడౌతాడు.

**సూక్ష్మీకరణ వల్ల సంభవమయ్యే పరిణితులు(మార్పులు)**

మే 1984 నుండి నేను స్థూలశరీరములో సంభవమయ్యే స్థూలస్థాయి క్రియాకలాపాలు ఆపేశాను. అంటే వ్యక్తిగతంగా మాట్లాడటము, సలహాలివ్వడము లాంటి ఇంతవరకు జరుగుతున్న పనులు ఒకవిధంగా ఆగిపోయాయి. కొన్ని విశిష్ట పరిస్థితులకు మాత్రమే అపవాదము(exception) వుంటుంది. జడనియమాలు జడపదార్థాలకు మాత్రమే వర్తిస్తాయి. చేతనత్వమునకు తనదైన విశేషస్థితి వుంటుంది.

నా సూక్ష్మీకరణ ప్రక్రియ ప్రయోజనము పంచకోశముల మీద ఆధారపడిన సామర్థ్యమును అనేకరెట్లు చేయుట. రెండు శరీరములు కలసి లెక్కకు రెండౌతాయి. కానీ సూక్ష్మజగత్తు యొక్క అంకగణితము, రేఖాగణితము, బీజగణితము పనిచేయదు. ఆ లోకంలో లెక్కించే పద్ధతి వేరేవిధంగా వుంటుంది. బడిలో చెప్పే లెక్కలో 2+2+2+2=8 అవుతుంది. కానీ సూక్ష్మజగుత్తులో అది 2×2×2×2=16 అవుతుంది. సూక్ష్మీకృత శక్తులు చాలాసార్లు ఇంతకంటె ఎక్కువ పరిణితి చెందుతాయి. మనుష్యులలో 5 శక్తులున్నాయి. అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ కోశములు. సాధారణంగా ఈ 5 కోశములు జాగృతమైతే మనిషి సామర్థ్యము ఐదురెట్లు పెరిగినట్లు అనుకుంటాము. కానీ దివ్యగణితము ప్రకారము అది 5×5×5×5×5=3,125 రెట్లవుతుంది. శరీరగతమైన ఐదు భౌతిక శరీరాలు, స్థూలశరీర పరిధిలో యున్నంతవరకు ఐదుమంది విజ్ఞులు(Knowledeable persons) చేసే పని చేస్తాయి. కానీ సూక్ష్మీకృతమైనపుడు లెక్కించే విధానము మారుతుంది.

సూక్ష్మశరీరము మూడువేల నూటయిరవై ఐదురెట్లు పెరిగి సామర్థ్యము పెంచుకొని అత్యద్భుతంగా మారుతుంది.

రామాయణకాలంలో హనుమంతుడు చేసిన పనులు ఆయన సూక్ష్మశరీరము యొక్క కర్తృత్వములే. హనుమంతుడు స్థూలశరీరమునకు మాత్రమే పరిమితమైయున్నపుడు, ఆయన సుగ్రీవుని వద్ద పని చేస్తూ, వానిద్వారా సుగ్రీవుని వల్లనే అవమానితుడు కావలసి వచ్చింది. కానీ సూక్ష్మతను అవలంబించినపుడు చేతనత్వ సామర్థ్యము ఆయనను ఎక్కడినుండి ఎక్కడికో తీసుకువెళ్ళింది.

ఈ సూక్ష్మీకరణ సాధన బాధ్యతలు, యుగపర్తిన ప్రయోజనము కొరకు, మహాకాలునికి సహాయపడటానికి ఇవ్వబడింది. యుగసంధి సమయము 2000 AD వరకు నడుస్తుంది. ఈ వ్యవధిలో నేను ముసలివాడినికాను, మరణించను. నా శక్తిని 3,125 రెట్లు చేసుకుని, ఆ స్థాయికి తగినట్లుగ జీవించాలి. దేశకాల సీమాబంధనము, కాలక్షేత్ర నియమాలు వర్తించవు. అందువల్ల నా చేతిలో ఏ పనులున్నాయో అవి అన్య శరీరముల ద్వారా జరుగుతాయి. నిరంతరము యుగానుకూల సాహిత్య సృజన నా యొక్క అతి పెద్ద ముఖ్యమైన పని. అది అనవరతంగా 2000 AD వరకు నడుస్తుంది. కలము ఎవరి చేతిలో వున్నా దాన్ని ఉపయోగించేది నేనే. నా వాణి ఎప్పుడూ ఆగదు. కానీ ఈ భౌతిక శరీరములో ఉన్న నాలికే మాట్లాడుతుందా లేక అన్యుల నుపయోగించుకొని మాట్లాడతానా? అన్నది భవిష్యత్తు తెలుపుతుంది. ఈనాడు హిందు ధర్మక్షేత్రంలో మథుర, హరిద్వార్‌లను కేంద్రములుగా చేసుకుని నేను పనిచేస్తున్నాను. ఇకముందు దేశ, జాతి, లింగ, ధర్మ, భాషాబంధనములు లేకుండా ఎప్పుడు, ఎక్కడ, ఎటువంటి అవసరము ఏర్పడుతుందో, నా ఇంద్రియముల సామర్థ్యమును సమయానుకూలంగా అక్కడ వుపయోగిస్తాను.

2000 AD వరకు అమాయకులుమాత్రమే నేను చనిపోయాననుకుంటారు. నాయొక్క ఈ దృశ్యమాన స్థూలశరీరముతో దర్శన-పరామర్శ కార్యక్రమాలు జరుగకపోయినా, నేను నా నిర్ధారిత కార్యక్రమములోని బాధ్యతలను పూర్తిచేయటానికి ఇంకా అనేకరెట్లు తత్పరతతో పని చేస్తాను అని విజ్ఞులు గుర్తుంచుకొండి.

నాయొక్క సహకార, అనుదాన కార్యక్రమాలు నిరంతరము నడుస్తుంటాయి. నా మార్గదర్శకుని ఆయువు 600 సంవత్సరముల కంటె ఎక్కువ. ఆయన సూక్ష్మశరీరమే నా ఆత్మలో వ్యాపించియున్నది. అనుక్షణము నిరంతరము నా శిరస్సుమీద, ఆయన వరదహస్త మున్నది. అదేవిధంగా సత్పాత్రులకు, సత్ప్రయోజనముల కొరకు, నేను సూక్ష్మీకరణ సాధన ద్వారా పొందిన సామర్థ్యాన్ని వుపయోగిస్తాను. పాఠకులకు ఆత్మీయపరిజనులకు 2000 AD వరకు, నా ఆలోచనలు నిరంతరము 'బ్రహ్మవర్చస్' అనే పేరుతో లభిస్తూనేవుంటాయి.

**సూక్ష్మీకరణము - ప్రాణఊర్జా(శక్తి) యొక్క బాష్పీకరణము**

సృష్టి ఆరంభంలో ఒక్కడే అనేకంగా మారాడు. అప్పుడే సృష్టి ఇంతగా విస్తరించినది. విశ్వంలో మహత్తరమైన మార్పులు తీసుకొనివచ్చేవారు కూడా తమకు సహకరించే వ్యక్తులను అదేవిధంగా పెంచవలసివస్తుంది.

ఋషి స్థాయి వ్యక్తులు తమ వ్యక్తిగత సామర్థ్యమును అనేక ఖండములలో విభజించి అనేకరెట్లుగా మార్చవలసివస్తుంది. చీల్చడము, దంచడము, విరగ్గొట్టడము, నూఱటం లాంటి ప్రక్రియలవల్ల ఒక వస్తువు అనేక ముక్కలుగా విభజించబడుతుంది. సాధారణముగ ఈ విధానాలవల్ల ప్రతి ముక్క చాల బలహీనమౌతుంది. కానీ కొన్ని విశిష్ట పరిస్థితులలో అవి చాలారెట్లు ఎక్కువ సామర్థ్యమును పొందుతాయి. ఒక చిన్నఱాయిని దాని అణువు పరమాణువులోకి విభజిస్తే అది చివరకు ఒక భయంకం శక్తిగా విస్ఫోటనం చెందుతుంది. ఈ అణుశక్తి మిగతా అన్ని శక్తుల కంటే అత్యధిక శక్తివంతమైనది.

పదార్థం యొక్క అతి సూక్ష్మత, స్వతంత్ర వునికి కలిగిన పరిమాణము అణువు. దానిలో ఆ పదార్థముయొక్క అన్ని గుణములు వుంటాయి. అన్నిరకాల అణువుల యొక్క సూక్ష్మతనింకా స్పష్టంగా తెలుసుకొనలేదు. వేరువేరు పదార్థముల అణువులు, వేరువేరు ఆకారాలలో వుంటాయి. కొన్ని పదార్థముల అణువులు ఒక అంగుళంలో 10 కోట్లవంతు వుంటే, కొన్ని 10 లక్షలవంతు వుంటాయి. ద్రవ్యరూపంలో వీటి పొటెన్సీని పెంచితే ఈ సూక్ష్మ అణువుల సంఖ్య, సామర్థ్యము ఇంకా పెరుగుతుంది అని

హోమియోపతి విద్వాంసులు ప్రతిపాదించడమేకాక ప్రయోగ పరీక్షలద్వారా నిరూపించారుకూడ. ద్రవ్యస్థితి కంటే విరళమైనది, విరాడ్రూపమైనది వాయుస్థితి.

మన చుట్టూరా అదృశ్యంగా వున్న వాయువులో ఒక ఘన అంగుళంలో సుమారు 5 వేల సంఖ్య అణువులు వుంటాయి.

పదార్థము ఎంత సూక్ష్మీకరణము చెందుతుందో ఈ అణువుల సంఖ్యకూడా అంత పెరుగుతుంది. ఉష్ణము వల్ల వాటి గతికూడా అభివృద్ధి చెందుతుంది. వాయురూపంలో వున్న అణువుల గతి యింకా ఎక్కువ అవుతుంది.

ఘనపదార్థములలో అణువుల మధ్య వున్న పరస్పర ఆకర్షణబలాలు వాటిని తమ నిర్ణీత స్థలములలోనే వుంచుతాయి. ఉష్ణోగ్రత పెరుగుతున్న కొద్ది అణువుల వేగము పెరుగుతుంది. వాటి మధ్య ఆకర్షణ బలాలు తగ్గుతాయి. ఘన-ద్రవ-వాయు-ప్లాస్మా అనే స్థితులు పదార్థము సక్రమంగా సూక్ష్మీకృతమైన స్థితులే.

చేతన స్వరూపములు కూడ ఇలాంటివే. సూక్ష్మీకరణం చెందటం వలన ప్రఖరతలో అభివృద్ధి సర్వవ్యాపకత్వమనే సిద్ధాంతము ఇంకా సమగ్రరూపంగా ప్రకటితమౌతుంది. మానవ శరీరముయొక్కసూక్ష్మ సంరచన యిలాంటిదే. అంతరాళాలలో నిద్రాణమైవున్న ఆ బీజభాండారాలను వికసింపజేసుకుంటే, అవి వ్యక్తిని అత్యంత సమర్థవంతునిగా మారుస్తాయి. మానవుని అంతరాళంలో వున్న మూడు శరీరాలు ఐదు కోశములు, ఆరుచక్రములు ఈ స్థాయివే. వీటిని వికసింపజేసుకొని, అంతఃచేతనత్వమును విరాట్స్వరూపంగా మార్చుకొనవచ్చును. ఇవన్నీ ఒకే శరీర అంగములు, అవయవములు అయినప్పటికి వాటివాటి విశిష్ట అస్థిత్వము(ఉనికి) ని ప్రవేశింప చేస్తాయి.

మానవుని నాలుగు అవస్థల వర్ణనము శాస్త్రములలో లభిస్తుంది. జాగృదావస్థలో సామాన్య జీవన క్రియాకలాపాలు, ఇంద్రియ వ్యాపారములు ప్రముఖపాత్ర వహిస్తాయి. ఎక్కువమంది వ్యక్తుల జీవితము ఈ స్థితిలోనే ఖర్చవుతుంది.

స్వప్నావస్థలో వ్యక్తి మనస్సు, చూసిన వస్తువులను, స్మృతిలో సంగ్రహించబడిన వస్తువులను, విన్నవాటిని గురించి లేక పంచతన్మాత్రలకు సంబంధించిన, సూక్ష్మ క్రియాకలాపాలలో రమిస్తుంది. అప్పుడప్పుడు ఇంద్రియాతీత భవిష్యద్దర్శనము కూడా

లభించవచ్చు. స్వప్నావస్థలోని కొన్ని విషయములు మాత్రమే గుర్తుంటాయి. మిగతావి మర్చిపోతాము. సుషుప్తి మూడవ స్థితి. ఇక్కడ బహిరంగ జగత్తు - అంతరంగ జగత్తు, ఈ రెండిటి నుండి సంపర్కము తెగిపోతుంది. నాల్గవదైన తురీయావస్థ ఈ మూడింటి కంటే భిన్నమైన సర్వోచ్ఛస్థితి. ఆత్మజాగరణ స్థితి అని ఆధ్యాత్మిక చేతనత్వము యొక్క చరమోత్కర్షస్థితిగా గుర్తిస్తారు. జీవాత్మ, మహామానవ, ఋషి, దేవమానవునిగా మారే క్రమము యొక్క వికాసపథంలో ఈ స్థితి వస్తుంది. పృథ్వీమీద పురుషులందరు తమ యోగసాధనాప్రబలపురుషార్థము వలన, ఈ తురీయస్థితినే పొందారు. ఈ సూక్ష్మీకృతస్థితిలోనే వారు విరాట్ స్వరూపము దాల్చి సర్వవ్యాపకులు అయ్యారు. విధాతద్వారా సృష్టి వికాసక్రమంలో ఈ స్థితి అందరికి సహజంగా వుపలబ్ధము. కానీ ప్రబల సంకల్పం ద్వారా ఈ స్థితిని పొందిన వ్యక్తుల ద్వారా, విశ్వమానవ కళ్యాణము అనే పురుషార్థము సంపన్నమౌతుంది.

శాస్త్రములలో సృష్టి ఆరంభంనుండి అమైథునీ సృష్టి వర్ణన వున్నది. పూర్వకల్పాలలో సంయమన సాధన-యోగ ఉపాసన ద్వారా ఆధ్యాత్మిక చేతనత్వము యొక్క సర్వోచ్ఛస్థితి పొందిన వ్యక్తులు మరలా జన్మతీసుకునేవారు. వీరు సాధారణజనులకు ఆత్మసత్తాను ఉచ్ఛస్థితికి తీసికెళ్ళే ధర్మము యొక్క మర్మమును తెలియజేస్తారు. దేశకాలపరిస్థితులకు అనుకూలంగా ఆవిర్భవిస్తూ వారిద్వారా ప్రదత్తమైన జ్ఞానము సత్పథానుబోధన వల్ల సామాన్య పురుషులు (అనగా జాగృదావస్థలోనే కాలము గడిపేవారు) ఆత్మప్రగతి మార్గంలో అగ్రేసరులై జీవన్ముక్తులౌతారు. సృష్టిలోని కల్పములు-మన్వంతరముల వ్యవస్థ ఎలా వుంటుందంటే ప్రతీ కాలములో కొన్ని దివ్యాత్మలు సూక్ష్మజగత్తులో తమ క్రియాకలాపాలలో సంలగ్నమైవుంటాయి. అందువల్లనే ధర్మము యొక్క, శ్రేష్ఠతయొక్క-ఆదర్శనిష్ఠయొక్క సంపూర్ణమైన లోపము జరుగదు.

ఉపనిషత్కారులు ఏ కారణశరీరమును జాగృతము చేసే ఋషికల్ప ఆత్మలు(అనగా ఆ కల్పములోని దేశకాలపరిస్థితులకు అవసరమైన యోగసాధనా నియమాలను నిర్ధారణ చేసే శక్తి గల ఆత్మలు) కార్యరతులై వుంటారో, ఆవిధంగా నిర్వచించారు.

'అనిర్వాచ్య అనాద్య అవిద్యారూపా స్థూల - సూక్ష్మ శరీర కారణ మాత్రమ్ స్వసర్వరూపాజ్ఞానం యథస్థే అత కారణ శరీరమ్ '

అనగా అవర్ణనీయమైన-అనాది-అవిద్యా స్వరూపమైన స్థూల,సూక్ష్మ,కారణ శరీరాలకు కారణమైన తన స్వరూపము యొక్క ఆ జ్ఞానమయ సత్తా, కారణ శరీరము. నిజానికిది ఈ శరీరంలో వున్నప్పటికి సుషుప్తావస్థలోనే వుంటుంది. దీనిని జాగృతము చేసే విధానమే సూక్ష్మీకరణము.

ఆధ్యాత్మిక శరీర సంరచన విజ్ఞానంలో సూక్ష్మశరీరము, సూక్ష్మఉపాదానాలవల్ల ఏర్పడినదని తెలిపారు. పంచదశిలో వీటిని ఈవిధంగా వర్ణించారు.

బుద్ధి కర్మేంద్రియ ప్రాణం పంచైతే మనసాధ్యా! ।
శరీరమ్ సప్తదశభిః సూక్ష్మమ్ తల్లింగ ముచ్చతే ॥

అనగా ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలు, ఐదు ప్రాణాలు, మనస్సు, బుద్ధి పదిహేడు అవయవములతో సూక్ష్మశరీరము నిర్మించబడుతున్నది.

మానవ శరీరమే ఋషులు, దేవతలు, అవతారాల నివాసముగా చెప్పబడివున్నది. శరీరం యొక్క విభిన్న స్థలాలలో వాటిని స్థాపిస్తారు. దివ్య సముద్రాలు, దివ్యనదులు, దివ్యపర్వతముల నివాసము కూడా ఈ శరీరంలోనే వున్నది. సాధారణంగా భౌతిక శరీరము మలమూత్రాల నిలయమైనప్పటికి, దానియొక్క సూక్ష్మసత్తాలో రమించగలిగితే లోకలోకాంతరాల ప్రతిబింబము కనిపిస్తుంది. శరీరము ఒక సర్వాంగపూర్ణమైన ప్రయోగశాల. మానవుడు నియమించిన ఉపకరణములు, యంత్రములు భవిష్యత్తులో నిర్మించబోయే అనేక వస్తువుల నమూనాలు ఈ మానవ శరీరంలో వున్నాయి. ఈ పిండములో సమగ్ర బ్రహ్మాండము సన్నిహితమై వున్నది. కానీ అది ప్రసుప్త స్థితిలో ఉన్నది. దీనిని జాగృతము చేసుకొనగలిగితే ఈ పిండములోనే బ్రహ్మాండము ఆవిర్భవిస్తుంది.

క్షుద్రతను మహత్తరము చేసే ప్రక్రియ బాష్పీకరణ. వాయుభూతమైన వస్తువు చాలా దూరం వరకు వ్యాపించి తన వునికిని, ప్రభావాన్ని చూపిస్తుంది. మిరపకాయ ఏవిధంగా అగ్నిలో వాయుభూతమైనప్పుడు తన ప్రభావాన్ని విస్తరింపచేసుకొని చాలా దూరం వరకు తన యొక్క వునికిని తెలియజేస్తుందో, అలాగే సాధకుడు తన వ్యక్తిత్వాన్ని

సూక్ష్మీకరణ ద్వారా సర్వత్రావ్యాప్తి చెందించగలుగుతాడు. సముద్ర ఉపరితలంమీద పడిన నూనె బిందువు అలల ద్వారా చాలా దూరం వరకు వ్యాపిస్తుంది.

ఆయుర్వేదంలో చాలా కాలం వరకు ఒక ఔషధమును నిరంతరం కల్వములో నూటినప్పుడు దానిలో విశేష సామర్థ్య మెలా వుత్పన్నమౌతుందో వర్ణిస్తారు. హోమియోపతియొక్క పొటెన్సీ సిద్ధాంతము కూడ ఇదే. అక్కడ మూలద్రవ్యమును అత్యధిక సూక్ష్మీకరణము చేసి దానిని అధిక శక్తివంతము చేస్తారు.

సాధనలో అనేక రకాల తపశ్చర్యల ప్రయోగములున్నాయి. తద్వారా శరీర స్థితి, నిశ్చిత అలవాట్లను, విశేషంగా ధ్యానంలో వుంచుకుంటారు. ఒకేరకమైన సాధన అందరికి ఒకేరకమైన ఫలితాలనివ్వదు. అందువల్ల తపశ్చర్య విధానాలు సాధకుని వంశపరంపర. గురుపరంపర, అతని జన్మజన్మాంతరముల సంస్కారములను జాగ్రత్తగా పరిశీలించి నిర్ధారణ చెయ్యాలి. దీనికొరకు చాలా అనుభవము, నిష్ణాతుల మార్గదర్శనము అవసరము. అవి పొందగల్గినవారు తప్పక సఫలతను పొందగలుగుతారు.

నాయొక్క సూక్ష్మీకరణ సాధనలో ఎలా ముందుకు వెళుతున్నాను? ఏవిధానాలను ఉపయోగిస్తున్నాను? అని అడుగవద్దు. ఇది ఒక విశిష్టమైన ప్రయోగము. ఇందులో మార్గదర్శకుని అతి కఠోర క్రమిక అనుశాసనము ముందుకు తీసికెళుతుంది. ఇతరులు దీన్నిగురించి అడుగుట వ్యర్థము. ఎందువల్లనంటే ఈవిధానము అనుకరించుటకు వుపయోగకరము కాదు. వారు ఏమి చెయ్యాలి? ఎందుకొరకు చెయ్యాలి? ఈ ప్రశ్నల విస్తృత వివరణ ఇస్తూ నేను నా మార్గదర్శకుని నిర్ణయానుసారము నడువవలసి వున్నది.

క్లుప్తముగా సూక్ష్మీకరణ యొక్క సాధన బాష్పీకరణము. దీనిద్వారా మనస్సులోని ప్రాణశక్తిని ప్రచండ శక్తివంతంగా మారుస్తాను. మన అంతరాళాలలో సన్నిహితమై ఉన్న పంచకోశాలు' వేడెక్కి ' స్వతంత్ర వ్యక్తిత్వములుగా ఉపయోగించగలగాలి. నీరు మరిగినప్పుడు దానిలో వేరువేరు బడగలు వెలువడతాయి. ప్రతి బుడగ తన స్వతంత్ర వునికి అవసరమైనంతవరకు వుంచుకుంటుంది. కొన్నిసార్లు మిగిలిన బుడగలలో విలీనమైపోతుంది. ఎంత పెద్దబుడగ ఏ పనికొరకు, ఏవిధానం ద్వారా ఎంత శక్తివంతంగా చేయబడాలి అనే నిర్ణయము సాధకుడు, అతని మార్గదర్శకుడు

కలసి నిర్ణయించుకోవాలి. ప్రస్తుతము సిద్ధాంతము అర్థము చేసుకోవడము చాలు. లోతైన వివరణ ఇవ్వడము అప్రస్తుతము.

సూక్ష్మీకరణ ప్రక్రియ సాధకుని జాగృదావస్థలో అతని సూక్ష్మ, కారణ శరీరముల పరిష్కృత ప్రగతియొక్క రాజమార్గము. ఈవిధానాన్నే ఉచ్చస్తరీయ ఆత్మలు వారివారి కాలములలో తమ ముక్తికొరకు కాక, అనేకమంది హితసాధన కొరకు తమనితాము అర్పించుకున్నాయి.

ఈ ప్రక్రియ ఋషిపరంపర యొక్క శాశ్వత వ్యవస్థ. భగవంతునినుండి మనిషికి లభించిన ఈ మూడు శరీరాలు సవ్యముగా మలచుకొని వుపయోగించుకోవడము (లేక) వుపయోగించుకోకపోవడం వల్లనే వ్యక్తి స్వయంగా సర్వనాశనము వైపుకు తీసుకొచ్చాడు. సాధనా సమరములో వ్యక్తి-సమిష్టి వ్యయానికి, దైనందిన జీవితంలోని కషాయకల్మషాలే (మాలిన్యాలే) అవరోధాలు. అనుకూలమైన సంస్కారాల సంపదలతో జన్మించిన దేవపురుషులకు ఈ కషాయకల్మషాలనుండి ముక్తి పొందుటకు, ఎక్కువ శ్రమపడనక్కరలేదు. వీరు స్వేచ్ఛగానే ఈ మార్గం మీదనే ప్రయాణిస్తారు. అదృశ్యజగత్తులోని ఉచ్చస్తరీయ ఆత్మలు పృథ్వీమీద అనుకూల పరిస్థితులు ఏర్పడటానికి వీరికి అవసరమైన ఆత్మబలము నివ్వడమే కాక, సమయానుకూల మార్గదర్శనంకూడ ఇస్తూ వారి ప్రత్యక్షక్రియాకలాపాలలో పరివర్తనము తీసుకువస్తాయి. సామాన్య సహజ బుద్ధి దీన్ని గుర్తించలేదు. కానీ ఇవన్నీ కూడ ఆ జగన్నియంత యొక్క విధివ్యవస్థలోని అంగములే.

సూక్ష్మీకరణ-బాష్పీకరణ యొక్క నా ఈ యుగసాధన వలన జనసముదాయము ఏమి పొందగలదు? వర్తమాన పరిస్థితులలో ఎటువంటి మార్పులు రాబోతున్నాయో అనే భావన సహజంగానే మీ మనస్సులలోకి రావచ్చు. నా సహయోగులకు, నా కార్యక్రమాలలో భాగస్వాములకు, ఇదంతా చేసి చూపించటానికి నేను పరిపూర్ణ నిష్ఠలో సంకల్పబద్ధుడను. నా మార్గదర్శకుడు నాద్వారా వారికి చెప్పిందలచుకున్నది సుస్పష్టంగా తెలియజేయుట నా కర్తవ్యము. నేను వారికొరకు ఏమి చేయగలను? రాబోయేకాలంలో వారినుండి నేను ఏవిధమైన సహకారం వాంఛిస్తున్నానో తెలియజేయుటకొరకే ఈ పంక్తులను వ్రాస్తున్నాను.

# తృతీయ విశ్వయుద్ధము - దానిని ఆపే ప్రయత్నము

ఈనాడు మనము చిక్కుకొని వున్న సమస్యల వలయం మానవజాతి చరిత్రలో ఇంతకుముందెన్నడూ కానరాలేదు. వాటికి ఆధారమైన మౌలిక కారణము ఒక్కటే అయినప్పటికి, అన్ని సమస్యలు విలక్షణమైనవే. వాటిని నివారించటానికి మౌలికమైన ఆలోచన, సాహసము కావాలి. పాత ఉదాహరణలు, సమాధానాలు ఈ సందర్భంలో వుపయోగపడవు.

ఈనాటి సమస్యలలో అన్నింటికంటే భయంకరమైనవి ఏవి? అని ఒకదాని తర్వాత ఒకటి విశ్లేషించుకుంటూపోతే, ఈక్రమంలో తృతీయ విశ్వయుద్ధం సంభావన మొదటి స్థానం అలంకరిస్తుంది. మొదటి రెండు విశ్వయుద్ధాలప్పటికి తగిన విశేష ఆయుధాలు నిర్మించబడ్డాయి. ఇప్పుడు అణుశక్తి కంటే ముందర వున్నది. అణుబాంబుల, ఉదజనిబాంబుల చర్చ ఇపుడు చాలా అధికంగా వుంటోంది.

వీటికి దీటైనవి, ఏవిధంగానూ తీసిపోనివి రసాయనిక బాంబులు(chemical bombs). అంతేకాక అత్యధిక సంఖ్యలో నిర్మితమై వుండుటవల్ల ఏ క్షణంలో అయినా వీటిని ప్రయోగించే పరిస్థితి ఏర్పడవచ్చు. ఒక్క బాంబుతో న్యూయార్క్, మాస్కో, ప్యారిస్, లండన్ లాంటి మహానగరాలు కొన్ని సెకెండ్లలలో నాశనమైపోవచ్చు. వీటి ప్రయోగం ఒక్క నిమిషంపాటు ఆగకుండా జరిగితే ప్రపంచములో ఏ మహానగరము వుండదు. అంతేకాక వీటివల్ల వ్యాపించే విషవాయువుల ప్రభావం వలన చిన్న చిన్న గ్రామాలలోని జనజీవనంలోకి కూడా వ్యాపిస్తుంది. గాలి, నీరు, ఆహారపదార్థములు పూర్తిగా కలుషితమై మానవ జీవితానికి భయంకరమైన ప్రమాదాన్ని తీసికొస్తాయి. అప్పటికీ ఇంకా అణ్వాయుధాల ప్రయోగము ఆపకపోతే పృథ్వి, ఖండ-విఖండమై కుజ, బృహస్పతి గ్రహాల మధ్య అంతరిక్షంలో ఎగురుతున్న చూర్ణం వలె ఏర్పడుతుంది.

ఆనాటి యుద్ధాలలో ఎదురుగా వుండేవారికి మాత్రమే ప్రమాదం వుండేది. ఎక్కువగా యుద్ధంలో పాల్గొన్నవారు మాత్రమే చనిపోయేవారు. ఇప్పుడా సీమాబద్ధం కూడా లేదు. ఈ అణురసాయనిక బాంబుల ప్రభావం యుద్ధంతో ఏమాత్రమూ సంబంధం లేని వనవాసులమీద కూడా చాలా ఎక్కువ ప్రభావం చూపించవచ్చు. ఎక్కడున్నవారైనా విషాక్తవాయువుల, వికిరణముల బారినుండి సురక్షితంగా వుండలేరు. ఈ పరిస్థితులలో సమస్త భూమండలము యుద్ధభూమిగా మారిపోతుంది. ఇందులో యుద్ధం చేసేవారు- చేయనివారు, బాలురు, వృద్ధులు కదనరంగంనుండి వందలాది మైళ్ళ దూరంలో వున్నవారికైనా ఎలాంటి రక్షణా లేదు.

ఈ పంక్తులు చదువుతున్న పాఠకులకు కూడ బాంబులు తయారుచేసేవానికి, వాటిని ప్రయోగించేవారికి ఉన్నంత ప్రమాదం వున్నది. వీటివల్ల మానవేతర ప్రాణులు, వృక్షవనస్పతులు, జలాశయాలలోని జీవులు కూడా నాశమౌతాయి. ఇంత పెద్దయెత్తున జరిగే వినాశనానికి 'సురక్ష' ఏర్పాటు చేయలేము. 'డాలు' ఎప్పుడూ చిన్నదిగానే వుంటుంది. అది శిరస్సును, ఛాతీనిమాత్రమే కొంత రక్షించగలదు. మిగతా అంగాలకు రక్షణ నివ్వలేదు. అదేవిధంగా బాంబులబారినుండి కొన్ని వేలమందిని కందకాలు అవీ నిర్మించి రక్షణ కల్గించినా, దాని వలన ఏమి లాభము? బయటకు వచ్చినా మళ్ళీ ఆ విషాక్తవాతావరణమే కదా వుండేది!!

ఈనాడు ఇదే చాలా ప్రముఖ విపత్తి. ఇప్పుడది ప్రత్యక్షంగా కంటికి కనిపించక పోయినప్పటికి తక్షణమే తన భయంకర పరిణామాలను చూపించకపోయినప్పటికి ఈనాడు ఎవ్వరి భవిష్యత్తు సురక్షితంగా లేదు అని నిశ్చయంగా చెప్పవచ్చు. ఒక చిత్తచాంచల్యము (అర్ధవిక్షిప్త)(Semimad) స్టోర్‌కీపర్ ఈ శస్త్రభాండాగారంపై ఒక మండుతున్న పుడకవేసి లేక ఒక బటన్ నొక్కి పైన చెప్పిన పరిస్థితులను ఏర్పరచవచ్చు. ఒకరు ఆక్రమణ చేస్తే రెండవవారు ఊరికనే కూర్చుని వుండలేరుకదా! ప్రశ్న ఒక చిన్న ఆక్రమణ లేక పెద్ద ఆక్రమణ అన్నదికాదు. ఒక చిన్నయుద్ధం సర్వనాశనము చేయగలదు. శత్రుపక్షంవారేకాక మిత్రపక్షంవారు కూడా సమానంగా నాశనమౌతారు. ఇదివరకు యుద్ధాలలో ఈ బాధ వుండేదికాదు, అప్పుడు ప్రతి పక్షంమీద ఎలా ఆక్రమణ చేయాలో ఆలోచించుకునేవారు. కానీ ఇప్పుడు ఆవిధంగా ఆలోచించలేము. వాయువు

ఒక క్షేత్రానికి సీమితమై వుండదు. వికిరణముల యొక్కప్రభావము సంపూర్ణ క్షేత్రం మీద వుంటుంది. ఆ క్షేత్రంలో మిత్రసముదాయములు వున్నప్పటికి ఈ ప్రభావం తప్పదు. సమస్త విశ్వము యొక్క అన్ని భాగాలకీ ఈ విషప్రభావాన్ని వ్యాప్తి చేసే ఆ అణుయుద్ధ సంభావన ఈనాటి సమస్యలలో చాలా ప్రముఖమైనది. కొన్నాళ్ళ క్రితం వరకు ఈ అణ్వాయుధాలు రష్యా, అమెరికావద్ద మాత్రమే వుండేవి. ఇప్పుడు ఫ్రాన్స్, బ్రిటన్, చైనా మొదలైనవారి వద్ద కూడా వున్నాయి. అందువల్ల ఎప్పుడు, ఎలా, ఎవరు, ఏమి చేస్తారో ఊహించలేము. అణ్వాయుధాల విస్తారం వలన సమస్య ఇంకా జటిలమైనది.

నివారణోపాయం ఆలోచించినప్పుడు అసలీ సమస్య ఎలా ఉత్పన్నమైనదో, ఎలా అభివృద్ధి చెందిందో తెలుసుకోవాలి. హిట్లర్ ఓటమితో అణుబాంబు బహిర్గతమైనది. అమెరికా దానిని వికసింపజేసి జపాన్‌మీద ప్రయోగించినది. జపాన్ ఆ దెబ్బ తట్టుకోలేక ఆత్మసమర్పణ చేసుకున్నది. దీనిని చూచి ప్రతి గరిష్టదేశం తన ప్రతిపక్షాలను ఇదేవిధంగా అణగద్రొక్కవచ్చు అని భావించినది. ఈ పరుగుపందెంలో రష్యా, అమెరికాలు మిగతావారికంటే ముందంజవేశాయి. వీరిరువురి మధ్య ముఖ్యప్రతిద్వందితము ఏర్పడి రెండు ముఠాలు ఏర్పడ్డాయి.

కానీ పరిస్థితి ఎలా ఏర్పడినదంటే అటు ముందుకు వెళ్ళలేరు, ఇటు వెనక్కు రాలేరు. ముందుకు వెళ్ళాలంటే అనేక సమస్యలు. ఇప్పటికి తయారైన అణ్వాయుధాలు తమ విరోధులనేకాక, సమస్త ప్రపంచమును సర్వనాశనము చేయటానికి సరిపోతాయి. అందువల్ల ఇంకా ఎక్కువ అణ్వాయుధాలు తయారుచేసి ఏమి లాభము? అంతేకాక ఈ పనిలో నిమగ్నమైయున్న వైజ్ఞానికులను, కార్ఖానాలను ఏమి చేయాలి? శత్రువులు ఇంతకంటే పెద్ద ఆయుధాలని నిర్మించగలిగితే మళ్ళీ వెనక్కిపడిపోయే ప్రమాదమున్నదిగదా!! తమ ప్రతిద్వంద్వి తనకంటే ముందుకు వెళ్ళిపోవచ్చు అనే భయం వలన వీటిమీద జరుగుతున్న ప్రయోగాలను ఆపే సాహసం ఎవ్వరూ చేయలేకపోతున్నారు.

కానీ ఈ ప్రయోగపరంపర ఇలా జరుగుతూవుంటే ఇంతవరకు తయారైన ఆయుధాలు ఏమౌతాయి? దీనిమీద ఖర్చవుతున్న అసాధారణ వ్యయము, ఎంతవరకు

పెట్టుబడిగా పెట్టాలి? అంతేకాక ఒకటి, రెండు.... ఐదు, పది బాంబులు ప్రయోగించడం మాత్రమే జరుగుతున్నది. మిగతావాటిని ఎక్కడుంచుకోవాలి? అంతేకాక ఈ కార్ఖానాలలో ఉత్పత్తి అయిన బూడిద ఎంత భయంకరమైన లక్షణాలు కలిగివున్నదో అందరికి తెలుసు. అణ్వాయుధాల నిర్మాణము ఇంకా అలా కొనసాగితే, నిర్మించినవాటికంటే బూడిద యొక్క సమస్య ఇంకా జటిలమౌతుంది.

ఇదంతా చూస్తూ 'జపాన్' మీద చేసిన ప్రయోగం లాగే ఎవరో ఒకరు ఇతరుల మీద ప్రయోగించి తక్షణలాభం పొందగలగాలి. కానీ వర్తమాన పరిస్థితులలో ఇది సంభవము కాదు. జపాన్ వద్ద అప్పుడు తిరిగి జవాబివ్వటానికి సాధనాలు లేవు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. చైనా, ఇరాన్, ఇజ్రాయెల్‌లాంటి వైజ్ఞానిక ప్రగతిలో వెనుకబడిన దేశాలుకూడ తిరిగి జవాబియ్యగలిగే స్థితిలో వున్నాయి. అంతేకాక ఇంకొకరు సహాయం చేయటానికి ముందుకు రావచ్చు. అందువల్లనే ఈనాడు ఎవ్వరూ ఆక్రమణ చేసే సాహసం చెయ్యలేకపోతున్నారు. ఇప్పుడు ఆక్రమణ కంటే రక్షించుకోవడం ఎలా? అనేది ముఖ్యమైన పెద్ద సమస్య. నిర్మాణము ఆపివేస్తే ఎదుటివాడు ఆపుతాడనే నమ్మకము లేదు. ఈ గందరగోళ పరిస్థితులలో తలకు మించిన ఖర్చు ఇంకా ఎన్నాళ్ళు కొనసాగించాలి? దీనికి పెట్టుబడి ఎక్కడినుండి వస్తున్నది?

ఆత్మరక్షణకు ప్రాముఖ్యము నిచ్చే రణనీతి, రాజీ ప్రయత్నాలను ఒప్పుకోదు. పూర్వకాలపు పరిస్థితి వేరు. అప్పటి శౌర్యపరాక్రమాల గుర్తింపు వేరు. ఈనాడు మీసాలు త్రిప్పి తక్షణమే వాటిని క్రిందకు దింపటానికి ఎవ్వరూ సంకోచించరు. ఇటువంటి పరిస్థితులలో మొదలుపెట్టడము కష్టమే. మొదలుపెట్టాక ఆపడం అంతకన్నా కష్టము. ఈ గందరగోళ పరిస్థితి యొక్క అంతము ఎక్కడున్నది? అన్నది అంత సులభంగా తెలుసుకోలేము.

ఒకరు ఇంకొకరి రాజ్యమును పొందాలి అనే కోరిక కూడ ఈనాడు లేదు. ఒకప్పుడు ప్రజాతంత్రము, సామ్యవాదము యొక్క మత్తు ఎక్కువగా వుండేది. తమ ఆలోచనావిధానానికి అనుకూలంగా ప్రపంచమును మార్చివేయాలని పిచ్చి వుండేది. దానికొరకు ఎంత దూరమైనా వెళ్ళే వుత్సాహం వుండేది. ఇప్పుడా వేడి చల్లబడింది. ఇప్పుడు ప్రజాతంత్ర, రాజతంత్ర, సామ్యవాదముల యొక్క కలగాపులగం మాత్రమే

వున్నది. అందరి ఆలోచనావిధానాలు రాష్ట్రవాదమనే సంకీర్ణత మీద (block) అవరుద్ధమౌతుంది. ఇతరులందరూ వారు నమ్మిన సిద్ధాంతాల మీద నడిచి తీరాలనే దురాగ్రహం లేదు. ఇటువంటి పరిస్థితులలో తమవంటి శాసన పద్ధతులను అమలుచేయటానికి బయటి దేశాలలో యుద్ధము చేసే బాధ్యత తీసుకోవటానికి ఎవ్వరూ తయారుగా లేరు. శీతయుద్ధము(coldwar) ఏదో ఒక పక్షానికి సహాయం అందించటం వేరే విషయము.

ఈనాటి సమస్త పరిస్థితులు ఒక మహాయజ్ఞాన్ని మొదలుపెట్టడం సులభం కాదనీ, ఒకవేళ మొదలుపెడితే దానిని ఆపడం సాధ్యం కాదని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. స్థితిని యథాప్రకారంగా వుంచడం ఎంత ఖర్చుతో కూడినది అంటే ఎక్కువ కాలము దానిని కొనసాగించలేకపోవచ్చు. భరించేవారు(Tax payer) ఎంతవరకు ఈ బరువును మోయగలడు?

ఈనాడు ఎవరూ యుద్ధము మొదలుపెట్టదలచుకోలేదు. కానీ ప్రతిపక్షాలమీద వున్న అవిశ్వాసం వలన ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. ఇప్పుడు మాటకి కూడ విలువ లేకుండా పోయింది.

ఇది ఈనాటి పరిస్థితుల విశ్లేషణ. దీనికి సమాధానం ఒక్కటే. కాళ్ళను వెనక్కి తీసుకుని, చేతులను కట్టేసుకోవాలి. ఒకపక్షము ఈ బరువును వహించవలసి వస్తుంది. ఇరుపక్షములు రాజీకి వచ్చాక నిర్ణయాలు అమలుపరుస్తాము అనేది జరుగని పని. ఒకవేళ రాజీకి వచ్చినా దానిమీద నిలబడతారని గ్యారెంటీ ఏముంది? అందువల్ల యుద్ధంలో నష్టపోవుటకంటే శాంతికొరకు మొదటి అడుగువేసే ధైర్యము చూపించగలిగే ఆత్మబలము పెంపొందించుకోవాలి. గాంధీజీ ఇది చేసి చూపించారు. బ్రిటీష్‌వారి శక్తి ఎక్కువ. వారిది శస్త్రబలము. సులభంగా బలప్రయోగము చేసి అణగద్రొక్కగలిగే స్థితిలో వున్నారు. కానీ ఆయన భయపడిపోకుండా ప్రమాదాన్ని ఎదిరించటానికే నిర్ణయించుకున్నారు. ఆ పోరాటంలో సమానస్థాయి లేకపోయినా గెలువగలిగారు. ఆత్మబలము, సత్యము వున్నప్పుడు అననుకూల పరిస్థితులలో కూడ గెలుపు సాధ్యమే అని నిరూపించబడినది. ఒకవేళ ఓడినా యుద్ధములో జరిగిన వినాశనం కంటే ఇది మంచిదేకదా!!

ఈ వివేకము నుత్పన్నము చేయటానికే నేను సూక్ష్మీకరణము ద్వారా ఉపార్జిత శక్తిని ఉపయోగిస్తాను. ఇరుపక్షాలను వెనక్కి మళ్ళటానికి ఒత్తిడి తెస్తాను. ఆక్రమణ కంటే వెనక్కి వెళ్ళడమే తెలివైన పని అని వారికి విశ్వాసమును కలుగజేస్తాను. ఈ ఒత్తిడి వలన ఈనాటి ఆక్రోశాలన్నీ చల్లబడిపోతాయి. ఇంగితజ్ఞానము వుండి బాధ్యతలు అర్థము చేసుకునే క్రొత్త పరిస్థితులు మొదలౌతాయి. యుద్ధములు, శీతయుద్ధములుగా మారుతాయి. శీతయుద్ధములు చివరికి చాలాకాలం వరకు యుద్ధవిరామరూపంలో పరిణమిస్తాయి.

**పరివర్తనము -- ఒక సమయసాధ్య ప్రక్రియ**

భగవంతుడు అనేక దైవీఘటకముల సముచ్చయము. అనేక కెరటాలు కలసి సముద్రమౌతుంది. అనాచారము ప్రబలియున్న ఈ కాలములో దైవీశక్తుల ఒక పెద్ద సమూహము కార్యరంగంలోనికి దిగింది. ఆ సముదాయంలోని ఒక భాగమే నేను. ఎవరు ఎంతమందిని గుర్తించగలిగారు, ఎంతమంది పరిచితులయ్యారు అన్నది ముఖ్యంగాదు. ముఖ్యమేమిటంటే వినాశనము చేసే ఆసురీశక్తికంటే దేవశక్తి బలిష్టమైనది. అది సకాలంలో కార్యరంగంలోకి దిగి పాడైనదాన్ని సవరిస్తుంది. సనాతన కాలములో ఇలాంటి సంఘటనలు జరిగాయి. ఇపుడుకూడా అదే జరుగబోతోంది. గొప్ప పరివర్తనము తీసుకురావటానికి దేవశక్తుల ఒక పూర్తి శృంఖల కార్యక్షేత్రంలో పనిచేస్తున్నది. వారి గతివిధుల ప్రభావాన్ని త్వరలోనే మనము అనుభవించగలుగుతాము.

మంచి చెడు కర్మముల ప్రతిఫలము అందరికీ తెలుసు. విత్తనము నాటటానికి, అది ఫలించటానికి కాలము పడుతుంది. మనిషి చేసిన మంచి చెడు కర్మముల ఫలితాలు కూడ కొంత సమయము తీసుకుంటాయి. ఈ మధ్యకాలంలో అందరికీ ఏ పని చేస్తే ఎటువంటి పరిణామము వస్తుందో తెలుస్తుంది. ఈ శిక్షణ మనిషికి చాల వుపయోగపడుతుంది. అనాయాసంగానే అన్ని పనులు జరిగిపోయి, కర్మయొక్క పరిణితిని గంభీరంగా అనుభవించే వీలులేకపోతే ఈ ప్రపంచము అనుభవ శూన్యమైపోతుంది.

నేటి విపత్కర పరిస్థితులు వాటి చరమోత్కర్ష స్థితిని పొందాయి. మనిషి తన తప్పులను తెలుసుకుంటున్నాడు. ఈ అనుభవము వచ్చింది. కనుకనే మహావినాశనాన్ని

ఆపటానికి దైవీశక్తులు తమ పాత్రను వహిస్తున్నాయి. ఇంతకుముందే ఈ ప్రయత్నాలు చేసివుంటే మనిషి ఇప్పటివరకు నేర్చుకున్నది ఇక భవిష్యత్తులో నేర్చుకోబోయేది ఏది వుండేదికాదు. సమయము వుండగనే దైవీశక్తులు తమ రక్షణ కార్యక్రమములను చేతిలోకి తీసుకున్నాయి, అనేది మనము స్పష్టంగా గమనించవచ్చు.

ప్రతి పనికి ఒక కాలము వుంటుంది. నిర్ధారిత కాలములో పూర్తైన పనికి ప్రాముఖ్యత వుంటుంది. ఉపయోగము వుంటుంది. సమయము కంటే ముందు పనిచేసేస్తే దాని అందము పోతుంది. పిల్లవాడు ఒకరోజు పెద్దవాడౌతాడు. పెద్ద అయిన తర్వాత అతనికి పెళ్ళిగూడ అవుతుంది. అందువల్ల పిల్లవాడి వివాహము గురించి చర్చించుకుంటే తప్పులేదు. కానీ ఆ పని ఇపుడే చేసేస్తే అది అనుపయుక్తమగుటయేగాక బాల్యవివాహము చేశాము అనే నిందకూడ వస్తుంది.

తల్లి గర్భకోశములో శిశువు తొమ్మిది నెలలు పెరిగి పరిపక్వమౌతుంది. దానిని ఒకటి రెండు నెలల్లో తీసివేయాలనుకుంటే అది హానికరమౌతుంది. సమయము పూర్తయ్యేంతవరకు పరిపక్వము అయేంతవరకు వేచివుండాలి. ఇదే నియమము పంటకు కూడా వర్తిస్తుంది, అరచేతిలో మొక్కలను ఒక్క ఇంద్రజాలికుడే పెంచగలడు. అవి దేనికీ వుపయోగపడవు.

దైవీశక్తులు పరిస్థితిని నివారించగలిగే సామర్థ్యము కలిగియుంటే ముందే ఎందుకు అడ్డుకొనలేదన్న ప్రశ్నవేస్తూ వుంటారు. ఇన్ని కష్టములు అనుభవించిన తరువాతే ఎందుకు మేలుకుంటాయి? దీనికి జవాబుగా ప్రతిఘటనా క్రమము మనిషికి ఏదో ఒకటి నేర్చుకోవటానికి వుపయోగపడుతుంది. ఎలాంటి మార్గముమీద నడిస్తే, ఎలాంటి పరిణామాలు ఎదుర్కొనవలసివస్తుందో చూసి, అనుభవించినప్పుడు మనిషి చాలా ఎక్కువ నేర్చుకొనగలుగుతాడు. అందువల్ల సామాన్యజనులు తమ సామర్థ్యాలను పూర్తిగా ఖర్చుపెట్టిన తరువాతే దైవీశక్తులు జోక్యము (intervention) చేసుకొనుట జరుగుతుంది.

సర్వనాశనము వైపుకు వెళ్ళిన మనిషే, తిరిగి నిర్మాణాత్మక దిశవైపు వస్తాడని ఆశిస్తాము. అటువంటి సుధారాత్మక (రచనాత్మక) ఉపాయములు, మనిషి ఈ కొద్దిరోజులబట్టి చేస్తున్నాడు. కానీ, అవి అనుకున్నంత స్థాయిలో లేవు. ఇటువంటి

పరిస్థితులలో అన్ని కోణాల నుండి పరిస్థితి చేయిదాటినపుడు భగవంతుడు కలుగజేసుకుంటాడు. పాడుచేసినవాడే బాగుచేస్తాడు అనే ఆశ వుంటుంది. ఈరోజులలో నిర్మాణాత్మక ప్రక్రియ పరోక్షజగత్తులో జరుగుతోంది. సమయము వచ్చినపుడు సామాన్యజనులుకూడా దాని ప్రత్యక్షరూపాన్నిచూడగలుగుతారు.

**దేశపటములో ఊహించని మార్పులు**

ఈనాడు ప్రపంచము మూడవ ప్రపంచయుద్ధము కొఱకు తయారౌతుంటే దానికి కారణము, కొన్ని వర్గముల శాసన ప్రవృత్తి. ఇది ఎప్పటినుండి మొదలయ్యింది అని చర్చించినపుడు అది నిరర్థకమే అవుతుంది. కానీ జరుగుతున్నది ఏమిటి అంటే సమర్థ సమూహములు భూమిని తమ ఆధీనములో వుంచుకొని అక్కడున్న దుర్బల వ్యక్తుల శోషణ ఆరంభించారు. క్లుప్తంగా ఇదే శాసనతంత్రము. పురాతన కాలమునుండి ఈనాటివరకు కొద్దిపాటి తేడాలతో ఇలాగే నడుస్తున్నది.

జపాన్ మీద వేసిన రెండు బాంబులవలన అది ఆత్మసమర్పణ చేసుకున్నందు వలన శాసకులలో ఉత్సాహము ప్రబలి పైన చెప్పిన శాసనవిధానాన్ని అనుసరిస్తున్నారు. ఈ పద్ధతే విషవృక్షము. ఈ పద్ధతి ఆదరణలో వున్నంతవరకు తాత్కాలిక సాధనాలతో అనురూపంగా యుద్ధాలు జరుగుతూనే వుంటాయి. ఈనాడు ఇంతగా చింతిస్తున్నామంటే, అణ్వాయుధాలవల్ల చాలా విస్తృతమైన వినాశనము జరిగే సంభావన వున్నది. ఒకవేళ దీనిని తప్పించగలిగినా ఇతర సాధనాలతో యుద్ధాలు జరుగుతూనే వుంటాయి. దీనికి మూల కారణము సమర్థవర్గముల ద్వారా దుర్బలవర్గముల శోషణ. దీని ఆధారంగానే ఈనాడు దేశముల విభజన రేఖలు ఏర్పడ్డాయి. ఇలా జరిగి యుండకపోతే దేశముల విభజన, భౌగోళిక వీలు ఆధారంగా జరిగివుండేది. అంతేగాక వెనుకబడ్డ సముదాయానికి ప్రగతి సాధించిన సముదాయాలు చేయూతనిచ్చి వారిని ముందుకు తీసికెళ్ళే బాధ్యతను నిర్వహిస్తువుండివుండేవారు. సమర్థులెపుడూ తక్కువగానే వుంటారు. అసమర్థులు అధికంగా వుంటారు, అందువల్ల ఎక్కువమంది మార్గదర్శనము, వారిని పరిష్కరించే బాధ్యత, ప్రగతివంతులైన అల్పసంఖ్యాలవర్గమే చేయవలసివస్తుంది. కానీ ఇప్పటి పరిస్థితులు అలా ఎక్కడున్నాయి? కొద్దిమంది ప్రతిభావంతులు తమ బుద్ధిబలము, సాధనబలము, జ్ఞానబలము, శాసనబలముల

వల్ల ఇష్టము వచ్చినంత స్థలాన్ని ఆక్రమించి దానిని తనది అంటున్నారు. ఇది అడవిరాజ్యము అని అనిపించుకుంటుంది. బలవంతుడిదే రాజ్యమన్న యుక్తి చరితార్థమౌతుంది. ఈనాడున్న దేశముల విభజన వాటిపైన కొన్ని సమూహాల ఆధిపత్యమే ఈనాటి అనేక సంఘర్షణలకు మూలకారణము.

అణ్వాయుధాల ప్రయోగము చేయకపోయినా సమర్థుల ద్వారా దుర్బలుల శోషణ జరుగుతూ వున్నంతవరకు యుద్ధాలు అనివార్యము. ఎవరికి ఎంత బలముంటుందో వారు అంతగా తమకంటే క్రిందివారిని బెదిరించడము, తమ గుప్పెట్లో వుంచుకోవడము జరుగుతుంది. ఈ స్థితిలో అనేకమందిలో మహత్వాకాంక్షలు ప్రోదిచెంది, వీలుచూచుకుని బహిర్గతమౌతాయి. సంస్థలు చీలిపోతూంటాయి.

సామంతయుగంలో ఇదే జరిగింది. ఎవ్వరివద్ద ఎంతమంది ఎక్కువ బందిపోట్లు వుండేవారో వారు అంతగా ఇతర రాజ్యములను దోచుకునేవారు. ఈనాడు విధానాలు మారాయి. వెనుకటి వలె యుద్ధాలు బహిరంగంగా జరుగుటలేదు. యుద్ధాంతాలకు సిద్ధాంతవాదమనే ముసుగులు కప్పుతున్నారు. కానీ తథ్యములన్నీ ఒకటే. ఒక సమర్థవర్గము యేదోవిధంగా ఇతరులను తమ ఆధీనంలో వుంచుకునే ప్రయత్నాలు కొనసాగిస్తునే వున్నది.

దేశపు టెల్లలు కొన్నివేల సంవత్సరములనుండి అలవాటుకి గురి అగుటచే అది స్వాభావిక మనిపిస్తున్నది. ఎవరు, ఎక్కడ అధికారము సంపాదించుకున్నారో అది వారి న్యాయోచిత అధికారము అనిపిస్తోంది. కానీ నిజానికి ఔచిత్యము మరియు న్యాయాన్ని దృష్టి యందుంచుకుంటే పరిస్థితి ఇంకోలా దర్శనమిస్తుంది. పృథ్వీమీద వుత్పన్నమయ్యేవి భూమిపుత్రు లందరకు సమానంగా ఎక్కడ లభిస్తున్నాయి? గరిష్టులు తమ సుఖాలను, స్వేచ్ఛను తగ్గించుకొని కనిష్టులకు ఎక్కువ సుఖాల నందివ్వటానికి ఎక్కడ ప్రయత్నశీలురౌతున్నారు? ఇదే జరుగుతూవుంటే వర్గవిభజన జరిగి విభిన్నక్షేత్రాల మధ్య అధికారము కొరకు పోట్లాట ఎందుకు జరుగుతుంది? భూమి అంతా అందరికి చెంది, అందరూ సమానంగా లాభాన్ని పొందగల్గేవారు. దేశం పేరుతో, విభజనరేఖలు వుండేవి కావు. ఒకవేళ వున్నా దానికి కారణము వర్గవాదముగాక, భౌగోళిక, రవాణా సౌకర్యాలకోసము వుండేది.

ఖనిజతైలం(Mineral oil) మధ్య ప్రాక్, అరబ్ దేశాలలో దొరుకుచున్నది. అందువలన దానిపై ఆధిపత్యము వారికి మాత్రమే వున్నది. కానీ భూమి అందరిదీ అగుటచే ఆ సంపదపై స్వామిత్వము అందరికీ చెందాలి. ఆఫ్రికా, అమెరికాలలో వుపయోగించబడని ఖాళీ ప్రదేశములు చాలా ఎక్కువగా వున్నాయి. చైనా, భారతదేశం వంటి జనసంఖ్య ఎక్కువగా గల దేశాలలో తగినంత భూమి లేకపోవుటచే అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ విశ్వమంతా ఒక కుటుంబమైనప్పుడు భూమియావత్తు అందరికీ చెందాలి. భూమినుండి జనించిన ఉత్పత్తి అంతటిలోను సమాన లాభాలు అందరూ పొందాలి. ఒక క్షేత్రానికి చెందినవారు తమ ఆధిపత్యాన్ని అచటగల ఉత్పాదనలమీద చూపించి దానిని తమ గుప్పెట్లో పెట్టుకొనుటకు ప్రయత్నిస్తూండటం వలన అనీతికి బీజారోపణ గావించబడుతోంది. అనీతి యొక్క చాలా పెద్ద లోపము ఏమంటే పెద్దవారు, చిన్నవాళ్ళను మ్రింగేస్తారు. ఈ మానసిక పరిస్థితి వున్నంతవరకు చిన్న పెద్ద యుద్ధాలు జరుగుతూనే వుంటాయి.

ఇంతకుముందు వెనుకటి పుటలలో తెలిపినట్లు దైవీశక్తులు వ్యక్తులను వెనుకకు మరలు, వెనుకకు మరలు అని యేదోవిధమైన రాజీని కుదర్చటానికి ప్రయత్నిస్తాయి. కానీ ఇపుడు ముందుకొస్తే జాగ్రత్త! అనే ఉద్ఘోషణ ఇరువైపులా ఉచ్ఛైస్వరంలో వినిపిస్తోంది. ఇలాంటి పరిస్థితులలో తమ అస్థిత్వాన్ని పూర్తిగా కోల్పోకుండా వుండాలనుకునేవారు ఇంగితజ్ఞానాన్ని వుపయోగించి ధైర్యంగా వెనుకకు మరలవచ్చును. ప్రస్తుత యుద్ధమును నివారించవచ్చు. యుద్ధము సునిశ్చితంగా జరుగదు అనే నా భవిష్యద్వాణి నిజమై తీరుతుంది. గురిపెట్టియున్న I.C.M.B లు వుపయోగించబడవు. కానీ దీనివల్ల యేమౌతుంది? యుద్ధమంటే మందుగుండునుమాత్రమే వుపయోగించుట కాదుగదా! నిజమైన యుద్ధము ఆర్థికమైనది. ఈ లోటు నేటి దేశవిభజన రేఖలున్నంతవరకు పూడ్చబడదు. రేపు కాకపోయినా ఎల్లుండైనా క్రొత్త స్వరూపాలు దాల్చి రకరకాల యుద్ధాలు జరుగుతునే వుంటాయి, ఒకవిధంగా నాశనము జరుగకపోతే వేరొకవిధంగా నాశనము జరిగితీరుతుంది. మరి యుద్ధాల మధ్య విరామం వల్ల ఏమి సమాధానం పొందగల్గుతాము.

ఈనాడు సమస్యలన్నింటికీ జవాబులు విడివిడిగా అప్పుడప్పుడు భాగాలుగా కాకుండా ఒకేసారి లభిస్తుంది. అణుయుద్ధము ఆగిపోవటమేగాక వర్గాలు, రాజనీతిజ్ఞులు, తమతమ సామర్థ్యానుసారము ఆక్రమించుకొన్న దేశవిభజన రేఖలన్నీ చెదిరిపోతాయి.

ఈనాడు ప్రపంచపటములో ఏ దేశం ఎక్కడ కనిపిస్తున్నదో అవేమీ అచ్చట కనపడవు. ఒక 'విశ్వరాష్ట్రము' నిర్ధారించబడి దానికి కావలసిన శాసన, పారిశ్రామిక, రవాణాసౌకర్యాలకు అవసరమయ్యే విభజన జరుగుతుంది.

వినుటకు, ఆలోచించుటకు ఇది అసంభవంగా తోస్తుంది. అమెరికా తన అధీనంలో వున్న భూమిని ఎందుకు వదులుకుంటుంది? రష్యా తన మిత్రమండలిలో వున్న ఇంతమంది సభ్యులను ఎందుకు జారవిడుచుకుంటుంది? చైనా ఆధీనంలో వున్న క్షేత్రాన్ని మరల వర్గీకరించటానికి ఎందుకు ఒప్పుకుంటుంది? చమురు ఉత్పాదన గావించే దేశాలు ఇతరులకు వాటిలో ఎందుకు భాగము నిస్తాయి? ఎవరూ స్వేచ్ఛగా ఇందుకోసం ఒప్పుకోకపోవచ్చు. ముఖ్యంగా సమృద్ధిగానున్న సమర్థదేశాలు, ధనహీనదేశాల గోడును ఎందుకు పట్టించుకుంటాయి? వారికి విశ్వపునర్విభజన చేసి వ్యవస్థీకరించడానికి ఒత్తిడిని గొనితెచ్చే సామర్థ్యమేది? ఈనాటి పరిస్థితులలో పైనచెప్పిన పరివర్తన జరగడం అసంభవము అనిపిస్తుంది. కానీ మనిషి తన కాలంలో ఆలోచించినది భవిష్యత్తులో జరిగితీరాలని లేదు. దేశ భౌగోళిక, ఆర్థిక బౌద్ధిక స్థితులలో క్రిందటి సంవత్సరాలలో వచ్చిన మార్పును చూచి ఆశ్చర్యచకితులవ్వాల్సివస్తుంది. మొదటి ప్రపంచయుద్ధము తర్వాత, రెండవ ప్రపంచ యుద్ధము, దాని తర్వాత రాబోయే మూడవ ప్రపంచయుద్ధము మధ్యన వచ్చిన మార్పులు ఆర్థిక, రాజనీతిక దృష్టిలో చూస్తే అద్భుతమైనవి. ఈ మారడం ఆనాటి వ్యక్తులకు చెప్పివుంటే నమ్మియుండేవారు కారు. హిట్లరు యొక్క ఉత్థాన-పతనాల మధ్యరోజులలో యూరోపులో వచ్చిన మార్పులు ఎవరూ ఊహించలేనట్టివి.

యుద్ధాల నిరాకరణ ఈసారి ఖచ్చితంగా జరిగితీరుతుంది. అణ్వాయుధాలు, రసాయనిక మారణాయుధాలు వుపయోగించకుండా వుండటమనే పరిస్థితులకు దైవీశక్తులు దిగిరావల్సిన అవసరము లేదు. మనిషి యొక్క స్వంత తెలివితేటలు చాలును. భగవంతుని జోక్యము వలన యుద్ధము ఆగిపోతే సరిపోదు. ఈనాడున్న

దేశాల ఎల్లలు మాయమయ్యాయి. దానికి ఆధారభూత కారణాలు కూడ మటుమాయ మవ్వాలి. రాబోయేకాలంలో భూమి రూపురేఖలు అలాగే వున్నప్పటికీ దానిలో కనిపిస్తున్న అనేక చిన్న -పెద్ద దేశాలు వుండవు, కనిపించవు. 'ఒకే విశ్వం-ఒకే రాష్ట్రం' అనే కల్పన ఎప్పటినుండో వున్నది. ఈసారి అది కచ్చితంగా కార్యాన్వితమైతీరుతుంది.

ఈనాడు సాధనాలపరంగా, జ్ఞానపరంగా, అనుభవ అభ్యాసదృష్టిపరంగా వెనుకబడ్డవారు అధికసంఖ్యలో వున్నారు. సంపత్తి, బుద్ధిగలవారి సంఖ్య చాల తక్కువ. పెద్దలు ఆలోచించడము మొదలుపెట్టాలి. సామర్థ్యపరంగా తక్కువ, సంఖ్యాపరంగా ఎక్కువ వున్నవారి బాధ్యతలు కుటుంబంలో తీసుకున్నట్లు తీసుకోవాలి. వారి బలహీనతలను, వివశత్వమును వుపయోగించుకొనుట అనే అలవాటుపడిన రీతిని పరిత్యజించాలి.

దైవీకార్యాలను చమత్కారాలంటారు. ఘోర అంధకారంలో ఎక్కడినుండో వేడిగోళాన్ని ఆవిర్భవింపచేస్తారు. నిరంతరము చూస్తూవుండటం వలన అది ఒక గొప్ప విషయంగా అనిపించదు. చూస్తూవుండగానే ఆకాశం మేఘావృత్తమై, వర్షించి పృథ్విని ముంచెత్తుతుంది. అంతా ఆశ్చర్యకరమైన, సర్వనాశనానికి దారితీసే యుద్ధపరిస్థితులను మళ్ళించగలిగితే దేశాల వర్తమాన ఎల్లలు ఎంత అస్వాభావికమో, అహితకరమో తెలుస్తుంది. పరిస్థితులలో మార్పు ఏ మురాకి పెద్దమాంసపుముద్ద వస్తుందో అనే ఆలోచనలో కాక, మనిషి ఈ భూమిమీద ఆనందంగా ఎక్కువకాలం మనగలగటం ఎలా, అనే ప్రయత్నాలు జరగాలి. నిరంతరము సమస్యల వలయంలో వుండటం బదులు అందరూ ఒకసారి శాంతచిత్తులై దీర్ఘకాలిక నిర్ణయాలు తీసుకోవాలి. ఇక్కడ ఒకటి గుర్తుంచుకోవాలి. ఈసారి ఒకొక్క సమస్యకు వేరువేరు పరిష్కారాలు ఆలోచించకుండా అన్ని సమస్యలకు ఒకేసారి పరిష్కార మార్గాలు ఆలోచించాలి.

వ్యక్తి ఖండితంగా వుండడు. ఒక జాతి, లింగ, వర్ణ గోడల మధ్య ఇరికించలేము. ఈవిధానంలో భూమి ఒక సముదాయం వలన ఆక్రమించబడి వుండటం వలన అది వారిది అవదు. పాత నిర్ధారణలమీద ఆధారపడి వుండం. చిర-పురాతనమును చిర-నూతనంగా మార్చవలెను. పృథ్వి ఏర్పడి మానవ వుత్పత్తి జరిగినపుడు దేశములు-జాతి అనే విభజన లేనేలేదు. మనిషి తన వీలు, అవసరాన్నిబట్టి ఎక్కడికైనా వెళ్ళి

రాగలిగేవాడు. జీవనోపయోగ పరిస్థితులు వున్నచోట స్థిరపడేవాడు. మనిషి అలవాటును 'కూడదీసుకోవడం' వేర్పాటు కాదు. అందువల్ల కుటుంబము, పేట, గ్రామాలు ఏర్పాటు చేసుకొనుట మొదలెట్టాడు. కానీ ఇప్పుడు ఏమి మార్పు వచ్చిందని కలసిమెలసి పంచుకొని తినలేకపోతున్నారు? ఎక్కువ కూడబెట్టినవాడు ఇతరుల ఈర్ష్యకు లోనవుతున్నాడు. అతను ఎక్కువ నష్టపోతాడు. ఎవరు కలవారో, ధనవంతులో వారు పుణ్యాత్ములు, ఈశ్వరుని కృపకు పాత్రులు అనే నానుడి, భావన ఇంక వర్తించదు.

నిజంగా ఇది కష్టసాధ్యమే. యుద్ధం ఆపడంకూడా కష్టమే. యుద్ధం ఆపడం అసంభవమనిపిస్తే ఆ శృంఖలలోనే ప్రపంచము యొక్క క్రొత్త మ్యాప్ నూతన విధానాన్ని కూడా కలుపుకోవాలి. ఇప్పుడైనా వ్యవస్థ జీర్ణ-శీర్ణమైపోయింది. ఎంత బాగుచేయాలన్నా అతికించాలన్నా సాధ్యం కాదు. మొత్తము విధానంలోనే పరిపూర్ణ మార్పు చేయాలి.

శాసనాధ్యక్షులను యుద్ధాలగురించి ఆలోచించకుండా వుండటానికి నేను బాధ్యులను చేస్తాను. ముందుకేసిన అడుగులను వెనుకకు త్రిప్పమంటాను. కత్తులను తిరిగి ఒరలో పెట్టిస్తాను. అంతేగాక మనీషుల ద్వారా ఈనాటి విశ్వసంహారణము అనుపయుక్త మని ఘోషణ చేయిస్తాను. చిరపురాతన వ్యవస్థయొక్క చివరిక్షణాలు ఇవి. దానిని భూస్థాపితము చేసి ఈనాటి పరిస్థితులకు అనురూపమైన నూతన నిర్మాణము చేపట్టాలి అని చెప్పిస్తాను. ఒకే ప్రపంచము, ఒకే రాష్ట్రము అనే మాన్యత ఇపుడు ఒక సిద్ధాంతము మాత్రమేగాక, వాస్తవరూపం దాల్చుతుంది. దానికి తగిన రూపకల్పన జరిగి, సంపూర్ణ విశ్వమానవ ఏకత్వము ఏర్పడుతుంది. దీనికొరకు విశ్వఆలోచనావిధానంలో ఎంత తీవ్రమైన మార్పులు వస్తాయంటే దానిని తలక్రిందులుగా నున్నదాన్ని త్రిప్పి సరిచేయుట అనవచ్చు.

(నెపోలియన్ బోనాపార్టీ అప్పుడు ఒకవిద్యార్థి. అతను వుండటానికి ఒక మంగలి ఇంట్లో గది అద్దెకు తీసుకున్నాడు. అతనికి ఒక అందమైన కూతురు వుండేది. ఆమె 'నెపోలియన్' ని తన ఆకర్షణలో పడవేసుకోవాలని అనేక ప్రయత్నాలు చేస్తువుండేది. నెపోలియన్ ఉపేక్షించి తన మానాన తను చదువుకునేవాడు. రోజులు గడిచాయి. నెపోలియన్ సేనలో చేరాడు. బాల్యంలో సంయమన జీవితం వలన శారీరక శక్తి, బుద్ధి, కౌశలాలకి కొదవలేదు. అందువల్ల 25 సంవత్సరముల అల్పప్రాయంలోనే సేనాపతి

అయ్యాడు. ఒకసారి అతను తను చదువుకున్న విద్యాలయానికి వెళ్ళాడు. ఆ యువతిని కూడ కలసి, -గుర్తున్నానా? అని అడిగాడు. ' ఆ వర్తి పుస్తకాల పురుగువి' అన్నది. అప్పుడు నెపోలియన్ అన్నాడు, ' నిజమే నీ ఆకర్షణకు లోనైవుంటే ఈనాడు సేనాపతిగా నీ ముందు వుండేవాడినికాదు.'

**రాజతంత్ర అర్థతంత్రములలో మార్పు:**

ఈనాడు శాసనతంత్రము సర్వశక్తివంతమైనది. సాధించిన ప్రగతికి ప్రశంస, నేటి దుష్ప్రవృత్తులకి నింద, శాసనతంత్రమే స్వీకరించవలసి వుంటుంది. పరివర్తన కాలంలో తన వ్యవస్థను ఆచరణ సూత్రాలను పూర్తిగా మార్చుకోవలసి వుంటుంది.

రాజ్యసత్తాలో భాగం పంచుకోనివారు, దానిలో ఆసక్తి వున్నవారు రాబోయే రోజులలో కొన్ని ప్రవాహాలను గమనిస్తారు. వాటికి అనుకూలంగా సమయం వుండగానే తమను మార్చుకుంటే మంచిది. ఈ సందర్భంలో మొదటి నిర్ణయము - యుద్ధము చేయము అని నిర్ణయించుకొనుట. ఏ దిశలో ఆలోచిస్తామో దానికి తగిన మార్గము కచ్చితంగా దొరుకుతుంది. యుద్ధ మంటే సామూహిక ఆత్మహత్యా ప్రయత్నము అని గుర్తించాలి. న్యాయరక్షణకు, అనౌచిత్య నివారణకి యుద్ధము ఒకటే మార్గం కాదు. ఇంకా అనేక మార్గాలున్నాయి. అవన్నీ త్వరలోనే బహిర్గతమౌతాయి. మనం వీటిని సమర్థించుటకోసమే తయారుగా వుండాలి.

రాజనీతిజ్ఞుల మధ్య నున్న రెండవ సమస్య 'క్షేత్రవాదము.' దేశభక్తి పేరుమీద కేకలు పెట్టవద్దు. ఒకే విశ్వము, ఒకే రాష్ట్రం గురించి ఆలోచించండి. నా దేశం అప్పుడు ఎక్కడ వుంటుందని యోచించకండి. ఇప్పుడాలోచించవలసినది శాసనము ఎవరి చేతిలో -ఎంతమంది చేతిలో వుంటుంది అన్నదే. దీనికి సంబంధించిన ఆచరణ యోగ్యమైన సూత్రాలను ఏర్పరచుకోవాలి. యోగ్యులకు మాత్రమే ఈ బాధ్యత అప్పగించాలి. ఈనాటి ప్రచారము ఖర్చుతోకూడిన ఎన్నికల పద్ధతిలో మార్పు తీసుకొచ్చి ఇంగితజ్ఞానము, బాధ్యత గలవారుమాత్రమే సంచాలన వ్యవస్థ నేర్పరచగలిగేటట్లు చేయాలి. సర్వసాధారణులకు, స్థానీయ, పంచాయతీ స్థాయి సమితులు ఏర్పరచుటకు మాత్రమే హక్కు వుండేది. పెద్ద బాధ్యతలను చేపట్టేవారిని ఎన్నుకోవటానికి ఓటుహక్కు యోగ్యత గలవారికిమాత్రమే వుండేది. అందరూ ఓటు వేయడం దీనికి అవసరము

లేదు. విచారశీలుర ఓటును పొందగలిగేవారే శాసనతంత్రంలోకి వెళ్ళాలి. ఎన్నికల కోసము డబ్బును ఖర్చుచేసే పరిస్థితి వుండకూడదు. ప్రభుత్వమే దీనికి తగిన ఏర్పాట్లను చేయాలి. లేక ప్రజలే ఆ ఖర్చును భరించాలి. పార్టీలు ఎన్నికలలో పాల్గొనేబదులు దేశంలో ఒకే ఒక ప్రభుత్వపార్టీ వుండాలి. దానిద్వారా ఎన్నుకోబడ్డ శిష్టవ్యక్తులే శాసన తంత్రాన్ని నడపాలి. ఉన్నతపదవుల నలంకరించుటకు పరీక్షలలో ఉత్తీర్ణతే చాలదు. ప్రతిభ, యోగ్యత, నిజాయితీ అనే గీటుఱాయిపైన పరీక్షింపబడాలి.

ఈనాటి రాజనీతిక క్షేత్రంలో పైన చెప్పిన పరివర్తనాల పెనుగాలులు వీస్తాయి. దైవీ చేతనత్వము దీనికి తగిన సానుకూలతను ఉత్పన్నము చేస్తుంది. మనుష్యుల ఆలోచనలు ఈ సంభావనల వైపు స్వయంగానే పరిణమిస్తాయి. ఈ రాజనీతిక క్షేత్రాన్ని ప్రభావితం చేయటానికి మనీషులు, అర్థశాస్త్రజ్ఞులు -వీరిరువురూ క్రొత్త, ప్రౌఢ ఆలోచనలను అందజేస్తారు.

రాజనీతి తర్వాత రెండవ సమర్థక్షేత్రము - అర్థతంత్రము. ఈనాడు అర్థతంత్రము ఎక్కువ లాభాలు ఉత్పాదన చేయటానికి స్వచ్ఛందంగా వున్నది. ఏవైనా నిరోధక నియమాలున్నా అవి నామమాత్రానికే. సామాన్యజనుల వాసనాత్మక మానసిక చింతనను ప్రోదిచేసి డబ్బులు చేసుకునే వ్యవస్థని ఇటు శాసనము ఆపలేకపోతున్నది, అటు ప్రజలు ఆపలేకపోతున్నారు. ఈనాటి సాహిత్యము, కళ, చలనచిత్రములు కురుచి(bad taste)ని ఉత్పాదన చేసేవిగానే వున్నాయి. రాబోయేరోజులలో ఈవిధమైన ఉపార్జన జరుగనివ్వబడదు. మత్తుకలుగజేసే పదార్థాలుతయారు చేయడం కూడ మానవుని మౌలిక (Fundamental)అధికారమనే వాదనకు విలువవుండదు. ఒక ఉత్పాదన ప్రజలకు హితమైనది అని నిరూపించబడిన తరువాతే దాని నిర్మాణానికి, అనుజ్ఞ ఇవ్వబడుతుంది. ప్రజల నిత్యావసరానికి కావల్సిన ప్రముఖ వస్తువులన్నీ కుటీర పరిశ్రమలుగా తీర్చిదిద్దబడతాయి. వాటిని ఆధారిత సహకారతంత్రపద్ధతి (Co-operative basis) క్రింద పెద్దపెద్ద వుద్యోగపతులు పోటీకి రాని పరిస్థితి కల్పించ బడుతుంది. వస్త్రపరిశ్రము, నిత్యావసరవస్తువులు, చిన్నచిన్న పరిశ్రమలు, చిన్నచిన్న నగరాలకు తరలింపబడతాయి. దానివల్ల నిరుద్యోగసమస్య వుండదు. కుటీర-పరిశ్రమల్లో తయారుచేయలేని వస్తువులని మాత్రమే పెద్ద కర్మాగారాలలో చేయనిస్తారు.

ఈనాడు దిగుమతి చేసుకునే పదార్థాలు చాల తక్కువ. ఉన్న కొద్దివికూడా ఇంకా బాగా తగ్గిపోయి సమాప్తమైపోతాయి. త్వరలోనే అన్ని దేశాలు తమకు కావల్సిన సామాగ్రిని తామే తయారుచేసుకోగలుగుతాయి. ముడిసరుకు మాత్రమే ఇటు-అటు తెచ్చుకొనవలసివస్తుంది. అందువలన ముడిసరుకునిమాత్రమే దిగుమతి చేసుకొనుట మంచిది. దీనివల్ల పెద్ద నగరాలలో పెద్ద పరిశ్రమలు వుండుటవల్ల ఏర్పడే అనేక సమస్యలను నివారించవచ్చు. నగరాలలో పెరుగుతున్న జనసంఖ్య ఒత్తిడి తగ్గుతుంది. నీరసముగా వున్న గ్రామాలు తిరిగి బలాన్ని పుంజుకుంటాయి.

ఈనాటి ధనకుబేరులు ఎక్కువ లాభాలను ఇచ్చే పరిశ్రమలను స్థాపించడమే మంచిదనుకుంటున్నారు. ఈ ప్రవృత్తి త్వరలో మార్చవలసియున్నది. పెద్ద పెద్ద పరిశ్రమలలో ఇరుక్కునియున్నవారికి సమస్య వున్నది. సమయము వుండగానే వారు మారితీరాలి. మొండితనానికి పోతే ఒకేసారి వేటుపడినపుడు తట్టుకోలేరు. శాసనవ్యవస్థ, బ్యాంకులు, పెద్ద పరిశ్రమలకే వీలు కలుగజేస్తున్నాయి. రాబోయేరోజులలో ఇది జరుగదు. సహకారసంఘాల (Co-operative basis ) ఆధారంగా చిన్నచిన్న నగరాలలో కుటీరపరిశ్రమల వ్యవస్థ నిర్మించబడుతుంది. ధనాధ్యక్షులకు ఇవ్వబడుతున్న హెచ్చరిక ఏమిటంటే ఒక హద్దువరకే లాభాలు పొంది వ్యాపారం చేసుకొనండి. సంపాదనలో లాభాంశము యొక్క హద్దు వుండాలి. దానికి శ్రామికులకు కూడ వంతునివ్వాలి. అప్పుడు కాలము మారినపుడు వారికి బాధ వుండదు. రాబోయేరోజులలో అర్థతంత్రము ఇలాగే నడుస్తుంది. ఇటువైపే తిరుగుతుంది. ఈ సంభావనను భవిష్యద్వాణిగా గుర్తుంచుకొని పెద్ద పరిశ్రమలతో సంబంధమున్నవాళ్ళు తమ వ్యవస్థను ఇప్పటినుంచే మార్చుకోవడం మొదలుపెట్టండి.

అర్థతంత్రములో ఇంకొక విషయమును గమనించండి. సాధారణజనుల మీద మోపబడ్డ కొన్ని బాధ్యత (ఉత్తరదాయిత్వము) లను సమాజము బాధ్యతగా తనమీద వేసుకోవాలి. ముఖ్యంగా విద్య చికిత్స మొదలైనవి. ఈనాడు ధనికులు, తమ కుటుంబ నిర్వహణకి అవసరమైనదానికంటే ఎక్కువ కూడబెడుతున్నారు. వీరి స్థాయిలలో ఆకాశము-పాతాళము అంత తేడాలున్నాయి. రాబోయేరోజులలో సాధారణ జనుల అతిరిక్త బాధ్యతలు సమాజతంత్రమే మోయవలసివుంటుంది. దీనికొఱకు వ్యక్తి

ఉత్పాదకబాధ్యత స్వీకరిస్తే, శాసనతంత్రము పంపిణీబాధ్యతలను మోయాలి. వ్యక్తి తన సామర్థ్యానుసారము పనిచేయటానికి ఒత్తిడి చేయబడాలి. సంపాదించినదంతా తన జేబులోనే పెట్టుకోవటానికి అధికారం ఉండకూడదు. సగటుస్థాయిలో జీవించడము అలవాటు చేసుకోవాలి. ఈనాడు ఎవరైనా ఎంతైనా ధనమును ఆర్జించవచ్చు. తన కిష్టమైనట్లు ఖర్చుపెట్టవచ్చు. రేపటిరోజులలో ఈ పరిస్థితి వుండదు. పెట్టుబడంతా ఒక వ్యవస్థ దగ్గర ఏకత్రితమౌతుంది. వ్యక్తియొక్క ప్రతి ఉచితమైన అవసరము ఆ వ్యవస్థ చేకూర్చుతుంది. వ్యక్తిగత సంచయము, ఇష్టమొచ్చినట్లు అపవ్యయము చేయుటకు ఎవ్వరికీ స్వాతంత్ర్యము వుండదు. దీనివల్ల దుర్వ్యసనములు, అపరాధములు తగ్గుతాయి. సమాజములో ఈనాడున్న అనేక దుష్ప్రవృత్తులకు కారణము స్వతంత్ర ధన ఉపార్జన. దానిని ఇష్టమొచ్చినట్లు ఖర్చుపెట్టగలిగే వీలు. దుష్ప్రవృత్తులను తగ్గించటానికి రక్షకభటులు, సేన, న్యాయస్థానాలు సరిపోవు. ఈనాడున్న ధనసంబంధమైన స్వేచ్ఛ మీద అంకుశము ఏర్పడాలి. రాబోయే అర్థతంత్ర స్వరూపము ఇలాగే వుంటుంది.

ఈనాడు ప్రపంచములో అనేక ఆర్థిక పద్ధతులు ప్రచారములో వున్నాయి. రాబోయేరోజులలో ఒకటే వుంటుంది. దీనినే బృహత్పరివార వ్యవస్థ అంటారు. కుటుంబములోని సంపాదిస్తున్న వ్యక్తులందరూ తమ ఆదాయాన్ని ఒకచోట జమచేస్తారు. అందులోనుంచి ప్రతి చిన్న, పెద్ద వ్యక్తులు తమ అవసరానిబట్టి వుపయోగించుకుంటారు. ప్రపంచము రాబోయేరోజులలో ఒకే కుటుంబంగా మారబోతున్నది. అన్ని దేశాలు తమ భూమిని, సంపదను విశాల విశ్వకుటుంబంలో విలీనం చేస్తాయి. ఇలాగే వ్యక్తులు తమ ఆదాయాన్ని సమాజ భాండారంలో జమ చేయాలి. ఇది కచ్చితంగా జరిగితీరుతుంది అన్నది గుర్తుంచుకోవాలి.

ఇది ఎప్పటికి జరుగుతుంది. ఈ సందర్భంలో యుగసంధి యొక్క రానున్న పదహారు సంవత్సరముల చర్చ జరుగుతుంది. ఇది నిరర్థకము కాదు. అనుపయుక్తమైనది కటిగిపోతూ వుంటుంది. ఉపయుక్తమైనది రూపుదాలుస్తూవుంటుంది. తెలివైనవారు పరివర్తన యొక్క పుర్వాభాసము పొందుతారు. సమయము వుండగానే తమ ఆలోచనావ్యవహారాలను, క్రియాకలాపాలను తదనుసారంగా మార్చుకొనుట

మొదలుపెడతారు. దీనివల్ల ఆకస్మిక మార్పులయొక్క shock వారు తట్టుకోవాల్సిన అవసరము వుండదు. మొండివారు, ఇప్పుడు నడుస్తున్నదే అనాది, అనంతము అనుకునేవారు, మారుతున్న పరిస్థితులకు అనురూపంగా తమను తాము తీర్చిదిద్దుకోలేక కష్టాలలో పడతారు.

ఈనాటి ప్రపంచము చాలా గందరగోళంగా వున్నది. గత 300 సంవత్సరాలలో వైజ్ఞానిక, ఆర్థిక, రాజనైతిక, సామాజిక పరివర్తనాలు ఎంత తీవ్రగతిలో వచ్చాయి అంటే దానిని ఒక అద్భుతం అనే అనాలి. 300 సంవత్సరాల క్రిందటి వ్యక్తి అకస్మాత్తుగా జీవిస్తే అడుగడుగునా ఆశ్చర్యచకితుడౌతాడు. రైలు, కార్, స్టీమర్, వాయుయానము, టెలీఫోన్, టి.వి., విద్యుత్తు ఎంతగా నిత్యజీవితంలో సాధారణ మయ్యాయి అంటే వీటిగురించి తెలియని వ్యక్తి అవాక్కైపోతాడు.

రానున్న 20 సంవత్సరములలో ఇంతకంటె ఆశ్చర్యజనకమైన మార్పులు వస్తాయి. ఈనాటి వ్యక్తులు ఏమి ఆలోచిస్తున్నారు, ఏమి కోరుకుంటున్నారు, ఏమి చేస్తున్నారు - వీటిని వ్రాసుంచుకుని 20 సంవత్సరముల తర్వాత ప్రపంచ పరిస్థితులతో పోల్చిచూస్తే వాటి మధ్య భూమ్యాకాశాల తేడా వుంటుంది. దీనిని ఊహించలేని వ్యక్తులు తమ తెలివితేటలు, సంపత్తి యొక్క గొప్పదనపు భ్రమలను అనేకసార్లు పోగొట్టుకునే పరిస్థితులు ఏర్పడతాయి. అంతేకాక అనుపయుక్తమైన జీవనవిధానాన్ని వదిలే ప్రయత్నాలుకూడా మొదలుపెట్టి వుంటాడు. ఒకసారి ఆలోచనాపద్ధతి మారితే క్రియాకలాపాలు మారటానికి ఆలశ్యం అవ్వదు. ఆకస్మిక మార్పులు అంత సులభం కావు. ఊహించనిది ఎదురైనపుడు వ్యక్తి గందరగోళంలో పడతాడు. స్వప్నలోకంలోకో, ఒక మాయాప్రపంచంలోకో అడుగిడినట్లు భావిస్తాడు.

లక్షలాది సంవత్సరాల్నుండి ప్రతి క్షేత్రంలోను ప్రగతి ప్రయత్నాలు జరుగుతూనే వున్నాయి. తరం తర్వాత తరం ఎక్కువ అవగాహన చూపిస్తూనేవుంటుంది. కానీ ఇప్పటివరకు జరిగినది జరుగనున్నది అద్భుతమైనదేకాక, అభూతపూర్వమైనది. 300 సంవత్సరాలనుండి ఇప్పటివరకు జరిగినది, రానున్న 20 సంవత్సరాలలో ప్రపంచం ఎటు వెళ్ళనున్నదో, ఏ రూపు దాల్చనున్నదో తులనాత్మకం (Comparative) గా పోల్చగలిగితే దాన్నొక భయంకర భూకంపంగా అభివర్ణించవచ్చు. ఇది అత్యుక్తి కాదు.

## మేధావులను కుదిపివేసే ప్రయత్నము

ఒకప్పుడు ఋషి, ముని, మనిషి, దార్శనికులు సమాజంలో సర్వోచ్ఛవర్గంగా భావించబడేవారు. వారి ప్రతిపాదన శాసనాధ్యక్షులకు, ధనాధ్యక్షులకు, అన్యోన్య విశిష్ట వర్గములకు మాన్యమయ్యేది. వారి మాటలను పెడచెవిని పెట్టే దుస్సాహసము ఎవరూ చేసేవారు కాదు. ఎందువల్లనంటే సమయానుకూల మార్గనిర్ధారణలో వారి సామర్థ్యము, వర్చస్వం(వర్చస్సు) అసాధారణము.

దార్శనికులు మొదటి వర్గములోకి వస్తారు. వీరు శాస్త్రము రచించి ఆ కాలపు సమస్యలకు సమాధానాలు ఇచ్చేవారు. ప్రవచనాలు ఇచ్చే 'వ్యాసపీఠము'ల మీద వీరి అధికారము వుండేది. రాజునుండి నిరుపేద వరకు వీరిపట్ల అసామాన్య మాన్యత వుండేది. ఈనాడుకూడా ఈ వర్గం రచయితలుగా, కవులుగా, కళాకారులుగా ఒక స్థాయిగాని, లక్ష్యంగాని లేని స్థితిలో వున్నారు. వారిలో ఎక్కువమంది ధనవంతులకు భట్రాజులుగా వుంటున్నారు. అలాగే వారు ఏమి ఆలోచించి ఏమి వ్రాయమని నిర్దేశిస్తున్నారో అదే చేస్తున్నారు. ప్రచురణ కేవలము ఒక వ్యాపారమైపోయింది. అది ధనికుల చేతిలో వున్నది. అందువల్ల సంచాలకుని నీతి పాటించబడుతుంది. ఈనాడు అనేక పత్రికలు, వార్తాపత్రికలు ప్రచురించబడుతున్నాయి. పుస్తకములు కూడ అచ్చువుతున్నాయి. కానీ ఎక్కడా రచనలలో స్వతంత్ర గొంతు లేదు. స్వేచ్ఛ లేదు. ప్రచురణకర్త ఏది లాభసాటి అనుకుంటాడో అదే రచయితా వ్రాస్తాడు. ఎందువల్లనంటే రచయిత తన 'స్వామి' భావాలకు అనురూపంగా వ్రాస్తేనే ధనము లభిస్తుంది. లాభసాటి లేనిచోట ప్రచురణకర్త ధనమును వినియోగించడుకదా! రచయితకు తనదైన ప్రకాశవ్యవస్థ లేదు. ఉన్నా, ఒక్కటో అరో ప్రతిస్పర్థ(పోటీకి) తట్టుకోలేక ఎలాగో నెట్టుకురాబడుతున్నాయి. ఇటువంటప్పుడు, వీరికి కొనుగోలుదారులు లభించుట లేదు. ఇలాంటప్పుడు ఉచిత ముద్రణ వుండికూడ లేనట్లు వుంటుంది. రచయితలు, ఆలోచనాపరులు(Thinkers), దార్శనికులు ఈనాడు లేనట్లే లెక్క.

మనీషులలో రెండవ వర్గము వైజ్ఞానికులది. పురాతన కాలంలో వైజ్ఞానికుల బాధ్యత దార్శనికులే తీసుకునేవారు. భౌతికక్షేత్రంలో అభిరుచి కలిగినవారు చరకుడు, కణాదుడు, నాగార్జునుడు, యాజ్ఞవల్క్యుడు, ద్రోణాచార్యుడు భౌతిక అనుసంధానాలు

చేసేవారు. లేక వ్యాసుడు, కపిలుడు, వశిష్ఠుడు, గౌతముల వలె యుగదర్శనానికి క్రొత్త అధ్యాయాలు కలిపేవారు.

ఈనాడు పై ఇరువర్గాల పరిస్థితి అంతంతమాత్రంగానే వున్నది. వైజ్ఞానిక ఆవిష్కరణలలో సైంటిఫిక్‌రిసెర్చ్‌లో ఒక తరంవారు చాలా కృతకృత్యులై ప్రసిద్ధిగాంచారు. సాధారణ యోగ్యతలే వున్నప్పటికి సామాన్యజనులకు అసాధారణ లాభాలు ఇచ్చేవాటిని కనిపెట్టారు. ఇప్పుడు విద్యుత్తు మానవ జీవితం యొక్క అవిఛ్ఛిన్న అంగమైపోయింది. దీని తర్వాత స్థానం వాహనాలది. సైకిలునుండి రైలు, మోటర్, స్టీమర్, విమానాలు దూర ప్రయాణాలను సులభసాధ్యం చేశాయి. బరువుమోత, ఖర్చు కూడ తగ్గింది. అందువల్ల అనేకరకాల వ్యాపారాలు తీవ్రగతితో వృద్ధిచెందాయి. టెలిఫోన్, రేడియో, టి.వి.ల వుపయోగం కూడా అదేవిధంగా వృద్ధిచెందినది. ఆ యుగంలో మానవ జీవిత నిత్యావసరముల పూర్తిని వైజ్ఞానికులు చేసి అసాధారణ సహాయం అందించారు. ఉత్పాదన కవసరమయ్యే అనేక చిన్నాపెద్దా యంత్రాల ఆవిష్కరణకి కూడా మానవజాతి వారికి కృతజ్ఞతగా వుంటుంది. Pump లు మొదలైనవి ఈ శ్రేణికి చెందుతాయి.

కానీ ఈ వర్గంకూడా దార్శనికుల వలెనే తమ గరిమను వుంచుకోలేకపోయింది. ఆవిష్కర్తలకు తమదైన ఉత్పాదనా క్షేత్రం లేదు. అందువల్ల వారు ధనవంతులకొరకు పనిచేయువల్సి వచ్చింది. ఇక్కడినుండి అంతా గందరగోళమైపోయింది. చలనచిత్రపరిశ్రమలోని శిక్షణ చాలా వుపయోగకరంగా వుంటూవుండేది. కానీ దానిని వుపయోగించే తీరు చూస్తే చాలా బాధ వేస్తుంది. ముద్రణావ్యవస్థకూడ ఒక అద్భుతమైన శక్తి. కానీ ఆ క్షేత్రంలోకూడ వుపయోగపడేవి చాలా తక్కువ. పనికిరానిది చాలా ఎక్కువ ముద్రితమౌతోంది. చలనచిత్రాలు చూసేవారు, పుస్తకాలు చదివేవారు వీటినుండి దూరంగా వుంటేనే మంచిదనే అభిప్రాయమునకు వచ్చారు.

ఈరోజులలో సుమారు 50,000 మంది వుచ్చశ్రేణికి చెందిన వైజ్ఞానికులు క్రొత్తక్రొత్త ఆయుధాలు నిర్మించే పనిలో నిమగ్నమైయున్నారు. దీనివలన వీరికి పూర్తి సన్మానమేకాక, వలసినంత ధనంకూడా లభిస్తున్నది. ఇంతగా ఇతరత్రా పొందలేరు. అందువలన వారి మౌళికమైన ఆలోచనావిధానాలు మంచి మార్గంలో

వుపయోగించటానికి వీలుకాదు. సంపత్తి, సుఖసామగ్రి అంటే అందరికి ఇష్టమే. వారు దార్శనికులైనా, వైజ్ఞానికులైనా దీనికి ఇష్టపడతారు. అందువలన ఇప్పటి స్థితిని చూసి ఈ ఇరువర్గాలలో స్వతంత్ర ఆలోచనావిధానం లుప్తమైనదని భావించవచ్చును. ఇరువురూ, ధనవంతుల కొరకు మాస్టర్లకొరకు పనిచేయవలసి వస్తోంది.

ఇది దౌర్భాగ్యపూర్ణమైన దుర్గతి. దీనినుండి బయటపడటమెలా? బయటకు తీసేవారెవరు? కుటీరపరిశ్రమలకు సంబంధించిన అనేక యంత్రములు వైజ్ఞానికులు తయారుచేయవలసి వున్నది. ఇవేకాని తయారుచేయబడితే అనేకమంది నిరుద్యోగం నుండి రక్షించబడుటయేగాక అభావజన్య కష్టాలనుండి తప్పించుకోగలుగుతారు. ఇంటిలో వుపయోగపడే పిండిమర, నూనెగానుగ, చరఖా, హ్యాండులూమ్స్, కంసాలి, వడ్రంగి, కమ్మరానికి సంబంధించిన యంత్రాలు కనిపెట్టగలిగితే సామాన్య జీవితంలో సుఖం పెరగటమేకాక ఆదాయం కూడ పెరుగుతుంది. చవకగా వుండు పంపుసెట్టు కూడా అవసరమే. కాగితాన్ని తయారుచేసే పరిశ్రమను ప్రతి పల్లెటూరునందు నెలకొల్పవచ్చును. సూర్యుని వేడిమితో నడిచే కుంపట్ల వల్ల ఖర్చులేకుండా వేడినీళ్ళు పొందడమేకాక, వంట చేసుకోడానికి, ఎండబెట్టుటకు పనికొస్తుంది.

పైన కొన్ని వుదాహరణలు ఇవ్వబడ్డాయి. ఎద్దుబండ్లలో చాలా మార్పులు తీసుకొనిరావచ్చును. కార్లు, సైకిళ్ళను, నీటిద్వారా నడిపించవచ్చును. అవి ఖరీదైన పెట్రోలుకు ప్రత్యామ్నాయంగా వుపయోగపడతాయి. ఈ పనులన్నింటిని మన వైజ్ఞానికులు తయారుచేయటానికి సమర్థత కలిగినవారే. ఈ యంత్రాల ఉత్పాదన అనేది చాలా పెద్ద పరిశ్రమగా మారవచ్చు. కాని ఇటువంటి ప్రయత్నాలేవీ కనిపించటం లేదు. కుటీరపరిశ్రమల పేరుమీద జరుగుతున్న వ్యవహారం హాస్యాస్పదంగా వుండి స్థాపించినవారికి మోయలేని భారంగా మారుతున్నది. తయారుకాబడిన యంత్రాలన్నీ మనస్ఫూర్తిగా నిర్మించబడక slip shod గా తయారయ్యాయి. ఈ యంత్ర నిర్మాతలకు ఆవిష్కర్తలకు మధ్య మనస్సులో నిజమైన పారస్పరిక సంయోగము ఏర్పడి దానికి అవసరమయ్యే ధనము లభించి వుంటే ఉపభోక్తలకు అద్భుతమైన లాభాలు వచ్చివుండేవి. సహకారసంఘాల ద్వారా ముడిసరుకు ఇప్పించబడి తయారైన వస్తువులకు

వుపయుక్తమైన మార్కెట్టును ఇప్పించగలిగివుంటే పరిస్థితులు వేరొకలాగున వుండివుండేవి. అప్పుడు మనము కేవలము వ్యవసాయం మీదనే ఆధారపడివుండేవారము కాదు. పేడమాత్రమేకాక, ఇతర చవుక ప్రాకృతిక వనస్పతులు, ఎఱువులు కనిపెడుతూ వుండేవారము. పశువులకొరకు పొలాలలో అధిక దిగుబడినిచ్చే పంట, సంవత్సరం పొడవున పెరిగే గడ్డిని పెంచినప్పుడు పశుపాలన ఒక నష్టపోయే వ్యవహారంగా మిగిలివుండేదికాదు.

ఎవరు, ఎవరికి పిర్యాదు నివ్వాలి? ఈనాడు దేశమంతటా ప్రణాళికాబద్ధమైన కుటీరపరిశ్రమలు విస్తరించాలి. అవి జరగటానికి ఇప్పటికి అమలు అయినట్లు కనపడ్డా అది అపర్యాప్తము, అసంతోషజనకము. మన వైజ్ఞానికులకు, నిర్మాతలకు, ఉపభోక్తలకు జపాన్‌లో వున్నటువంటి ఉత్సాహము (spirit), వేడి ఉండివుంటే మన దేశంలోని మేధావివర్గం కూడ అన్ని క్షేత్రాలలో చమత్కారాలు సాధించివుండేవారు. కానీ ఇది ఎలా జరుగుతుంది? ప్రతివొక్కరికి రెండు చేతులతో సంపాదించాలని వున్నప్పటికి ప్రతిభలన్నీ విదేశాలకు పెట్టుబడీదారి దేశాలకి వలసపోతున్నాయి. కుటీరపరిశ్రమలు ఎక్కడెక్కడున్నాయో అవన్నీ నష్టంలోనే వున్నాయి. ముందడుగు వేసిన ప్రతివొక్కరి ఉత్సాహము నీరుకారిపోతోంది.

ఇదే మాట దార్శనికులకి, మనీషులకి వర్తిస్తుంది. కాలం ఎంత వేగంగా ముందుకు వెళుతోందో ఆ అనుపాతంలోనే సమస్యలుకూడా పెరిగాయి. చిక్కుముడులుపడ్డాయి. అవన్నీ కూడ బుద్ధిసంతమైన వ్యావహారికమైన తథ్యాలమీద నిర్ధారిత సమాధానాలు పొందగోరుతున్నాయి. ఇటువంటి వారికి మార్గదర్శనము చేయగలిగే సాహిత్యము రచించబడి, అచ్చువేయబడి పాఠకులకు ఉచిత మూల్యంలో లభిస్తే ఎంత బాగుండును? కానీ ఈ క్షేత్రం కూడా అంధకారమయంగా అయిపోయింది.

ప్రతిదినం పుస్తకాల పేరుతో లక్షలాది కాగితాలు నల్లబడిపోతున్నాయి. ప్రతినిత్యం ఏదో ఒక పత్రిక మార్కెట్లోకి వస్తోంది. అన్నీ అచ్చవుతున్నాయి, అమ్ముడౌతున్నాయి. ఇవన్నీ ఎవరో ఒకరు వ్రాస్తూనేవున్నారు. కానీ ఆదినుండి అంతం వరకు ఈ ముద్రణావ్యవస్థను సమీక్షిస్తే నిరాశమాత్రమే మిగులుతోంది.

సాధారణ జనులకి అవసరమైన విషయాలగురించి గంభీరంగా ఆలోచించి వెనుకబడిన మన దేశ పరిస్థితులో సమన్వయం కుదిర్చి వుపయోగపడేది ఏమైనా చేయబడుతున్నదా అనేదే ప్రశ్న. ఇంగ్లీష్ పుస్తకాల కాగితాలను అటు-ఇటు త్రిప్పి వాటిని తమ పేరుతో ప్రాంతీయభాషలలోకి ముద్రించుకోవడం జరుగుతున్నది. తక్కువకాలంలో చేసిన శ్రమకు ఎక్కువ ఫలితాన్ని పొందటానికి ఈ విధానం సులభం కూడ. సమయానుకూల, వ్యావహారిక, తథ్యపూర్ణమైన సమస్యా నివారణోపాయాల నందజేయటమే కర్తవ్యంగా భావించే మనీషులు కరువయ్యారు. 17 సంవత్సరాలు నిరంతరము పరిశ్రమ చేసి గ్రంథం వ్రాసే కారల్‌మార్క్స్ లాంటి వారు ఏరి? పాతబట్టలు సైజు చేసి, తనకి పిల్లలకు బట్టలు తయారుచేసి, భర్త తపస్సును బలపరచే భార్యలేరి?

దార్శనిక, వైజ్ఞానిక క్షేత్రాలు శూన్యమై లేక వాటి స్థాయి దిగజారడం, దారితప్పడం చాలా బాధాకరమైన విషయము. ఈ స్థాయి వ్యక్తులు తాము దిగజారి, దిశాభ్రమను కలుగజేసే రచనలను చూస్తే దాని ప్రతిక్రియ చాలా భయంకరంగా వుంటుంది. పూర్వకాలంలో వారినే బ్రహ్మరాక్షసు లనేవారు. ఇప్పటివారికి క్రొత్త నామకరణము జరిగిందో లేదో తెలియదుకానీ, కచ్చితంగా ఆ బ్రహ్మరాక్షసుల తరవే ప్రోదిచెందుతోంది.

ఇది ఈనాటి వస్తుస్థితియొక్క పర్యవేక్షణ. దీనివల్ల ఏమౌతుంది? సమీక్షలు, తిట్టడాలు నిత్యము జరుగుతూనేవున్నాయి. ఈ చెవితో విని ఆ చెవితో వదిలేయడం జరుగుతున్నది. పని జరిగేటట్లు చూడాలి. ఇప్పుడు నేను అదే చేయబోతున్నాను. వైజ్ఞానికులు, దార్శనికులు నాయొక్క front. యుద్ధానికి ఘాతకశస్త్రాల నిర్మాణానికి తమ బుద్ధిని వుపయోగించవద్దు అని వైజ్ఞానికులను బలవంతం చేస్తాను. ఇరుపక్షాలవారు తమ వైజ్ఞానికులు, తమ గెలుపు సునిశ్చితం చేసే అమోఘ ఉపాయాలను కనిపెట్టి ఎదుటివారు వికలాంగులు కావాలని కోరుకుంటున్నారు. సూక్ష్మీకరణ తరువాత అది జరుగకుండా నేను చూస్తాను. ఉచ్చస్తరీయ వైజ్ఞానిక ప్రతిభ వారి తెలివితేటలనుండి ఏవిధమైన ఉపయోగం పొందనివ్వకుండా చూస్తాను. వారి సామర్థ్యాలు ఇంకా కుటీరపరిశ్రమలకు సహాయపడే వుపకరణాలను నిర్మించటానికి

వుపయోగపడి దానికి అనుకూల వాతావరణము త్వరిత గతిలో నిర్మించబడుతుంది. దీనికి ఉదాహరణగా నేను ముందే ఒక నమూనా తయారుచేసి వెళ్తున్నాను.

రచయితల, దార్శనికుల క్రొత్తవర్గము ఆవిర్భవిస్తుంది. అది తన ప్రతిభ మీదే ఆధారపడి ఒంటరిగానే ఆలోచించడము, వ్రాయడము చేస్తుంది. వారి లక్ష్యసిద్ధికి సహాయసహకారాలు లభిస్తాయి. వారి మస్తిష్కము చైతన్యవంతమై కవాటాలు తెరుచుకొని ఈరోజులలో వ్రాయవలసినది స్పష్టంగా గోచరిస్తుంది.

సంపన్నుల సహాయం తీసుకోకుండా నేటి పుస్తక విక్రేతలు ఎక్కువ లాభాల కోరికకు తలవొగ్గకుండా సాధారణ జనులకు వుపయోగపడే సత్సాహిత్యమును ఇంటింటికి ప్రచురణ ధరకు ఇవ్వగలమా? నాకు, అది సంభవము అనే విశ్వాసము వున్నది. కాలము తన అవసరానికి తగిన మార్గాలను అన్వేషించుకుంటుంది. సర్వత్రా వ్యాపించియున్న అంధకారంలో మెఋస్తున్న నక్షత్రం దృష్టిగోచరమౌతుంది.

దార్శినికులు, వైజ్ఞానికులు ఇద్దరూ మారుతారు. ఈ వర్గం నుండి నేటి సమస్యలకు పరిష్కారము చూపగలిగే నవరత్నాలు ఆవిర్భవిస్తాయి. ఇటువంటి పరిస్థితులను నిర్మించటానికి నా పూర్తి యోగదానము వుంటుంది. కానీ పరోక్షంగా వుండటం వలన అందరూ దానిని చూడలేరు, గుర్తించలేరు.

# మనీషీ - ఋషి రూపంలో నా పరోక్షభూమిక

మనిషి తన అంతశ్శక్తి ద్వారా, ప్రసుప్తసామర్థ్యాల ప్రకటీకరణ ద్వారా ఎత్తుకు ఎదుగుతాడు. ఇది నిజమైనప్పటికి తప-తితీక్షల వలన ప్రఖరము(తీవ్రము) చేయబడ్డ వాతావరణము, శిక్ష, సాన్నిధ్య-సత్సంగాలు, పరామర్శ-అనుకరణములు కూడా వ్యక్తి సామర్థ్యమును పెంచటానికి చాలా శక్తివంతమైన పాత్రను నిర్వహిస్తాయి. సాధారణ శ్రేణికి చెందిన సామాన్యవ్యక్తి కూడా ఒక ప్రచండ శక్తి సహాయంతో అసంభవమనిపించే పురుషార్థమును సంభవము చేస్తాడు. వారు యుగసాధనారతులై లేఖిని-వాణి ద్వారా ఒక సశక్త తంత్రము(Medium) ద్వారా జనమానస ఆలోచనాస్థాయిని పెంచేవారు. ఇటువంటి సాధన అనేక ఉచ్చస్తరీయ వ్యక్తిత్వములకు జన్మనిచ్చి వారి ప్రసుప్తసామర్థ్యమును మేలుకొలిపి, సవ్యమైన దారి చూపి, సమాజంలో వాంఛనీయ, అవసరమైన మార్పులు తీసుకొని వచ్చేవారు. శారీరక స్థితిలో సామాన్యులుగా దృష్టిగోచరమయ్యే వ్యక్తులు ప్రతిభ-కుశలత-ఆలోచనలలో శ్రేష్ఠత్వముతో నిండిపోతారు.

ముని, ఋషి అనే రెండు వర్గాలు ఆధ్యాత్మిక క్షేత్ర ప్రతిభలు అనేది సర్వవిదితమే. ఋషి-శరీరము యొక్క చేతనాత్మక అనుసంధానము తపశ్చర్యల ద్వారా చేసి ఆ ఫలితాలను జనసముదాయ లాభము కొరకు అందచేసేవాడు. ముని-చింతన, మనన, స్వాధ్యాయాల ద్వారా జనమానస పరిష్కారమును చేస్తాడు. ఒకరు పవిత్రతకు ప్రతీక అయితే, ఇంకొకరు ప్రఖరత(తీవ్రత)కు ప్రతీక. ఇరువురు తమ స్వరూపాలను విరాట్ వ్యాపకము చేయుటకు తపస్సాధనలుచేసి, సూక్ష్మీకృతమై, ఆత్మబలసంపన్నులై, యుగచింతనా ప్రవాహాన్ని మార్చగలిగే శక్తిసంపన్నులౌతారు. మునులు, ప్రత్యక్షసాధనములు ప్రయోగించవలసి వస్తే, ఋషికి అది అనివార్యము కాదు. వారు తమ సూక్ష్మరూపంలో కూడా వాతావరణమును ఆందోళితము (సంక్షోభింప) చేసి, సుసంస్కారాలను పెంపుచేయగలరు.

లోకవ్యవహారంలో 'మనీషీ' అనే పదము తన మనస్సును పూర్తిగా వశం గావించుకున్న మహాప్రాజ్ఞులకు వర్తిస్తుంది. అతను మనస్సుద్వారా సంచలితుడు కాకుండా, తన ఆలోచనల ద్వారా మనస్సును నడిపిస్తాడు. అతనిని మనీషీ అని, ఇటువంటి ప్రజ్ఞను 'మనీషా' అని అంటారు. శాస్త్రకారులు ఇలా అంటారు. 'మనీషా అస్తి యేషాం తే మనీషి నః.' కాని ఇలా కూడ అన్నారు. ' మనీషి నస్తు భవన్తి, పావాని నభవన్తి' అనగా మనీషులు ఎంతోమంది వుంటారు. పెద్దపెద్ద తెలివైనవారు వుంటారు. కానీ వారంతా పవిత్రులై వుండకపోవచ్చు. ప్రతిభాశాలి, బుద్ధిమంతుడై వుండటం ఒకయెత్తు, పవిత్రశుద్ధ అంతఃకరణ వుండుట కూడా ఇంకొక ఎత్తు. ఈ ఉక్తి ఈనాటి పరిస్థితులలో నితాంత సత్యము. ఈనాడు ప్రతిభాశీలురైన బుద్ధజీవులు, రచయితలు, అన్వేషకులు, వైజ్ఞానికులు అనేకమంది దేశదేశాంతరాళములలో విస్తరించియున్నారు. కానీ వారు తపస్సు ద్వారా అంతఃసాధన కావించుకొని, పవిత్రత సంపాదించుకొనలేదు

ఈనాడు సాహిత్యానికి లోటు ఏమున్నది? అచ్చవుతున్న పత్రికలు, పుస్తకాల సంఖ్య చూస్తే మనీషుల సంఖ్య, చదివేవారి సంఖ్య చాలా పెరిగిందనే అనిపిస్తున్నది. కానీ వాటి ప్రభావం ఎందుకు పడటంలేదు? ఎందుకు రచయితల కలము కుచ్ఛిత సామగ్రులను పెంపొందిస్తోంది? అటువంటి సాహిత్యాన్ని చదివి ఆనందించేవారి సంఖ్య పెరుగుతున్నది. దీనికి కారణము ఒక్కటే. 'పావనాని న భవన్తి'- ఇంత పరిమాణంలో ఉచ్చస్తరీయ ఆలోచనలను ఉత్కృష్టము చేసే సాహిత్యము రచించబడి వుంటే దాని రుచి జనసామాన్యులకు కలుగజేసి వుంటే, ఈనాడు సమాజంలో కనిపించే వికృతులు వుండేవికావు. నిత్యజీవిత సమస్యలకు సమాధానము, తపోనిధులైన యుగమనీషుల చేతిలోనే వున్నది.

నేను ఇంతకు పూర్వమే చెప్పాను, ' నవయుగం విచారశోధన వలన మాత్రమే వస్తుంది. క్రాంతి అనేది నెత్తురు-తుపాకీల వలన కాక, ఆలోచనలతో-ఆలోచనలు ఢీకొంటే వస్తుంది. నవనిర్మాణము సదాలోచనల ప్రతిష్ఠాపన వల్లనే సంభవము. ఇంతవరకు సమాజంలో ప్రవేశించిన కుళ్ళు, తెలివైనవారివల్లనే జరిగింది. ద్వేషకలహాలతో జాతివాదము, మతవాదము వ్యాపకనరసంహారములలో బుద్ధిజీవి వర్గమే ప్రముఖపాత్ర వహించింది. వారు సన్మార్గగాములైవుంటే, వారి అంతఃకరణములు

పవిత్రంగా వుండి వుంటే, తపశ్శక్తి బలము వారికి లభించివుండేది, వారు విధేయాత్మక(positive) ఆలోచనాప్రవాహానికి జన్మనిచ్చివుండేవారు, సత్సాహిత్య రచన చేసివుండేవారు. అటువంటి ఆందోళనలు (ఉద్యమాలు) నడిపివుండేవారు. హిట్లర్, నీట్షే యొక్క సూపర్‌మాన్ స్వరూపమైన అధినాయకుడిని, తనలో సాకారము చేసుకొనదలచినప్పుడు మొట్టమొదట సంపూర్ణ రాష్ట్ర ఆలోచనాసరళిని అటువైపు త్రిప్పాడు. అధ్యాపక, వైజ్ఞానికవర్గము, నాజీవాదము యొక్క సమర్థకులుగా మారారు. దీనికి కారణము అతను వ్రాసిన 'మీన్ కెంప్'. ఆతర్వాత సంపూర్ణ దేశం యొక్క పాఠ్యప్రణాళిక, వార్తాపత్రికల యొక్క దిశ, తను అనుకున్నట్లు మార్చివేశాడు. జర్మనీ రాష్ట్రము, జాతివాదము సర్వోత్కృష్ట జాతికి ప్రతీక అనే అహంలో గర్వోన్మత్తమై వ్యాపకనరసంహారానికి కారణమై స్వయంగా నష్టపోయింది. ఇదికూడా 'మనీషీ' యొక్క ప్రభావమే. ఈ మలుపు సవ్యమైన దిశలో వుండివుంటే, ఇంత జనసమర్థన పొందిన దేశము ఎక్కడినుండి ఎక్కడికి వెళ్ళేదో?

కారల్‌మార్క్స్ అభావగ్రస్త జీవితంలో వ్రాసిన అర్థశాస్త్రదర్శనము సమాజంలో ఒక క్రాంతిని తీసుకునివచ్చింది. పూంజీవాద్ (పెట్టుబడిదారీ) (Capitalism) కోటలు జర్జరమయ్యాయి. రెండొంతుల సామ్రాజ్యవాదము పృథ్వినుండి సమాప్తమైపోయింది. 'డాస్‌కాపిటెల్' అనే రచన ఒక నవయుగమును ప్రారంభించినది. కార్మికులకు అధికారాలు లభించి సమాన ధనవితరణ అధ్యాయము మొదలైనది. దానివల్ల కోట్లమంది వ్యక్తులు, స్వావలంబన ప్రధానమైన, ఆనందదాయకమైన స్వాతంత్ర్యము పొందగలిగారు. రూసో స్థాపించిన ప్రజాతంత్రముయొక్క పునాదికి ప్రేరణ, ఉపనివేశవాదము (వలసవాదము), సామ్రాజ్యవాద శోషకుల నీతులే అయ్యాయి. మతాధికారము ఉపయోగించుకునే స్వాతంత్ర్యము, బహుమత ఆధారంగా ప్రతినిధిత్వ దర్శనము, రూసో రచనల వ్యాపక ప్రభావం వల్లనే సంభవమయ్యింది. లేకపోతే బలవంతుడిదే రాజ్యము నేది ఇంకా కొనసాగుతూ వుండివుండేది. దానిని వ్యతిరేకించాలి అనే భావనలే వచ్చివుండేవికావు. జాగీర్‌దారుల, ఉత్తరాధికారుల ఆధారంగా రాజ్యం పొందడం అనేది కొనసాగుతూనే వుండివుండేది. ఇది ఒకవిధంగా 'మనీషా' ప్రేరిత క్రాంతి అనే అనాలి. చూస్తూచూస్తూ ఉపనివేశములు సమాప్తమైపోయాయి. శోషకవర్గము

తుడిచిపెట్టుకుని పోయింది. ఈ సందర్భంలోనే నేను అనేకసార్లు లూథర్‌కింగ్, లింకన్‌తో పాటు 'హ్యారియట్ స్టో' అనే మహిళగురించి తరుచుచెబుతూ వుంటాను. ఆవిడ కలము, నీగ్రోలకు ముక్తినిప్పించినది. ప్రత్యక్షంగా ఇదే యుగమనీషియొక్క భూమిక.

బుద్ధుని నీతి-వివేకము మీద ఆధారపడిన విచారక్రాంతి, గాంధీ-పటేల్-నెహ్రూ ద్వారా స్వాతంత్ర్య ఆందోళన పెనుతుఫాన్‌లు, ఈ యుగము మారటానికి పరోక్షంగా వున్న 'మనీషీ'యొక్క ప్రతీకలు. వీరు ఆలోచనలను ఉత్తేజపరచే సాహిత్యాన్ని రచించడంకానీ, విశేషంగా ఉపన్యాసము ఇచ్చినట్లుగానీ కనిపించదు. కానీ మరి ఇది ఎలా సంభవము అయినది? దీనికి కారణము వారు మునిస్థాయి జీవితము గడిపి, తమను తపింపజేసుకుని, తమ ఆలోచనలో శక్తి ఉపార్జించుకుని అప్పటి వాతావరణమును ప్రభావితము చేయగలిగారు.

ఈనాటి విషమపరిస్థితులలో వైభవము-వినాశనానికి మధ్య ఊగుతున్న మానవజాతిని రక్షించటానికి వారి నమ్మకాల మర్మస్థలమును గుర్తించాలి. మానవగరిమను పెంపొందించే, దూరదర్శి వివేకశీలతను మేల్కొల్పగలిగే ప్రచండ సామర్థ్యము చెయ్యాలి. భౌతికసాధనాలు ఈ కార్యములో వున్న అంతకరణములకు తత్త్వదర్శన సాధన అనే ఎరువు అవసరము. ఆధ్యాత్మవేత్తలు ఈ మరుభూమిని సరిచేసే బాధ్యత తమపై వేసుకున్నారు. అవసరమైనప్పుడు ఆ కాలంలో వ్యాప్తి చెందిన భ్రాంతికి తగిన నివారణోపాయము మానవజాతికి అందజేస్తారు. ఆధ్యాత్మికత, విజ్ఞానము కంటే శక్తివంతమైనది.

ఆధ్యాత్మికశక్తి, వ్యక్తి అంతరాళాలలో వున్న వికృతులను మార్చి, సరియైన తత్త్వాలను ప్రతిష్ఠించగలదు. వ్యక్తిత్వాలలో పవిత్రతను, ప్రఖరతను సమావేశపరచుటకు 'మనీషా'నే మాధ్యమంగా ఎన్నుకొన్నాను. ఒక ఉజ్జ్వల భవిష్యత్తుయొక్క స్వప్నం చూస్తున్నాను, దర్శిస్తున్నాను. నేను నా భావిజీవితక్రమంలో తీసుకున్న మహత్వపూర్ణ నిర్ణయాలలో సర్వోత్తమమైన దానిని లోకచింతనకు (Mas thinking) సవ్యదిశ నివ్వటానికి ఒక ప్రబల ఆలోచనాప్రవాహాన్ని నిర్మించడము. అందులో అవాంఛనీయత కొట్టుకుపోతుంది. ఈనాటికి జనమానసంలో దూరివున్న మర్మము, జటిలఛాయావహ పరిస్థితిగా రూపొందుతున్నది. ఈ వాతావరణమును మార్చటానికి వ్యాసుని వలె,

బుద్ధుని వలె మరియు గాంధీ, కారల్‌మార్క్స్, మార్టిన్‌లూథర్‌కింగ్, అరవిందమహర్షుల వలె పురుషార్థం చేయగలిగే ముని-ఋషియుగ్మము అవసరము. వీరి ప్రత్యక్ష-పరోక్ష ప్రచండ పురుషార్థముల ద్వారా విచారక్రాంతి(Thought revolution) సంభవమౌతుంది. ఇది అంతఃక్షేత్రంలో తపస్సాధన వల్లనే సంభవము. దీని ప్రత్యక్షరూపము, ఒక యుగమనీషియొక్క లేఖిని ద్వారా రచించబడిన ఉత్కృష్టస్థాయి యుగాంతరకారీ సాహిత్యము అనవచ్చును. 56 సంవత్సరాల క్రిందట అఖండజ్యోతిద్వారా తీసుకున్న సంకల్పము కొనసాగించే నైతిక బాధ్యత నామీద వున్నది.

పరోక్షంగా ఋషిపాత్రను పోషిస్తూ, వైజ్ఞానిక ఆధ్యాత్మికవాద ప్రత్యక్ష స్వరూపానికి కావల్సిన అనుసంధానాల(Research) పృష్ఠభూమిని తయారుచేసి, నేటి తర్క-తథ్య ప్రమాణాల ఆధారంగా వున్న సమాజానికి అందివ్వాలని నా కోరిక, ఈనాడు జరుగుతున్న వైజ్ఞానికుల ప్రయోగాలు, వాటినుండి ప్రేరణ తీసుకుని ముందుకు వెళితే నాయీ ప్రతయ్నము సఫలమైనదని అనుకుంటాము. ఆత్మానుసంధానము కొరకు అన్వేషణ, ఏ దిశలో వెళ్ళాలి? ఉపాసన-సాధన-ఆరాధన యొక్క వైజ్ఞానిక ఆధారము ఏమిటి? అవి మానసిక శక్తుల వికాసమున ఏవిధంగా సహాయపడతాయి? ఋషికాలీన ఆయుర్వేదవిజ్ఞానమును పునర్జీవితము చేసి తద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాలను ఎలా పెంపొందించుకోవాలి? శబ్దశక్తి-యజ్ఞాగ్ని, ఊర్జ, వ్యక్తిత్వాన్ని ఏవిధంగా సమర్థవంతము పవిత్రవంతము చేస్తుంది? శరీరాన్ని జీవనీశక్తితో నింపితే అది ప్రతికూలతలను ఎదుర్కోవటానికి ఏవిధంగా సమర్థవంతంగా చేస్తుంది? జ్యోలిక్ విజ్ఞానపు పురాతన ప్రయోగాలు, ఈనాటి పరిప్రేక్ష్యము (background)లో మానవ సముదాయాలకు ఏవిధంగా లాభకారి అవుతుంది? ఇలాంటి అనేకానేక విషయాలను నేను అథర్వణవేద ఋషి పరంపర అంతర్గతంగా నా శోధప్రయత్నాలలో అభినవస్వరూపంగా ప్రస్తుతీకరణ చేశాను. వీటికి శుభారంభము చేసి బుద్ధజీవి సముదాయాలకు (intellectuals) ఒక దిశను, ఒక ఆధారము నిచ్చాను. పరోక్షంగా నేను వీటికి నిరంతర పోషణ ఇస్తూవుంటాను. వైజ్ఞానిక సముదాయాల ఆలోచనలన్నీ ఈ దిశలో ప్రవహించి, ఈ ఆత్మకి అనుసంధానములో(spiritual research) వారు తమ ప్రజ్ఞను నియోగించగలిగితే అతి ఉత్కృష్ట స్థితికి వారిని తీసుకువెళ్ళే ప్రయత్నంలో

నేను సహకరిస్తాను. సూక్ష్మీకరణ తపశ్చర్యల వలన నేను నా 'మనీషా' ద్వారా శోధ - అనుసంధాన నిష్కర్షముల ద్వారా సమస్త మానవజాతికి లాభమును చేకూరుస్తాను. నా యీ సంకల్పము అతి తీవ్ర ప్రఖరరూపము దాలుస్తుందని రాబోయేరోజులలో చూస్తారు.

**చైనాలో హుయి పేంగే అనే ధర్మోపదేశకుడు గోడవైపు ముఖము పెట్టి ప్రవచనము చేసేవాడు. శ్రోతలవైపు వారి వీపు వుండేది. 'మీరు గోడ వలె వున్నారు. మీ లోపలికి ప్రవేశించటానికి ఒక చిన్న కిటికీ లేదు. అటువంటప్పుడు విన్నది అర్థము చేసుకుని, ఆచరణలో ఎలా పెడతారు?' అని అనేవారు. కానీ నేను నిరాశ చెందటం లేదు. నేను గోడలకు చెప్పే అభ్యాసము చేస్తున్నాను. ఎప్పుడో అప్పుడు ఎవరో ఒకరి చెవులు తెరుచుకుంటాయికదా!**

# బాగుచేయడమేకాదు నిర్మాణము కూడ అవసరమే

రామచరితమానసములో, రాముని జననమునుండి ఆయన చేసిన లంకాదహనము, రాజ్యారోహణం వరకు చెప్పబడింది. కానీ అదే సంపూర్ణ రామాయణము కాదు. భగవంతుడు రెండు ఉద్దేశ్యాలతో అవతరిస్తాడు. ఒకటి అధర్మనాశనము, రెండవది ధర్మపరిత్రాణము. తులసీకృత రామచరితమానసములో, ఆసురీశక్తుల నుండి పరిత్రాణా వివరణే వ్రాయబడినది. కాని ధర్మస్థాపన ఎలా జరిగింది? ఇది ఒక స్వతంత్ర విషయము. దానికి చాలా ఎక్కువ పరిశ్రమ చేయవలసి వుంటుంది. చాలా పెద్ద ప్రణాళిక అమలుచేసి వుండివుండాలి. కొంతమంది నల-నీలులతో పని జరుగదు. సాధనములు కూడ చాల ఎక్కువ ఉపయోగించబడి యుండాలి. కానీ వీటన్నింటి వర్ణన ఆ గ్రంథములో లేదు. రామరాజ్యస్థాపన, ధర్మరాజ్య స్థాపనగా, సత్యయుగ పునరావృత్తముగా చెప్పబడుతుంది. ఈ పని ఒక మంత్రదండము తిప్పివేస్తే జరిగివుండదు. ఆసురీశక్తుల ఉన్మూలనములో ఎంత పురుషార్థము అవసరమౌతుందో, అంతకంటే ఎక్కువే దేవతాస్థాపనకు అవసరమౌతుంది.

పాడుచేయుట సులభము, నిర్మాణము కఠినము అని అందరికి తెలుసు. ఒక అగ్గిపుల్ల గీసి పూర్తి గ్రామాన్నే కాల్చివేయవచ్చు. కానీ దానిని తిరిగి అదేవిధంగా లేక అంతకంటే ఎక్కువ అందంగా నిర్మించడానికి ఎంతో పెద్ద సమర్థవంతమైన ప్రయత్నాలు ఎంత అవసరమో సులభంగానే ఊహించవచ్చు. రామరాజ్యస్థాపనకి మరి ఎంత అవసరమౌతుంది? నిజానికి అసలు లక్ష్యముకూడా ఇదే. అసురులను చంపడమే లక్ష్యమైయుంటే, తాత్కాలిక ఉపశమనము మాత్రమే లభించియుండేది. మళ్ళీ పరిస్థితి మొదటికొచ్చేది. లంకా దహనము తరువాత ఒక శ్మశాన వాతావరణమే కనిపించేది. కాలిపోయిన భవనాలు, వెదజల్లబడిన మృతశరీరాలు, దుర్గంధపూర్ణమైన వాతావరణము చూచి రాముని పురుషార్థము గొప్పదని ఎలా అనుకొనగలము? ఈనాటికి గుర్తున్నటువంటి ఆ పురుషార్థము నాశనము మాత్రమే చేయలేదు, అనేక సృజనాత్మక

కార్యక్రమాలుకూడ చేసిపెట్టి, ఈనాటికీ గుర్తుండే రామరాజ్య స్థాపన చేసింది. విషయము లంకదైనా, అయోధ్యదైనా, ఏ ప్రదేశానిదైనా పాతదానితో పోలిస్తే చాల గొప్ప నిర్మాణము జరిగినప్పుడే అది ప్రశంసించబడుతుంది. ఈ కార్యక్రమము ఎలా సుసంపన్నమైనదో, రామాయణంలో వివరింపబడియుండలేదు. దీన్నిబట్టి రామచరితమానసముయొక్క ప్రముఖ సూత్రసంచాలకునికి, ఈ విషయంలో పెద్ద భాగము లేదని తెలుస్తున్నది. సంభవతః ఇతరులు దానిని చేసియుండవచ్చు.

సూక్ష్మీకరణ ఉద్దేశ్యము ఇదే. ఒకవిధంగా దీనిని ఆక్రమణాత్మక సాధన (A process of attack) అనవచ్చు. తలక్రిందులుగా యున్నదానిని తిప్పి తిన్నగా చేయుట అనవచ్చు. పట్టాలు తప్పిన రైలును క్రేను ద్వారా తిరిగి పట్టాలమీదికి తీసుకురావడము అనవచ్చు. కానీ అంతమాత్రము చేత రైలుబండి నడవదు. దానిని లోకో వర్క్‌షాపుకు తీసుకువెళ్ళి మరమ్మత్తులు చేయించాలి. భయంకర అగ్నికాండ జరిగినపుడు ఫైర్‌ఇంజన్స్(fire engines) ఎంతో పరిశ్రమతో దానిని ఆపివేస్తాయి. మంటలు చల్లారిన తరువాత అందరూ సంతోషంగా గాలి పీల్చుకుంటారు. అయినా కాలిపోయిన ఇళ్ళను తిరిగి నిర్మించి, అందులో నివసిస్తున్నవారు తిరిగి దానిని యథాస్థితికి తీసుకువచ్చే బృహత్తర కార్యము మిగిలేవుంటుంది. యుద్ధకాలములో శత్రువుల ఆక్రమణ ఆపటానికి నదిపై ఉన్న వంతెనలను కూల్చివేస్తారు. కానీ యుద్ధానంతరము దానిని తిరిగి నిర్మించకపోతే రవాణాసౌకర్యములలో విఘ్నములు ఏర్పడి ప్రజలు గగ్గోలెత్తుతారు. శత్రువుల మార్గాన్ని ఆపటానికి, ఎవరు వంతెనను ఎంత సాహసంతో ధ్వంసపరచారో చాలా ప్రముఖంగా చరిత్రలో చర్చించబడుతుంది. కానీ దానితర్వాత పునర్నిర్మాణము కొరకు ఎంతమంది ఇంజనీయర్లు, కాంట్రాక్టర్లు, కార్మికులను వుపయోగించవలసివచ్చిందో చర్చించబడుతుంది.

ఈరోజులలో ధ్వంసము చేసే వినాశకర పతనము వైపుతీసుకువెళ్ళే శక్తులు విజృంభిస్తున్నాయి. వీటిని ఆపుట ఈనాటి ప్రముఖ కర్తవ్యము. దీనికొరకు చేయబడేదంతా తాత్కాలిక ఉపాయములే. ఇది లేకుండా పరిణామక్రమము (evalution) ముందుకెళ్ళదు. వీటికి ప్రాముఖ్యత ఇచ్చినప్పటికి, తరువాత చేయవల్సిన నిర్మాణాత్మక కార్యక్రమాల గురించి కూడ ఆలోచించాలి.

# సమర్థ అగ్రదూతలకు నాయొక్క వర్చస్సు, బలము లభిస్తుంది

ఇంతవరకు మూర్ధన్యుల ద్వారా ఏమి చేయించబడుతున్నది, ఏమి చేయించవలసియున్నదీ, క్లుప్తంగా చర్చించాను. నాయొక్క వ్యక్తిగత సంబంధము అదృశ్యజగత్తులో ఉన్న ఒక విశాల సంస్థతో యున్నది. అది ఏవిధంగా, ఎప్పుడు, ఎలా, ఏది చేస్తుందో అందరికి తెలియచేయడం వలన రానున్న అతి గొప్ప మార్పులలో, వారు ఏవిధమైనటువంటి కార్యక్రమాలు చేపట్టవలసి వున్నదో తెలుసుకొనగలుగుతారు.

నాయొక్క రెండవ పరికరము విశిష్టవ్యక్తులది. వీరిలో శాసనాధ్యక్షులు, మనీషీలు వస్తారు. మనీషీవర్గములో దార్శనికులు, వైజ్ఞానికులు ఇరువురూ వస్తారు. వీరు చాలా శక్తివంతులుగా గుర్తింపబడుతున్నారు. వీరు ఈనాటి సమస్యలకు సమాధానంగా సమాజముయొక్క ఆలోచనాసరళిని మార్చగలిగితే బలవంతంగానైనా మార్పులను తీసుకురావచ్చు.

అదృశ్య ఆత్మలు, వేటియొక్క సహచరునిగా, సహయోగిగా నేనవబోతున్నానో నివసించే పరోక్షజగత్తును వదలివేస్తే, ఈనాడు జీవించియున్న జాగృత ఆత్మల వర్గము మిగిలిపోతుంది. వీరిని అగ్రగాములని, వర్చస్వసంపన్నులని, యుగసేనానాయకులని అనుకోవచ్చు. వీరు తమ సామర్థ్యమును ప్రదర్శిస్తూ, సమాజానికి మేరుదండము వలె యుంటారు. సమాజంలోని అన్ని రచనాత్మక నిర్మాణాత్మక కార్యక్రమములు వీరి శక్తితో సంపన్నమౌతాయి.

గొప్పవారు, దరిద్రులు ఇద్దరూ నిరర్ధకులే. గొప్పవారి తృష్ణ ఎంత ఎక్కువగా వుంటుందంటే, ఆ గందరగోళమునుండి బయటకువచ్చే ఆలోచనేరాదు. బయటలకు రావడము వేరే విషయము. కూడబెట్టడము, విలాసవంతమైన జీవితము జీవించడము,

దానిని ప్రదర్శించడము,దీనికే కాలము సరిపోక, ఇంకే పనినీ చేయలేని స్థితిలో ఉంటారు. ఒకవేళ ఏదైనా చేయదలచుకున్నా, వారి చుట్టూ ఏర్పడిన భజనపరులు తమ గుప్పెటినుండి వారిని బయటకు పోనివ్వరు. ఎందువల్లనంటే నిర్మాణాత్మక కార్యక్రమములు చేబట్టినప్పుడు, పరాన్నభుక్కులుగా యున్న వీరి జీవితం సమాప్తమౌతుంది.

దరిద్రులను గురించి ఏమీ చెప్పనక్కర్లేదు. వారు ముందే ఒక పెద్ద విశాలమైన కుసంస్కారపూరితమైన కుటుంబాన్ని తయారుచేసుకుని వుంటారు. వారి కడుపులు నింపడమే కష్టము. అన్నవస్త్రాలకే లోటు వున్నప్పుడు, చికిత్స, విద్యోపార్జన మొదలగునవి ఎలా సంభవమౌతాయి? అతిథిసత్కారాలు, పెళ్ళిళ్ళ ఖర్చులు, ఉన్న అతి స్వల్పశక్తిని గూడా నాశనము చేసేస్తాయి. వారి సంపూర్ణశక్తి, లోటును పూర్తి చేయటానికే వినియోగింపబడుతుంది. ఇక ఆదర్శముల పరిపాలన, సత్ప్రవృత్తుల పరిపోషణకు, వారు ఏమి చేయగలుగుతారు?

అతి ఉచ్చస్థితిలో వున్నవారు, అతి నీచస్థితిలో వున్నవారు, ఇరువర్గాలు సమాజానికి సమానంగానే నిరుపయోగులు, భారస్వరూపులు. పనికివచ్చే సముదాయము మధ్యమవర్గమే(middleclass). వారికే కొన్ని సాధనాలు, వనరులు, కాలము మిగిలే అవకాశమున్నది. కేవలము స్వకేంద్రదృష్టేకాక, ప్రపంచముగురించి కూడా ఆలోచించగలుగుతారు. ఈ పంక్తులలో మధ్యమవర్గములో ఉన్న విచారశీల, భావనాశీల, లోకహిత ప్రయోజనాలలో, రుచి తీసుకొనగలిగే వ్యక్తులగురించి చర్చిస్తున్నాను. చరిత్రయొక్క దీర్ఘకాలీన అధ్యయనము తరువాత, జాతి -వంశముతో సంబంధము లేకుండా, దేశ, ధర్మ, సమాజ సంస్కృతి యొక్క సేవ, మధ్యవర్గ సముదాయములో వున్న వ్యక్తులే చేస్తారు అన్నది స్పష్టంగా తెలుస్తుంది. వారిలో కూడా ఎక్కువమంది, తాత్కాలిక వేడిలో లక్ష్యహీన కార్యక్రమాలు ఏవేవో చేబడతారు. అనుభవము, సవ్యమైన ఆలోచనావిధానము లేకపోవడంచేత వయస్సుమళ్ళినవారు శారీరిక, మానసిక సామర్థ్యాలు తగ్గడం వల్ల, వారే ఇతరుల సహాయము కొరకు ఎదురుచూస్తూవుంటారు. అంతేకాకుండా కుటుంబ బాధ్యత లెన్నో అతుక్కుని వుంటాయి. అలవాటైన జీవిత ఆలోచనావిధానాలు కూడ అడ్డుతగులుతూవుంటాయి.

అందువల్ల యువకరక్తపు వేడి తగ్గి, సంతులనాత్మక దృష్టికోణముతో వుంటే, ఈ వర్గపు మధ్య వయస్కులే ఈ పంక్తులలో చర్చించబడిన కార్యక్రమాలను చేయగలిగే శౌర్యపరాక్రమాలను చూపించగలరు. ఇటువంటి శక్తి గల సముదాయము సమస్త విశ్వములో వ్యాపించియున్నది అని నా నమ్మకము. ధర్మ, సంప్రదాయ, భాష, దేశముల విభజన మనుష్యులను చాలవరకు విడదీసింది. అయినా ఈ విశిష్ట సముదాయములో తగినంత ఇంగితజ్ఞానము ఉన్నది అని నేను చూస్తున్నాను. అందువల్ల వీరు ఈ విపత్కర అత్యద్భుత సమయంలో తమ పాత్రను సవ్యముగా పోషించగలరు అని భావిస్తున్నాను. వారికి కావల్సిన శక్తి నా సూక్ష్మీకరణ సాధన ఇస్తుంది.

ప్రజ్ఞాపరివారంలో సుమారు 20 లక్షలమంది సభ్యులున్నారు. వీరిలో ఎక్కువమంది భారతదేశంలో, హిందూధర్మ అనుయాయులే. కానీ పైన నేను చెప్పిన 'మధ్యమవర్గము' సమస్త విశ్వంలో వ్యాపించియున్నది. వారితో ఇప్పటివరకు నేను ప్రత్యక్ష సంపర్కము సాధించలేదు. నా సాహిత్యము కానీ, నా విచారధార(ఆలోచనాసరళి) కానీ వారికి ఇంకా అందలేదు. సీమిత సాధనాలతో ఇది సంభవముకూడా కాదు. కావల్సిన సాధనములు ఇప్పుడు ఉపలబ్ధమౌతాయి. అందువల్ల ఈ 'సముదాయము'తో ఘనిష్ట సంపర్కము సాధించగలుగుతాము. వారికి ప్రజ్ఞాఅభియానము, గాయత్రీపరివార్ అనే పేర్లు తెలియవలసిన అవసరము లేదు. కానీ వారు ఎక్కడినుండో ఒక ప్రబల ఆలోచనాస్రవంతిని తన వశం చేసుకొనుట అనుభూతి చెందుతారు. ఏదో చెబుతోంది, చేయమని వివశులను చేస్తోందని తెలుసుకొంటారు.

ఈ వర్గంవారి వద్ద తమ నిజసాధనా సంపత్తి వుండదు. కానీ తమ ప్రతిభతో సాధనాసంపన్నులను ప్రభావితము చేసి, ఉత్సాహ-ఉత్తేజపరచి, వారి సహయోగసహకారాలు పొందగలుగుతారు. సాధన సంపన్నులు ఒక యంత్రంవంటివారు. వారిని ఉపయోగించుకొనకపోతే జడభరతుల వలె ఎక్కడివారు అక్కడే వుంటారు.

రాబోయేరోజులలో సామాజిక మార్పులద్వారా చాలా గొప్ప క్రాంతులు సంపన్నం కావలసివున్నది. స్త్రీ-పురుష భేదము సమసిపోవలసివున్నది. శృంగార సామాగ్రి వల్ల కాముకత ప్రబలి స్త్రీ విలువ దిగజారింది. రాబోయేరోజులలో స్త్రీ-పురుషులు

అన్నదమ్ముల వలె, అక్కాచెళ్ళెల వలె జీవిస్తారు. వారి పరస్పర సహయోగము కావలసివచ్చే వేలకొలది క్షేత్రాలు వున్నాయి. యౌనకార్యము చాలా బాధ్యతాయుతమైన పనిగా గుర్తించి, దానికి ముందు ఇరుపక్షాలవారు వందసార్లు మేము ఏమి చేయబోతున్నాము అని ఆలోచిస్తారు. దాని పరిణామము మనమీద, కుటుంబముమీద, సమాజంమీద ఎలా వుంటుందో ఆలోచిస్తారు. కామక్రీడ యొక్క నేటి పరిస్థితి అత్యంత బాధ్యతారహితస్థితి యొక్క చరమసీమ(Ultimate stage of irresponsibility) కు చేరుకున్నది. ఈ సందర్భంలో క్రొత్త ఆలోచనలు, క్రొత్త ప్రచలనాలు(behaviour) తీసుకుని రావటానికి ఎటువంటి అవరోధాలు వస్తాయో, వాటిని ఎలా అధిగమించాలి అనేది గురుతరబాధ్యత. 'మధ్యవర్గమే' దీనికి సంబంధించిన అనేక ఆలోచనలను చేతిలోకి తీసుకుని కార్యాన్వితము చేయాలి.

విద్యాక్షేత్రము రెండవ సమస్య. భారతదేశంలోనేకాక సమస్త ప్రపంచములో 3/4 వ వంతుమంది నిరక్షరాశ్యులు. వీరిలో ఎక్కువమంది ప్రౌఢులు. వీరికి చదువు చెప్పుటకు ప్రభుత్వవిద్యాసంస్థలు వుపయోగపడవు. ప్రజల సహకారం ఈ దిశలో తీసుకోవాలి. శిక్షణా(శైక్షణిక) విషయాలను తిరిగి నిర్ధారణ చెయ్యాలి. ఈనాటి శిక్షాప్రణాళిక, లార్డ్‌మెకాలే ద్వారా 'నల్లదొర' లను తయారుచేసే విధానమునే అవలంబిస్తోంది. ఒక సమర్థనాగరీకుడు ఏమి తెలుసుకోవాలో అటువంటి పాఠ్యక్రమము ఇంకా నిర్ధారణచేయబడలేదు. ఇంకా దీనికి ఎలా శిక్షణ ఇవ్వాలో ఆ వ్యవస్థ ఎలా ఏర్పడుతుందో, రాబోయేరోజులలో జనశిక్షణకి ఒక విశాల పరికరము ఏర్పడుతుంది. దాని సహకారంతో అందరు కలసి ఈ బాధ్యతను నెరవేర్చగలరు.

కుటీరపరిశ్రమ మూడవ సమస్య. ఈనాటి నిరుద్యోగ సమస్యను, చిన్నచిన్న ఊళ్ళు, గ్రామాలలో, చిన్న-చిన్న యంత్రములతో నడిచే కుటీరపరిశ్రమలే నివారించగలవు. సహకారసమితులు వాటి ఉత్పాదన, వికాసబాధ్యతలు తీసుకుంటాయి. ప్రభుత్వ అధికారుల వల్ల ఇది జరుగదు.

సహకారసమితులు, పంచాయతీలు, కర్మఠకార్యకర్తలు ఉన్న సేవాసమితులు -ఎవరు చేసినా క్రొత్తతరము ఇందుకు ముందుకు రావాలి. క్రొత్తతరము అంటే, మధ్యవర్గ మనఃస్థితి ఉన్న జన సేవా సముదాయము.

మన దేశంలోనేకాక, సమస్త విశ్వంలో, సామూహిక శ్రమదానంతో చేయగలిగే అనేక కార్యక్రమాలు ఉన్నాయి. మానవుల, పశువుల మలమూత్రాలను ఎరువుగా మార్చుట, ఇంటి వెనుకా, ముందు లేక డాబామీద కూరగాయలు పండించుట, వృక్షారోపణకొరకు సర్వజనీన ఉత్సాహం పెంపొందించుట మొదలగు కార్యక్రమములను, స్వర్గం నుండి దేవతలు దిగివచ్చి చేయరు. ఇవి ప్రభుత్వ అధికార సంకేతాల వలన జరుగవు. దీనికొరకు అగ్రమపంక్తిలో నుంచొని, అనేకమందితో అందరూ దీనిని అనుకరించమనే ప్రేరణ ఇవ్వాలి.

చెడు అలవాట్లలో అనేకమైనవాటిని ఒక్కరోజుకూడా భరించకూడదు. 'సారా', 'మత్తు' అలాంటివి. ఆరోగ్యము, డబ్బు, మర్యాదా, తెలివి అన్ని దీనివల్ల నాశనమౌతాయి. తరాలు నాశనమౌతాయి. ఆరోగ్యాలు చెడతాయి. త్రాగుడు, మత్తుపదార్థములు తయారుచేయకూడదని, ఉపయోగించకూడదని గాంధీజీయొక్క సత్యాగ్రహ స్థాయి ఉద్యమాలు నిర్వర్తించాలి.

మన దేశంలో పెళ్ళిళ్ళల్లో, కట్నం, తదితర అనవసర అపవ్యయము ఒక అధిశాపము. దానిలాంటిదే, మృతభోజనము, అన్యకురీతులు. వీటన్నింటిని ఒకేసారి సమూలంగా పెరికిపారవేయవలసిన అవసరమున్నది. భిక్షావృత్తి, సమర్థులను కూడా వేషం మార్చి అడుక్కునేవారి సరసన కూర్చోబెడుతోంది. ప్రతి క్షేత్రంలో జాగ్రత్తగా వెతికితే, తమదైన చిత్ర-విచిత్ర కురీతులు కనిపిస్తాయి. ఆలస్యము-ప్రమాదము అనే మానసిక వృత్తులు ప్రతిభాసంపన్నులను కూడా (అంగవైకల్య)అపంగ-అసమర్థ స్థాయికి దింపుతుంది. తద్వారా దారిద్ర్యము అనుభవించవలసి వుంటుంది. ఈవిధంగా ప్రజల నరనరాలలో వ్యాపించిన అవగుణాలను ఒక వ్యక్తి తీసివేయలేడు. దీనికొరకు యుద్ధప్రాతిపదికమీద ప్రణాళిక వేసి ఈ దుష్ప్రవృత్తులలో ఇరుక్కుపోయినవారిని ఎలా ముక్తులు చేయాలో నిర్ణయించుకోవాలి.

సృజనాత్మక కార్యక్రమాలు వేల సంఖ్యలో వున్నాయి. అంతకంటే ఎక్కువ ఉన్మూలన(నిర్మూలన) కార్యక్రమాలు వున్నాయి. కేవలము నాలిక కదిపి విరోధము వ్యక్తము చేయుటవల్ల ఏమీ జరుగదు. ఎంతోమంది నిత్యజీవితంలో పాటించడంవల్లనే ఈ కురీతులు, ఒక ప్రథగా(జీవితవిధానంలో భాగంగా) మారాయో, వాటిని

స్థానభ్రంశము చేయటానికి అది అలవాటుగా మారటానికి జరిపిన పురుషార్థము కంటే ఎన్నోరెట్ల పురుషార్థము ఆపేక్షించబడుతుంది.

మన భారతదేశంలోలాగే, ప్రతిదేశము ప్రతిక్షేత్రములో వారివారి లెక్కలేనన్ని విచిత్ర సమస్యలున్నాయి. వాటిని నివారించి, ముందడుగు వేయగలిగే శూరవీరుల అవసరము అడుగడుగునా వున్నది. వారు ఎక్కడినుండి వస్తారు? సర్వత్రా వారి అభావమే కనిపిస్తున్నది. రాత్రి నీరవతను చీల్చుకుంటూ, ప్రొద్దున్నే పక్షుల కిలకిలారావారాలు ఎలా వినిపిస్తాయో, అటువంటి వాతావరణమే ఏర్పడబోతోంది. వ్యక్తివ్యక్తికి ఈ పాఠములు ఎవరుచెప్తారు. ప్రతిఒక్కరూ తమ స్వార్థములు తగ్గించుకొని, పరమార్థ కార్యక్రమాలు చేపట్టటానికి ఎవరు వివశులను చేస్తారు? దీనికి ఇవాళ జవాబు ఇవ్వలేము. కాని ఊపు-ఎల్లుండిలో, సత్ప్రవృత్తుల సమర్థన, దుష్ప్రవృత్తుల ఉన్మూలన అనే పెనుతుఫాను తప్పనిసరిగా వీచి తీరుతుంది. పెనుగాలులు వీచినప్పుడు గడ్డిపోచలు, ఆకులు, ధూళికణాలు కూడా ఆకాశాన్ని అంటుతాయి. త్వరలో వసంతము వచ్చి నూతనాంకురాలు విచ్చుకుంటాయి.

ప్రపంచంలో ఇప్పుడున్న వికాసము అనాయాసంగా రాలేదు. అసంఖ్యాక వ్యక్తుల ప్రతిభల అమూల్య సహయోగము ఇందులో వున్నది. ఇప్పుడు వాటికి రక్షణ కావాలి. దీనికి భావసంవేదనలు గల జనశక్తి కావాలి. దీనికి అనేక రచనాత్మక ఉద్యమాలు అప్పుడప్పుడూ పూనుకుంటూనే వున్నాయి. ఈసారి మరలా పరోక్షజగత్తునుండి ఎండిపోయిన పృథ్విపై తిరిగి పచ్చదనము సంతరించుకుని అమృతధారలు కుఱుస్తాయి. జలాశయాలు తిరిగి నీటితో నిండుతాయి.

**ప్రజ్ఞాయుగము ఎలా వుంటుంది?**

నేను భవిష్యత్తు యొక్క flash చూశాను. అది ఒక గొప్ప యుగంగా చూశాను. నా కల్పనలో రాబోయేయుగము ప్రజ్ఞాయుగము. ప్రజ్ఞ అనగా దూరదర్శి వివేకశీలత కలిగిన వ్యక్తుల సముదాయము. ఇప్పుడు కనిపిస్తున్న లోభమోహవశులై, కూడబెట్టుకొనుట, పరస్పర వేర్పాటు ప్రవృత్తులు, రాబోయేకాలంలో ఒక చేదు స్మృతి వలె మిగిలిపోతుంది. ప్రతి వ్యక్తి ఒక ఆదర్శ ప్రమాణమై (Unit) ప్రతి కుటుంబము అటువంటి వ్యక్తుల సముదాయమై, ఆదర్శసమాజానికి ఒక అవయవముగా

రూపొందుతుంది. అందరి ఆలోచనలు ఉచ్చస్థాయిలో వుంటాయి. ప్రతివొక్కరూ వ్యక్తిగత లాభం చూడకుండా సామూహిక హితము కొరకు ఆలోచిస్తారు.

ప్రజ్ఞాయుగంలో ప్రతి వ్యక్తి తనను తాను సమాజము యొక్క అవిచ్ఛిన్న అంగంగా గుర్తిస్తారు. స్వంతలాభము, హానిని గూర్చి ఆలోచించకుండా విశ్వహితముతోపాటు తన హితము కలసి వున్నదని తెలుసుకుంటాడు. అందరి మహత్వాకాంక్షలు, క్రియాకలాపాలు, సంకీర్ణ స్వార్థపరతమీద కాక లోకహితంపై కేంద్రీకృతమౌతాయి. రాబోయేరోజులలో అహంకారాన్ని పరబ్రహ్మములో లీనం చేసి ఆధ్యాత్మిక జీవనముక్తి లక్ష్యము సాధించబడుతుంది. తనగురించి తన కోర్కెల పూర్తిగురించి, కుటుంబముల ప్రగతి గురించి పట్టించుకునే అవసరము కానీ, కోరికగాని వుండదు. ఒక కుటుంబంలోని వ్యక్తు లందరూ ఎలా పంచుకుని జీవిస్తారో ఆవిధమైన ఆలోచనావిధానానికి మాన్యత (importance) ఇవ్వబడుతుంది.

ఋషులు, మునులు పర్ణకుటీరాలు వేసుకొని, తమ కుటుంబాలతో వుండేవారు. కానీ సమాజంనుండి దూరం కాలేదు. ఆరోజులలో లోభ, మోహ బంధాలనుండి యోగసాధనలనుండి ముక్తి పొందేవారు. తపఃపురుషార్థమును సాధించేవారు. ఆ శక్తుల సువినియోగము సత్ప్రవృత్తుల సంవర్ధనకొరకు జరిగేది. ఇప్పుడు అదే పని ఆలోచనలలో ఉత్కృష్టత, జీవనక్రమ నిర్ధారణ, వాతావరణ ప్రభావం వల్ల సుసంపన్నమౌతుంది. అందరూ అటువంటి జీవితమే జీవిస్తూ పరస్పరము సహకరించుకుంటారు.

ప్రజ్ఞాయుగ నాగరికులు పెద్దవాళ్ళ మవ్వాలి అనే మహత్వాకాంక్ష లేక మహామానవుల మవ్వాలని కోరుకుంటారు. గుణ, కర్మ స్వభావాలలో ఎవరు ఎంత శ్రేష్ఠతను సంపాదించారో అదే నిజమైన ప్రగతిగా గుర్తింపబడుతుంది. ఎవరు కూడా విలాస వైభవములలో స్పర్ధ వుంచుకోరు. పోటీ ఎవరు ఎంత సజ్జనులయ్యారో, శ్రద్ధాస్పదులయ్యారో అనేదానిమీద వుంటుంది. ఇతరులు అనుకరించాలనిపించే ఎన్ని కార్యాలు, పరంపరలు నిర్మించారో అది వైభవంగా గుర్తింపబడుతుంది. ఈనాడు సంపద, సాఫల్యం యొక్క చిహ్నంగా భావించబడుతున్నది. రాబోయేరోజులలో ఈ కొలమానం(మాపదండం) (Measuring scale) పూర్తిగా మారి మానవత్వ గౌరవగరిమ పెంచబడిన స్థాయి ఆధారంగా తీసుకొనబడుతుంది.

శరీర పోషణకు అవసరమయ్యే సాధనాలతోపాటు ప్రజ్ఞాయుగంలో మానవుడు 'సద్‌జ్ఞానం' యొక్క అవసరము కావాలి అనుకుంటాడు. ఆహార ఉపార్జనకొరకు, లౌకిక విషయాలు తెలియజేసే విద్యమాత్రమే తృప్తి నివ్వదు. దృష్టికోణాన్ని పరిష్కృతం చేసి, సద్‌గుణాలను పెంపొందించి, వ్యక్తిత్వాన్ని ప్రఖరం (Intense) చేసి, ప్రమాణికతను పెంచే రీతి-నీతులు(Ways & means) నేర్పబడతాయి. అందరి జీవితాలు పరస్పర సహయోగముతో నిండివుంటాయి. దీనికొరకు అవసరమయ్యే స్వాధ్యాయ, సత్సంగ, మననముయొక్క ఉచ్చస్తరీయ మార్గదర్శనము లభించే స్థానాలను వెతుక్కుంటారు. ఋషికల్ప-మహామానవుల సాన్నిధ్య, సద్భావ అనుదానాలు ఎలాగో సర్వోచ్ఛ స్థానాల నలంకరిస్తాయి.

సంచిత కుసంస్కారాల శమనము, సమాధానము నిరోధము, నిరాకరణము కొరకు ప్రజ్ఞాయుగ ఆలోచనపరులు పూర్తిగా ప్రయత్నిస్తారు. సంయమనము పాటించి సంతులితముగా వుంటారు. శౌర్యసాహసాల కేంద్రబిందువు, ఎవరు ఎంత దృష్టికోణము, స్వభావము, ఆచరణలో ఉత్కృష్టత పెంపొందించగలిగారో అన్నదానిమీద ఆధారపడి వుంటుంది. జనకల్యాణము, సత్ప్రవృత్తి సంవర్ధనములో వుపయోగపడే ప్రతిభ, పరాక్రమ వైభవాలు మాత్రమే కొనియాడబడతాయి. విచారశీలురు ఈ ఆధారంగానే ఆత్మనిర్మాణము చేసికొని, తమ పురుషార్థక్షేత్రమును స్వంతసుఖము, కుటుంబ అవసరాలకు మాత్రమే ప్రాముఖ్యత నివ్వక విశ్వఉద్యానవనమును, సమున్నతము, సుంస్కృతము చేయటానికి ప్రాముఖ్యత నిస్తారు. ధనవైభవాలకు గాక గరిమకు ప్రాధాన్యత ఇవ్వడుతుంది. సంకీర్ణ స్వార్థములో సంలగ్నమైన వ్యక్తుల ప్రతిభ నిందింపబడుతుంది. శ్రమశీలత దుర్భాగ్యముయొక్క చిహ్నముగా కాక ప్రతిభ, నైపుణ్యము సంపాదించుకొనే ఉపలబ్ధుల ఉపార్జనకు, భౌతిక వికాసానికీ చాలా అవసరమనే భావన ఏర్పడుతుంది. శ్రమకు సన్మానము ఇవ్వకపోవుట ఒక విధంగా దారిద్ర్యమునకు, వెనకబడిపోవుటకు ఆహ్వానమే. పనిలేకుండా కూర్చొనుటవలన ఇంకొక దుఃఖము దౌర్భాగ్యము కలసియుంటుంది. పనిలేని మస్తిష్కము, రాక్షసుని దుకాణము (empty mind is devils work shop) అన్నది అక్షరాలా సత్యము. పనిలేనివారి మస్తిష్కము దురాలోచనలకు, శరీరము దుర్వ్యసనములకు లొంగిపోతాయి. మెల్లమెల్లగా

దుర్గుణాల సంఖ్య పెరుగుతుంది. కాలయాపనకొరకు అటువంటి మిత్రులనే ఎన్నుకుంటారు. లేక ఇతరులను తమ వలలో వేసుకుని, వారి భవిష్యత్తునుకూడ నాశనము చేస్తారు. ఈనాటితరము ఇంట బాధ్యతారహితంగా ఉండటానికి కారణము లక్ష్యరహితమైన మిత్రమండలి వుండటమే. తమ కాలాన్నే కాక తమ మిత్రుల కాలాన్ని ప్రతిభను నిరుపయోగపరచగలిగే వ్యక్తులే, స్నేహితులుగా భావించబడుతున్నారు. ఈ సమస్త అభిశాపము లక్ష్యరహితంగా ఊరికే కూర్చోవడం వల్ల వస్తుంది. లక్ష్యరహితంగా ఒక సెకండు కూడా గడవకూడదు అనే అద్భుత ఆలోచనాసరళి ఎంత తొందరగా ఒంటబట్టించుకుంటే అంత మంచిది.

ప్రజ్ఞాయుగంలో ఆలోచన, ఆచరణ, వ్యవహారం అన్నింటిలోను కాయకల్పంవంటి మార్పులు వస్తాయి. ఇదే యుగపరివర్తన. దీనికి ఆధారము దూరదర్శి, వివేకశీలతను వినియోగించి ఔచిత్యపూర్ణ క్రియాకలాపాలు చేయుట. ఇన్నాళ్ళుగా ఏది సత్యమని ఆలోచిస్తున్నారో ఏ జీవిత విధానము ఆచరణయోగ్యమని అనుకుంటున్నారో అవన్నీ శీర్షాసనం వేస్తాయి. తర్కము, తథ్యము, ప్రమాణము, న్యాయము లోకహితము అనే గీటురాయి మీద పరీక్షించబడిన ఆచరణ వుంటుంది. జరిగిపోయిన కాలమే మంచిదనే భావన పోగొట్టుకొని భవిష్య ప్రణాళికలకు అనుగుణ్యంగా మార్చుకోవాలి. వర్తమాన నిర్ధారణలను చేసికొనేటప్పుడు నేటి అత్యంత ముఖ్యమైన అవసరాలకు మాత్రమే ప్రాముఖ్యత నిచ్చి ఉజ్జ్వల భవిష్యత్తుయొక్క సంభావనలకే ప్రాముఖ్యత నివ్వాలి. సత్యమైన నిర్ధారణను పూర్వాగ్రహముల (Pre-conceived notions) నుండి ముక్తిని పొందిన అంతఃకరణములే చేయగల్గుతాయి. రాబోయేరోజులలో వీరినే యుగశిల్పులుగ గౌరవించి వీరి నిర్ధారణే సమాజం ద్వారా శ్రద్ధాపూర్వకంగా శిరోధార్యమౌతుంది.

పవిత్రత-ప్రఖరతల ఉచ్చస్థరీయ అభివృద్ధే మహత్వాకాంక్షలకు నిజమైన ఆధారము. నిజజీవితములో గుణ, కర్మ, స్వభావాలను ఉత్కృష్టము చేసికొని లోకోపయోగకరమైన కార్యములందు తమ సామర్థ్యాలను నియోగించి ఇతరులకు అనుసరణీయమైన ఆదర్శ్యాన్ని నెలకొల్పుటకు వ్యక్తియొక్క గొప్పదనం కొలమానమౌతుంది. 'సాదాజీవనము - ఉన్నత ఆలోచనలు' అనే ప్రేరణకి

కారణమౌతుంది. ఆదర్శవంతమైన ప్రగతి సాధించటానికి ఎంత సాహసపరాక్రమము చూపించగలిగారో అది అంత జీవన సాఫల్యానికి కొలబద్ద అవుతుంది. రాబోయే రోజులలో మనుజులు తమ చాతుర్యమూ, సంపద, సఫలతల యొక్క అనవసర ప్రదర్శన తేలికయైన భావనతో చూస్తారు. ఉచ్చస్థరీయ ప్రతిభయొక్క వికాసం, దాని సదుపయోగములో సంతృప్తిని, సంతోషాన్ని పొందుతారు.

యుగపరివర్తనయొక్క ముఖ్యమైన ఆధారము ఈనాటి జనమానసము యొక్క అవాంఛనీయ ప్రవాహాన్ని ఆపివేసి, దానికి సవ్యమైన దిశలో గతిని ఏర్పరచడము. ఈ దిశలో మొట్టమొదటి దెబ్బ వ్యక్తిగతమైన లాభాల మీద, తద్వారా అనేక స్థాయిలలో వృద్ధిచెందే మహత్త్వాకాంక్షలమీద పడుతుంది. ఇతరులకంటే ఎక్కువ సుఖసామాగ్రిని ఏర్పరచుకొనుట, గొప్పదనాన్ని చూపించే వస్తువులను సంచయనము చేసికొనుట వ్యక్తియొక్క ఆలోచన, శీలము(Charecter)లలో అత్యంత నికృష్టతను తెలుపుతుంది. వాసన, తృష్ణ, అహంత(I-ness) మీదే భ్రష్ట ఆలోచనలు, దుష్ట ఆచరణ జరుగుతాయి. వారి ఆలోచనలలో సంగ్రహము, ఉపభోగము ప్రదర్శించుటలాంటి నికృష్టతలు చాలా ఎక్కువగా వుంటాయి. వ్యక్తిగతమైన గొప్పను చాటుకునే ప్రయత్నాలన్నీ చాలా నీచంగా చూడబడతాయి.

ప్రజ్ఞాయుగంలోని ప్రతి వ్యక్తి సామాజిక నీతి-మర్యాదలకు ప్రాముఖ్యమిస్తాడు. మానవ సహజమైన విలువలను, సమాజవ్యవస్థను భంగపరచే ఏ పనీ చేయడు. శిష్టాచారము, సౌజన్యము, పరస్పర సహయోగము, త్రికరణశుద్ధి, నిశ్చలంగా వుండగల్గుట, అతని జీవితానికి గీటుఱాళ్ళుగా వుంటాయి. అవినీతికి సహకరించకుండా వుండటమేగాక, దానికి ప్రత్యక్ష, పరోక్ష సమర్థన కూడా చేయబడదు. సమాజంయొక్క సువ్యస్థకి మూఢమాన్యతలు, అవాంఛనీయ పరిస్థితులు, హానికరమైన కురీతులను విరోధించాలి. ఇదేవిధంగా మోసము, అణచివేత, ఎక్కువగా పీడించుట లాంటి అనాచారాలకు సహాయనిరాకరణ, ప్రతిఘటన, సంఘర్షణ చేయాలి. అనీతికర మైన ఆచరణలను, అనుపయుక్త ప్రచలనలతో సమానంగా భావించి అహితకరమైనవిగా వాటిని ఎవరూ గుర్తించరు.

ప్రజ్ఞాయుగంలో శారీరక, మానసిక వ్యాధుల నుండి సహజంగానే ముక్తి లభిస్తుంది. వ్యక్తులు ప్రకృతి అనుశాసనంలోనే వుండి, ఆహార విహారాలలో సంయమనము పాటించుటవలన మిగతా ప్రాణులలాగే అంతఃప్రేరణను, దాని శాసనమును పాటిస్తారు గనుక నీరసాలు, రోగాలు వుండవు. అకాలమృత్యువు, సమయానికి ముందే ముసలితనము రావు. రోగాలన్నీ కూడా మానసిక విక్షోభము, భయము, కృపణత్వము, సంకీర్ణత, ద్వేషము, మోహము, అహంకారము లాంటి మనోవికారాల వలన కలుగుతాయి. వీటివల్లనే వ్యక్తులు మానసిక అసంతులన, ఉద్వేగాలు, ఉన్మాదాలు, పాక్షిక ఉన్మాదము(అర్ధవిక్షిప్తతల)(Partial madness) లాంటి మానసికరోగాలు ఏర్పడి అంతర్ద్వంద్వాల ప్రతాడనను భరించాల్సివస్తుంది. ఇటువంటివారినే భూతప్రేత బాధితులు అని అంటారు.

ప్రజ్ఞాయుగంలో అందరూ సంతోషపూర్ణమైన, నీతివంతమైన, ఉదార, సరళ, సౌమ్య జీవన పద్ధతిలో కలసిమెలసి పంచుకొని, నవ్వుతూ, నవ్విస్తూ జీవిస్తారు. అందువలన వారన్ని పరిస్థితులలోను, ఆనందోల్లాసాలతో నిండివుంటారు. అందరి శరీరాలు రోగరహితంగా, శాంతిమయ మస్తిష్కాలతో వుంటాయి.

మానవుని రచన ఒక సామాజిక జీవిగా రూపొందించబడినది. అతనికి లభించిన వన్నీ సమాజము యొక్క సహయోగము, అనుదానము వలననే. కావున సమాజాన్ని సమున్నతము, సుసంస్కృతము చేయటానికి ప్రయత్నించాలి. యోగదానము చేయాలి. ఈ పనిని కుటుంబమనే 'చిన్న సమాజం' నుండి ఆరంభించాలి. భార్యాపిల్లలే కుటుంబ మని అనుకోనక్కర్లేదు. ఏ సముదాయంలో కలసిమెలసి జీవించే వీలువుంటుందో అదే కుటుంబము.

ఈ సముదాయాన్ని తన అవయవములుగానే గుర్తించి సమాజం యొక్క అతి చిన్నరూపంగా భావించి, ఉద్యానవనంలో తోటమాలివలె సేవారతుడై యుండాలి. కలసిమెలసి, పంచుకొని, నవ్వుతూ, నవ్విస్తూ జీవించడమే కుటుంబజీవనము. ప్రజ్ఞాయుగంలోని ప్రతివ్యక్తి శరీర నిర్వహణలోనేగాక, కుటుంబజీవితంలోకూడా సంపూర్ణానందమును పొందుతూ కార్యరతుడౌతాడు.

పృథ్వియొక్క ఉత్పాదకశక్తికంటే ఎన్నోరెట్లు ఎక్కువగా జనసంఖ్య పెరిగినది. సంతానము కల్గడం వలన తండ్రిమీద ఆర్థికమైన భారము, తల్లిమీద అనారోగ్య భారము, అకాలమృత్యు ఆక్రమణలు, పిల్లలకు దయనీయమైన భవిష్యత్తు ప్రస్తుతము ఉన్న కుటుంబ సభ్యులకు ఆదాయభాగంలో తగ్గుదల, రాష్ట్రీయ ప్రగతికి అవరోధము, విశ్వవ్యవస్థలో భయంకరమైన లోటు లాంటి అనేకమైనవి, సంతానము పెంచుకోవడమనే మూర్ఖత్వం వల్ల వుత్పన్నమౌతాయి.

ఒకప్పుడు ప్రజనన సౌభాగ్యంగా భావించబడి ప్రోత్సహించబడేది. కానీ అదిప్పుడు విపత్తును ప్రత్యక్షంగా ఆహ్వానించడమే అవుతుంది. ప్రజ్ఞాయుగం యొక్క ఆలోచనాపరుడు సంతానోత్పాదన నుండి తప్పించుకొని వాత్సల్యానుభూతిని పొందదలచినప్పుడు దత్తు తీసుకొనుటకు బదులు అనేక అసహాయ, అనాథపిల్లలను పోషించి, సుయోగ్యులను చేసే బాధ్యత తీసికొంటాడు.

త్రివేణీ సంగమము లాగే సత్యం, శివం, సుందరం యొక్క సమగ్రసాధన వ్యక్తి, కుటుంబ, సమాజమనే త్రివిధ సంరచనతోనే సంభవము. ఈ మూడింటి మధ్య పరస్పర సహయోగము, సన్నిహిత సంబంధములు వుండటం చేతనే సుఖ, శాంతి, ప్రగతులకు మార్గమేర్పడుతుంది. ఈ తథ్యం పూర్తిగా తెలుసుకొనుటచేత ప్రజ్ఞాయుగ వ్యక్తి ఈనాటి వ్యక్తి వలె సంకీర్ణ స్వార్థపరతలో నిరతుడై వుండడు. వ్యక్తిత్వంలో ప్రామాణికతను పెంపొందించుకొని కుటుంబంలోనివారిని సుసంస్కారవంతులుగా, స్వావలంబులుగా తయారుచేయటానికి గంభీర ప్రయత్నాలు చేస్తాడు. సంపూర్ణ తత్పరతతో లగ్నమై వుంటాడు. కుటుంబ నిర్మాణ బాధ్యతవల్ల సంచాలకులు ఉదారంగా, దూరదర్శులుగా, సంయశీలురుగా మారితే ఆ వాతావరణంలో పెరిగినవాళ్ళకు నవరత్నాలుగా మారే అవకాశం లభిస్తుంది. వ్యక్తిత్వ నిర్మాణము, కుటుంబ నిర్మాణము పరస్పరపూరకాలుగా గుర్తించబడి సంయుక్త కుటుంబాల యొక్క వైజ్ఞానిక ఆచార సంహిత వికసించబడుతుంది.

ప్రజ్ఞాయుగంలో కుటుంబ వ్యవస్థలోకి అడుగుపెట్టేముందు ప్రతి వ్యక్తి తన సహయోగికి అవసరమైన సాధనములు సమకూర్చగలమా? అని ఆలోచిస్తాడు. పిల్లలను సుసంస్కారవంతులుగా స్వావలంబి నాగరికులుగా తీర్చిదిద్దగలిగే సామర్థ్యము వుందో

లేదో ముందే తెలుసుకుని అప్పుడుమాత్రమే గృహస్థ ఆశ్రమంలో ప్రవేశిస్తాడు. ఎంత కాలము, ఎంత ధనము అవసరమౌతుందో కూడా అంచనా వేసుకుంటాడు. సంతానోత్పత్తి ముందు అనేకసార్లు క్రొత్త బాధ్యతను వహించటానికి తల్లి ఆరోగ్యం, తండ్రి ఉపార్జన, ఇంటి వాతావరణం అనువుగా అమరాయో లేదో ఆలోచిస్తాడు. సామర్థ్యానికి మించి ఒక్క అడుగుకూడ ముందుకు వెయ్యడు. సముచితమైన పోషించే శక్తి లేనప్పుడు, సంతానం తమ యొక్క సంపూర్ణ రాష్ట్రము యొక్క భవిష్యత్తును అంధకారమయం చేస్తుందని, అది శాపంగా పరిణమిస్తుందని తెలుసుకొంటాడు.

వివాహాలు కాముకతను తృప్తిపరచుకోవటానికి, రూపసౌందర్యాలతో ఆడుకొనటానికి కాక-ఇరువురు స్నేహ, సహయోగ, సమానాలు ఇచ్చుకొని జీవిత అపూర్ణతను దూరం చేసుకోవటానికి, కలసిమెలసి చాలా వుచ్చస్థరీయ ప్రగతి సాధించే ఆదర్శం కోసం ప్రేరితమై జరుగుతాయి.

ఒకరికి ఒకరు సహకరించుకుంటూ, అధికారాన్ని చూపించకుండా, సహిష్ణుతతో, కలసిమెలసి నిర్ణయాలు తీసుకుంటారు. మత భేదాలు తీవ్రరూపం దాల్చవు. వాటిని పెద్దగా భూతద్దంతో చూడరు. ఔదార్యంతో విభిన్న ప్రకృతులను అర్థము చేసుకుంటారు. ఈరోజులలో స్త్రీని దాసీగా మాత్రమే చూస్తున్నారు. ఇదిపోయి వారికి సమాన అధికారాలు లభించి, సహయోగినిగా సమ్మానపూరితమైన స్థానము లభిస్తుంది. శృంగార సామగ్రి స్త్రీయొక్క ఆంతరిక హీనతగా (Inferiority-complex) భావించబడుతుంది. దానిని అనుపయుక్తమని తీర్మానిస్తారు.

ప్రజ్ఞాయుగంలో ప్రతిగృహం, భూమిమీద స్వర్గం వలె స్నేహ, సద్భావ, ఉత్సాహ, ఉల్లాసాలతో నిండివుంటుంది. ప్రతి కుటుంబసభ్యుడు, శ్రమశీలత, సువ్యవస్థత (organised) ఉదారసహకారం, సుసంస్కారపూరితమైన సజ్జనత్వము అనే పంచశీలము సుఖశాంతులకు ఆధారములని పరిపూర్ణంగా విశ్వసిస్తాడు. ఒక సంయుక్త సంస్థగా అభివృద్ధి చెందించుటకు తమవంతు పాత్రను నిర్వహిస్తారుతప్ప దొరకినది దొరికినట్లు తీసుకుపోదాం అని అనుకోరు. అందరు కలసి కుటుంబంలో సద్వ్యవస్థ సద్భావనల వాతావరణం నిర్మించి, వర్తమానంలో ఎక్కువ ప్రసన్నతను పొందుతారు. కుటుంబంలో నున్నవారికి ఉజ్జ్వల భవిష్యత్తు యొక్క సంభావనలు స్పష్టంగా దృగ్గోచరమౌతాయి.

ఇలాంటి సుసంస్కృత కుటుంబాలే నవరత్నాల గనిగా యుండి, సంచాలకులను ధన్యులను గావిస్తాయి.

కుటుంబసభ్యుల యొక్క శారీరక అవసరాలకు తగిన అర్థవ్యవస్థ, సుఖసాధనములకు కావల్సిన వసతి, ప్రగతి, రక్షణలకు సదుపాయాలు ప్రజ్ఞాయుగంలో కూడా వుంటాయి. కానీ వాటన్నింటితోపాటు అధికార వ్యామోహం తగ్గించుకొని కర్తవ్యపాలన మీద ఎక్కువ దృష్టి వుంచుకుంటారు. దానికి తగిన ప్రయత్నాలు లేకపోతే సిగ్గుపడతారు. కుటుంబాలు సుసంస్కార ప్రశిక్షణాలయాలుగా రూపొందుతాయి. వానినుండి అనేక నవరవత్నాలు ఆవిర్భవిస్తాయి. ఉదాత్తభావనలు సఘన ఆత్మీయభావము, శాలీన సద్వ్యవహారము, సఘన సహయోగాలు మాత్రమే కుటుంబ వ్యవస్థయొక్క సార్థకతకు, ప్రగతికి గీటురాళ్ళవుతాయి.

అభిభావకులు సంతానమువల్ల వంశము కొనసాగించబడుతుందనీ, పిండదానము లభిస్తుందనీ, సేవాసహాయములు లభిస్తాయనే కోర్కెలు పెట్టుకోవద్దు. అభిభావకులు కూడపెట్టిన సంపదతో జల్సా చేద్దామనే ఆలోచన వారి సంతానము పెట్టుకోవద్దు. ఇరువురి మధ్య విశుద్ధ స్నేహ సద్భావనల బంధమే వుండాలి. పరస్పరం కర్తవ్య నిర్వహణ చేస్తూ తమ శ్రద్ధను, శాలీనతను పెంచుకొనే అభ్యాసము చేయాలి. పిల్లలలో స్త్రీ-పురుష భేదము వుండకూడదు. ఆడపిల్లకి, మగపిల్లవానికి సమానమైన స్నేహ సన్మానాలు ఇవ్వబడతాయి. స్వావలంబియై క్రొత్త గృహము యొక్క అనేకానేక బాధ్యతలను సహించగల్గిన సామర్థ్యము వచ్చినపుడే వివాహం తలపెట్టబడుతుంది. సంతానానికి డబ్బుమీద వ్యామోహమును పెంపొందించకండి. అలసత్వము, విలాసప్రియత, అహంకారి అయ్యేటటువంటి పరిస్థితుల్ని తీసికొని రాకండి. సంతానమును సుసంస్కారవంతుల్ని చేయుటయే గురుతరబాధ్యతగా గుర్తించాలి.

కొన్ని పరిస్థితులలో తప్ప ప్రతి పనిని నియమిత కాలంలోనే పూర్తిచేయుట, వస్తువులను యథాస్థానంలో సురక్షితంగా అలంకరించివుంచుట, ఫ్యాషన్లను చిన్నచూపుచూచి వానినుండి దూరంగా వుండుట, సాదాస్వచ్ఛతతో సురుచిని జోడించుట, బడ్జట్ వేసికొని ఆదాయం కంటే తక్కువ ఖర్చుపెట్టుట, ఎంతోకొంత దాచుకొనుట, ఒకరికొకరు పరస్పర సానుభూతి, సహయోగములు పెంపొందించు

కొనుట, నమ్రతతో కూడిన వ్యవహారము చేయుట, చరణస్పర్శములు, అభివాదముల యొక్క పరిపాలన, శిష్టాచార అనుశాసన నిర్వహణ, స్వచ్ఛంగా, అందంగా వుంచుటకు కలసిమెలసి ప్రయత్నించుట, పాడైపోయినవాటిని వుపయోగించుట అనే కౌశలాన్ని నేర్చుకొనుట, ఇంటిలో ఎక్కడ ఏమాత్రము స్థలమున్నా పుష్పములతో, ఆకుకూరలు, కాయగూరలు లాంటివి పెంచుటవలన ఇంట్లో స్వర్గీయ వాతావరణము నిర్మించవచ్చు. రాత్రిళ్ళు కథా ప్రవచనము-ప్రొద్దున, సాయంత్రము పూజ, ఆరతులు, సహగాన కీర్తనము లాంటి ధర్మకృత్యాలతో కుటుంబాలలో ఆస్థిక్యబుద్ధిని పెంచే వీలు కలుగుతుంది.

ఒక క్రొత్త గృహ-పరిశ్రమ-"Larger Family" సుసంతులిత కుటుంబంవలె వికసింపజేయాలి. ఈనాటి సంయుక్త కుటుంబాలు (joint families) అను శాసనహీనత, ఆచారసంహిత(code of conduct) లేకపోవుట వలన విభిన్న స్వార్థాల రణక్షేత్రంగా వుంటుంది. వారసత్వపుహక్కు పనిచేయకుండా వుండటమే పెద్దరికము అనుకొనుటవల్ల జీవితాలు అశాస్త్రీయ(Non -scientific)మై, దుర్దశ పాలౌతున్నాయి. ఈనాటి సంయుక్త పరిణామాలు ఎక్కువరోజులు మనలేవు. విదేశాలలో లాగే త్వరలోనే సమాప్తమౌతాయి. వీటికి ప్రత్యామ్నాయంగా ఒక శాస్త్రీయ, వైజ్ఞానిక, వ్యావహారికమైన "Larger Family" సహకారసంస్థ co-operative basis వలె వికసిత మవవచ్చు. ఆ పేటలోని అన్ని కార్యక్రమాలు, అందరు కలసిమెలసి ఒకేచోట చేసుకొనవచ్చు. ఆహారం తయారుచేయుట, బట్టలుతుకుట, పిల్లలను ఆడించుట, Co-operative Stores, Tution, School, Entertainment మొదలగు నిత్యదైనిక అవసరాలు ఎవరికివారు వేరుగా చూసుకొనేబదులు అందరు కలసి శ్రమ మరియు కాలము విభజన చేసుకొనగలిగితే, కాల, శ్రమ, ధన, స్థలములు ఎంతో మిగులుటయేకాక అనేక అద్భుత లక్ష్యాలను ఏర్పరచుకొని సాధించవచ్చు. ఈవిధానంలో వ్యక్తిగత సుఖ-స్వాతంత్ర్యాలు వుండటమేకాక, కుటుంబ వ్యవస్థ పరస్పర సహకారం వలన లాభాలు కూడా పొందగలదు.

నేను పైన వ్రాసిన పంక్తులలో వ్యక్తి, కుటుంబ, సమాజం యొక్క ఆదర్శసంరచన, ఒక యుటోపియా(Eutopua) గా, ఒక కల్పన అని అనుకోవద్దు. ఒక ద్రష్టయొక్క రాబోయే దశాబ్దాలలో సాకారమైతీరే ఒక భవిష్యవాణిగా తెలుసుకోండి. ఇది ఎవరు

చేస్తారు? ఈ ప్రశ్న అంత ముఖ్యం కాదు. ఉచ్చస్థరీయ భావనలు, బీజరూపంగా వున్న ప్రతి వ్యక్తి పరోక్షజగత్తు సహకారముతో ప్రజ్ఞాయుగ అవతరణ కొరకు తమవంతు పురుషార్థము చేసితీరుతాడు. ఈనాడు ఆవరించియున్న కషాయకల్మషాలు, లోభ-మోహ బంధనాలు వారు త్వరలోనే త్రెంచేసుకుంటారు. ఇటువంటి తరం జన్మించినది, వికసింపబడుతున్నది. నా సూక్ష్మీకరణ సాధన దానికి కావల్సిన పోషణ ఇవ్వటానికి వినియోగింపబడుతుంది.

# ఆత్మసత్తలో నిహితమైన విభూతుల రహస్యోద్ఘాటన

ఆధ్యాత్మవేత్తల, ప్రవక్తల నిరంతర ఉద్బోధన 'ఆత్మానం విద్ధి', 'ఆత్మను తెలుసుకో', నిన్ను నీవు తెలుసుకో, నిన్ను నీవు గుర్తించు, పైకిలే ఈ సంకేతాలనుబట్టి, ఆత్మికప్రగతిపథంలో ముందుకెళ్ళడానికి, వ్యక్తికి తన శరీరపంజరంలో వున్న అనేక అవిజ్ఞాత రహస్యాలగురించి తెలియదని స్పష్టమౌతున్నది. ఈ సూక్ష్మ పొరల బోధ అవగానే అతడు జీవన్ముక్తస్థితి పొందుతాడు. సిద్ధార్థుని ఉదాహరణ మనకు సాధనద్వారా బుద్ధత్వాన్ని ఎలా పొందవచ్చో తెలుపుతుంది. కానీ వ్యక్తికి తనగురించి తెలియనిదేదో ఇంకా అర్థము కాలేదు. అతని గురించి అడిగినపుడు తక్షణమే పేరు, గోత్రము, వంశము మొదలైనవి చెప్పేస్తాడు. చాలామందికి శరీరము వేరని, దాన్ని నియామకము చేసే ప్రాణ, ఆత్మలు వేరని తెలుసు. దీనిని అర్థము చేసుకొనటానికి అనేక పురాణకథలు, శాస్త్రములు వింటారు, వాదించుకుంటారు. కానీ దీనివలన ఆత్మబోధ అవుతుందా?

నిజానికి మనిషి జన్మతః అజ్ఞానియే. క్రమ ప్రగతిద్వారా తన జీవితాన్ని ఏదోవిధంగా నడిపించుకొనుటకు, ఉదరపోషణకు, సమాజంలో పరస్పర సంబంధములకు అవసరమయ్యే విద్యలుమాత్రమే నేర్చుకుంటాడు. ఈ వ్యవహారిక జ్ఞానము వాతావరణము నుంచి లభిస్తుందని అనుకోవచ్చు. సుసంస్కారాలు, పూర్వజన్మల కర్మల ఫలస్వరూపముగా కొంతమంది అంతవరకే పరిమితమైపోకుండా ఇంకాస్త పైకి ఎదిగే చేతనత్వస్థాయిలో ఆలోచించడము మొదలెడతారు. వీరికి సరైన మార్గదర్శనము లభించినప్పుడు తమతమ ఆత్మవైభవ సంపదకి సంబంధించిన అజ్ఞానాంధకారాన్ని, జ్ఞానకళికయొక్క జ్యోతితో పోగొట్టుకుంటారు. ఇటువంటి వ్యక్తులే నరపశుస్థాయిని దాటి, భవ-బంధనములను త్రెంచుకొని బ్రాహ్మీచేతన ఆనంద రసాస్వాదనముచేస్తారు. వీరినే జీవన్ముక్తులంటారు.

తమగురించి తాము తెలుసుకోలేని విచిత్ర పరిస్థితిలో అనేకమంది వ్యక్తులుంటారు. కంటికి ప్రత్యక్షంగా కనిపించినదే సత్యము అనే మూఢులు, అన్య జీవప్రాణులకన్నా భిన్నం కాదు. నలుగురు గ్రుడ్డివారి కథ ప్రసిద్ధమేకదా! వారిలో ప్రతివొక్కరు తమ తమ అనుభూతుల పరంగానే, ఏనుగును గుర్తించారు. వారి 'ఏనుగు' వారి ఊహలకు అనురూపంగా వుంటుంది. ప్రతి మనిషియొక్క ఊపిరితిత్తులలో వికృతమైన క్షేత్రముంటుంది. లోతైన శ్వాస తీసుకొనకపోవడం వలన సంపూర్ణంగా ఊపిరితిత్తులను వుపయోగించకపోవడం వలన ఆ స్వల్ప క్షేత్రాన్నే వుపయోగించుకొని జీవిస్తూయుంటారు. కానీ, దీనివల్ల క్షయ, ఆయాసము మొదలగు రోగములతో బాధపడుతూ వుంటారు. మస్తిష్కము యొక్క అపరిమిత సామర్థ్యసంపదలోని పదమూడు శాతము మాత్రమే బుద్ధిమంతులు సైతం వుపయోగించుకుంటున్నారు. కానీ దీని అర్థము మిగతావాటి అస్థిత్వము లేదని కాదు గదా!

ఇక్కడ మనుష్యుని యొక్క ఆత్మవిస్మృతి తద్వారా అతని యొక్క సూక్ష్మ పొరలు, వాటి వైభవ సామ్రాజ్యాల గురించి తెలుసుకోలేకపోవుట చర్చిస్తున్నాను. వీటిని వికసింపచేసుకొనగలిగితే వ్యక్తి 'అసామాన్య'స్థాయికి ఎదుగుతాడు. దీనికి కారణము స్థూలజగత్తుకు మాత్రమే ప్రాముఖ్యత నిచ్చే దృష్టికోణము మారకపోవడమే. అనగా ప్రత్యక్షంగా వున్నదానికి మాత్రమే అస్థిత్వము(ఉనికి) వున్నది. కనిపించనిదానికి విలువ లేదు అన్న భావనే. ఆత్మసత్తా రూపమైన చీకటిగదిలో, ఆత్మచేతన నిశ్చయంగా వున్నది. అది ఉచ్చస్థరీయ సక్రియతగా వికసించకపోతే విషాక్తతత్త్వములు పోషింపబడుతూ, వ్యక్తిత్వము దిగజారుతూనే వుంటుంది.

అనాటమీలో శరీరాన్ని కోసి అంతర్భాగాలతో పరిచయము చేస్తారు. కానీ చేతనత్వముయొక్క అనాటమీ ఎలా తెలియచేయుట? శరీర అంతరాళాలలో వున్న పంచకోశములు, షట్చక్రములు, ఉపత్యికల వైభవసంపద కనిపించనప్పుడు ఫలానా స్థానములో వాటి వునికి వుందని ఎలా గుర్తిస్తాము. ఫిజియాలజీకి(limitations) పరిమితులు వున్నట్లే వాటికి వాటి సీమామర్యాదలు (limitations) వున్నాయి. ఉపరసస్రావములు, శరీర అవయవ సంచాలన మొదలగు దృగ్గోచరమయ్యేవాటినే సమగ్రము అనుకుంటారు. శరీరములో ప్రవహించే విద్యుద్ధార, జీవ అయస్కాంత

క్షేత్రములను కొలవగలిగే వుపకరణాలు కూడా కొంతవరకు మాత్రమే తెలుపగలుగుతాయి.

ఆధ్యాత్మికవేత్తలు తాము శరీరము యొక్క బంధనాలలో పరిమితమైనట్లు భావించరు. వారు పరోక్షజగత్తుయొక్క ఉనికిని స్వీకరిస్తారు. వ్యష్టి - సమిష్టిలలో సంవ్యాప్తమైన ఈ బ్రాహ్మీచేతనత్వమును 'ఇకాలజీ' వలె ఆ అత్యున్నత శక్తియొక్క సామ్రాజ్యముగా గుర్తిస్తారు. వీరు 'ఆత్మసత్తా'యొక్క ప్రయోగశాలలో యోగసాధనములు, ధ్యానధారణ మొదలగు వాటితో స్వయంగా తన అంతరాళాలలో నిశిత పరిశీలన చేసి, ప్రకృతియొక్కసూక్ష్మ అంతరాళాలకి మధ్య ఇచ్చిపుచ్చుకొనుటకు వీలైన మార్గములను అన్వేషిస్తారు. శాస్త్రము యొక్క నిష్కర్షములు, ఆప్తవచనములలో ఈ రోమాంచం కల్గించే రహస్యమైన ఉద్ఘాటన చేయబడినది. ఈప్రత్యక్ష దృశ్యమాన బ్రహ్మాండము, సౌరమండలము ఎంత సత్యమో, సూక్ష్మజగత్తుకూడా అంతే సత్యము.

స్థూలశరీరము నుపయోగించుకున్నప్పుడు కొంత బరువు వుండటం వల్ల త్వరగా అలసిపోతుంది. కానీ సూక్ష్మశరీరము బరువు లేనిది. అది కాంతి వేగము కంటే తీవ్రమైన వేగముతో తరంగాల సముదాయ రూపంలో సూక్ష్మజగత్తులో నిరంతరము పరిభ్రమిస్తూ స్థూలశరీరము ద్వారా ప్రత్యక్షముగా చేయలేని అసంభవాలను సంభవమయ్యేటట్లు చేస్తుంది. అందువల్లనే అన్ని ఆయామముల (Dimentions) పరిధికి ఆవల వున్న విభిన్న లోకాంతరములలో నిరంతరము భ్రమణము చేస్తున్న సూక్ష్మశరీరము ధరించిన దేవాత్మలు, కారణము అంతుపట్టని అనేక ప్రయోజనాలు సాధించడము చూస్తుంటాము. చాలాసార్లు ఇటువంటి సంఘటనలను సంయోగమని (chance) లేక దేవానుగ్రహమనీ అనుకొని సరిపెట్టుకొంటారు. ఆత్మసత్తాయొక్క ఈ సూక్ష్మీకరణ విధానము చాలా అద్భుతమైనది. ఋషులు, దేవమానవులు, మహామానవుల స్థాయిని పొందిన ప్రజ్ఞావంతులు ఈ శరీరంలో వుంటూనే అసంభవమైన పురుషార్థములు చేయుటను గమనించవచ్చు. జీవన్ముక్తస్థితిలో సశరీరముగా ఈ ధరిత్రిమీదవున్న మహాపురుషులకు ఆయువు ప్రతిబంధకము కాదు. కొంతమంది దేవపురుషులు దేహమును త్యజించిన తరువాత కూడా సూక్ష్మరూపంలో వారు జీవించి వున్నప్పుడు చేస్తున్న మానవ కళ్యాణ కార్యక్రమాలు సాగిస్తూనే వుంటారు.

ఈ చర్చ నా యొక్క సూక్ష్మీకరణ సందర్భంలో అవసరమే కనుక చేస్తున్నాను. ప్రత్యక్షంగా, ఈ స్థూలశరీరముతో, నా ద్వారా చేయబడిన పనులయొక్క మూల్యాంకనము (evaluation) ఇప్పుడు జరుగదు. రాబోయేకాలంలో జరుగుతుంది. కానీ, సూక్ష్మీకరణ రూపంలో ఏమి జరుగబోవుచున్నదో, ఏమి చేయవలసి వున్నదో దానిగురించి వెనుకటి పుటలలో చర్చించాను. ఈనాటి యుగసంధియొక్క విషమపరిస్థితులలో 'ఆస్థాసంకటము' (lack of faith) యొక్క నిరస్త్రీకరణ కొరకు, ఆత్మశక్తినే వుపయోగించి తీరాలి. నేను, నాయొక్క 24 సంవత్సరముల ఉచ్ఛస్థరీయ గాయత్రి సాధన, దైనందిన ఉపాసన, ఆరాధనల వలన ప్రత్యక్షముగా చేసిన కార్యక్రమాలలో అనేక అధ్యాయములు పూర్తయ్యాయి. ఉపసంహారము మాత్రమే మిగిలియున్నది. ఇదే నాయొక్క అత్యంత గొప్ప పురుషార్థమై వర్తమానంలో సమగ్రమైన మార్పు తీసికొస్తుంది. ఆత్మసత్తాయొక్క సూక్ష్మీకరణ రూప ప్రత్యక్షీకరణములో ఎంత చమత్కారపూర్ణమైన మార్పులు రాబోతున్నాయో, అందరూ త్వరలోనే స్పష్టంగా చూడగలుగుతారు.

ఒక ప్రశ్న ఉదయించవచ్చు. ప్రత్యక్షంగానే, స్థూలశరీరంతోనే ఇన్ని అసంభవ మనిపించే కార్యక్రమాలు చేయగలిగితే పరోక్షస్థితికి దిగవలసిన అవసరము ఏమి వున్నది? దీనికి ఒక్కటే జవాబు. ఈనాటి విపత్కర, విషమ, విరాట్స్వరూపాలు చూసి ఆ దైవీచేతనత్వము, వాటి నివారణ సూక్ష్మశరీరంలో వున్న అనేక దేవాత్మల ద్వారా సుసంపన్నము చేయదలచినది. స్థూలజగత్తులో సమాజతంత్ర వ్యవస్థ ఎలా వుంటుందో, సుమారు అటువంటిదే పరోక్షజగతిలో కూడా వున్నది. అక్కడ నిరంతరము, అదృశ్య సహాయకులు, పితృగణాలు, సూక్ష్మశరీరధారీ ఆత్మలు దేశకాలాతీతులై పరిభ్రమిస్తూ వుంటారు. కంటికి కనిపించకపోయిన వారు తమ క్రియాకలాపాలతో సమిష్టిజగత్తును ప్రభావితం చేస్తూ వుంటారు. సూక్ష్మీకరణ సాధన చేసిన సాధకుడు ఆ శ్రేణిలోనే చేరి పృథ్వీమీద శరీరం ధరించి వున్నప్పటికి, వారితో ప్రత్యక్ష సంబంధం ఏర్పరచుకుంటాడు.

భౌతికంగా శరీరధారులై వున్నప్పటికీ, తంత్రశాస్త్రవేత్తలు తమయొక్క అదృశ్యఅణువులను తయారుచేసుకొని తద్వారా పిల్లల కథలలో అల్లాఉద్దీన్ యొక్క అద్భుతదీపము యొక్క భూతాలవలె పనులు చేయించుకుంటారు. సోక్రటీస్ యొక్క

డీమన్ సంభవతః అలాంటిదేనేమో. సూక్ష్మశరీరజాగృతి నిజానికి ప్రత్యక్ష, అప్రత్యక్ష జగత్తుల మధ్య ఇచ్చి-పుచ్చుకొనే ప్రక్రియను ఏర్పరచుతుంది. అంతేకాక ఆత్మసత్తా యొక్క మానవునికి తెలియని అనేక రహస్యాలను తెరబయటికి తెస్తుంది.

సూక్ష్మశరీరజాగరణ కొరకు సాధకుడు తన యోగాభ్యాసంలో అనేక రకాల ధ్యానధారణలను సమావేశపరచుకొనవలసివస్తుంది. షట్చక్రములు, పంచకోశములు, మూడు గ్రంథులు, ఇడా, పింగళా, సుషుమ్నానాడులు ఏ స్థాయిలో వుంటాయో వాటి అవిజ్ఞాత వైభవాలు జాగృతమైనప్పుడు సాధకుడు అదేవిధమైన అనంత వైభవములకు స్వామి అవుతాడు. కుండలినీ మహాశక్తి దాని సంసిద్ధి విషయంలో నేను విస్తారంగా వివరిస్తూనే వున్నాను. ఈనాడు సమస్త ప్రపంచములో ప్రచారంలో వున్న అతీంద్రియశక్తులన్నీ 'సూక్ష్మీకరణ' యొక్క అత్యంత సూక్ష్మ అభివ్యక్తి మాత్రమే. అంతేగాక ఉచ్చస్థరీయ అనేక తలాలలో(planes) సిద్ధులకు గాక ఆత్మ యొక్క విభూతులకే ప్రాధాన్యత వుంటుంది. మనఃచేతన శక్తుల సునియోజనవల్ల సిద్ధ సాధకులు ప్రత్యక్షంగా శరీరములో అసంభవమనిపించే కార్యములు సాధించగలుగుతారు. ఈ చమత్కారములన్నీ సూక్ష్మీకరణ జన్యములే.

కారణశరీరము, దేవస్థరీయ ఆత్మలు కార్యరతులై వుండే చేతనత్వం (Consciousness) యొక్క ఆయామము (Dimentions), సూక్ష్మీకరణ ప్రక్రియయొక్క చరమస్థితిలో మానవుని వ్యష్టిచేతన-సమిష్టిగత దేవచేతనతో సమన్వయము స్థాపించుకొనుటయే కారణశరీర జాగృతి. ఈ స్థాయికి చెందిన మహాపురుషులకు తమవంటూ వ్యక్తిగతమైన కోరికలు వుండవు. అంతఃకరణ యొక్క సూక్ష్మపొరలతో నిర్మితమయ్యే కారణశరీరము ఆధ్యాత్మిక ఫిజియాలజీ ప్రకారము ధరాతలంకంటే పైకి లేచిన Beyond the confines of earth plane conscinse చేతనత్వము, సమిష్టి చేతనత్వంతో తాదాత్మ్యము చెందుటయొక్క ఒక విశిష్ట ప్రక్రియ మాత్రమే. ఈ జాగరణ వల్ల లోపల నిర్మాణమై వున్న దేవశక్తులు జాగృతమై, కార్యరహిత మౌతాయి. ఏ పంచదేవతలను, శరీరస్థ పంచదేవతాశక్తుల ప్రతినిధులు అంటారో, అవి పంచకోశముల వలె శరీరములోనే వున్నాయి. నిజానికి ఇవి మానవ చేతనత్వము యొక్క 5 పొరలు. చివరి స్థితిలో ఇవి దైవీచేతనత్వములో కలిసిపోతాయి. అన్నమయ,

ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ పేర్లతో సంబోధించబడే చేతనత్వము యొక్క 5 ఆయామములు నియంత్రణలోనికి తెచ్చుకున్న సాధకుడు దేవపురుషుల శ్రేణిలో చేరుతాడు. పదార్థవిజ్ఞానులు మూడు ఆయామములతోనే పరిచితులు. ఐన్‌స్టీన్ దేశ-కాలముల రూపంలో చేతనత్వముయొక్క చతుర్థ ఆయామము గురించి కల్పనలను చేశాడు. అక్కడ ప్రతి పదార్థము (anti matter) ప్రతికణములు (anti particles) యొక్కఉనికిని ఊహిస్తున్నారు. ఈ నాల్గవ ఆయామము మీద ఐదవ ఆయామము వున్నది. దీని ఉనికిని గురించి వైజ్ఞానికులకు ఏవిధమైన ఊహా లేదు. ఆధ్యాత్మవేత్తలు ఈ అంతిమ ఆయామములోనే చేతనసత్తాయొక్క ఉనికి వుందని చెబుతారు. ఇక్కడ సూక్ష్మీకృత వ్యష్టిచేతన సంవ్యాప్తమై వుంటుంది.

మానవుని శరీరంలో పరోక్షజగత్తుయొక్క సూక్ష్మశరీరమును విధాత చాల దక్షతతో అల్లాడు. ఈ సూక్ష్మశరీరమును జాగృతము చేసుకొని బహుముఖ ప్రజ్ఞలు(Manifold orientations) సాధించగలిగే స్వాతంత్ర్యముకూడా ఇచ్చాడు. సిద్ధపురుషులు ఇదే చేస్తారు. స్థూలమునుండి సూక్ష్మశరీరము, అక్కడనుండి కారణశరీర జాగృతి కొరకు సాధనా పురుషార్థము చేసి, ఆప్తవచనాల ప్రమాణికతను ఋజువు చేస్తారు. ఏ పనిని రాగరహిత, స్ఫూర్తి, ఉత్సాహాలతో కూడిన భౌతికశరీరము చేయగలదో దానికి అనేకరెట్లు ఆలోచనల, భావనల క్షేత్రంలో సూక్ష్మ, కారణ శరీరాలు పని చేయగలుగుతాయి.

నిజానికి సూక్ష్మీకరణ సాధన ఆత్మజాగృతి యోగసాధన. దీనివలన వ్యక్తి స్వయంగా అనంత విశాలత్వము పొందటమేకాక పరోక్షముతో సంబంధము ఏర్పరచుకొని అనన్య వ్యక్తులకు, వాతావరణమునకు, సమస్త సముదాయానికి లాభము చేకూర్చుట కూడా సంభవమే. నా సాధన ఈ ఉచ్చస్థరీయ ఉద్దేశ్యములు సాధించే నిమిత్తమే చేయబడుతున్నది.

# పురుషార్థము - విరాట్‌తో సంబంధము పెట్టుకునే ప్రయత్నము

ఆత్మసత్త ఏవిధంగా అయితే చేతనాశక్తి, పదార్థసంపదల సమన్వితరూపంలో గుర్తించబడుతున్నదో అదేవిధంగా సమిష్టిగత బ్రహ్మాండవ్యాపి సత్తాకూడా... ప్రకృతి బ్రాహ్మీచేతన యొక్క సమన్వయ్యం (combination)గా గుర్తించవచ్చు. ఈ పరోక్షజగత్తు ఆ విరాట్పురుషుని అనుకృతియే. దీని దిగ్దర్శనమే రాముడు కౌసల్యకు, కాకభుంసుడికి; కృష్ణుడు - యశోదకు, అర్జునుడికి చేయించారు. ఈ సువిశాల ప్రపంచములో అపరిమితమైన పదార్థ సంపద, చేతనత్వ సంపద వున్నది. సమస్త సృష్టి కార్యకలాపాలు, వ్యష్టి-సమిష్టి యొక్క పరస్పర సంబంధాలే. పరమాణువు యొక్క సూక్ష్మతమ కణాలు, తరంగ-క్వాంటముల సముచ్ఛయముల నుండి బ్రహ్మాండములోని అనేక సౌరమండలములు కలసి ఉన్న ఈ విశాల జగత్తు స్రష్టయొక్క స్థూలశరీరంగా గుర్తించవచ్చు. ఇది భౌతికక్షేత్ర పరిధి. విధాతయొక్క సూక్ష్మశరీరంలో కార్యకారణ, క్రియా- ప్రక్రియ సంఘటనలు, ప్రత్యక్ష క్రియాకలాపాలకు ఆధారము. సృష్టిలో అప్పుడప్పుడు జరిగే సంఘటనలకు, హఠాత్తుగా జరిగే మార్పులకు, రాబోయే పరిస్థితుల స్వరూపమునకు సూక్ష్మశరీరమే కారణము. దానిని సూక్ష్మదర్శి దృష్టితో చూడగలరు. మనిషి తన ఆత్మసత్త వునికిని ఏవిధంగా గుర్తించలేకపోతున్నాడో ప్రకృతిలో చేతనత్వము యొక్క అవిజ్ఞాతపక్షము (side) తెలుసుకోలేదు.

ఈ పరోక్షజగత్తులోనే సూక్ష్మీకృత దివ్యాత్మలు, ప్రేతములు, పితరులు, పిశాచువులు నివసిస్తూ వుంటాయి. ఇది ఒక అద్భుతమైన ప్రపంచము. శరీరాన్ని వదలి క్రొత్త జన్మ ఎత్తేవరకు వ్యక్తి ఈ లోకంలోనే సూక్ష్మరూపంలో పరిభ్రమిస్తూ వుండాలి. లోకలోకాంతరములు, స్వర్గం-నరకం యొక్క చర్యలు, మరణించిన తర్వాత అనుభూతులు, పునర్జన్మ సంఘటనలు, ఈ అదృశ్యజగత్తుయొక్క లీలాసందోహమే.

ఇది ఎవరు చూడగలరు? ఈ సందర్భంలో మహాభారత అశ్వమేధపర్వంలో ఇలా చెప్పబడింది.

**'యధాంధకారే ఖద్యోతం లీయమానం ఇత స్తతః చక్షుష్మంతం ప్రపశ్యన్తి తథాచ జ్ఞాన చక్షుషః । పశ్యన్త్యేవం విధం సిద్ధా చేవం దివ్యేన చక్షుషాః త్యజన్తి జాయమానం చ యోని చాను ప్రవేశితం ॥ "**

తాత్పర్యము : ఏవిధంగా కళ్ళు వున్న వ్యక్తులు చీకటిరాత్రిలో అక్కడక్కడ ఎగురుతూ వున్న మిణుగురుపురుగులను చూస్తారో అదేవిధంగా దివ్యదృష్టిసంపన్న సిద్ధపురుషులు తమ దివ్యచక్షువుల ద్వారా జీవులు శరీరాన్ని వదలడము, పునః శరీరమును ధరించుట, రెండవ యోనిలో ప్రవేశించుట చాలా స్పష్టంగా తెలుసుకొనగలుగుతారు.'

దీన్నే ఆత్మ పరిభాషలో 'దర్శనం' అంటారు. అనగా స్థూలచక్షువులతో చూడటంగాక, సూక్ష్మనేత్రములతో, పరోక్షజగత్తులో జరిగిన, జరుగుచున్న, జరుగబోయే ఘటనాక్రమములను అవిలోకించుట. దాన్నే అనుశీలన అని కూడా అంటారు. అందువల్లనే ఈ శరీర రూప ప్రయోగశాలలో అనుసంధానము చేసే వైదిక ఋషి సముదాయము యోగసాధనలు తప-తితీక్షల ద్వారా పరోక్షజగత్తు యొక్క సంపూర్ణ జ్ఞానము సాధించేవారు. ఊహమీదకాక దివ్యచక్షువుల ద్వారా ప్రత్యక్షజ్ఞానాన్ని వుంచుకుంటూ, వారు సృష్టి వ్యవస్థలో ఏవిధమైన వ్యతిక్రమము ఏర్పరచకుండా స్వయంగా లాభాన్వితము అగుటయేగాక జనసముదాయములకు కూడా దానియొక్క చమత్కారపూర్ణ ఫలితార్థములను అవగతము చేస్తుండేవారు. సూక్ష్మీకరణ సాధన వస్తుతః పరోక్షజగత్తుయొక్క దిగ్దర్శనము. దీనితో పరిభ్రమణ చేస్తూ, తద్వారా విరాట్ సముదాయమునకు లాభము నందించే ఉచ్చస్థరీయ ప్రక్రియ.

ఉపనిషత్కారుని కథనం ఇలాగ వున్నది. హిరణ్మయేన పాత్రేన సత్యస్యాపిహితం ముఖమ్, తత్త్వమ్ పూషన్న పావుణు సత్యధర్మాయ దృష్టయే. ' ఆ స్వర్ణమయ పాత్రతో సత్యము యొక్క ముఖము కప్పబడి యున్నది. హే జగత్పోషక! మీరు దాన్ని దూరం చేయండి. అందువల్ల సత్యనిష్ఠుడ నైన నేను మీ దర్శనము చేయగలుగుతాను. ఎందువల్ల నంటే - యో ఽ సాదసౌ పురుషః సో ఽ మస్మి - అనగా ఏ విరాట్పురుషుడు నాతో వున్నాడో అతడే నేను.

వేదాంతముయొక్క ఈ మాన్యతయే ప్రత్యక్ష పరోక్షముల యొక్క ఘనిష్ఠ ఏకాత్మతను స్థాపిస్తుంది. స్థూలమైనది కంటికి గోచరించేదీ అదే సత్యము కాదు అనే తథ్యము పురుషులకు తెలుసు. అందువల్లనే వారు భావపరవశులై ఈవిధంగా వుచ్చరిస్తారు. 'హే విరాట్పురుషుడా! నేను జీవితపర్యంతము వస్తువుల బాహ్యసౌందర్యముమాత్రమే చూస్తూ వచ్చాను. ఇప్పుడు సాధ్యపురుషార్థముల ద్వారా వస్తువులలో నిబిడీకృతమై యున్న ఆ చిరస్థాయి మీ కృతియే అయిన అక్షర సౌందర్యమును దర్శనము చేసుకునే ఇచ్ఛ కలవాడిని అయినాను'. సత్యాన్వేషణ విరాట్ యొక్క అనుసంధానము. పరోక్షము యొక్క పరిశోధన. అంతతః సూక్ష్మదృష్టి ప్రాప్తియే వారి చరమ లక్ష్యము.

సూక్ష్మీకరణ సందర్భములో పరోక్షజగత్తు గురించి చర్చ మొదలుపెట్టినపుడు దాని సంరచన గురించి కూడా ఆలోచించడము అపరిహార్యము. ఇంద్రియాలు అందరికి తెలిసినట్లు నాడీస్పందన (తంత్రిక ఆవేగము) (Nervous impuless) ద్వారా సంచాలితమౌతాయి. మానవుని చక్షువులకు అతి సూక్ష్మతరంగములు చూసే సామర్థ్యము లేదుకదా! కేవలము గణితీయ ఆధారముగా వానిగురించి ఊహించుకుంటారు. ఇదివరకు భౌతికశాస్త్రములో కాంతియొక్క వేగము తీవ్రతమముగా భావించేవారు. కాని అంతకంటే ఎక్కువ వేగము గల కణ-ప్రతికణములు ఈనాడు కనుగొనబడ్డాయి. సాపేక్షసిద్ధాంతము తరువాత కూడ భౌతికశాస్త్రములో త్వరితగతిలో మార్పులొచ్చాయి. 'Relativity revisited' అనే పుస్తకములో రచయిత మనస్సు లేక ఆలోచనాతరంగాల గతి అన్నింటికంటే తీవ్రతరము అని తెలిపాడు. ఇది ఇంద్రియాతీతమైనది. అందువల్ల వాటిని చూడగలుగుట, వాటి వేగమును కొలుచుట, మానవుని బుద్ధి ద్వారా సంభవము కాదు. స్నాయువైజ్ఞానికులు (Neurologist) స్పర్శేంద్రియం (skin) ద్వారా మస్తిష్కమునకు పంపించబడ్డ ఆవేగములు సంపర్కస్థానము నుంచి మస్తిష్కము వద్దకు చేరుటకు 0.07 సెకండ్లకాలము తీసుకుంటుంది. కానీ ఈ గతి జెట్విమానము యొక్క వేగం కంటే తక్కువ. ఆలోచనాతరంగముల శక్తి (Motive force) సూక్ష్మతరము. అతి శక్తివంతము. భావనల శక్తి, సంవేదనలు అన్నింటికంటే తీవ్రమైనవి. దీనిని ఈవిధంగా

అర్థము చేసుకొనవచ్చు. ఎలా ఎలా జీవాత్మ యొక్క సూక్ష్మీకరణ అవుతుందో దాని వేగము క్రమక్రమముగా ఇంద్రియాలకంటే, కాంతి కంటే, మనస్సు కంటే తీవ్రతరమౌతూ వెళ్తుంది. ఇటువంటి పరిశుద్ధ చిత్స్వరూప ఆత్మకోసమే ఆదిశంకరాచార్యులవారు ఇలా అన్నారు.

**" తస్మిన్ మనసి బ్రహ్మలోకాదిన్ ధృతః గచ్ఛతి సతి ప్రథమ ప్రాప్త ఇవ ఆత్మ చైతన్య భా సౌ గృహ్యతే అతో మనసా జయాయ ఇత్యాహ "**

అనగా బ్రహ్మలోకము లాంటి దూరంగా వున్న లోకముల వైపు వెళ్ళినపుడు మనస్సు శుద్ధ చైతన్య రూపమైన ఆత్మను అంతకంటే ముందే అక్కడ వుండటము గమనిస్తుంది. అందువల్లనే సూక్ష్మీకృత ఆత్మ మనస్సు కంటే తీవ్రతమమైనది.

సర్ జేమ్స్ జీన్స్ ఈ ఆప్తవచనములనే ఈవిధంగా చెప్పారు. 'జీవాత్మ తరంగ సముచ్ఛయముతో నిండియున్న బ్రహ్మాండ సముద్రములో నివశిస్తుంది. అందులోనే పరమసత్తా యొక్క ఉనికికూడా వున్నది. ఈ రెండిటి మధ్య అతి సూక్ష్మరూపములో పరస్పరము ఇచ్చి-పుచ్చుకునే క్రమము నిరంతరము జరుగుతుంది'. నిజానికి బ్రహ్మాండీయశక్తి లేక బ్రహ్మచేతన ఎందులో అయితే అన్ని శక్తులు సమాహితమై వున్నాయో, అదే ఆత్మ తనలో తాను జరిపించుకునే అతి సూక్ష్మ విలాసము. దీనిని తనమీదే వుపయోగించుకొని ఒక విరాట్స్వరూపముగా మార్చుట యోగుల స్థాయికి ఎదిగిన మహామానవులకు అసంభవము కానేకాదు.

మనస్సు యొక్క ఈ సామర్థ్యము గురించే ఉపనిషత్కారుల స్వరములో స్వరం కలుపుతూ అనేకమంది దార్శనికులు-వైజ్ఞానికులు తమతమ అభిప్రాయములను తెలిపారు. సర్ జులియన్ హక్స్లే ఇలా అన్నారు. ' తన వద్ద మనస్సు వుండటం వల్లనే మనిషి ఈ జగత్తుయొక్క భవిష్య వికాసము కొరకు బాధ్యుడౌతాడు. ఈ స్థితి అన్య ప్రాణులకు వర్తించదు. సమిష్టిలో ఇమిడివున్న ఈ వ్యష్టి మనస్సును సర్వవ్యాపకము చేయగలిగినపుడు వ్యక్తి తన బాధ్యతను సక్రమముగా నిర్వర్తించుకొనగలుగుతాడు'.

Biochemist పిమర్ టేలహార్ట్ -ద-శార్డిన్ ఇలా అన్నారు. 'ఒకప్పుడు విజ్ఞానము ప్రపంచమును బహిరంగ దృష్టితో మాత్రమే చూడటానికి ప్రయత్నించినది'. పదార్థము యొక్క ప్రతికణములోను, బాహ్యముతోపాటు ఒక 'అంతస్' కూడ వున్నది.

వేదాంతములో వర్ణించబడిన బ్రహ్మ, ప్రత్యక్షములో పరోక్షమును తెలుసుకొనే ప్రయత్నాలకు ఉచితమైన జవాబు'.

పదార్థవైజ్ఞానికుల దృష్టిలో పరోక్షముయొక్క సంరచన తెలుసుకొన్న తరువాత దానియొక్క క్రియాకలాపాలను కొంచెము తెలుసుకొనుట మంచిది. పూర్వార్ధ దర్శనానుసారము ఈ బ్రహ్మాండములో ఏడు లోకములు వున్నవి. అవి క్రమముగా క్రిందినుండి పైకి, స్థూలమైన భౌతికజగత్తు, శక్తి ప్రధానమైన కామజగత్తు, మనోమయజగత్తు, బుద్ధి, నిర్వాణ, అనుపాదక, ఆదిజగత్తులు. వాటిగురించి ఆప్తవచనములలో ఉల్లేఖించబడినది. వాటిలో ప్రతి లోకమునకు ఏడు ఉపలోకములు, అందుండు ప్రతి ఉపలోకము ఏడు ఏడుగా పునర్విభజన చేయబడతాయని చెప్పాడు. ఆది మరియు అనుపాదక లోకాలు మాత్రము అతిమానవీయ శక్తుల పరిధిలోనికి వస్తాయి. మిగతా ఐదులోకములు అంతరిక్షముయొక్క అంగములే కనుక మానవునికి అందుబాటులో వున్నాయి. ద్రష్టలైన ఋషుల ద్వారా రచింపబడిన సాహిత్యానుసారము ప్రతి లోకములో ఒక విశిష్టస్థాయి ప్రాణులు నివసిస్తూ వుంటారు. వారి శారీరక సంరచన వేరువేరుగా వుంటుంది. ఈ లోకాలలో దివంగత ఆత్మలు, సూక్ష్మరూపములో తమ కాలాన్ని గడుపుతూ, సాధ్యమైనపుడల్లా ప్రత్యక్షజగత్తులోని జీవధారులకు సహాయము చేస్తూ వాతావరణ పరిశోధన చేస్తాయి.

పూర్వార్ధ దర్శనానుసారము జీవించివున్న, దివంగత ఆత్మలు ఇరువురికి పరస్పరము ఎలా సంపర్కము స్థాపించుకోవాలో తెలియదు. ఇటువంటి ప్రయత్నాలు అసఫలమైనపుడు అనేక ప్రేతాత్మలు సూక్ష్మశరీరంలో వున్నప్పటికిని పనికిరాని లక్ష్యహీనమైన క్రియాకలాపాలలోనే నిరంతరము సంలగ్నమై వుంటాయి. వారికి భయపడక, వారితో సంపర్కము సాధించటానికి తత్పరత చూపించుటయే అధిక శ్రేయస్కరము. మరణోత్తరజీవితానికి సంబంధించిన భారతీయ దర్శనము లోని కర్మకాండలన్నీ ఈ ఉద్దేశ్యముతోనే చేయబడతాయి. అంతేకాక ఆధ్యాత్మిక విజ్ఞానము ద్వారా ఆత్మబలము సంపాదించుకున్న వ్యక్తికి రెండు లోకాలకి మధ్య సద్భావన, సహకార ద్వారములను తెరువగలిగే సామర్థ్యము వుంటుంది. శరీరములోనే వున్నప్పటికీ సూక్ష్మలోకాలలో పరిభ్రమిస్తూ సహాయము చేయగలిగే శ్రేష్ఠ ఆత్మల ద్వారా అందరికీ

మేలు కలిగే పనులు చేయించగలుగుతారు. గుహ్యావిద్యావిశారదుల మతానుసారము ప్రతివ్యక్తికీ సూక్ష్మజగత్తుతో సంపర్కము ఏర్పరచుకొని, పరస్పర సహాయసహకార కార్యక్రమాలు సాధించగలిగే సామర్థ్యమున్నది. వారి ప్రకారము ప్రతి వ్యక్తిలోను ఐదు కాదు, ఏడు జ్ఞానేంద్రియాలు వున్నాయి. కానీ ఆ రెండు అతిరిక్త ఇంద్రియములు. ఇవి అసామాన్యమైన యోగపురుషార్థము ద్వారానే వికసిస్తాయి.

విరాట్‌బ్రహ్మతో సంపర్కము సాధించగలిగితే సామన్యస్థాయి మనుష్యుడుకూడా అసామాన్యస్థితికి చేరుకుంటాడు. మహాపురుషుల వ్యావహారిక జీవనము పవిత్రత, ప్రఖరత, ఔదార్యము అనే గుణాల బలము మీద రూపొందుతుంది. వీరికంటే ఉచ్చస్థాయిలో వున్న ఋషికల్పయోగులు తమ అంతఃచేతనను పరిష్కృతము చేసి దాని స్థాయిని పరబ్రహ్మశక్తి అవతరించగలిగే వీలు ఏర్పరచి అంతఃశక్తిని పెంచి, ఆయన ప్రతినిధుల వలె సూక్ష్మీకృత భూమికను నెరవేరుస్తుంటారు. ఇది భౌతికశరీరము ధరించి వున్నప్పుడు కూడా సంభవమే. దీనికొరకు శరీరము విడుచుట అనివార్యము కాదు. అందువల్లనే మనస్వీ బ్రహ్మతేజ సమన్విత తపస్వీ వ్యక్తులు భూసురులు అనబడేవారు. వారియొక్క ఈ ఉపలబ్ధి ఆత్మయొక్క విజ్ఞానసమ్మత విధానాల ఆధారముమీదే సంభవమౌతుంది. పరోక్షముతో సంపర్కము స్థాపించుకొని రోమాంచకరమైన రహస్యమైన ఆటలు ఆడేవారి అవసరము ఈనాడు లేదు. తమ తపఃశక్తితో సూక్ష్మీకరణ చెంది సూక్ష్మము నుండి విరాట్స్వరూపులుగా అవగలిగే వ్యక్తుల అవసరము ఈనాడు ఉన్నంతగా ఇదివరకు ఎన్నడూ లేదు. నాయొక్క సాధన ప్రయోజనము కూడా ఇదే.

# భూతములు ఒక భ్రమ, ఒక వాస్తవికత కూడ

చిరకాలమునుండి ప్రచారములో వున్న మరియు అనేక వ్యక్తుల ద్వారా ఒప్పుకోబడిన మాన్యతలు మన మస్తిష్కము చుట్టూ ఒక వలయము ఏర్పరచుకొని అవి సత్యమే నని అనిపింపచేస్తున్నవి. వ్యక్తియొక్క ఆలోచనాతరంగములు పృథ్వి చుట్టూ వ్యాపించియున్న Idio sphere లాగే మస్తిష్కము చుట్టూ ఒక Idio sphere ఏర్పరచుకుంటుంది. దాని ప్రభావము నిరంతరము అతని ఆలోచనలమీద పడుతుంది. వైజ్ఞానికుల ప్రకారము ప్రతి వ్యక్తి తనదైన ఆలోచనామండలము Idio sphere తయారుచేసుకొనుటకు పరిపూర్ణముగా స్వతంత్రుడు. అతను దీనికి విధేయాత్మక (Positive) దిశనిచ్చి మనఃశక్తుల వికాసానికి దారిచూపగలడు లేక నిషేధాత్మక (Negative) ఆలోచనా ప్రవాహము అతనిని పతితుడిని చేయగలదు. ఈ Idio sphere కి సంబంధించిన మానవుల వ్యావహారిక జీవితక్రమములో ప్రభావము చూపించే ఒక లోకము (Plane) వున్నది. ఇది కుకల్పనలతో నిర్మించబడిన విచిత్రమైన జగత్తు. ఇక్కడే భూతప్రేతములు మొదలైనవి నివశిస్తుంటాయి.

పరంపరానుగతముగా విభిన్న సమాజములలో అనేకమంది దేవీదేవతల పూజ జరుగుతు ంటుంది. ఆయా వంశమువారు వారి పెద్దలు ఏవిధముగా చేసేవారో చూస్తూవుంటారు. వాటి కథలు, గాథలు ఇంటింటా ప్రచారము పొందుతాయి. కథోనోపకథనాల వల్ల వారి ఉనికి, క్రియాకలాపాలకు పుష్టి జరుగుతూ వుంటుంది. అందువల్ల చిన్నతనంనుంచే ఈవిధమైన మాన్యతలు చాలా లోతుగా ప్రవేశించి, అవి సత్యములనే భావన గట్టిపడుతుంది. మెల్లమెల్లగా ఇది లోకమాన్యతగా మారి శాశ్వత సత్యరూపము దాలుస్తుంది. కానీ అప్పుడప్పుడు సందేహము ఎందుకు ఉత్పన్న మౌతుందంటే విభిన్న స్థలములలోని మాన్యతలు ఒకదానికొకటి విపరీతముగా వున్నా

సత్యమనే భావించబడుతున్నాయి. ఈ పరస్పర విరోధాభాసముగా వున్న మాన్యతలు ముఖ్యంగా దేవీదేవతల సంబంధంలో కానీ భూతప్రేతముల సంబంధంలోకానీ విశేషంగా కనిపిస్తాయి. వాస్తవికతలో ఏవిధంగానూ తక్కువగాని ఈ అవాస్తవికత ఆశ్చర్యజనకము. అంతేకాక ఏయే క్షేత్రాలలో ఆవిధమైన భూతప్రేతములు కానీ దేవిదేవతలుకానీ పూజింపబడరో అక్కడ ఈవిధమైన చర్య హాస్యాస్పదముగా తీసుకోబడి అవిశ్వాసము వ్యక్తము చేయబడుతుంది. దీనికి విరుద్ధముగా ఏ కుటుంబాలలో అయితే ఆ దేవతలు మన్నింపబడి పూజింపబడుతున్నారో అక్కడ వారి అస్థిత్వం గురించి శంక ఒక్కొక్కసారి తీవ్రమైన ప్రతిస్పందనకు కారణమౌతుంది.

ఇటువంటివే అనేక మాన్యతలు వున్నాయి. ఉదాహరణకు జైన్‌ధర్మ అనుయాయులకు దేవతలు బలి అడుగుట, ఇవ్వనప్పుడు కోపగించుకొనటం అనే భావన హాస్యాస్పదంగా వుంటుంది. దీనికి విరుద్ధముగా ఆదివాసీ వ్యక్తులు చిన్నచిన్న సమస్యలు కూడా భూతముల యొక్క ఆగ్రహంగా భావించి దాని నిరాకరణకు పశుబలి ఒక్కటియే ఉపాయమని భావిస్తారు. వీరిరువురు తమ పక్షమును నిరూపించటానికి ఎన్ని ప్రమాణాలు ఇవ్వగలరంటే వారివారి స్థానములో అదే సత్య మనిపిస్తుంది. అని నిజమై వుండకపోతే వారు ఇంతలా ఎలా వాదించగలరు? దానికి వ్యతిరేకమైన ఆలోచనావిధానము వలన ఎందుకు బాధపడతారు?

సత్యమేమిటి? ఇంతవరకు దీనియొక్క వివేచన జరుగలేదు. అంతఃకరణ ఎలాగైతే నిర్మలము, ఉదారము అవుతుందో అదేవిధంగా సత్యము యొక్క నిర్వచనం కూడా ఉదాత్తస్థాయికి చేరుకుంటుంది. మాన్యతల ఆవరణ తొలగిపోతుంది. కానీ దీనికి విపరీతంగా అంతరాత్మ స్థాయి తగ్గినప్పుడు కుకర్మలు చేస్తున్నప్పుడు ఏవిధమైన బాధ అనుభవములోనికి రాదు. అంతేకాక ఆ కార్యము అన్నిరకాలుగా చేయదగినదే అనిపిస్తుంది. ఎవరి కార్యక్రమములో ప్రతిదినము అనేక జీవముల హింస అనివార్యమో వారికి కొంత కాలము తరువాత ఆ జీవితము స్వాభావికమగుటయేగాక, మనోరంజకంగా, ఉపయోగకరంగా ప్రతీతమౌతుంది. అప్పుడు వారు తమ కర్మలను సమర్థించటానికి రకరకాల తర్కాలను ప్రతిపాదించి, తమ కర్మల ఔచిత్యమును నిరూపిస్తారు.

ఇక్కడ చర్చ భూతప్రేతముల గురించి జరుగుతోంది. సందర్భానుసారముగా ఈ విషయము చెప్పాలి. మనుష్యుని స్వభావము, ఆకృతి, ప్రకృతి గల భూతప్రేతములనుకూడా దేవీదేవతలు అనుకోవచ్చు. అమిత సామర్థ్యము గల ప్రాకృతిక శక్తులకు కూడా దేవతా స్వరూపము ఇవ్వవచ్చు. సూర్యుడు, చంద్రుడు, గాలి, అగ్ని, వరుణుడు మొదలగువారు.

ప్రపంచములో అనేకానేక క్షేత్రాలలో లెక్కలేనన్ని మాన్యతలు ప్రచారములో వున్నాయి. వారివారి అనుయాయులు సత్యము పూర్తిగా వారి సొత్తే అనేవిధంగా వాదిస్తుంటారు. ఇలా జరిగి వుండకపోతే ధర్మ సంప్రదాయముల పేరుతో ఎంతో కాలము నుండి జరుగుతున్న భయానక రక్తపాతము ఎందుకు జరుగుతుంది? ఏ ధర్మమువారు యదార్థతను తెలుసుకొనుటకు తమ మాన్యత కూడా ఒక పక్షమేమో అనే సహనశీలత, ఔదార్యమును ప్రదర్శించుట లేదు. ప్రతి మతమువారు తమ మతమే పరిపూర్ణసత్యమని అన్యమతములవారు దారితప్పినవారు అనే పూర్వాగ్రహముతో (Pre Conceived notion) వివాదానికి దిగుతారు. ఇక్కడున్న సమస్య ఏమిటంటే పూర్వాగ్రహము మీద ఆధారపడినా అది తమ నమ్మకమును తప్ప మిగతా తర్కతథ్య ప్రమాణ ఉదాహరణలను గంభీరంగా తీసుకోదు. అందువల్ల శాస్త్రార్థము వలన ఏ నిర్ణయాలు రావు. అది ఒక వితండవాదము అయితీరుతుంది.

ఇక్కడ చర్చించబడే మూలవిషయము సూక్ష్మీకరణము. శరీరము అంతమైన తరువాత ఆత్మయొక్క అస్థిత్వము శరీర రూపంగా వుంటుందా? ఉండదా? శరీరము ఉన్నప్పటికీ అనేక ఆత్మలు తమ సూక్ష్మశరీరములో అసంభవంగా భావింపబడే ప్రత్యక్ష క్రియాకలాపాలు చేపట్టగలవా? లేదా? దీనికొరకు ఎటువంటి తర్కములు, తథ్యములు ఆధారంగా తీసుకోవాలి? ఇది మూల విషయము. నాయొక్క పక్షమును మీ ముందు వుంచినప్పటికీ ఈ పంక్తులు చదువుతున్న పాఠకులు అనేక మాన్యతలను దృఢముగా పట్టుకొని వుంటే, వాటిమీదే మంకుపట్టుతో వుంటే ఈ సూక్ష్మీకరణ వివరణ వారికి కేవలము ఒక కపోలకల్పన అనిపించవచ్చు.

మాన్యతల సత్యము, ఒక విశేషమైన సత్యము. అది ఇంచుమించుగా పరిపూర్ణ సత్యమునకు, సమతుల్యముగానే వుంటుంది. పాత ఆలోచన మారినపుడు అంతవరకు

ఇవ్వబడిన తర్కములు తప్పు అనిపించినా, అంతవరకు వాటిమీద మొండి మంకుతనపు ఆవరణ వుంటుంది. కనుక పూర్ణసత్యముగానే ప్రతీతమౌతుంది. ప్రతీతమవుటయేగాక పరిణామాలుకూడా అలాంటివే లభిస్తాయి. ఇది శ్రద్ధయొక్క క్షేత్రము. శ్రద్ధ ఘనీభూతమై సృజనాత్మక దిశలో వుపయోగించినపుడు తదనుకూలంగా వాతావరణాన్ని, పరిస్థితులను, సంఘటనలను మారుస్తుంది. 'సంశయాత్మా వినశ్యతి' అనేది పరిపూర్ణ సత్యము. శ్మశానముతోపాటు భూతప్రేతముల మాన్యత కలసివుంటే, అటువైపు నుండి వెళుతున్నప్పుడు చెట్టు ఆకు కదలిక కూడా భయంకరమైన పిశాచంగా కనిపించి వ్యక్తిని భయపెడుతుంది. మనుస్సులో ఉత్పన్నమైన భూతము కూడా సత్యమే. రాత్రియొక్క అంధకారంలో మెలకువగా వున్న వ్యక్తిని అతనికి పూర్వమాన్యతలను బట్టి తలుపుల, కిటికీల చప్పుళ్ళలో కూడా భూతము చేసే ఉత్పాతముగానే కనిపిస్తుంది. ఇంతవరకు అనేకమంది వ్యక్తులు భూతప్రేతముల కారణంగా తమ ప్రాణాలు కోల్పోయారు. తాంత్రికుల వలలో చిక్కుకొని ధనమును, ఆరోగ్యమును, మనోబలమును కోల్పోయినవారు అనేకమంది వున్నారు. వారి మిధ్యావిశ్వాసమే నిజమైన భూతము వలె భ్రమింపజేసి వారి ప్రాణాలను బలిగొన్నది.

భూతములు నిజంగా వున్నవా? లేవా? అనేది ఒక శోధింపబడవలసిన విషయము. వెనుకబడిన వర్గములలో భూతోన్మాదము అనే జబ్బు వున్నది. దీనికి మూలంలో వారి మిధ్యావిశ్వాసమే వున్నది. అవసరమైనప్పుడు చుట్టుప్రక్కలున్న వాతావరణంలోని కారణములు, భూతముల వలె వారిని ఆవహిస్తాయి. ఒక భూతము వారిని బలవంతంగా క్రియాకలాపాలు చేయిస్తున్నట్లు సంఘటనలు జరుగుతాయి. ఈ దౌర్భాగ్యపు స్థితి మిధ్యావిశ్వాసం మీద ఆధారపడి వున్నప్పటికి రోగిని జీవితాంతము పీడిస్తూనే వుంటుంది. నిజంగా భూతము వున్నదా? లేదా? అనేదే....నిర్ణయింపవలసి వున్నది. కేవలము నమ్మకము, పూర్వాగ్రహం వల్ల స్వసమ్మోహితమైన రోగి (Self-Hipnotise) తనకుతాను ప్రాణసంకటానికి చేరుకుంటాడు.

ఇక్కడ ప్రశ్న పరిశోధన గురించి కాదు. ఇటువంటి పరిస్థితులలో వున్న రోగిని రక్షించుట కొరకు ఏమి చెయ్యాలి అనేది ముఖ్యము. దీనికి జవాబు ఒక్కటే, ముల్లుతోనే ముల్లును తీయాలి. భూతప్రేతములను పారద్రోలేవారు అనేకరకములైన ఉపచారములు

చేస్తారు. ముఖ్యంగా భూతములను పట్టుకొని, ఒక కుండలోగాని, సీసాలోగాని బంధించివేసి ఎక్కడో భూమిలో పాతిపెట్టడం లేక కాల్చివేయడం లాంటిది. రోగి భూతము నష్టమైపోయిందనే నమ్మకముతో ఆరోగ్యవంతుడౌతాడు. రోగి అర్థముచేసుకొనగలిగేవాడైతే అతడికి ప్రస్తుతస్థితిని విడమరచి తెలుపవచ్చు. అతనికి సమ్మోహనము ఎంతటి శక్తివంతమైనదో తెలిపి భ్రమ మనస్సును, శరీరమును ఎంత నాశనము చేయగలదో తెలుపవచ్చు.

ఫ్రాన్స్‌లో ఒకరాజు మృత్యుదండన ఇవ్వబడినవానికి మనోవైజ్ఞానిక విచిత్రమైన విధానములో ఉరిశిక్ష వేయించాడు. అతని కన్నులకు గంతలు కట్టేశారు. ఒక పాత్రలోంచి చుక్కలుచుక్కలుగా నీరు పడేటట్టు చేశారు. సూదిని గ్రుచ్చి రక్తనాళములను చిన్నగా కోసివేశాము అని చెప్పారు. ఆ నీటి చుక్కల చప్పుడును అతను సహజంగానే తన శరీరమునుండి స్రవించే రక్తపుచుక్కలు అనుకున్నాడు. తన రక్తము మెల్లమెల్లగా చుక్కలుచుక్కలుగా పడుతోంది అని చెప్పేటప్పటికి భయభ్రాంతుడై చనిపోయాడు. ఒక వ్యక్తిని విషసర్పం కాటువేసింది. ఇది చూసిన వ్యక్తి వుత్తినే కొంచెము గీరుకుపోయిందని అతనికి చెప్పాడు. ఆ విషయము అక్కడితో మర్చిపోయారు. చాలారోజుల తర్వాత అతను నిజంగానే విషసర్పం కాటేసింది అనే సత్యాన్ని తెలిపారు. తక్షణమే అతనికి నాటి స్మృతి వచ్చి భయంతో చనిపోయాడు. ఇక్కడ విష ప్రభావ ప్రశ్నే లేదుకదా! మంత్రతంత్రాలలో సాధారణంగా ప్రయోక్త యొక్క ఆత్మవిశ్వాసము, దృఢమైన మనోబలమే పనిచేస్తుంది. ఎవరిమీదైతే మంత్రప్రయోగము చేయబడుతున్నదో అతనికి కూడా ప్రయోక్త మీద ఒకప్పుడు విశ్వాసము వున్నప్పుడే అద్భుతమైన పరిణామాలు వస్తాయి.

సాధారణంగా భూతప్రేతముల గురించి వచ్చే ప్రసంగాలు అధికాంశము ఆధారరహితమైనవే. కానీ అప్పుడప్పుడు భూతప్రేతముల వాస్తవిక అవతరణ కూడా జరుగుతుంది. ఒక్కొక్కసారి సహానుభూతి కలిగిన ఆత్మ విశుద్ధంగా సహాయపడే దృష్టితో సంపర్కము పెట్టుకున్నా భూతప్రేతముల పేరుతోనే భయపడిపోయే వ్యక్తులు, సహాయము చేసేవారి, హాని చేసేవారి మధ్య తేడా తెలుసుకొనలేరు. పరోక్షజగత్తుకు సంబంధించిన సంవ్యాప్తమైన అజ్ఞానమే ఈ భూతోన్మాదానికి కారణము. వెనుకబడిన

అజ్ఞానులయిన మూఢవిశ్వాసముగల వ్యక్తుల శారీరక, మానసిక స్థితిని, సూక్ష్మశరీరధారి ఆత్మలనుండి వేరుగా గుర్తించాలి. ఒక వ్యక్తిమీదకు దేవీదేవతలుగాని, భూతప్రేతములుగాని ఆవహిస్తాయి అనే అజ్ఞానాన్ని పూర్తిగా తుడిచివేయాలి. మస్తిష్కముమీద ఆవరించియున్న అజ్ఞానమే హిస్టీరియా లేక ఉన్మాదముగా బహిర్గతమౌతుంది. కానీ ఉత్కృష్టతా మార్గము మీదకు నడిపించటానికి సహాయపడే ఆత్మలు పరోక్షజగత్తునుండి ఇచ్చిపుచ్చుకునే మార్గము స్థాపన చేయదలచినపుడు, అది ఎల్లప్పుడు ఒక శ్రేష్ఠ పరామర్శరూపంలో లేక అజ్ఞాతమైన సహయోగరూపంలో ప్రకటితమౌతోంది. అదృశ్యముగుటవలన చూడలేకపోయినా, అర్థము చేసుకొనలేకపోయినా కేవలము ఇది ఒక సంయోగము(Chance) అనుకున్నా సత్యము ఇదే.

# పరోక్షజగత్తుయొక్క విధివ్యవస్థ

# తథ్యంతో కూడిన ఆధారాలు

స్రష్టయొక్క నియతి వ్యవస్థాజీవన సృజన మాత్రమేకాక వాటి నిర్వహణకొరకు అన్న వనస్పతులు, జలవాయువు మొదలగు అనేకమైన వాటియొక్క ప్రచుర భాండాగారము మానవ సముదాయముల కొరకు ఉపలబ్ధము అయ్యేటట్లు చేసింది. ఏ సాధనముల ఆధారంగా మనము జీవించి వున్నామో, ఇంకా అనేకానేక గతివిధుల సంచాలన చేస్తున్నామో అవి మన పురుషార్థంతో చేయబడలేదు. దైవానుగ్రహం వలన లభించాయి. పురుషార్థము గొప్పదేగానీ, మనకు వున్న ఉపలబ్ధులలో పరోక్షంగా అదృశ్య సహాయకుల యోగదానముయొక్క స్థానము మరువకూడదు.

ఇది సామాన్య జీవన వ్యవస్థ విషయము. ఇంతేకాక అనేకసార్లు దృష్టిగోచరమయ్యే సంఘటనలలో అదృశ్యసత్తాయొక్క విశిష్ట సహాయం స్పష్టంగా కనిపిస్తోంది. చాలాసార్లు వాటిని సంయోగము(chance) అని దాటేస్తుంటారు. కానీ లోతుగా పరిశీలిస్తే ఇది సంయోగము మాత్రమే కాదు అని తెలుస్తుంది. ప్రకృతి వ్యవస్థలో తన నియమాలను అధిగమించిన విశేష వ్యక్తికొరకు, విశేష పరిస్థితులలో, విశేష సహాయం అందజేయబడటం లాంటి సంయోగాలకు తావులేదు.

శాస్త్రాలలో విభిన్న లోకాల వర్ణన లభిస్తుంది. వాటిలో జీవన్ముక్త ఆత్మలు విచారణ చేస్తూ, శరీరధారీ పృథ్వీవాసులకు సహాయపడుటకు నిరంతరము తత్పరులై వుంటారు. ఈ లోకాలను భౌతికశాస్త్రము యొక్క ఆయామాలు ఆధారంగా అర్థము చేసుకోలేము. సూక్ష్మమగుట వలన వాటి స్థితి చతుర్థ ఆయామము కంటే దాటి వుంటుంది. కానీ సాధన పురుషార్థముతో దివ్యదృష్టిని సంపాదించి, శరీరధారీ సాధకుడు, స్వయంగా సూక్ష్మరూపం ధరించి, స్థూలజగత్తులో వున్న, ఈ విభిన్న ఆయామాల

రహస్యమయ లోకాలను చూడగలుగుతాడు. ఇక్కడ సూక్ష్మ ఆత్మలు తమ కర్మానుసారము ఫలాలను అనుభవిస్తాయి. ఆ ఆధారంగానే ఒక నిశ్చిత అవధివరకు అవి అక్కడ వుండవల్సి వస్తుంది. ఇది ఒక సునిశ్చిత తథ్యము.

శాస్త్రానుసారము జననమరణ చక్రంలో పరిభ్రమిస్తున్న జీవుడు స్వర్గం-నరకం, ప్రేత-పిశాచ, పితర, క్రిమి, కీటక, పశు, మనుష్య యోనిని పొందుతాడు. ఈ కాలంలో జీవుడు పొందగలిగే గతులను రెండు వర్గాలుగా విభజించారు. కృష్ణగతి-శుక్లగతి. వీటినే ధూమయానం-దేవయానం అని కూడా అంటారు. ఛాందోగ్యోపనిషత్తు ఈ గతులను జీవాత్మ యొక్క విభిన్న స్థితులను గురించి విస్తారంగా వివరించింది. గీతాకారుడు కూడా ఇలా అన్నాడు.

త్రై విద్యామాం సోమపాః పూతపాపాః । యజ్ఞైరిష్ట్వే ప్రార్థయన్తే ॥

తేపుణ్యమాసాద్య ....... సురేంద్రలోకం అశ్నన్తి దివ్యాన్దివిదేవ భోగాన్, తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం, క్షీణే పుణ్యే మర్త్యలోకం విశన్తి ॥

**వేదోక్త కర్మకాండలు చేసి, సకామ యజ్ఞముల ద్వారా యజ్ఞభగవానుని పూజించి, యజ్ఞశేషం యొక్క సోమపానంలో నిష్పాపులై శ్రేష్ఠ వ్యక్తులు స్వర్గం చేరుకుంటారు. ఆ విశాల స్వర్గలోకంలో విభిన్న దేవభోగాలను అనుభవిస్తారు. పుణ్యకర్మలు సమాప్తం అయిపోయాక జీవుడు మరల ఈ మృత్యులోకం చేరుకుంటాడు.**

ఇక్కడ యజ్ఞము అనే ప్రాణాగ్ని స్ఫురణం, వ్యక్తిత్వ ఉదాత్తీకరణ, భజన ప్రక్రియ లాంటి కర్మకాండలు అనివార్యమైనా ప్రధానం కావు.

ఆధ్యాత్మవేత్తలు, సూక్ష్మదృష్టిసంపన్నులు పృథ్వీమీద కూర్చునేవుండి, అన్ని లోకాలను చూస్తూ అక్కడ నివసిస్తున్న సూక్ష్మ ఆత్మలతో సంపర్కము పెట్టుకొనగలరు అని తెలుపుతున్నారు. ఇంతేగాక కొన్ని'సూక్ష్మసత్తాలు' అంతరిక్ష లోకాలలోనేగాక, పృథ్విమీదకూడా నివసిస్తూ వుంటారు. వారు తమ వైపునుండి పృథ్వీవాసులతో సంపర్కము స్థాపించుకొనుటకు పూర్తి ప్రయత్నము చేస్తారు. కానీ సూక్ష్మజగత్తు గురించి తెలియని మానవ సముదాయము భయం వలన సంకోచించినా, సూక్ష్మదర్శనము చేయగలిగే సాధకులు, వారి పూర్తి సహకారము పొంది, స్వయంగానే కాక సమస్త జీవధారీ సముదాయాలకు పరోక్ష వైభవంతో, లాభాన్వితులను చేస్తారు.

థియోసఫీ సముదాయానికి మరణోత్తర జీవితము మీద పూర్తి విశ్వాసమున్నది. వారి ప్రకారము జీవాత్మ నిరంతర వికాస ప్రక్రియకు లోనౌతుంది. ఈ బృహత్కార్య నిర్వహణలో స్రష్టకు సహకరించటానికి అతి గొప్ప సూక్ష్మశరీరధారులైన ఆత్మల సంఘమున్నది. ఈ దుర్గమక్షేత్రంలో స్థూలశరీరధారులు సామాన్యంగా ప్రవేశించలేరు. కానీ తమ శ్రేష్ఠ కర్మల ఆధారంగా సూక్ష్మజీవాత్మలు ప్రవేశించగలవు. పృథ్వీమీద విపత్తు వచ్చినప్పుడు శ్రేష్ఠవ్యక్తులకు సహకరించటానికి అవి భూమిమీదకు అవతరిస్తాయి.

ముండకోపనిషత్తులో ఇలా చెప్పబడింది. **ఏహ్యేహిత తమాహూతయః సువర్చసః సూర్యస్యరశ్మిభిర్ యజమానం వదన్తి, ప్రియాం వాచమభి వదన్త్యోర్యయం ఏషవః పూణ్య సుకృతో బ్రహ్మలోకః॥**

యజ్ఞకర్మల ఫలితంగా దివ్యలోక అధికారిత్వము పొందిన పుణ్యాత్ములకు మృత్యుకాలంలో జ్యోతిష్మతి ఆహుతులు, 'రండి-రండి' అని పిలుస్తు సూర్యకిరణముల ద్వారా దివ్యలోకాలకు తీసుకొని వెళతాయి. అక్కడ మధుర వచనములతో వారికి స్వాగతం పలుకుతారు. ఇటువంటి పుణ్యాత్ములకు దివ్యలోకాలలో గతి వుంటుంది.

ఈవిధంగా శాస్త్రవచనాలలో పరోక్షజగత్తు, అక్కడ వుండే అదృశ్య ఆత్మల ఉనికి యొక్క సమర్థనము చేసే ప్రతిపాదన లభిస్తుంది. పృథ్వీమీద నివసించే శ్రేష్ఠ ఆత్మల ద్వారా వారితో సంపర్కము స్థాపించుకొనబడి ఇరువురి మధ్య ఇచ్చిపుచ్చుకునే క్రమము కూడా తెల్పబడినది. వైజ్ఞానికుల ప్రకారము సూక్ష్మశరీరధారులలో Ecto-plasm అనే ఒక సూక్ష్మపదార్థము వుంటుంది. అది పదార్థము యొక్క చతుర్థ ఆయామము (Forth dimention) కంటే పై స్థితి. సంభవతః జీవాత్మ దీనిని వుపయోగించుకొనే భౌతిక ఆకారము గ్రహిస్తుందనేది, అనేక ఉదాహరణల ద్వారా నిరూపించబడినది. దీనిని Personification అని పరామనోవైజ్ఞానికులు (Para psycologists) నామకరణము చేసి అనుసంధానం చేస్తున్నారు.

Martin Gordesser ప్రసిద్ధ భౌతికశాస్త్రవేత్త ఇలా అన్నారు. 'ఈ ప్రపంచంలో నిత్యము వేలాది వ్యక్తుల జీవితంలో ఇటువంటి చిన్నపెద్ద సంఘటనలు జరుగుతునే వున్నాయి. వీటిలో కొన్ని కాకతాళీయంగా అలా (By chance) జరిగాయి అనుకొన్నా, కొన్ని విలక్షణ సంఘటనలను అని అనుకొనలేము'.

ప్రత్యక్షవాదమునకు ప్రాముఖ్యత నిచ్చే వైజ్ఞానికుల ఎగతాళిని కూడా వుపేక్షించి పరామనోవైజ్ఞానికులు, భౌతికశాస్త్రకోవిదులు అనేక సంఘటనలను సంకలనము చేసి విశ్లేషించారు. దీనినిబట్టి ఒక అదృశ్యశక్తి, ఈ సంఘటనలకు కచ్చితంగా కారణము అవుతోందని, పరోక్షమైన సహాయములు అందివ్వబడుతున్నాయని గుర్తించారు.

బ్రిటన్‌యొక్క సుప్రసిద్ధి గణితజ్ఞుడు, భౌతికశాస్త్రవేత్త, ఏడ్రియన్‌డాబ్స్ అనేక పరీక్షలు నిర్వర్తించి ఈ క్రింది నిర్ధారణకు వచ్చాడు. 'ఈ విశ్వ బ్రహ్మాండములో సూక్ష్మసందేశవాహక శక్తిధారలు నిరంతరము ప్రవహిస్తున్నాయి. ఇవి మనిషియొక్క జ్ఞానేంద్రియములతో సంపర్కము స్థాపించుకొంటాయి. వీటి తరంగదైర్ఘ్యములు సుమారు ఒకే విలువ కలిగివుంటాయి. ఆర్థర్ కోస్లర్ తన పుస్తకము The roots of coincedence లో డా॥ డాబ్స్‌యొక్క పై అభిప్రాయము గురించి తెలుపుతూ ఇలా అన్నాడు. ' వేనిద్వారా బ్రహ్మాండమంతా వ్యాపించియున్న అదృశ్యశక్తులు శరీరధారి మనుష్యులతో సంపర్కము స్థాపించుకొని, భవిష్యత్తుగురించి తెలుపుతూ, ఆపదకాలంలో మనోధైర్యాన్ని పెంచగలిగే ఉత్కృష్ట ఆలోచనలను అందిస్తాయో, వారిని అదృశ్య సహాయకులు అనవచ్చు. సంభవతః ఉచ్చస్థరీయ సహాయము చేసే ఆత్మలు సూక్ష్మ జగత్తుకి, ప్రత్యక్ష జగత్తుకి మధ్య వారధిగా వాటిని వుపయోగిస్తాయేమో.

అనేకమంది వ్యక్తులకు తమ ప్రయత్నాలకంటే మించిన లాభాలు లభించడము గమనిస్తాము. వాటిని దైవానుగ్రహంగా పూర్వపుణ్యంగా లేక వైజ్ఞానికుల భాషలో కాకతాళీయంగా జరిగాయి అంటారు. ఎందువల్ల నంటే ఇక్కడ వ్యక్తియొక్క ప్రయత్నానికి, లభించిన ఫలితానికి ఏవిధమైన సంబంధము కనిపించదు. వీరుకూడా అంత ఫలితము వస్తుందని ఆశించి వుండరు. మరి ఇటువంటి ఫలితాలకు ఏమని కారణము చెప్పగలము? ప్రయత్నానికి మించి, ఆశించని-ఊహించని అద్భుత ఫలితాలు వచ్చినప్పుడు పురుషార్థాన్ని బట్టే ఫలితము అనే సార్వత్రిక సిద్ధాంతము ఏమైనట్లు?

నిజానికి అదృశ్యజగత్తు తనలో తాను, ఒక అలౌకికమైన, విలక్షణమైన, రహస్యమైన లోకము. మన దృశ్యమాన జగత్తులోని నీహారికలు, సౌరమండలము, బ్రహ్మాండము కంటే అద్భుతమైనది. మానవునికి తనదైన ఒక జగత్తు, ఒక సామాజిక

వ్యవస్థ వున్నది. అదేవిధంగా జలచరులు, సూక్ష్మజీవులు, పరాన్నభుక్కుజీవులు, క్రిమికీటకాలు, Virus, Bacteria మొదలగువానికి, వాటి-వాటి విలక్షణమైన లోకాలు వున్నాయి. కంటికి కనిపించని అదృశ్యలోకాలలో మరణోత్తర జీవితావధి (Life span) వున్న జీవనాధారులకు కూడా ఇలాంటి వ్యవస్థే వున్నదనే ప్రమాణాలు ఉదాహరణలు తరచు లభిస్తూనే వున్నాయి. పితరులు-అదృశ్య సహాయకులు ఇక్కడ నివసిస్తూ తమకు నిర్ధారించబడిన కాలాన్ని గడుపుతారు. సమయమాసన్న మైనపుడు సమాన గుణ, ధర్మములు గల ఆత్మలతో సంపర్కము స్థాపించుకొని స్నేహ, సౌజన్య, సహకారముల శృంఖల ఏర్పరచుకొంటారు. పితరగణాలు, తమ స్థూల జీవిత కాలంలోని శ్రేష్ఠతను, మరణోత్తరకాలంలో కూడా ఇతరులకు ఉపయోగపడే రీతిగాగాని సహాయపడుటకు కానీ అనుకూల హితము చేకూర్చే పరిస్థితులు ఏర్పరచటానికి తమ సూక్ష్మశక్తులను వినియోగిస్తారు. ఆత్మకు సంబంధించిన ఈ అధ్యాయము రహస్యపూర్ణమైనదేకాక పరిశోధించవలసినదికూడ.

అదృశ్యలోకముల గురించి చర్చవచ్చిందిగనుక ప్రసంగానుసారము, ఒక విషయము స్పష్టంగా చెప్పవలసి వున్నది. ఏ శరీరధారియైనా తన సాధన పరాక్రమములతో కేవలము తన ప్రచండ ఇచ్ఛాశక్తి ద్వారా సూక్ష్మలోకాలలో అన్ని వైపులకు పరిభ్రమణము చేస్తూ అక్కడ నివసిస్తున్న ఆత్మలతో సంపర్కము స్థాపించుకొనగలుగుతాడు. సూక్ష్మశరీరాన్ని సక్రియము చేసుకున్నప్పటికీ సాధకుని సామాన్య స్థూల శరీరములో ఏవిధమైన తేడా కనిపించదు. వేషభాషలలో, జీవనచర్యలో ఏవిధమైన మార్పు తీసుకురాకుండానే వారు తమ సూక్ష్మశరీరములో విభిన్న లోకాలలో రాకపోకలు ఏవిధమైన అవరోధము లేకుండా చేస్తూ వుండగలరు. సూక్ష్మీకరణ సాధన ద్వారా ఈ ప్రయోజనాన్ని సాధిస్తారు. సాధువుల, మహామానవుల, ఋషుల యొక్క అస్థిత్వము వందలాది సంవత్సరములు వారియొక్క ఈ స్వరూపము వల్లనే వుంటుంది. ఆలోచనా తరంగములతో నిర్మించబడ్డ సూక్ష్మశరీరము ఈవిధంగా అనంతకాలంతోపాటు కొనసాగుతుంది. కాలానుసారము మానవ పురుషార్థమునకు అతీత మనిపించే విషమ సమస్యలు నివారించబడుట లేక కంటికి కనిపించని వరదానాల పరంపర యొక్క మూలములో స్రష్టయొక్క ఈ విధి వ్యవస్థ పనిచేస్తుంది.

అవాస్తము(నమ్మకము లేకపోవుట) అని లేక  కాకతాళీయము అని నెట్టివేసినా నమ్మకమున్న పరిజనులకు దైవానుగ్రహము యొక్క సహాయమును గుర్తించి దానికి కృతజ్ఞత చూపిస్తూ, అదృశ్యంగా వున్న పరోక్షము మీద తమ శ్రద్ధను విశ్వాసమును పెంపొందించుకొనుటకు ప్రామాణికమైన ఆధారాలు లభిస్తాయి.

# సాధన - యజ్ఞముల సూక్ష్మీకరణ

యజుర్వేదములో 'యజ్ఞావై శ్రేష్ఠతమం కర్మ' అనే ఉక్తి వస్తుంది. అనగా యజ్ఞము ప్రపంచంలోనే అన్ని శ్రేష్ఠమైన కర్మలకంటే శ్రేష్ఠమైనది. శాస్త్రకారులు, గాయత్రీ జ్ఞానమార్గము ద్వారా వ్యక్తిలోని అజ్ఞాన తమస్సును దూరం చేసి అతనిని బంధవిముక్తుడిని చేస్తే అక్కడే యజ్ఞము దేవపూజన ద్వారా భక్తియోగము, సంగతీకరణము ద్వారా జ్ఞానయోగము, దానము ద్వారా కర్మయోగము యొక్క ఒక సమగ్ర సాధన పద్ధతికి ప్రతీక. యజ్ఞమును సర్వశ్రేష్ఠముగా ఎందుకు గుర్తించారు? అని విశ్లేషణ చేసుకుంటే ఈ పవిత్ర ప్రక్రియలో 'కారణశక్తి' ప్రయోగమే కారణము అని తేలుతుంది. 'స్థూలము' కంటికి కనిపిస్తుంది. 'సూక్ష్మము అదృశ్యమైనప్పటికీ ఉపకరణాలద్వారా గుర్తించవచ్చు'. 'కారణము' కేవలము బుద్ధిద్వారా తప్ప ఇంకొక విధానము లేక ఉపకరణముల ద్వారా గుర్తింపబడదు. పరీక్షించలేము. యజ్ఞములో ఈ కారణశక్తినే ఉపయోగిస్తారు. కారణశక్తిని పైకిలేపి ఉపయోగిస్తారు. ఇది లేకపోతే పదార్థము ఒక జడవస్తువు. అందువల్లనే యజ్ఞమును శ్రేష్ఠమనేగాక, వరిష్ఠ మని కూడ అంటారు. 'యజ్ఞ ప్రశంసా' ప్రకరణాలలో అనేక సందర్భాలలో యజ్ఞాగ్ని యొక్క విశిష్టత ప్రతిపాదించబడినది.

మీమాంసాకారుడు యజ్ఞపరిణామంగా ఎన్నటికీ నష్టముకానీ సూక్ష్మసంస్కారములు ఉత్పన్నమౌతాయి అని తెలిపాడు. యజ్ఞకర్త సమస్త వ్రత అనుబంధములు పాటిస్తే దాని పరిణామంగా దేవత్వము లభించి తీరుతుంది. మీమాంసకారుడు ఈ సూక్ష్మసంస్కారమునకు 'అపూర్వ లేక అదృష్ట' మనే పేరు ఇచ్చాడు. యజ్ఞకర్మల వలన వుత్పన్నమైన ఈ అపూర్వ రూప సూక్ష్మ సంస్కారము వ్యక్తికి సమయానుసారంగా అద్భుతమైన మహత్వపూర్ణమైన లాభాలు పొందింపజేస్తుంది. బ్రాహ్మణాది పుస్తకములలో అందువల్లనే యజ్ఞము శ్రేష్ఠతమ కర్మగా ఉల్లేఖించబడినది.

యజ్ఞము ద్వారా 'కారణశక్తి' సూక్ష్మీకరణ మగునని కొన్ని ఉదాహరణల ద్వారా అర్థము చేసుకొనవచ్చు. ఉల్లిపాయలో అరటికాండములో ఒకదానితర్వాత ఒకటి అనేక పొరలు వుంటాయి. వస్తువులలో ప్రాణులలోకూడ ఇలాగే అనేక పొరలు ఒకదానితర్వాత ఒకటి వుంటాయి. మనిషికి మూడు శరీరాలు వున్నాయి. స్థూలమైన కంటికి కనిపించేది, సూక్ష్మమైన అశరీరస్థితి. దీని ఉనికి భూతప్రేతముల క్రియాకలాపాలలో తెలుస్తుంది. కారణ శరీరము-దేవశరీరము. ఈ మూడు ఒకదానికంటే ఒకటి సూక్ష్మమైనవి. ఎక్కువ శక్తి కలవి.

పదార్థమునకుకూడా మూడు శరీరములు వుంటాయి. తులసి యొక్క స్థూల రూపము మానవ నిత్యజీవితంలో కనిపిస్తూనే వున్నది. ఈవిధంగా ఇది ఈగలు, దోమలను తరిమివేసి వాతావరణాన్ని సంశోధితము చేస్తుంది. సూక్ష్మంలో అది ఇంకా ప్రఖరమై మనోరోగాలు నాశనము చేస్తుంది. చరణామృతము-పంచామృతములో కలిసినప్పుడు మనస్సులో పవిత్రత నింపి, దేవకార్యాలలో ప్రయుక్తమౌతుంది. రసాయనిక సంరచనలో తులసికి కంజు వలె పెద్ద తేడా లేదు. కానీ సూక్ష్మ కారణ స్థితులలోని భిన్నత స్పష్టంగా తెలుస్తుంది.

యజ్ఞమునకు నాలుగు ఆధారములున్నాయి. ఈ నాలిగింటినీ సూక్ష్మీకృతము చేయవలసి వుంటుంది. మొదటిది -వ్యక్తి. రెండవది -అగ్ని. మూడవది - వాణి. నాల్గవది - చరు లేక హవిష్యాన్నం. ఈ నాలుగు స్థూలరూపంలో మాత్రమే వుపయోగించబడినప్పుడు వాటి యజ్ఞీయ ప్రయోజనములు పూర్తిగా వర్ణింపబడినవిధంగా అద్భుత ఫలితాలను హస్తగతమౌతాయి.

యజ్ఞీయప్రక్రియలో నల్గురు ఋత్విజులు పాలుపంచుకుంటారు. హోత, అధ్వర్యు, ఉద్గాత, బ్రహ్మ. పైన నలుగురు ఎవరికో ఒక్కరికి ఆ పేరుపెట్టి నియుక్తి చేయబడరు. వారు నిర్ధారిత సమయంలో నిర్ధారిత స్థాయిలో త్యాగ, తపస్సులు చేయవలసి వుంటుంది. తపశ్చర్య చేసి వుండకపోతే, యజ్ఞము యొక్కసూక్ష్మకారణ శక్తులను మేల్కొల్పటానికి అవసరమయ్యే శక్తి లభించదు. మొదట హోత -ఋగ్వేదము యొక్క అనుశాసనములు పాటిస్తాడు. అధ్వర్యు - కర్మ అంటే యజుర్వేదమును వుపయోగిస్తాడు.. ఉద్గాత -గానము చేయగల్గేవాడు. సామవేద అనుశాసనములను

పాటిస్తాడు. సాధారణ గాయకుడు కాదు. భక్తిభావముతో తనదంతా సమర్పణ చేసిన సాధకుడు. బ్రహ్మ చతుర్వేదపారంగతుడైన అధర్వవేది. అన్ని ప్రక్రియలను నియమనము చేసే ప్రబోధకుడు, నిర్దేశకుడు, వ్యవస్థా సంయోజకుడు. ఈ వర్ణన ఇక్కడ యాజకులు ఋత్విక్కుల వ్యక్తిత్వము యొక్క సూక్ష్మీకరణ చెందించే ఉచ్చస్తరీయ స్వరూపాన్ని తెలియజేస్తుంది. యజ్ఞమనే శ్రేష్ఠతమ ప్రక్రియ పైన చెప్పిన నలుగురు ఋత్విక్కులు తమ తపస్సాధనలో పరిపూర్ణత పొందినపుడే చెప్పబడిన ఫలితాలను పొందగలుగుతారు. దశరథుని ద్వారా పుత్రకామేష్టి యజ్ఞము చేయించటానికి, అధ్వర్యుస్థాయి కలిగిన వ్యక్తి శృంగిమహర్షి. శృంగిమహర్షి అధ్వర్యుడుగా లేకుండా అంతకుముందు ఆయన చేసిన ప్రయత్నములన్నీ అసఫలమయ్యాయి. సంయమ తపోబలములు కలిగిన ఋషి ఋత్విక్కుడుగా వుండటం వలన యజ్ఞకార్యము సంపన్నమై అభీష్ట ఫలితములు పొందగలిగారు. ఇదే వ్యక్తిత్వ సూక్ష్మీకృత కారణ రూపము యొక్క ఫలశృతి. ఋత్విజుల తర్వాత యజ్ఞాగ్నుల యొక్క ప్రసంగము వస్తుంది. యజ్ఞాగ్ని పవిత్రమైనది. దానిని అభిమంత్రితము చేస్తారు. అగ్గిపుల్ల గీసి కుంపటిని వెలిగించటము లేక సిగిరెట్టు వెలిగించడము లాంటి ప్రక్రియలలో అగ్ని సూక్ష్మీకృతము చెందదు. ఏదోవిధంగా అగ్నిని ప్రజ్జరిల్లింపజేసి ఆహుతులు వెయ్యరు. అగ్నిని మంత్రశక్తిద్వారా ఆమంత్రితము చేసి మంథనద్వారా ప్రకటితము చెయ్యాలి. అప్పుడే అది యజ్ఞాగ్ని అవుతుంది. అఖండదీపములో నిరంతరము ప్రజ్జ్వరిల్లే అగ్ని యజ్ఞాగ్ని యొక్క స్వరూపము.

ఆహుతులలో వెయ్యబడిన సామగ్రిని, అగ్ని పైకి తీసుకువెళుతుంది. వాయువు దానిని అంతరిక్షంలోనికి కొనిపోతుంది. భూమిమీద హోమము జరుగుతుంది. యజ్ఞాగ్ని యొక్క ఊర్ధ్వీకరణశక్తి దానిని అంతరిక్షములోనికి కొనిపోతుంది. ఆ తరువాత ఆ అగ్నియొక్క రెండవది అయిన, కానీ అద్వితీయమైన విద్యుశ్శక్తి ద్వారా అది ఇంకా ఊర్ధ్వలోకాలలోకి తీసికెళ్ళబడుతుంది. ఆహుతివ్వబడినటువంటి హవిస్సు- అగ్ని, విద్యుత్తుల ద్వారా ఊర్ధ్వగామియైన స్థూలమునుండి, సూక్ష్మతమము అవుతూ, తన యొక్క దివ్యరూపాన్ని పొందుతుంది. ఈవిధమైన తన సూక్ష్మీకరణ రూపములో యజ్ఞాగ్ని, కేవలము మనుష్యులను, ప్రాణులను, వనస్పతులను పరోక్ష వాతావరణము

యొక్క నియమన (control) సంశోధనలను అనుకూలంగా మార్చటం వంటి ప్రయోజనాలను పూర్తిచేస్తుంది. యజ్ఞఊర్జ కేవలము అగ్నిహోత్రము వల్ల ఉత్పన్నమైన వేడి కాక అది ఒక అతి సూక్ష్మమైన సామర్థ్య సంపద. ఇది వ్యక్తుల మీద, సమగ్ర వాతావరణము మీద తమ ప్రభావాన్ని చూపించి, వాటిని శక్తిసంపన్నము చేస్తుంది. మూడవది మంత్రశక్తి లేక వాక్కు. సంస్కృతము చదివిన ఏ వ్యక్తియైన సహజంగానే స్పష్ట ఉచ్చారణ చేయగలుగుతాడు. కానీ ఇందువల్ల మాత్రమే ఫలితాలు రావు. శుకమహర్షి పరీక్షిత్తునకు తెలిపిన కథ, ఇతర ఏ ఋషియైన తెలుపగలడు. కానీ ఆ ఫలితము వచ్చివుండేదికాదు. స్వయంగా శుకమహర్షి తండ్రే అనేక మంత్రముల ద్రష్ట. ఏ వ్యక్తి అయినా అక్షరములను గుర్తుపెట్టుకొని ఋషికానీ, ద్రష్టకానీ అవ్వడు. అందువల్లనే పూర్వకాలంలో రెండుమూడు అపవాదములుతప్ప, అందరూ కొన్ని ఎన్నుకోబడ్డ మంత్రములలో ప్రవీణులై పారంగతులయ్యేవారు. వారినే ద్రష్టలనేవారు. దీనికి ఉదాహరణగా, గాయత్రి మంత్రద్రష్ట ఋషి విశ్వామిత్రు డని చెప్పవచ్చు. అందువల్లనే గాయత్రీ మంత్ర వినియోగంలో ఆయన పేరు స్మరింపబడుతుంది.

జ్ఞాన, కర్మలకి కొంత హద్దు వున్నది. కాని భావనల ఉదాత్తీకరణము, మంత్రోచ్చారణద్వారా, వాక్కుద్వారా జరిగినపుడు, అది మానవుని అంతరాళమునే కాక, సంపూర్ణ వాతావరణమును కుదిపివేస్తుంది. యజ్ఞములో వాణియొక్క ప్రయోగము, సూక్ష్మరూపములో సామగానముగా ప్రయుక్తమౌతుంది. భావప్రధాన సంగీత తరంగముల వలె గానము చేయబడ్డ ఋక్కులు, సంపూర్ణ శరీరమును స్పందితము చేయుటయేకాక, సంపూర్ణ వాయుమండలాన్ని మథిస్తుంది. సామవేదము యొక్క ఈ ప్రాణదాయిని మధురవచనమును ఛాందోగ్యోపనిషత్తులో ఈవిధంగా చెప్పినది. ' వాచాః ఋక్ రసః ఋచః సామరసః.'

దేవసంస్కృతియొక్క అత్యద్భుతమైన వైజ్ఞానిక పద్ధతులలో వాక్ శక్తి యొక్క విస్తృతీకరణకొరకు యజ్ఞాగ్నిని (amplifier)గా ఉపయోగించడము ముఖ్యమైనది. పరిష్కృతమైన వాణి, విశిష్ఠ ప్రయోజనము కొరకు విశిష్ట వ్యక్తియొక్క ముఖమునుండి ఆవిర్భవించినపుడు ఒక క్షిపణి (Missile) వలె పనిచేస్తుంది. శబ్దశక్తి యొక్క సూక్ష్మీకృత రూపమే ఈనాడు విభిన్న రోగముల నిదానము కొరకు, చికిత్సా క్షేత్రములో,

(Ultra sonic) తరంగరూపాలలో ఉపయోగించబడుతున్నది. కానీ ఈ శబ్దశక్తే చాలా పురాతన కాలంనుండి, వరదానము లివ్వటానికి, పరామర్శ సత్సంగ రూపాలలో వుపయోగింపబడుతున్నది. లక్ష్యాన్ని ఛేదించి, తిరిగి తమ ఉద్గమస్థానానికి తిరిగివచ్చే, శబ్దభేది బాణములు ఈ యుగములో కనిపించుటలేదు. కాని సిద్ధాంతపరంగా, ఈనాటి వైజ్ఞానికులు శక్తిసంపన్న ఆలోచనాతరంగములు, Quanta యొక్క సముద్రములో ప్రకాశవేగంతో ప్రయాణించి లక్ష్యసిద్ధి తర్వాత, మరల తిరిగి, ఉద్గమస్థానానికి చేరుకుంటాయి అని ప్రతిపాదిస్తున్నాను. లేసర్ కిరణాల మేసర్ కిరణాల ద్వారా, వాక్‌శక్తి యొక్క ఈ ప్రచండ సూక్ష్మశక్తినే వుపయోగించుకుంటున్నారు.

నాల్గవది హవిష్యము లేక చరు. స్థూలముగా ఇది పదార్థమే. యజ్ఞ ప్రక్రియలో దీని 'కారణ'శక్తిని అభివృద్ధి చేస్తారు. అర్హత కల్గిన యాజకుడిద్వారా హవిష్య సంగ్రహము, పవిత్రీకరణము, సంస్కారీకరణము చేయబడుతుంది. యజ్ఞాగ్నిలో వండిన 'చరు'లోనే ఈ అంశములు సమావేశమైవుంటాయి. ఇది మాత్రమే అనువంశిక (genetic code) ప్రారబ్ధంమీద, సూక్ష్మసంస్కారముల మీద ప్రభావం చూపించగలుగుతుంది. హోమము చేయబడే పదార్థము ఎంత పవిత్రంగా వుందో, శుద్ధముగా వుందో, దానిమీదే దానియొక్క కారణశక్తి ప్రకటీకరణము ఆధారపడి వుంటుంది. పదార్థము స్థూలంగా ఒక వనస్పతి, ఒక ఖాద్యాన్నము, ఒక తీపి లేక దుగ్ధ(పాలు లేక పాలతో చేయబడిన) రూపంగా వుంటుంది. కానీ యజ్ఞాగ్ని స్పర్శ, దానిని పరివృద్ధితము (Magnify) చేస్తుంది. ఇదేవిధంగా ప్రాణాగ్ని ఉద్దీపన కుండలినీజాగరణ సాధన ద్వారా యోగాగ్ని ప్రకటీకరణ బ్రహ్మతేజస్సుగా రూపొందుతుంది. ఇదేవిధంగా యజ్ఞ ప్రయోజనములో ప్రయుక్తమయ్యే ప్రతి సామాగ్రియొక్క పరిష్కృతి ఒక చమత్కారముగా వుంటుంది. రోగముల, మనోవికారముల నివారణ, జీవనీశక్తి సంవర్ధనలో, ఈ ప్రభావాలను స్పష్టంగా చూడవచ్చు. 'చరు'లో 'తీపి', ఖాద్యాన్నములు, పాలు శర్కరల సమ్మిశ్రణ యజ్ఞాగ్నిలోకి పంపబడి, సంస్కారితము చేయబడుతుంది. ఇది చాలా జాగ్రత్తగా చేయబడాలి. ఎందువల్లనంటే దీని ప్రభావము జీవకోశములమీద కాక D.N.A. జీన్స్‌లాంటి అతి సూక్ష్మఘటకముల మీద కూడ వుంటుంది.

ఈవిధంగా ఋత్విజులు, యజ్ఞాగ్ని, వాక్‌శక్తి హవిష్య-చరు-నాలుగుకూడ యజన ప్రక్రియలో సూక్ష్మీకరణ ప్రాధాన్యత గలవే. నిజానికి యజ్ఞము ఒక 'జ్వలన' ప్రక్రియ కాదు. పైన చెప్పిన నాలుగు తత్త్వముల కారణశక్తిని అభివృద్ధిపరచి పైకి తెచ్చే ఒక విజ్ఞానసమ్మతమైన ప్రక్రియ. ఇది జరుగకపోతే యజ్ఞములో చెప్పబడే ఫలితాలు రావు.

ఇక్కడ యజ్ఞము యొక్క ఉదాహరణ ద్వారా, ఆత్మబలసంవర్ధన, శక్తిసంచయం కొరకు సూక్ష్మీకరణ ప్రక్రియ ఏవిధంగా చేయబడుతుందో తెలియజెప్పాను. ప్రాణశక్తి ఏకత్రీకరణ, ఊర్ధ్వగమనము, బహుళీకరణము చేసే వ్యక్తి తన సాధన తపశ్చర్యల ద్వారా అనేకమందికి లాభము చేకూర్చగలడు. మంత్రసాధకుడు కూడ ఋత్విజుల వలె, కొన్ని సాధనా నియమాలను పాటించవలసి వుంటుంది. వారు నిర్ధారిత కాలంలో నిర్ధారిత విషయములను అభ్యసించవలసి వుంటుంది. అభీష్ట ప్రసంగము తప్ప, అతిరిక్త నిరర్ధక మాటలు త్యజించాలి. ఎంతవరకూ సంభవమో అంతవరకు మౌన-ఏకాంత తపస్సాధనలో నిరతులై వుండాలి.

ఛాయాపురుష సిద్ధికొరకు తన అనేక ఛాయలలో ఏ సిద్ధిని హస్తగతం చేసుకోవాలని అనుకుంటున్నావో ఆ స్థాయి అభ్యాసము చేయాలి. ఏవిధంగా అయితే స్థూలశరీరమునకు స్నాన, శయన, భోజన, వ్యాయామములు అవసరమో అదేవిధంగా సూక్ష్మశరీరమునకు సాధనా విధానముల పోషణ ఇవ్వవలసి వుంటుంది. దానిని ఏ ప్రయోజనము కొరకు వుపయోగించుకోవాలో అటువంటి తపస్సాధనల నెన్నుకొని తననుతాను, అందులో పూర్తిగా నిమగ్నం చేసుకోవాలి.

సమాధిస్త యోగి, తన శరీరమును గాఢనిద్రాస్థితికి తీసుకొని వెళ్ళవలసి వుంటుంది. ఏ సమాధి అభీష్టమో, దానికి తగిన సాధనలు చేయాలి. షట్చక్రములు, పంచకోశములు, మూడుగ్రంథులు వీటన్నింటిని ఒకేసారి సిద్ధింపజేసుకొనలేము. ప్రతి సాధన చాలాకాలంపాటు జటిలమైన, భిన్నభిన్న విధానాలను అనుసరించి చేయవలసి వుంటుంది. దేనికి ప్రాముఖ్యత నిస్తే దానిని మాత్రమే సూక్ష్మశరీరము స్వీకరించి, ఒక క్రమిక వ్యవస్థానుసారము మిగతావాటిని తర్వాత సిద్ధింపజేసుకొనుటకు వదలివేస్తుంది. ఏవిధంగా వ్యవసాయములు అనేకమో అదేవిధంగా యోగసాధనా ప్రసంగములు, ఉద్దేశ్యములు అనేకములు. సాధకుడు, శాస్త్రనిర్దేశానుసారము విభిన్న అభ్యాసముల

ప్రయోజనము కొరకు వాటిని అనుగుణ్యంగా క్రమంలో నిర్మించుకొనవలసి వస్తుంది. వీటిలోనే చాలా ప్రాముఖ్యత వహించేది 'సాధన యొక్క సూక్ష్మీకరణ'. దీనిలో ప్రత్యక్ష స్థూల క్రియాకలాపములను నిరోధించి వ్యక్తిత్వము, వాణి, ప్రాణాగ్ని, ఆహారము, యోచనలను వాటి 'కారణ' రూపమును అభివృద్ధిచేసి క్రమపద్ధతిలో సునియోజితము చేసుకోవాలి. యజ్ఞప్రక్రియకు, సాధనయొక్క సూక్ష్మీకరణకు ఎంత సామ్యము వున్నదో స్పష్టంగా చూడవచ్చు.

# ఆత్మబలము - శాశ్వతము - ఫలహితము కూడ

శక్తులన్నింటిలోకి గొప్పది ఆత్మబలము. ప్రకృతి శక్తులన్నీ అశాశ్వతములు. అంతేగాక స్వల్పమైన లోపాలు వుపయోగించుటలో జరిగితే ప్రయోగకర్తకు ఇతరులకు కూడా ప్రమాదములు జరుగుతాయి. ధన, రూప, యౌవన, పద, జ్ఞానము మొదలైనవన్నీ అశాశ్వతములే. వీటివల్ల తాత్కాలికమైన సుఖసంపత్తిని పొందగలము. అదే వీటి ఆకర్షణకు కారణముకూడ. అందరూ వీనిని ఆర్జించుకొనుటకు, పొందుటకు ఉత్కంఠ చూపిస్తారు. కానీ దానిని సదుపయోగము చేసుకొనుట చేతకాక చిక్కులలో పడుతూవుంటారు. దుర్వ్యసనపరులు, కుకర్ములు, దుర్గుణములు వున్న వ్యక్తులు సాధారణంగా సంపన్నులలో ఎక్కువగా వుంటారు. ఈర్ష్యకూడా వీరిలోనే ఎక్కువగా వుంటుంది. అయినా వీటిలో దేనికీ స్థిరత్వము వుండదు. నిరంతరము గతిశీలమైన ఈ విశ్వంలో, ప్రతి వస్తువు క్షణంక్షణం మారుతూ వుంటుంది. మన మనస్సుకు కూడ ఇలాంటి పరిస్థితులలో ఎప్పుడు ఏ వస్తువు ఎంతవరకు ప్రియంగా వుంటుందో చెప్పలేము.

ఈ తథ్యమును గుర్తించి విజ్ఞులు ఎప్పుడూ ఆత్మబల సంచయమునే బలపరిచారు. దీనికి స్థిరత్వముకూడ వున్నది. చేతనత్వము, వ్యక్తిత్వము ప్రఖరమై, భౌతిక-ఆత్మిక రెండు క్షేత్రాలలో సఫలత పొందగలుగుతారు.

ఆత్మబలసంపన్నులు నిజమైన సంపదగలవారు. వారు లౌకికదృష్టిలో నిర్ధనులైనా నిజంగా ధనహీనులు కారు. తినడం కంటే తినిపించుటలో వీరికి ఆనందము ఎక్కువ. అందువల్ల అపవ్యయము చేయుట, విలాసవస్తువులను సేకరించుటకు బదులు వీరు అవసరమున్నవారికి పంచుతూ వుంటారు. అందువల్ల వ్యక్తిగత జీవితంలో సాదాజీవనసరళి అభ్యసించడం వలన ఆధ్యాత్మవాదులు బీదవారిగా కనిపించినా వారి

భౌతిక సంపదకూడా అసాధారణంగా వుంటుంది. వారికి ముఖ్యకార్యక్రమాలకు అనంత జన సహాయం లభించినపుడు వారి ధనము ఎంతమంది దగ్గిర సురక్షితంగా వున్నదో తెలుస్తుంది. వీరి ఒక్క పిలుపుతో అది ఆకర్షింపబడుతుంది.

గాంధీగారు నిర్ధనులే. కానీ గాంధీస్మారకనిధిలో కోట్లరూపాయలు ఏకత్రిత మైనాయి. ఆయన ధర్మపత్ని స్మారకనిధికి కూడా 60 కోట్ల రూపాయలు ఏకత్రిత మయ్యాయి. ఏ మహామానవునికి కూడ ధన లేమి వల్ల తన కార్యక్రమములను ఆపవల్సిన అవసరము రాలేదు. సుగ్రీవ, విభీషణ, సుధామ, సొరసీ మొదలగువారికి ఎప్పుడూ ధనము లేకపోవుట లేదు. వీరు ఆదర్శాలకు దూరంగా కేవలము ఉదరపోషణ, ప్రజననకు మాత్రమే పరిమితులై వుంటే అందరివలే అనామకులై జీవించి వుండేవారు.

ఆత్మబలము సర్వశ్రేష్ఠబలము. దానిని సంగ్రహించుకుని విజ్ఞులు ప్రతి శ్రేయార్థిని ఉద్బోధిస్తారు. దీనిని అనుసరించేవాడు మొదట వెక్కిరించబడినా కొంతకాలానికి ఈ మార్గన్ననుసరించేవారు ఏమీ పోగొట్టుకొనరని, ఇంకా చెప్పాలంటే చాలా లబ్ధి పొందుతారని తెలుస్తుంది. బూటకపు ఆధ్యాత్మికతను పాటించేవారుమాత్రమే అపహాస్యం పాలౌతారు. ధూపదీపముల ఖరీదులో దేవతల జేబులు కొట్టాలనుకునేవారు మాత్రమే నష్టపోతారు. నిజమైన ఆధ్యాత్మికతలో పెట్టుబడి నష్టపోవుట అనేది జరుగదు. పెట్టింది వేయిరెట్లు అయ్యి తిరిగి లభిస్తుంది. ఆత్మవైభవ సంపదయే జీవిత సార్థకత. నేను నా ప్రియజను లందరికీ ఈ సలహాను ఇచ్చి ప్రోత్సహిస్తాను. ఇప్పుడుకూడ నా అనుభవాలు ఉదాహరణగా ఇచ్చి, నాతో తిన్నగా సంపర్కము లేకపోయినను వారు నాకుగాని నా సలహాకుగాని ఏవిధమైన ప్రాముఖ్యత నివ్వదలచినా, తమ జీవిత విధానానికి ఆత్మికప్రగతి సాధనకూడా తప్పనిసరిగా కలుపుకోండి. దీనివల్ల వారు ఏమీ నష్టపోరు. ఇంకా చాలా లాభంలో వుంటారు.

మూడు ముఖ్యమైన రంగములలో (Fronts) మనము పనిచేయవలసి వుంటుంది.

రామ-రావణ యుద్ధము సుమారు 2 నెలలు నడిచింది. దీనితరువాత ఋష్యమూకపర్వతంనుండి సమీకరించబడిన కోతులు, ఎలుగుబంట్లు ఏమి అయ్యాయో తెలుపబడలేదు. నలనీలులు ఒక వంతెన నిర్మించిన తర్వాత పెన్షన్ తీసుకున్నారా? లక్ష్మణ-భరతులు చామరాలు మాత్రమే వీస్తూ వున్నారా! కాదు.

వీరందరూ సృజనాత్మకకార్యాలలో సంలగ్నమయ్యారు. సత్యయుగ పునరాగమనము కొరకు యోజనాబద్ధ ప్రణాళికలు నిర్వహిస్తూనే వున్నారు. కృష్ణ కాలీన గోపాలకులు, గోవర్థనము నెత్తిన తరువాత శెలవుపెట్టి వెళ్ళిపోలేదు. మహాభారతయుద్ధము కూడా సుమారు 2 నెలలపాటు జరిగింది. దానితర్వాత వీరందరూ ఏమి చేశారు? దీనిని కూడ జవాబు లేదు. వీరందరూ పరీక్షిత్తుయొక్క తత్త్వావధానంలో వ్యవస్థపూర్ణ సమాజ నిర్మాణమునకు విశాల ప్రయత్నాలు చేశారు. ఇదే పని ఎలుగుబంట్లు వానరులు కూడ చేశాయి.

బుద్ధుని యొక్క పరివ్రాజక దీక్ష, సంఘారామముల నిర్మాణ వర్ణన యొక్క చరిత్ర సుమారు 30 సంవత్సరాల కాలానివి. దానితర్వాత లక్షల బౌద్ధభిక్షువుల సంఖ్య విసర్జిత మవలేదుకదా! కారాగారం నుండి విడుదలైన తర్వాత కూడా సత్యాగ్రహి స్వయంసేవకులు, సర్వోదయం లాంటి రచనాత్మక కార్యక్రమాలు నిర్వహిస్తూనే వున్నారు. ఇతిహాసకారుల శైలి అలాంటిది. వివాహం యొక్క ఆర్భాటం వర్ణిస్తారు. దానితర్వాత ఆ రెండు కుటుంబాలు ఎలా జీవించాయో వర్ణించుటలో దానికి రుచి లేదు. అందువల్ల ముందు వర్ణించిన ఘటనాక్రమములు మాత్రమే జరిగాయి అని అనుకోకూడదు. అసలు సృజనాత్మకమైన దీర్ఘకాలీన కార్యక్రమాలే ఎక్కువ ముఖ్యమైనవి. విత్తనము ఒకరోజులో నాటివేయబడుతుంది. దానికి మాత్రమే ముహుర్త నిర్ణయము జరుగుతుంది. కానీ తర్వాత పంట చేతికి వచ్చేవరకు చాలా కాలము పట్టే వ్యవస్థ చేపట్టవలసి వస్తుంది. దాని గురించి చర్చించడము మనుష్యులు మరచిపోతారు. కానీ తథ్యములు(facts) అక్కడే వుంటాయికదా! చెప్పినా, చెప్పకపోయినా శస్త్రచికిత్స (operation) చాలా తక్కువ వ్యవధిలో జరుగుతుంది. కానీ బాధ నయమయ్యేంతవరకు కట్లు, పట్టీలు (bandages)రోజుల, నెలల తరబడి వెయ్యాలికదా!

ఇదంతా సూక్ష్మీకరణ సందర్భంగా చెప్తున్నాను, దానియొక్క ఒక పక్షమే నా బాధ్యత. బండిని ఊబినుండి తీసి తిరిగి రహదారి మీద నిలబెట్టే సామర్థ్యము, అవధి మాత్రమే, నా వద్ద వున్నది. కానీ దాని తర్వాత చేయవలసిందేది లేదని అనుకోవద్దు. చెయ్యవలసిన దెంత వున్నదంటే కొద్ది నిమిషముల (operation) తర్వాత నెలల సంరక్షణ ఎలా అవసరము అవుతుందో నవసృజనకు కూడా అంత ఎక్కువ కాలము కష్టపడవలసి

వున్నది. పాడుచేయటం కంటే బహుముఖ నిర్మాణము చాలా కాష్టసాధ్యము, వ్యక్తిని పదభ్రష్టులను చేయుటకు, సమాజమును పెడత్రోవపట్టించటానికి అమిత ఖర్చుతో కూడిన, శ్రమతో కూడిన ప్రయత్నాలు చేయబడుతున్నాయి. చాలా కాలంనుండి దుర్వ్యసనాలకు బానిసలవ్వడం మానవుల స్వభావమైపోయింది. వాటిని వదిలించుటయేగాక దానిబదులుక్రొత్త వ్యవస్థను నిర్మించి క్రొత్త సభ్యతను స్థాపించవలసి వున్నది.

నా కార్యపద్ధతి రెండు రకాలు. ఒకటి డాలు, కత్తి. ఒకదానితో రక్షణ చేస్తూ రెండవదానితో తరిమికొట్టాలి. ఈరోజులలో తరిమికొట్టే కార్యక్రమము పెద్దదిగా కనిపిస్తున్నది. ఇప్పుడది జీవన్మరణ సమస్యగా తయారైనది. వినాశకరశక్తులు తమ చరమసీమలో వున్నాయి.

ఇంకొన్నాళ్ళు దానిని స్వైరవిహారం చేయనిస్తే లక్షల సంవత్సరములనుండి సంచితమైన సభ్యత, సంస్కారములు ఎక్కడికి పోయాయో కూడా తెలియదు. పృథ్వి శ్మశానంగా మారి అక్కడక్కడ ఎముకలు, కంకాళాలు కనిపిస్తూ ప్రేతపిశాచముల, భూతముల నాట్యము మాత్రమే మిగులుతుంది. ఈ భయంకర విభీషికను సృష్టించే కేంద్రాల మీద సమయము వుండగానే బాంబులు కుఱిపించాలి. తద్వారా మహాప్రళయము రాకుండా, దానిగురించే గొప్పలు చెప్పుకునేవానికి చేతులు, కాళ్ళు విరిగి ఏమి చేయలేని నిస్సహాయస్థితిని కలుగజేయాలి. ఇది ఒక పని. ఈ పని చేసే బాధ్యత నామీద వున్నది. సూక్ష్మీకరణ తర్వాత 'దధీచి' ద్వారా నిర్మించబడిన ఇంద్రుని వజ్రాయుధము తయారై తీరుతుందని నా నమ్మకము. దీనిద్వారా వృత్రాసురుని అహంకారమును చూర్ణము చేయగలుగుతాను. ఏ శాంతి ప్రగతియొక్క దాహములో పృథ్వి మొత్తము మండిపోతున్నదో దానికి చల్లదనము నివ్వటానికి యోగ్యమైన గంగావతరణ జరిగితీరుతుంది. దీనికొరకు ఒక భగీరథుని తపస్సు వుపయోగపడుతుంది.

రెండవపక్షము ఒక నర్సరీ (Nursery) ని పెంచే విధానము లాంటిది. రాబోయే రోజులలో ఈ పృథ్విని స్వర్గమువలె తీర్చిదిద్దవలసియున్నది. మానవజీవిత గరిమను తిరిగి ప్రతిష్ఠించాల్సివున్నది. పోగొట్టుకున్న దానిని తిరిగి పొందవలసియున్నది.

అందుకొరకు మనం ఈ భూమిమీదే నందనవనము, కల్పవృక్ష ఉద్యానమును పెంచవలసియున్నది. దీని కొరకు ఇపుడే మొదటి ప్రయత్నము చేయవలసి యున్నది. ఒకవైపు ఆయుధ నిర్మాణము యుద్ధానికి కావాల్సినరీతిలో తయారవుతుంటే, రెండవవైపు ఒకవిశాలమైన వ్యవసాయక్షేత్రము (Agricultural farm) లో అవసరమైపుడు లభ్యమయ్యే నర్సరీ (Nursery) ని తయారీ చేసుకుంటూ వుండాలి. పరశురామ పరంపర ఇలాగే ఏర్పడింది. ఆయన ఒక్కసారిగా ఆతతాయిల శిరస్సులను ఛేదించి, సంపూర్ణ పృథ్వీమీదనుండి, దురాలోచనాపరులను ఏరివేశారు. విచారక్రాంతి (Brain-washing) యొక్క ఉద్దేశ్యము పూర్తిచేశాడు. ఇదైనతరువాత తన పరశువును, గంగాసాగరమువద్ద సముద్రంలోకి విసిరేశాడు. ఆ తరువాత ఒక క్రొత్త అస్త్రము - పారను చేతిలోకి తీసికున్నాడు. దీని ఆధారంగా ఫలమునిచ్చే ఉద్యానవనాలను, నిరంతరము వాడుతూవుండి, వినాశనము తర్వాత ఏర్పడిన స్తబ్ధతను నవసృజనము యొక్క క్రొత్త ఉల్లాసముతో ఏర్పరచాడు. ఆయన అన్ని దిశలను పచ్చదనంతో నింపాడు. ఆయనయొక్క ఈ పరస్పర విరోధి కార్యక్రమాలను చూసి ప్రజలు ఆశ్చర్యచకితులయ్యారు. యుద్ధములో శౌర్యము, పరాక్రమము ఆయుధసాధనలు అవసరమౌతాయి. కానీ సృజనాత్మక కార్యక్రమాలలో ఇంతకంటే వేయిరెట్లు తెలివితేటలు తత్పరత, సాధనాసామగ్రి కావాలి. పెద్ద పెద్ద అక్షరాలతో సేనాపతుల పేర్లు వేయబడినప్పటికి, నిజమైన శ్రేయాధికారులు అతి పెద్ద నిర్మాణాత్మక కార్యక్రమాలు తయారుజేసి తమ శాయశక్తులా దానికొరకు కాలము వెచ్చించినది ఇంజనీర్లు. హాస్పిటల్స్‌లో, ఆపరేషన్ థియేటర్స్‌లో ఏ బల్లమీద కత్తులూ-కటార్లు ఒకక్రమపద్ధతిలో పెట్టబడివుంటాయో, ఆ ప్రక్కనే కుట్లువేయటానికి అవసరమయ్యే సామాగ్రి, బాధను తగ్గించటానికి అవసరమైన అయింట్‌మెంట్లు, దూది, గాజ్ మొదలైనవి కూడా పెట్టబడి యుంటాయి. కేవలము కోసి పారవేయడంవలన రోగనివారణ జరుగదు. ఆ తరువాత చేయవల్సిన రక్షణాత్మక, సృజనాత్మక విధులు నిర్వర్తించకపోతే ఇంకా ఎక్కువ ప్రమాదము ఏర్పడుతుంది.

నేను ఈవిధమైన రెండిటిని గురించి ప్రయత్నాలు చేయవలసివస్తుంది. దేవశక్తులతో సంబంధము స్థాపించుకొని, ఈనాడున్న విషమ పరిస్థితులను, వెనుకకు

నెట్టివేయగలిగే సామర్థ్యమును సమకూర్చుకుంటున్నాను. దానికొరకు పెద్దవాళ్ళ, సమర్థవంతుల సహాయము అపేక్షితము. అది ఏకత్రితమౌతుంది. మిగిలినది త్వరలోనే పూర్తవుతుంది అన్న నమ్మకమున్నది. అన్ని క్షేత్రాలనుండి మహావినాశనము జరిగితీరుతుంది అనే ఘోషణ వినిపిస్తున్నది. పరిస్థితులను చూస్తున్నవారు ఒకే మాట అంటున్నారు. సర్వనాశనము ఏ క్షణములోనైనా జరుగవచ్చు.

ఇంతమంది భవిష్యద్వేత్తల కథనానికి విరుద్ధంగా నేను ఈ ప్రపంచము కొనసాగితీరుతుందని, రాబోయేరోజులు ఇంతకంటే చాల గొప్పవి అనీ చెప్తున్నాను. ఈ విషయంలో అభిరుచి వున్నవారు నా భవిష్యద్వాణిని నోట్ చేసుకోండి. మూడవ ప్రపంచయుద్ధము జరుగదు. యుద్ధాలు ఎక్కడ జరిగినా అవి ఒక సీమితక్షేత్రానికి మాత్రమే నియమితమై ఉంటాయి. సమస్త ప్రపంచాన్ని నాశనము చేసి, మానవ సముదాయ భవిష్యత్తును నష్టపరచే విపత్తులు రావు.

రెండవపక్షము సృజనాత్మకమైనది. దీనికొరకు ట్యూబ్‌వెల్స్‌ని ఏర్పాటుచేసుకొనుట, జెనరేటర్ పెట్టుకొనుట, మంచి విత్తనాల గోడౌన్లు ఏర్పాటుచేసుకొనుట, మంచి ఎఱువులు తయారుచేసుకొని నర్సరీలను పెంచుట, ట్రాక్టర్లు మొదలగు పరికరములు సమకూర్చుకోవాలి. కానీ ఇవన్నీ ఒక విశాలమైన పచ్చనిపంటకు ఏర్పాటు చేసుకోవాలి. దీనికి సాధనాలు ఏమిటి? ఎక్కడుంటాయి? దీనికి జవాబు ఒక్కటే. ఆదినుండి చివరివరకు నేను ఏకత్రితము చేసిన సంపదంతా ఈ ప్రయోజనాల పూర్తికొరకు చాలా సహాయపడుతుంది. నేను ఏకత్రితము చేసిన సంపదంతా కూడా గాయత్రీ పరివారమే. ఇందులో చాలామంది చిన్నవాళ్ళుగా అల్పజ్ఞులుగా కనిపిస్తారు. వారి యోగ్యతలు, సామర్థ్యము చాల తక్కువగా వున్నట్లు కనిపించినా యీ మొగ్గలే రాబోయేరోజులలో వికసించి తమ సౌరభంతో సంపూర్ణ ప్రపంచమును సుగంథమయం చేస్తాయి. ఈ అంకురములే పచ్చని వృక్షాలుగా మారి సంపూర్ణక్షేత్రమును ఆహ్లాదపరుస్తాయి. ఈ చిన్నచిన్న దూడలే ఊపటి, ఎల్లుండిలో నాగల్ని లాగుతాయి. రథాలని నడుపుతాయి. పిల్లలందరూ అజ్ఞానులు, కానీ చూడటానికి ఎంత అందంగా ఉంటారు! వారి చేతలు ఎంతో ఆనందాన్ని కలుగజేస్తాయి. దీనికి కారణము వాళ్ళ పెదవుల మీద నర్తిస్తున్న భవిష్యత్తు. ఇదే

విషయము ప్రజ్ఞాపరివార సంబంధంలో గూడ చెప్పవచ్చును. వారిలో హనుమంతుడు అంగదుడు స్థాయి వ్యక్తులు ఖచ్చితంగా తక్కువగా వున్నప్పటికీ, జాగ్రత్తగా పరిశీలించి చూస్తే జటాయువు, శబరి, గుహుడు, ఉడుతల వలె పూర్తి అంకితభావంతో సమర్పిత వ్యక్తులతో ఈ మొత్తము సముదాయము నిండివున్నది. 'చిన్నవాళ్ళమైనప్పటికి మామీద మీరు ఆశలు పెట్టుకోవచ్చును' అనే సందేశము ఇస్తున్నారు.

ఈరోజులలో నా ధ్యానము మూడువైపుల వున్నది. ఒకటి నా వైపు, ఇంకా ఎక్కువ పీడనాన్ని (pressure) వుపయోగించి, ఇంకా చాలా ఎక్కువ స్థాయి సూక్ష్మీకరణం చేసుకోవాలి. దీనికి చాలా కఠిన ప్రయత్నాలు చేయవలసి యున్నది. అతి తీవ్రస్థాయి తపశ్చర్యలు చేయవలసియున్నది. అందులో నేను ఖచ్చితంగా ఉత్తీర్ణుడనైతీరాలి. లేకపోతే గురితప్పిన గుండు లక్ష్యాన్ని ఛేదించలేపోవడమే కాక వ్యర్థముగా నవ్వులపాలవాల్సి యుంటుంది. రెండవ లక్ష్యము ప్రపంచ సమ్యలను అర్థము చేసుకొని, ప్రపంచములో నున్న మూర్ధన్యుల దివ్యాత్మల సహకారము కూడగట్టుకొని మహాప్రళయానికి కావల్సిన సరంజామాలు ఏకత్రితము చేయబడుతున్న కేంద్రములలో bombard చేయాలి. ఈ సంపూర్ణ ప్రక్రియ సూక్ష్మజగత్తులో జరుగుతుంది. దీనికొరకు నేను నా ధ్వజమును తీసుకుని, ఎక్కడా ఫిరంగులని కాల్చబోవడం లేదు.

నా మూడవ ప్రయత్నము ప్రాణవంతులైన ప్రజ్ఞాపరిజనులకు సంబంధించినది. నేను స్థూలంగా కనిపించకపోవుడం వలన వారిలో నిరాశరాకుండా యుండేటట్లు చూడటం, చెల్లాచెదరు కాకుండా నర్సరీ (Nursery) లో నున్న మొక్కలను ఒక క్రమమైన పద్ధతిలో పెంచి, సమయము ఆసన్నమైనపుడు అవసరమైనచోట వాటిని తీసికెళ్ళి నాటి, అభీష్ట ఉద్యానము యొక్క సుందరదృశ్యమును అతి త్వరలో చూడగలగటము.

పైన చెప్పిన మూడు రంగములలో ఏ ఒక్కటీకూడ ప్రాముఖ్యత లేనిదికాదు. కేవలము ఒకదాని ఆధారంతోనే అభీష్ట లక్ష్యము చేరుకొనలేము. అందువల్ల ఒకదానికి తక్కువ ప్రాముఖ్యత నిచ్చి వదలివేయలేము. మూడు ప్రయోజనాల కొరకు ఏమి చేయగలుగుతానో దానిని సమగ్ర తత్పరతతో సంపన్నము చేస్తున్నాను. ఇటువంటి పరిస్థితులలో ఇదివరకు వలె మమ్మల్ని కలుసుకొనలేకపోతే, దర్శన, స్పర్శనలాంటి

గతివిధులను ఆపివేసి ఒంటరిగా నేనుంటే ఇది మీకు అప్రియముగా వున్నా లేక అహంకారపూర్ణ స్వార్థము అని అనిపించినా క్షమించమని అనురోధము చేస్తున్నాను. నాకు నా పరిజనుల ప్రజ్ఞమీద పూర్తి నమ్మక మున్నది. వారు ఈ సాధనయొక్క ఉచ్చస్తరీయ ఫలశ్రుతులను దృష్టిలో యుంచుకొని నా సాధనా ప్రక్రియలో సహకరిస్తారని అనుకుంటున్నాను.

ఈ ఒంటరి తపస్సాధనలో వ్రాయుట అనే యోగాభ్యాసము యొక్క ఈ క్షణములో నాకు యోగిరాజ్ అరవిందుల మాటలు స్మరణకు వస్తున్నాయి. వారు పరతంత్ర భారతములో యున్న విషమ పరిస్థితుల గురించి తన ఏకాంతవాసములో అభివ్యక్తము చేసిన శబ్దములను ఇక్కడ అక్షరాలా పొందుపరుస్తున్నాను.

' ఇంత గొప్ప విరాట్ భారతములో ఏదైతే శక్తివంతమైన యుగాంతరకారి భూమికను నిర్వర్తించవలసివున్నదో అది ఈనాడు దుఃఖిస్తోంది. ఆమె దుఃఖానికి కారణము ఏమిటి? నిశ్చయంగా ఏదో ఒక పెద్ద లోపము యున్నది. ప్రాణశక్తి యొక్క అభావమున్నది. మన దగ్గర అన్నీ వున్నాయి కానీ మనము శక్తిహీనులము. ఊర్జా(energy) రహితులము. మనము శక్తి ఉపాసన వదిలేశాము. శక్తి మనల్ని వదిలేసింది. ఆ తల్లి ఇపుడు మన హృదయాలలో కానీ మస్తిష్కములోగాని, భుజములోగాని లేదు....ఈ విశాల రాష్ట్ర పునరుజ్జీవనము కొరకు ఎన్నో ప్రయత్నాలు చేయబడ్డాయి. ఎన్నో ఉద్యమాలు చేయబడ్డాయి. ధర్మసమాజ, రాజనీతి క్షేత్రాలన్నింటిలో దాని దౌర్భాగ్యమే ఎల్లప్పుడూ మనలో నున్నది. మన ప్రారంభములన్నీ చాలా గొప్పగా వుంటాయి. కానీ దానివల్ల ఫలితాలు ఏమీ రావడం లేదు. కనీసము తాత్కాలిక ఫలితములు కూడా రావడము లేదు. మనవద్ద జ్ఞానానికి కొరవలేదు. జ్ఞానములోని ఉచ్చతమ వ్యక్తిత్వాలు, మనలోనించే ఆవిర్భవించాయి. కానీ వుపయోగించని జ్ఞానము ఒక శవము, ఒక విషము, మనలను మెల్లమెల్లగా చంపివేస్తుంది. శక్తియొక్క అభావంలో, ఆత్మబలము లేకుండా జ్ఞానము అసంపూర్ణమైనది. భక్తిభావనా ఉత్సాహములు ప్రశంసనీయమే. కానీ భక్తి అనే అగ్నిశిఖకు కూడ, శక్తి అనే ఇంధనము కావాలి. ఆరోగ్యవంతమైన స్వభావము జ్ఞానములో ప్రదీప్తమై కర్మలో అనుశాసనమై విరాట్ శక్తితో కలిసినపుడు మాత్రమే ఈశ్వరీయ అనుగ్రహానికి పాత్రత లభిస్తుంది.

మనము గంభీరంగా ఆలోచించగలిగితే, మనకు మొట్టమొదట కావల్సింది శక్తి అని, ఆత్మబలమనీ అర్థమౌతుంది. శక్తి లేకుండా మనము కుంటివాళ్ళమే. భారతదేశవాసులందరు కుంటివాళ్ళు, ప్రపంచము మొత్తమంత కుంటిదే. భారతదేశము తిరిగి ఆ శక్తిని పొందవలసియున్నది. పునర్జన్మ తిరిగి తీసుకునిరావాలి. ఎందుకంటే సంపూర్ణ విశ్వముయొక్క ఉజ్జ్వలభవిష్యత్తు దీనిని కోరుకుంటుంది. సమస్త మానవ సమూహాలలో కేవలము భారతదేశానికే ఈ నియతి నిర్ధిష్టమైయున్నది. ఇది సమస్త మానవజాతి భవిష్యత్తుకొరకు అవసరము. ఆ శక్తి ఉపాసనకొరకు ఎల్లప్పుడూ మహామానవులు అవతరిస్తూనే వున్నారు. ఆ శృంఖలలో నేను ఒంటరిగా ప్రచండ పురుషార్థము కొరకు, నియోజితమైతే అది నా పరమసౌభాగ్యము'.

నిజానికి యోగిరాజ్ అరవిందల ద్వారా 1905 దరిదాపులలో వ్రాసిన ఈ పంక్తుల ద్వారా ఆయన మనస్సులో భారతదేశపు ఉజ్జ్వల భవిష్యత్తుకొరకు ఎంత ప్రచండ ఉత్సాహము వున్నదో తెలుస్తోంది. ఈ అంతఃకరణ ప్రేరణ పరోక్షజగత్తు నుండి వచ్చిన నిర్దేశములు, ఆయనను క్రాంతికారీ మార్గము(Revolutionary path) ను వదలి, తపస్సాధన ద్వారా వాతావరణమును వేడి చేయుటకు వివశుణ్ణి చేశాయి. నాయొక్క ప్రస్తుత సూక్ష్మీకరణ దినచర్య ఈ సాధనా ఉపక్రమములో సమతుల్యముగా భావిస్తే, అందులో అత్యుక్తి ఏమి లేదు. పరిజనులు దీనిని అంత గంభీరంగానూ తీసుకుంటారని ఆశిస్తాను.

# ఈనాటి విషమ పరిస్థితుల నివారణ కొఱకు రాష్ట్రవ్యాప్తి యజ్ఞ ఆయోజనాలు

ఈనాడు గాయత్రీ ద్రష్ట విశ్వామిత్రుడు తన భూమికను మహాప్రజ్ఞ రూపంలో సంపన్నము చేస్తున్నారు. ప్రజ్ఞా అభియాన్ దాని స్వరూపమే. సంకట పరిస్థితులు ఏర్పడినప్పుడు ఈ ప్రయోగము ఎల్లప్పుడూ జరుగుతూ వుంటుంది. యుగసంధి యొక్క ఈ సంకటకాలంలో మహావినాశక లక్షణాలు మన ముందరే వున్నాయి. భవిష్య వ్యక్తుల నుండి, విభిన్న విషయముల విశేషజ్ఞులందరు ఏకస్వరంతో మహావినాశనానికి సమయము ఆసన్నమైనదని తెలుపుతున్నారు. యుగపరివర్తనము యొక్క ఈ విభీషికలో ప్రస్తుతము వున్న పరిస్థితులన్నీ మారిపోతాయి. ప్రస్తుతమున్నది అశుభమే. మానవుని దుర్బుద్ధి అన్ని క్షేత్రాలలో దుర్గతిని సాధించినది. మార్పంటూ జరిగితే పరిస్థితులతోపాటు మానవుని మనఃస్థితి కూడా మారుతుంది. కరిగించుట-పోతపోయుట అనే యుగ్మము చాలా భయంకరముగా వుంటుంది. ఈరోజులలో అదే జరుగుతోంది.

ప్రజ్ఞాయుగ అవతరణలో మహాప్రజ్ఞ యొక్క ఒక విలక్షణ భూమిక చరితార్థమగుచున్నది. అదే ప్రజ్ఞా అభియానము.

జాగృతాత్మలు కలసిమెలసి ఈ మహావతరణలో తమవంతు భారాన్ని మోస్తున్నాయి. ఈ ప్రక్రియ ప్రపంచంలో అన్నిచోట్ల రకరకాలుగా జరుగుతున్నది. అన్నిటి వర్ణనము ఈ పంక్తులలో చేయలేముగాని సంఘటనల వివరణ ఇవ్వబడుచున్నది. భారత 'క్షేత్రంలో' ప్రజాతంత్రము యొక్క ఛత్రఛాయలో వినాశనానికి అనేక పరిస్థితులు ఏర్పడినా అవి తప్పించివేయబడ్డాయి.

కొన్ని సంవత్సరముల క్రితము పాకిస్తాన్‌లో భాగంగా వున్న బంగ్లాదేశ్ నుండి కోటిమంది శరణార్థులు మన దేశంలోకి చొచ్చుకొని వచ్చారు. వెనుకకు తీసుకోమని

అడిగితే యుద్ధము చేస్తామని బెదిరించారు. అంతేకాక దానికి బాసటగా నిలిచే అమెరికా అణుఆయుధాలతో నిండిన ఓడలను భారతదేశ సరిహద్దులలో నిలిపింది. అందరూ భయభ్రాంతులయ్యారు. ఆరోజులలో గాయత్రిపరివార్ ఒక సామూహిక మహాపురశ్చరణ చేసింది. సదస్యులందరూ ప్రతిరోజు 24 లక్షల గాయత్రీ మంత్ర జపము చేసే సాధనా క్రమము కొనసాగించారు. మేఘాలు విడిపోయాయి. అంతేకాదు బంగ్లాదేశ్ స్వాతంత్ర్యము పొంది, శరణార్థుల సమస్య సర్దుకొన్నది. విపత్తులో పడుతుంది అనుకున్న భారతదేశం శ్రేయాధికారి అయ్యింది.

ఈ సంఘటనను పాఠకులు మరచిపోయి వుండరు. గతితప్పిన భయంకర ఉపగ్రహం స్కైలాబ్ భారతదేశ చుట్టుప్రక్కల పడవలసి వున్నది. భయ-ఆతంకములు సర్వత్రా వ్యాపించి వున్నవి. అమెరికా ప్రభుత్వము జరిగే నష్టాన్ని తను పూడుస్తాను అని హామీ ఇచ్చింది. ఈ ప్రమాదాన్ని నివారించటానికి గాయత్రీపరివార్ సభ్యులు సామూహిక గాయత్రీ పురశ్చరణలు చేశారు. విపత్తి నివారించబడింది. ఆస్ట్రేలియాకి దగ్గరలో వున్న ఒక జనశూన్య ప్రదేశంలో సముద్రంలో పడింది అది. ఎవరికీ ఏవిధమైన హానీ కలుగలేదు.

ఆపత్తికాలీన ఘోషణప్పుడు (emergency declaration) కూడా, ఆతంకపూర్ణ వాతావరణము ఏర్పడింది. అప్పుడుకూడా ఈ విధమైన సామూహిక పురశ్చరణలు జరుపబడ్డాయి. ఈ గడ్డురోజులు అనుకొన్న దానికన్నా చాల త్వరగా సమాప్తమయ్యాయి.

ఒక పురశ్చరణ ఈరోజులలో జరుగుతున్నది. ఈ సంవత్సరము మొదట్లోనే ప్రతి గాయత్రీ పరిజనులను నిత్యము ఒక మాల గాయత్రీ జపము చేయమని కోరాము. కానీ ఈ సంవత్సరము (1984) మన దేశ ప్రగతికి చాల పెద్ద సమస్యగా పరిణమించవచ్చునని, అందుకు ఈ ఆధ్యాత్మిక అస్త్రము సంధించవలసి వస్తోందని చెప్పబడినది. పరిజనులు ఈ మాటను పూర్తిగా విశ్వసించారు. ఈ క్రొత్త అనుష్ఠానమును పరిపూర్ణ శ్రద్ధతో ఆరంభించారు. ఈ సంవత్సరము దేశంలో ఏమి జరిగినదో అందరికి తెలుసు. అస్సాంలో జరిగిన సంఘటనలు అందరికి జ్ఞప్తిలోనే వుండివుంటాయి. గత 1-1/2 సంవత్సరముల నుండి పంజాబులో కొనసాగుతున్న

అరాచకతను ఎవరు మరువగలరు? పరిస్థితితులు ఇంతవరకు పెరిగి-పెరిగి ఎంతదూరం వెళ్ళాయో అందరికీ తెలుసు. పరిస్థితి ఇంతవరకు వస్తుందని ఎవ్వరూ ఊహించలేదు.

ఈ ఆకస్మిక విప్లవాన్ని ఇంకొన్నాళ్ళు కొనసాగించివుంటే పరిస్థితి విస్ఫోటక మయ్యేది. సంఘటనల చక్రము ఎంత తీవ్రంగా తిరిగింది అంటే సామూహిక ప్రయత్నము చేసే వీలేలేకపోయింది. అప్పుడు దైవీచేతనత్వ నిర్దేశానికి తలవొగ్గి ఒక ప్రాణనిష్ఠ సాధకుడు ఒంటరిగా, ఎవరూ ఊహించలేని ఒక మహావ్రత దీక్ష తీసుకున్నాడు. ప్రజ్ఞాతంత్ర సంచాలకుల ఏకాంతవాసము, మౌనము, కఠిన వ్రత ఉపవాసములు ధారణ చేశాడు. రాత్రివరకు అతి దగ్గరివారికి కూడా ఈవిధమైన వ్రతారంభము గురించి ఏవిధమైన సూచన ఇవ్వబడలేదు. సూత్రసంచాలకులు ఎప్పుడు ఆకస్మిక నిర్ణయాలు తీసుకొనరే అని అందరూ ఆశ్చర్యపోయారు. చేయవలసినది ఎందుకు, ఎంతవరకు అనేది ముందే తెలియజేస్తారు. 24 రోజులు కేవలము ఉపవాసమే అని మాత్రమే చెప్పారు. ఇంత కఠోర నిర్ణయము గురించి అందరూ ఆశ్చర్యపోయారు. చాలా కొద్దిమంది మాత్రమే అప్పుడు పంజాబులో అత్యంత ప్రమాదకర పరిస్థితులు ఏర్పడనున్నవి అని తెలుసుకున్నారు. ఆయన ఒక్కరే, అంగదుని వలె తన కాలుని మోపాడు. తన సంపూర్ణ సామర్థ్యాన్ని వినియోగించారు. ఆపడమో లేక ప్రాణాలు త్యజించడమో, ఈసారికూడా అద్భుతము జరిగింది. ప్రాణం ఇవ్వవల్సిరాలేదు. ప్రమాదంకూడా ఒక హద్దువరకు నివారింపబడినది. ఈ ప్రయత్నము, దానికి కారణము గురించి ఇంతవరకు ఎక్కడా చర్చించబడలేదు. కానీ దీనితో రాష్ట్రము కష్టాలనుండి బయటపడింది అని అనుకోనక్కర్లేదు. నా వ్రతము, ఏకాంతము, సంతోషంగా ఊపిరి పీల్చుకొనేంతవరకు ఇంకా కొనసాగించవలసి వున్నది.

దీనినిబట్టి మనము కొద్ది క్షణాలు విశ్రాంతి తీసుకొనవచ్చును అని అనుకోవద్దు. ఇరాన్-ఇరాక్, ఇజ్రాయెల్-లెబనాన్, చీన్-వియత్నాం, రష్యా-ఆఫ్ఘనిస్తాన్, సంయుక్త రాజ్యముల మధ్య, అమెరికాలో నిత్యము జరుగుతున్న సంఘటనలను, పరిజనులు దినపత్రికలలో చదువుతూనే వున్నారు. నలువైపులా మందుగుండు పర్వతాలు పేర్చివున్నాయి. ఏ ఒక్క పిచ్చివాడైనా ఒక్క అగ్గిపుల్ల గీసి వేస్తే సర్వనాశనం జరిగిపోతుంది.

అంతేగాక దైవీ ప్రకోపముల, అవిజ్ఞాత కారుమేఘాలు చుట్టుముడుతున్నాయి. నాకు పరోక్షము నుండి ఈ దృశ్యాలు నిరంతరము కనిపిస్తున్నాయి. యుగసంధి యొక్క ఈ ప్రభాత సమయంలో మహాకాలుని గతిచక్రము అమితవేగంతో గతిశీలమై వున్నది. దాని ఉద్దేశ్యము అవాంఛనీయతను కరిగించి, మంచితనాన్ని పోతపోయడము. ప్రసవవేదన వలె, నవయుగము కష్టతరమైన కాలము నుండి ఆవిర్భవిస్తోంది. ఇంత విరాట్ పరివర్తన తనతోపాటు కొంత వేదనలను కూడా తీసికొస్తుంది. తీసుకొని వస్తుందికూడ. యుగసంధి యొక్క ఈ చివరిరోజులు ఒకదానినిమించి ఒకటిగా వుంటాయి. వాటి అంతిమ లక్ష్యము సత్యయుగ స్థాపన అయినప్పటికి బాధలు తప్పవు. సంతులనను వుంచటానికి, ఆద్యశక్తి-యుగశక్తిని ప్రదీప్తం చేయకతప్పదు. ప్రజ్ఞా అభియానం ద్వారా ఇది ఒకవిధంగా నిరంతరము చేయబడుతున్నది.

ఇక్కడ ఒక విషయము స్పష్టంగా తెలుసుకోవాలి. గాయత్రీ-యజ్ఞము, ఒక అవిచ్ఛిన్న యుగ్మం. రెండు అన్యోన్యాశ్రితాలు. గాయత్రియొక్క ఆభా(వెలుగు) యజ్ఞం యొక్క (ఊర్జా) శక్తి ఒకదానికి ఒకటి శక్తిని ఆపాదించుకొంటాయి. పురశ్చరణముల పూర్తి కేవలము జపంవల్లనే జరగదు. దానికి యజ్ఞప్రక్రియ కూడా కలపాలి. సాధనములు లేని వారు సమిధలతోనే అగ్నిహోత్రం చేసుకొనవచ్చు అనే శాస్త్ర విధానము వున్నది. గాయత్రీ పరివార్‌తో సంబంధమున్న వారికి గాయత్రి తపోభూమి, మథుర(ఉత్తరభారతము)లో ఒకసారి శతకుండి, ఇంకొకసారి సహస్రకుండి విశాల యజ్ఞములు జరుపబడ్డాయి. అక్కడ వున్న పురాతన ఏక కుండి యజ్ఞశాలలో, శాంతికుంజ్‌లో వున్న నవకుండి, బ్రహ్మవర్చస్ యొక్క యజ్ఞశాలలో నిత్యము యజ్ఞములు జరుగుతుంటాయి. గాయత్రి తీర్థమునకు శ్రద్ధాళువులు, పునశ్చరణకి అనుకూల వాతావరణము వున్నదనే వస్తారు. విధి పూర్వకంగా గాయత్రీజపంతోపాటు యజ్ఞము చేసుకొనే వీలుకూడా వుండటం ప్రతి సాధకుని సంకల్ప పూర్తికొరకు తోడ్పడుతుంది.

రాబోయే పరిస్థితులను దృష్టిలో వుంచుకుని ఇదివరకటి కంటే ఇపుడు ఎక్కువ జాగ్రత్తలు తీసికొనుటయేకాక, చాలా పెద్దపెద్ద అడుగులు వేయవలసి యున్నది. చిన్న ప్రయత్నాలు ఇంక సరిపోవు. ఆధ్యాత్మికతకు సంబంధించినంతవరకు అందరి దృష్టి

పూర్వదిశ ముఖ్యంగా భారతదేశము వైపు మరలుతుంది. దేశంలో వున్న 7 లక్షల గ్రామాలలో ఒక లక్ష గ్రామాలలో నియమిత గాయత్రి -యజ్ఞముల పరంపర కొనసాగించాలని ఆలోచిస్తున్నారు. యుగసంధి కాలంలో ఇంక 16 సంవత్సరాలే మిగిలివున్నాయి. (ఇప్పుడు 6 సంవత్సరములే మిగిలివున్నాయి) ఇక్కడ ఏవిధమైన వ్యతిక్రమము లేకుండా గాయత్రి పురశ్చరణ శృంఖల కొనసాగిస్తూ వుండాలి. వ్యక్తుల ప్రాణశక్తి తత్త్వము ఎక్కువ పరిణామంలో సమ్మిళితమవ్వాలి. జపసంఖ్య తక్కువైనా పర్వాలేదు. యజ్ఞంలో శ్రద్ధ-నిష్ఠ ఎక్కువగా వుండాలి. ఆహుతుల సంఖ్య, చరు-శాకల్య పరిణామము తక్కువైనా పరవాలేదు.

రానున్న గురుపూర్ణిమ 12 జులైనుండి విశిష్ట ప్రజ్ఞా పురశ్చరణ యొక్క సామూహిక ఆయోజనను ఆరంభిస్తున్నాము. దీనిలో ఇప్పుడున్న గాయత్రి ఉపాసకులు క్రొత్త గాయత్రీ వుపసాకులకు శిక్షణ నిస్తారు. ప్రతి వ్యక్తి కనీసము 24 గురుగాయత్రీ మంత్రము రానివారికి నేర్పి, నిత్యము ఒక మాల చేసే సంకల్పము చేసుకోమని ప్రేరణ నివ్వాలి. ఒక మాల సుమారు 5 నిమిషాలలో పూర్తవుతుంది. ఇది గడియారము ద్వారా కాని లేక కేవలము ఊహతోగానీ లెక్కించవచ్చు. సూర్యోదయ కాలము సర్వోత్తమము. స్నానానంతరము పూజ, అర్చనా విధానములు ఎక్కువ ఫలితాలనిస్తాయి. కాని వివశులైనవారు స్నానము చేయకపోయినా, మౌన మానసికజపము చేసుకొనవచ్చు. పూర్తిగా చేయకపోయినా, మౌన మానసిక జపము చేసుకోవచ్చు. పూర్తిగా మానివేయడం కంటే, సమయమును ముందుకు వెనుకకు జరుపుకొనవచ్చు. ఈవిధంగా 24 లక్షల వ్యక్తుల ద్వారా రోజుకు 24 కోట్ల గాయత్రి జపము నిత్యము ప్రజ్ఞాపురశ్చరణ అంతర్గతంగా జరుగుతుంది.

ఒక్క జపము మాత్రమే చేస్తే అది అపూర్ణము. యజ్ఞానంతరమే దానిని పురశ్చరణ అంటారు. ఎక్కడైతే ఈ పురశ్చరణలో భాగంగా 1 మాల జపము జరుగుతుందో, అక్కడ సంవత్సరానికి ఒక యజ్ఞము జరిగేటట్లు చూడాలి.

అక్కడ సంఖ్యలో పెద్ద ఏర్పాట్లు, ఎక్కువ ఆహుతులు విశాలమైన ఏర్పాట్లు జరగాలి. అవి చిన్నవిగా కూడా జరుపుకొనవచ్చును. ఈవిధంగా ఈ పురశ్చరణలో 24 కోట్ల జపము నిత్యం జరుగుతూ ప్రతి సంవత్సరము లక్ష యజ్ఞములు

జరుగుతాయి. ఇది చాల పెద్ద లక్ష్యము. ఈనాడు వ్యాపించియున్న అశ్రద్ధని చూసి ఇది ఎలా జరుగుతుందని అనిపించవచ్చు. కానీ ఏ మహాశక్తి ద్వారా ఈ ప్రేరణ ఇవ్వబడినదో దానిని చూస్తే ఈ సంకల్పము తప్పక నెరవేరుతుంది.

పంచీకృతులైన నైష్ఠిక గాయత్రీ ఉపాసకుల సంఖ్య 24 లక్షల కంటే ఎక్కువ ఉన్నది. వారందరిని నూతనంగా 24 మందికి గాయత్రీ మంత్రము నేర్పి రోజుకు 5 నిమిషాలు చేసే సంకల్పము చేయించమనాలి. లక్షలమీద ఉత్సాహము వుంటే ఇది అంత కష్టము కాదు.

యజ్ఞాల విషయంలో కొంత ఆలోచించవలసియున్నది. ఒక లక్ష యజ్ఞములు చేయించుటలో ఖర్చుగాక, వ్యవస్థ ఏర్పరచటానికి కూడా చాలామంది పరుగెత్తవలసి వుంటుంది. వీరందరికి ఉత్సాహము వుండుట కష్టము. శ్రద్ధ లేనప్పుడు బాధ్యత ఎవరు తీసుకోవాలి? కానీ కార్యము యొక్క గొప్పదనాన్ని సమయము యొక్క అవసరాన్ని గుర్తించి, తీసికొనబడిన సంకల్పాన్ని నెరవేర్చవలసినదే. ప్రజ్ఞా పరివార్‌యొక్క ఏ సంకల్పము ఇంతవరకు నెరవేరకుండా వుండలేదు. ఏ ప్రాణం వెనుకాల మహాప్రజ్ఞ యొక్క శక్తి వున్నదో ఆ సంకల్పము తప్పక నెరవేరుతుంది.

జపము, ప్రతి వ్యక్తి స్వయంగా చేసుకొనగలుగుతాడు. లెక్కించడం వ్రేళ్ళతో కూడా చేయవచ్చు. కానీ యజ్ఞము కొరకు అనేకమంది వ్యక్తులు, యజ్ఞాశాల, ప్రవచన పండాల నిర్మాణము, సమిధ-శాకల్య ప్రవీణత, అనుభవము మొదలగు అవసరము. దీనికొరకు లోక వుత్సాహము యొక్క తగ్గుదలను చూసి శాంతికుంజ్ ద్వారా విశాల వ్యవస్థ చేయబడినది. దీనిమీద దృష్టి వుంచి సహజ గణిత బుద్ధి ద్వారా ఈ కార్యమంత కష్టము కాదు అని తెలుస్తుంది.

5-5 యాజ్ఞీకుల 'టోలీ' ని తయారుచేశాము. యజ్ఞకృత్యమును వారు విధిపూర్వకంగా చేయించగలుగుతారు. అంతేకాక సంగీత ప్రవచనాలలో ప్రవీణులు కనుక, 2 రోజుల గాయన, ప్రవచనాల కార్యక్రమము నిర్వహించగలరు. ఈ 'టోలీని' జీపుల ద్వారా పంపిస్తాము. దానివల్ల బరువైన సామాన్లు మొదలగువాటిని ఒక స్థానమునుండి వేరొక స్థానమువరకు తీసుకెళ్ళగలము. యజ్ఞమునకు సంబంధించిన అనేక వస్తువులు వుంటాయి. దానికి జీప్ చాలా వుపయోగపడుతుంది. అర్థవ్యవస్థ

కొరకు, ప్రతి గాయత్రి ఉపాసకుడు ఒక వ్యక్తికి సరిపడే ఆహారము, పూర్ణాహుతి సమయములో అంశదాన రూపంలో దేవదక్షిణ ఇవ్వమని అడుగుతున్నారు. తర్వాత జరుగబోయే కార్యక్రమాలలో దాన్ని ఖర్చుచెయ్యాలి. తక్కువ ఏకత్రితమైతే ఆ తర్వాత కార్యక్రమము అంతకు సరిపడ కుదించుకోవాలి. ఎక్కువ లభిస్తే దానికి తగినంత విస్తరణ కార్యక్రమాలను చేసుకోవచ్చు.

ఈసారికి ఎన్ని జీపులకు, వ్యవస్థ ఏర్పడినదో, దాని కవసరమయ్యే సామాగ్రి మొత్తము హరిద్వార్‌నుండి పంపించబడుతున్నది. అందువల్ల దీని ఖర్చు యాజకుల మీద వుండదు. Folding యజ్ఞశాల, Folding stage, హవనసామగ్రి, Loudspeaker, యజ్ఞపాత్రలు లాంటి వస్తువులు జీపుద్వారా వచ్చినపుడు ప్రబంధకులు వానికొరకు పరుగులు తీయనవసరం లేదు. భోజనం తయారుచేసేవారు మన స్వయంసేవకులే అయివుంటారు. ఉపాసకులు ఆటా (పిండి) అదీ ఇస్తే దానితోనే వండుకుంటారు. యజ్ఞము రెండురోజులు జరుగుతుంది. దాని ఆరతి, పూర్ణాహుతిలో వచ్చిన డబ్బును జీపుయొక్క Diesel, Driver యొక్క ఖర్చుకి సరిపోతుంది. ఇంకా తగ్గిన ఖర్చును ఏదోవిధంగా పూర్తిచేసుకోవాలి. ప్రజ్ఞాపురశ్చరణ ఆకారము విశాలము, దాని ప్రతిఫలము మహత్తరమైనది. దీని అసాధారణ లాభాల్ని దృష్టిలో వుంచుకొని 'ధర్మప్రేములు' దాన్ని పూర్తిచేస్తారు అని ఆశిస్తాను. ఒకవేళ పూర్తిచేయకపోయినా, యోజన ఏదోవిధంగా పూర్తి చేయబడుతుంది. దైవీప్రేరణ ఛత్రఛాయలో తీసుకొనబడిన మహాన్ సంకల్పము ఎప్పుడూ అపూర్ణంగా లేదు.

ప్రజ్ఞాపరిజనులకు ఆత్మశక్తి యొక్క వికాసము అవసరము అనిపిస్తే, దాని ద్వారా యుగసంధి కాలంలోని అనేకానేక కష్టములను నివారించవచ్చునని అనిపిస్తే, మిషన్ ద్వారా సంకల్పించబడిన ప్రజ్ఞాపురశ్చరణ పూర్తికొరకు ఎంతో కొంత ప్రయత్నము తప్పక చేసితీరాలి. ఈ ప్రయత్నాలన్నీ కేవలము సంపర్కముతో సాధించవచ్చు. ఏవిధమైన ధనసంగ్రహము అవసరము లేదు. నిష్ఠతో కూడిన మనస్సుతో చేసిన శ్రమ చాలాసార్లు ఎంతో పెద్ద ఎత్తున ధనము ఖర్చుచేసినా వచ్చే ఫలితాల కంటే చాల ఎక్కువగా వుంటుంది.

యుగసంధి యొక్క ఈ చారిత్రిక పర్వంలో చేయవలసిన అనేక పనులున్నాయి. దానియొక్క విశేష బాధ్యత అగ్ర పంక్తిలో నిల్చుని వున్న జాగృతాత్మలది. వారు తమ్ముతాము మార్చుకోవాలి. అప్పుడే ఇతరులు వారిని చూసి మారుతారు. సమయము యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, వారు తమనితాము లోకహితము కొరకు, ఆత్మార్పణ గావించుకోవాలి. అప్పుడే ఇతరులు వారు చూపిన ఆదర్శాలమీద నడుస్తారు. తమ తమ స్థానాలలో, తమ తత్త్వావధానంలో, ప్రజ్ఞాపురశ్చరణకు గతి ఇవ్వటానికి ఎంతోకొంత ఇవ్వమని, చేయమని ప్రజ్ఞాపరిజనులకు నా విజ్ఞప్తి. చూడటానికి ఇది చాలా కఠినమనిపించినా నిజానికి ఇది అత్యంత సరళము, సమయానుకూలము, సామూహిక లోకశ్రేయస్కరము.

# పరిజనులకొరకు విశేష సాధన - ఉపక్రమము

వెనుకటి పంక్తులలో నేను పరిజనులతో నా తపశ్చర్యలో సహభాగులు కమ్మని అడిగాను. దీనికొరకు వారు 15-15 నిమిషాల కాలమును మూడుసార్లు త్రికాలసంధ్య రూపంగా ఉపాసన, సాధన, ఆరాధన నిమిత్తము సునిశ్చయంగా ఇవ్వాలి.

ఉపాసన : ప్రాతఃకాలము నిత్యకర్మములో నివృత్తులై ఒక మాల గాయత్రి జపము ఆత్మోత్కర్షకొరకు, ఒక మాల వాతావరణ పరివర్తన కొరకు చెయ్యాలి. ఈ కాలములో ఆత్మపరమాత్మలో లీనమైపోవుచున్న దని భావన చెయ్యాలి. ఇంధనము, నిప్పు వలె ఉపనదులు-నదులలోనికి, బిందువు-సింధువులోకి, పురుగు-దీపములోకి ఆదర్శముల సముచ్ఛయము విరాట్‌బ్రహ్మతో తన ఉనికిని సంపూర్ణంగా విసర్జితము చేసుకోవాలి. మురళీవాదకుని వలె, గాలిపటము ఎగరేస్తూ ఉన్నవాని వలె ఆయన సంకేతములు మీద మాత్రమే నడుస్తున్నాననే నిశ్చయము చేసుకోవాలి.

సాధన : మధ్యాహ్న కాలములోజీవన సాధన కొరకు 15 నిమిషాలు ఏకాంత చింతనము కొరకు వుపయోగించాలి. ఈ కాలములో ఆత్మసమీక్ష, ఆత్మనిర్మాణ ప్రణాళికలు, విధానములు మరియు ఆత్మవికాసస్థితిని పొందుటకు ఆలోచనలు మానెయ్యాలి. వర్తమానస్థితిలో ఏమి చేయగలమో దానిని గురించి స్పష్టమైన నిర్ణయాలు చెయ్యాలి.

నాలుగు సంయమ తపస్సులు- ఇంద్రియ, అర్థ, వాక్కు, ఆలోచనలలో ఏ ఒక్కదానినీ అపవ్యయము చేయకూడదు. కుటుంబమును అల్పవ్యయముతో నిర్వహించుకొని స్వావలంబులయ్యే విధానములు నేర్వాలి. సాదాజీవితము, ఉచ్ఛ ఆలోచనల యొక్క జీవనవిధానమును అలవాటు చేసుకోవాలి. 8 గంటలు ఆర్జనకొరకు, 7గంటలు నిద్రపోవుటకు, 5 గంటలు ఇతర కార్యక్రమాలకు వినియోగించుకున్నా, మిగిలిన 4 గంటలయొక్క సునియోజనము చేయుట వ్యక్తి తనను తాను ఎంతగా మలచుకుంటున్నాడో అన్నదానిమీద ఆధారపడియున్నది.

ఆరాధన : సాయంత్రము లేక పడుకొనే ముందు మంచంమీద పడుకొని, ఈ రోజు సమయము, శ్రమ, వైభవము, జ్ఞానములో ఎంత భాగము లోకమంగళకర కార్యములలో వుపయోగించాను అని పర్యవేక్షణ చెయ్యాలి? ఒకవేళ వినియోగించకపోతే ఎందుకు చేయలేదో చూడాలి. భవిష్యత్తులో ఆ కారణాలను తొలగించుకొనుటకు తగిన ప్రయత్నాలను ప్రణాళికగా వేసుకోవాలి. శరీరము కంటే ఆత్మకు ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చినపుడు సమయ మంతా ఉదరపోషణ-ప్రజనన వైభవము కొరకు మాత్రమే వినియోగింపబడవల్సిన కారణ మేమీ లేదు. కాలముయొక్క పిలుపు, యుగధర్మమును పూర్తిగా పెడచెవిన పెట్టకూడదు. నలువైపులా వున్న వాతావరణము తనమీద ప్రభావము చూపెట్టకుండా, పడనీయకుండా ఆత్మయొక్క ప్రేరణ మీద నడుచుకోవాలి.

ప్రాతఃకాలము ఆత్మ, పరమాత్మలో లీనమగుట లేక పెనవేసుకొనుట, మధ్యాహ్నము పొదుపు, సంయమన కార్యక్రమాలను పాటించుట, సాయంత్రము యుగధర్మము పాటించుటకు చేసిన కార్యక్రమాలు, చేయబోయే కార్యక్రమాల ప్రణాళికను నిర్ణయించుకొనుట. ఈ మూడు సంక్షిప్తంగా ఉపాసన, సాధనా, ఆరాధనములు. ఇవి మూడు నిత్యచర్యలో కలిసినప్పుడు జీవితము పవిత్ర త్రివేణీ సంగమంగా మారుతుంది. ప్రఖరమై పవిత్రమౌతుంది. కాకి-కోకిలగా మారుతుంది. కొంగ-హంసవలె మారుతుంది.

యుగధర్మ నిర్వహణకు ఏమి చేయాలి? ఈనాటి యుగధర్మము 'విచారక్రాంతి' (Thought revolution) దీనికొరకు సయమదాన-అంశదాన శ్రద్ధాంజలీలు ఆవశ్యకము. 'సంచి-పుస్తకాలయము', జ్ఞానఘట స్థాపన, స్వాధ్యాయ కార్యక్రమము, జన్మదినోత్సవ కథ-పురాణరూపంలో సత్సంగ కార్యక్రమాలు మొదలవ్వాలి. పూర్తికాలము వెచ్చించగలిగేవారు 'శాంతికుంజ్' ను తమ ఇంటిని చేసుకోవాలి. సమాజ సేవకొరకు సర్వస్వము అర్పించగలిగి, తమ సామాజిక ఋణాన్ని తీర్చుకోవాలి. దానికొరకు ఏమి చెయ్యాలో ముందే చెప్పాను.

మిలన ప్రాణాయామము : ఉదయము, సూర్యోదయ కాలంలో 24 ప్రాణాయామాలు చేయడం ద్వారా ప్రజ్ఞాపరిజనులతో విశేష సంపర్క స్థాపన క్రమము

నిర్వహించబడినది. దివ్య ప్రేరణ తరంగాలు ఆ కాలంలో సంప్రేషితమౌతాయి. వాటిని ఆకర్షించుకొని, ధారణ చేసే భావన శ్వాస పీలుస్తున్నప్పుడు చేయాలి.

ఈ శ్వాసలతోపాటు విశేష సందేశ-సంకేతాలు వున్నాయి. దివ్యసత్తాతో కలియుట, గుంభన, ఏకాత్మ-అద్వైతస్థితి అనుభవము లోనికి వస్తుంది. దివ్యప్రాణము సమస్త నాడీమండలములో సంవ్యాప్తమౌతున్నట్లు అనుభవంలో కొస్తుంది. శ్వాస వదులుతున్నప్పుడు లోభ-మోహ అహంకారములు అనే మూడు భవబంధనములు నానుండి పలాయనము చేస్తున్నాయి అనే భావన ఉండాలి. ఆత్మ-సద్భావన, సద్విచారణ, సత్క్రియల వలన ఉల్లసితమౌతుంది.

ఈ కార్యక్రమాలన్నీ ఈ యుగసంధివేళలో నా పరోక్ష సాధన యొక్క రూపంగా నిరంతరము పాటించబడాలి.

# గాయత్రీ నగరంలో నివసించటానికి భావపూరిత ఆహ్వానము సత్యయుగ స్వప్నమును మనమే సాకారం చేద్దాం

మానవుడు శరీర సంరచనదృష్టితో పశువు. ఎవరికి, విభిన్న పరిస్థితులలో ఏ స్థాయి శిక్షణ లభించినదో, అతడు ఆ స్థాయి మానవుడుగా గుర్తింపు పొందుతాడు. అతనికి ఏవిధమైన శిక్షణా వ్యవస్థ ఉండకపోతే ఈ సభ్య సమాజంలో కూడా ఆదిమానవులు, వన్యప్రాణుల వలె చరిస్తూ వుంటాడు. తోడేలుద్వారా పెంచబడిన రాము అనే బాలకుని గురించి అందరికీ తెలుసు. అతను నాలుగు కాళ్ళమీదే నడవడము, జంతువుల వలె గుఱ్ఱుపెట్టడము, పచ్చిమాంసము తినడము చేసేవాడు. అడవులలో, గుహలలో ఉండటమే అతనికి ఇష్టము. చాలా ప్రయత్నం మీద అతనికి కొన్ని మాటలు నేర్పి మానవుల కొన్ని అలవాట్లు చేయించగలిగారు.

అన్నం-వస్త్రం చాలా ప్రధానమైనవి. దానితర్వాత ప్రాముఖ్యత 'విద్య'ది. విద్య పుస్తకములు, అధ్యాపకుల వల్ల లభిస్తుంది. కానీ ఎందువల్ల విద్య ఇతర విధానాల ద్వారా లభించదు అని అనుకోకూడదు. మనిషి సహజీవనము కోరే ప్రాణి. అనుకరించుట అతని మూల ప్రవృత్తి. ఎవరితో కలసివుంటాడో వారు ఎలా మాట్లాడుతారో, ఆలోచిస్తారో అలాంటి బుద్ధే వీరిలో కూడ వికసిస్తుంది. వన్యప్రాంతములలో నివసించేవారు కూడా తమ జీవనశైలి, సభ్యసమాజపు వ్యక్తులంత చురుకుగాను నేర్చుకొనగలుగుతారు. ఉచితానుచితముల తేడా చాలా వికసిత మనః స్థితిలో వస్తుంది. మొదట అనుకరణ(imitation) తోనే వస్తుంది. మానవుని ఉత్థాన-పతనములు విద్య, వ్యవస్థలపైన ఆధారపడివుంటుంది.

ఈనాటికీ ఆఫ్రికా-న్యూగినీ, అండమాన్ లాంటి క్షేత్రాలలో ఆదివాసి సభ్యత, ఇప్పటి సభ్యసమాజంతో పోల్చిచూస్తే శతాబ్దాల వెనుకన వున్నది. దీనికి విరుద్ధంగా ఉత్తరధృవము వద్ద ఘోర శీత ప్రాంతాలలో వివిధమైన సాధనాసామగ్రి లభించనిచోట నివసించే Eskimoes కెనడా యొక్క సువికసిత వ్యక్తులతో వుండి అవసరమొచ్చినపుడు అతి స్వల్ప వ్యవధిలోనే అంత వికాసశీలురయ్యారు. ఇది 'విద్య' యొక్క చమత్కారము....... అందువల్ల విద్యను జీవనదాయిని అనుటలో తప్పు లేదు. అతిశయోక్తి లేదు. 'విద్య' ఒక పెద్ద సముదాయంలో నివసిస్తూ దాని పరంపరను కొనసాగించడమే. దీనివలన పుస్తకాలు అధ్యాపకుల యొక్క సహకారము లభిస్తుంది. కానీ ఇది లేకుండా ప్రగతి అసంభవము కాదు. 'సమూహాల ప్రవాహం' (Flow of communities) విద్యయొక్క ఉద్గమస్థానము. అంతేకాక మానవత్వ విలువల కొలబద్ద విద్య అనుటలో తప్పు లేదు. లేకపోతే వ్యక్తి నర-వానరుడుగా; నర-పశువుగా మిగులుతాడు.

ప్రపంచ చరిత్రయొక్క ప్రముఖ సంఘటనల పర్యవేక్షణ వలన ప్రగతికి, అవనతికి, ఏకమాత్ర కారణము, ఆ కాలపు విద్యయొక్క స్థాయి అని తెలుస్తుంది. ఎక్కడ ఈవిధమైన ప్రయోగాలు ఎంత ఎక్కువ స్థాయిలో లభ్యమైనవో, అక్కడ నివసించువారు, తమతమ క్షేత్రవాసుల హితము చేయగలిగారు. దానికొరకు కాలము -సాధనవల్ల సిద్ధింపజేసిన వాతావరణము కూడా అనుకూలించినది. ఉదాహరణకు - భారతదేశం ఒకప్పుడు ప్రపంచానికి మకుటాయమానంగా భాసించేది. దానికి కారణము ఇక్కడున్న ప్రాకృతిక సంపదలు కావు. విద్య, సభ్యత సంస్కృతి కారణాలు. దీనికి విరుద్ధంగా ప్రపంచంలో సంపన్నక్షేత్రములు ఉన్నా అది వారి అనాచరణ వలన నిరంతరము కలహ-పరాభవములకు కారణమయ్యాయి.

శరీరము, ధనము, విద్య ఇవి భౌతికమైన బలములు. వాటితో పరాక్రమ-వైభములు సంపాదించవచ్చు. కానీ వ్యక్తిత్వము(personality) , చేతనత్వము (consciouness) లను సంపాదించడము. దానికొరకు గుణ,కర్మ, స్వభావముల స్థాయి పెరగాలి. ఇది వాతావరణము, నిరంతర మనన-నిధి-ధ్యానముల అభ్యాసం వల్ల హస్తగతమౌతాయి. వ్యక్తిత్వపు మూల్యాంకన దీని ఆధారంగానే జరుగుతుంది. గొప్ప పనులు వాటి వల్లనే సాధ్యమౌతాయి. గౌరవగరిమ దీనివల్లనే సానపెట్టబడుతుంది.

మహామానవుల స్థాయికి తీసికెళ్ళగలిగేది కూడా ఇదే. మన దేశంలో ఈ సంస్కారములకే ప్రాముఖ్యత నిచ్చారు. దీనికొరకు అధ్యయన-అధ్యాపన కార్యక్రమాలు ఎలా పొందుపరచబడ్డాయంటే వాటివల్ల వ్యక్తి, సభ్యుడు (civilize) సుసంస్కారవంతుడు (cultured) అవగలిగేవాడు. దీనికొరకు అటువంటి సాన్నిధ్యము-సంపర్కము అవసరము. మానవుడి అనుకరణప్రియవృత్తి వలన నిరంతరము సద్గుణముల అభ్యాసము పెంపొందించే సాన్నిధ్యము అవసరము. సాహిత్యము యొక్క అధ్యయనము, చింతన-మనన విధానాలు చేతనత్వస్థాయిని సువికసితం చేసేవిగా వుండాలి. ఈ 'విభూతి' ఎవరు పొందగలిగారో వారు చాణక్యుని వలె కురూపులైనా, అష్టావక్రుని వలె వికలాంగులైనా, కాళిదాసు వలె అశిక్షితులైనా, కుచేలుని వలె నిర్ధనులైనా ఆ లోటు వారి జీవితము యొక్క ఏ క్షేత్రములోను ప్రగతిని ఆపదు. అమితవేగంతో సాఫల్యదిశ వైపు సాగిపోగలరు.

భారతదేశము -దేవమానవుల నివాసస్థలంగా, దేవభూమిగా గుర్తింపబడుతుంది. దానికి కారణము ఇక్కడ జన్మించిన వారి భౌతికశరీరము యొక్క విశేషత ఏమి లేదు. శరీర రచన పూర్వకాలంలో ఎలా వుండేదో ఇప్పుడు అలానే వున్నది. నిజానికి సుఖ-సాధన సంపత్తిలో మన పూర్వీకుల కంటే ముందు వున్నాము. తగ్గినది సుసంస్కారములే. దీనివల్ల అన్నీ వున్నా మానవుడు దీనుడు-హీనుడుగా మారాడు. ధూర్తత్వము, లోలత్వము, విత్తృష్ణాలాంటి దుర్గుణాల వలన వ్యక్తి విద్య-సంపన్నత, రెండూ ఉన్నప్పటికీ సంతోషము లేకుండా నిరంతరము ఉద్వేగం (stress & strain) లో జీవిస్తున్నాడు. తను నిరంతరము ఆందోళనలో జీవించుటయే గాక తన సంపర్కక్షేత్రంలో వున్న వారందరినీ నిశ్చింతగా బ్రతుకనీయడు.

ప్రాచీన సత్యయుగ వాతావరణాన్ని తిరిగి తీసుకొని రావటానికి మనము మళ్ళీ సుసంస్కారపూరితమైన వాతావరణాన్ని నిర్మించవలసి వున్నది. ఇది బజార్లోను, చెట్లలోను దొరకదు. కొనుక్కొని, కోసుకురావటానికి. ఇందుకొరకు వ్యక్తియొక్క కార్యక్షేత్రము, శ్రేష్ఠ సజ్జనులతోను, శాలీనమైన (noble) ఆలోచనలతో నిండి వుండాలి. వ్యక్తిత్వము యొక్క సమగ్ర ప్రగతికి ఇదే మార్గము, ఉపాయము. పూర్వకాలపు కుటుంబాలలో, ఇళ్ళకి ఈ విశేషతయే వుండేది. వారి ముందు, నిరంతరము

ఆదర్శములను ప్రోదిచేసే ఆలోచనాసరళి వుండేది. ఆరోజులలో చిన్నచిన్న గ్రామాలు వుండేవి. అందువల్ల సులభంగా శాసించగలిగేవారు. ఒకరికంటే ఒకరు పైకి ఎదిగి, ముందుకు వెళ్ళడానికి సమయము వుండేది. వీలు వుండేది. ఇప్పుడు వ్యక్తి పూర్తిగా 'ఒంటరి' అయిపోయాడు. పెద్ద గ్రామాలలో, నగరాలలో పరస్పర సంపర్కము లేకపోవుట వలన వ్యక్తి అడవిలోని 'ఒంటరి' జంతువు వలె ఏకాకి. విశృంఖలం (Lack of control) గా జీవించడము మొదలుపెట్టాడు. ఇతరులతో సంబంధ-బాంధవ్యాలు పెట్టుకొనే పరంపర ఒకవిధంగా సమాప్తమైయింది.

నేను ఎల్లప్పుడు సత్యయుగ పునరాగమన స్వప్నమునే చూస్తున్నాను. అఖండజ్యోతి-పరివార్, గాయత్రీ పరివార్, ప్రజ్ఞాపరివార్ అనే కుటుంబ వ్యవస్థను సూచించే పదములే నాకు ప్రీతి. అందువల్లనే వీటికి అసామాన్య ప్రభావమిస్తే, ఇతరులు కూడా దీనివల్ల ప్రభావితమౌతారు. దీని తాత్పర్యము చిన్న నగరము అని. విశ్వనిర్మాణము, యుగనిర్మాణము కొరకు నేను ఇటువంటి స్వావలంబన నగరముల నిర్మాణ స్వప్నం చూశాను. అక్కడ సుసంస్కారములను అభివర్ధనము చేసే అన్ని సామాగ్రులు వుంటాయి. అవి పరస్పరము ఒకదానితో ఒకటి పారివారిక (కుటుంబ) సంబంధ సూత్రములు ఏర్పరచుకొని నిరంతర సర్వతోముఖీ ప్రగతివలన లాభాన్వితులౌతాయి.

గాయత్రీ పరివార్ నా సర్వప్రథమ రచన. గాయత్రీ నగర్ నా అంతిమ సంరచన. స్థాపించటం వరకు నేను చేశాను. దానిని గతిశీలపరచుట పరిజనుల పని. నేను చూసిన 'కల'ని మీరు సాకారము చేయండి. సత్యయుగ, నవయుగ స్వప్నము మాత్రమేకాక దాని విధాన, స్వరూప, వివేచన కార్యక్రమములలో కూడా ప్రశిక్షణ ఇచ్చాను. ఇప్పుడు పరిజనులు ఆ రాజబాటలో నడవాలి. అంతేగాక తనను, తన కుటుంబాన్ని మాత్రమే గాక, సమస్త ప్రపంచమును సుఖ, శాంతి, సంపన్నతలవైపు తీసుకువెళ్ళే ఈ మార్గమును అనుసరించమని ప్రబోధించాలి.

నేను 'శాంతికుంజ్' యొక్క చిన్న, గాయత్రి నగర్ యొక్క పెద్ద నిర్మాణము ఎంత త్వరగా, భవ్యంగా చేశానంటే దానిని విశ్వకర్మ యొక్క కృతితో పోల్చవచ్చు. దీనిని వికసింపజేసి ఒక నందనోద్యానవనంగా తీర్చిదిద్దే బాధ్యత మీది.

# సుసంస్కారముల సంవర్థన కొరకు స్వావలంబనయే ప్రధాన శిక్షణ

మానవుని ఉనికి రెండు వర్గాలుగా విభజింపబడివున్నది. ఒకటి- శరీరము, రెండవది చేతనత్వము. శరీరము కొరకు అనేక 'సాధనములు' కావాలి. వాటిలో ముఖ్యమైనవి అన్నము, వస్త్రము, ఇల్లు మొదలగునవి. చేతనత్వము కొరకు రెండు కావాలి. ఒకటి - అధ్యయనము-అధ్యాపనము; రెండు సంపర్కము-వాతావరణము. వ్యక్తిత్వ వికాసము ఎంత ఎక్కువగా వుంటే అంత తక్కువ, స్వల్పసాధనములు సరిపోతాయి. ఋషులు, మునులు, మనీషులు, యోగల జీవన విధానమును పరిశీలిస్తే ఇది స్పష్టంగా తెలుస్తుంది. దానినిబట్టి ఒక సగటు భారతీయ బ్రహ్మశోభిత జీవితావసరములు ఎంత స్వల్పంగా వుంటాయో అర్థము చేసుకొనవచ్చు.

కాని మనఃశక్తి స్థాయిని పెంచే వ్యవస్థ చేసినప్పటికీ శరీరగత అవసరములు పూర్తవ్వాలి కదా! ఇవి లేకపోతే గడవదుకదా! జ్ఞానవిహీనులు పశువుల వలె ఏదిపడితే అది తినేస్తూ బ్రతకగలరు. కానీ జ్ఞానవంతుడికి అలా కాదుకదా! వినోబా లాంటి సంత్ (saint) కూడా నిరాహారంగా జీవించలేడుకదా!

ప్రశ్న సత్యయుగ పునరాగమనము గురించి నడుస్తోంది. దేవమానవుల పురాతన పరంపరను పునర్జీవితము చేసి పృథ్వీమీద స్వర్గావతరణ స్వప్నం సాకారము చేయుటకు శరీరము వుండాలికదా! నిప్పుకు ఇంధనము వేయకుండా కుంపటి ఎలా మండగలదు? పొలమునకు నీటిపారుదల వ్యవస్థ లేకుండా పచ్చదనము ఎలా ఆశించగలము? ప్రకృతి యొక్క ఈ జడనియమాల (Natural Laws) ముందు జ్ఞానులు-అజ్ఞానులు ఒక్కటే. ఆవు కైనా, గాడిదకైనా గడ్డి కావాలిగదా!

వెనకాల పుటలలో పరిజనులకు సుసంస్కారములు కలుగజేసే వాతావరణము, ప్రశిక్షణకు తగిన సంపూర్ణ విధివ్యవస్థ వున్న గాయత్రీ నగర నిర్మాణ యోజన గురించి వివరించాను. శాంతికుంజము యొక్క వ్యవస్థ దినచర్యలో సంలగ్నమై వ్యక్తి తన గుణ, కర్మ, స్వభావములను నిశ్చయముగా ఉచ్చస్థాయికి తీసుకొని వెళ్ళగలడు. ఇక్కడ దినచర్యలో అవాంఛనీయత ప్రవేశించే వీలు లేనే లేదు. నిద్రలేచిన దగ్గరనుండి, మళ్ళీ పడుకొనేంతవరకు సాధన, స్వాధ్యాయ, సంయమ, సేవను అడుగడుగునా క్రియాన్వితము చేయవలసి వుంటుంది. ఆత్మకళ్యాణ-లోకకళ్యాణ ఉభయ పక్షీయ క్రియాకలాపాలు పూర్తిగా ఇమిడివున్నాయి. అందువల్ల గాయత్రి నగరంలో వున్నవారు భౌతికదృష్టిలో ఉత్కృష్టతా సంపాదనలో వెనుకబడతారు అనే భయము లేదు.

ప్రశ్న జీవన నిర్వహణ వనరుల సేవకరణ గురించి. అందులో చాలాకాలం బ్రహ్మచర్య జీవితము గడపలేని ఈరోజులలో దానితోపాటు వానప్రస్థ జీవితం అనేది మర్చిపోయాము. 16-18 ఏళ్ళకి తల్లిదండ్రులౌతున్నారు. శరీరము జీర్ణ-శీర్ణము అయిపోయేవరకు ప్రజననక్రియ కొనసాగుతూనే వున్నది. ఒకప్పుడు వీటిమీద చాలా ఆంక్షలు వుండేవి. వీటిని ఖచ్చితంగా పాటించేవారు. రామ-లక్ష్మణులలాంటివారు కూడా ఇద్దరికంటే ఎక్కువ సంతానానికి జన్మనివ్వటానికి సాహసించలేదు. ఈనాడు పిల్లులు, కుక్కలు, మేకల వలె..........అనేకమంది పిల్లలకు తల్లిదండ్రులౌతున్నారు. దానియొక్క దుష్పరిణామములు కూడా అనుభవిస్తున్నారు. కుటుంబము ఇంటిలోను దరిద్రత, దాంతొ సంరక్షకుల (gaurdians) కు వ్యథ. తద్వారా సమాజంలో అశాంతి. తల్లిదండ్రుల పూర్తి స్నేహ-సాన్నిధ్యము లేకుండా సాంస్కృతిక ఉత్కర్షకి పూర్తి ఏర్పాటు చేయకుండా, ఏ పిల్లవాడు సుసంస్కావంతుడు అవడు. సంస్కారములు లభించకపోతే తల్లిదండ్రులనుండి కుబేరసంపత్తి పొందినా అది అతని నాశనానికి కారణమౌతుంది.

సత్యయుగ వాతావరణంలో ఆజీవన బ్రహ్మచర్యము లేక ఆ జీవన వానప్రస్థ ఆశ్రమము పాటించేవారు. గృహస్థ ఆశ్రమంలోనివారు, వివాహం జరిగిన రోజునే ఇద్దరికంటే ఎక్కువ జన్మనీయము అనే ప్రతిజ్ఞ తీసుకొనేవారు. అప్పుడున్న పెద్ద కుటుంబాలలో కొద్దిమంది పిల్లలు ఆర్థికంగా భార మనిపించేవారుకాదు. వారు ఇంట్లో

అందరినీ ఆటబొమ్మల వలె తమ ఉనికి వల్ల సద్గుణముల అభ్యాసన కొరకు వివశుల్ని చేసేవారు. ఆరోజులలో కృషి, గోపాలన, శిల్పకళలు లాంటి ఉద్యోగముల వలన చిన్నకుటుంబము కూడా పదిమందిని పోషించగలిగేది. ఈనాడు పరిస్థితులు తల్లక్రిందులనాయి. అందువల్ల సత్యయుగము తిరిగి తీసుకురావటానికి, గంగావతరణ సంభవంగావించటానికి, ఉత్సాహము చూపించగలిగే వ్యక్తులు ఒక క్రొత్త ఆలోచనాపద్ధతిని నిర్మించుకోవాలి. అనేక ప్రత్యామ్నాయములలో ఒకటి చదువు పూర్తైన తరువాత తన ఆ జీవితము నిర్వహించటానికి ముందు అయిదు సంవత్సరాల తేడా వుంచుకొని ఈ కాలమును సత్యయుగ నిర్మాణము కొరకు ఇవ్వడానికి సంకల్పించుకోవాలి. రెండవ ప్రత్యామ్నాయము ఏమిటంటే అందరికంటే పెద్దవారు గృహనిర్వహణ బాధ్యతను తీసుకున్నప్పుడు గృహస్వామి వానప్రస్థాశ్రమమును తీసుకొనుట. చిన్నపిల్లల బాధ్యతలన్నీ తీరిన తరువాత ఈ కార్యక్రమములు చేపట్టడము అనేది కష్టము. మూడవ ప్రత్యామ్నాయము సంపాదించిన డబ్బును బ్యాంకులో వేసి దానివలన వచ్చిన వడ్డీని ఉపయోగించుకొనుట, సంరక్షకుల డబ్బును పూర్వం పిల్లలు వుపయోగించుకొనేవారుకాదు. మొత్తము శ్రాద్ధకర్మతో లోకోపయోగకరమైన కార్యక్రమాలకి ఖర్చుపెట్టేవారు. ఈ సత్యయుగ ప్రచలన మళ్ళీ తిరిగి పునరుద్ధరింప బడాలి. నాల్గవ ప్రత్యామ్నాయము. ప్రాచీనకాలములోని చాలా ముఖ్యమైన దాన-దక్షిణముల పరంపర. యజమానులు - పురోహితుల మధ్య అవగాహన వుండేది. యజమాని ఉత్పాదనలో పదవభాగము పురోహితులు కొరకు ప్రక్కన తీసిపెట్టేవారు. దీనిద్వారా బ్రాహ్మణ కుటుంబములు, సాధుసంప్రదాయముల, అన్నక్షేత్రములు నడిచేవి. సామాన్యకాలములో ఇవ్వబడే రాశిని దానము అనేవారు. వివాహము, జన్మదినోత్సవము, అంత్యేష్ఠి, శ్రాద్ధం, ఉపనయనము మొదలగు విశేష పర్వములలో ఇవ్వబడే ధనాన్ని దక్షిణ అనేవారు. ఈవిధంగా స్థిరమైన యజమాని-సిద్ధమైన పురోహితులు పరస్పరము ఒకరినొకరు పోషించుకొనేవారు. బ్రాహ్మణుడు తన యజమానుల సర్వతోముఖీ ఆరోగ్యము, విద్య మొదలగు బాధ్యతలను తీసుకొంటే, అతడి కుటుంబము యొక్క భౌతిక అవసరములను యజమానులు తీసుకొనేవారు. తీర్థయాత్రీకులు, గురుకుల విద్యార్థులు స్థిరంగా ఒకచోట వుండేవారు కాదు. వారి

కార్యక్రమాలన్నీ అలా తిరుగుతూనే జరుగుతువుండేవి. దీనికొరకు వారు ఒకటిరెండు రొట్టెలను భిక్షమెత్తుకొని కాలము గడుపుకొనేవారు.

ఈనాటి పరిస్థితులలో పైన చెప్పిన 5 పరంపరలు కష్టసాధ్యమనిపిస్తున్నాయి. బిచ్చమెత్తుకొనుట ఒక వ్యవసాయముగా మారినది. కుపాత్రులు దీనిమీద తమ ఆధిపత్యము స్థాపించుకొన్నారు. అందువల్ల ఈనాడు దాన-దక్షిణ లడగటము, ఇవ్వడము రెండు అవాంఛనీయము లయ్యాయి.

గాయత్రీ పరివారము పెంచుటకు, శాంతికుంజ్ యోజనలో ముందు 240 కుటుంబాలను స్థిరపరచటానికి సంకల్పము తీసుకున్నాము. వారందరినీ వారి మొత్తము సంపదను ధనముగా మార్చి వారి పేరుమీద బ్యాంకులో వేసుకొని దానిమీద వచ్చే వడ్డీతో తమ ఖర్చులను భరించమన్నాము. తక్కువైనదానిని శాంతికుంజ్-గాయత్రి నగర్ సమకూరుస్తుంది. తమ కాళ్ళమీద నిలబడలేని పిల్లలున్నవారిని తమ ధనమును అక్కడికి పంపించడము కూడా ఒక వికల్పము. అంతకంటే మంచి సర్వోత్తమ ప్రత్యామ్నాయము ఏమిటంటే పిల్లలు ఒప్పుకుంటే వారినికూడా ఇక్కడికి తీసుకొచ్చేయడము.

శాంతికుంజము గాయత్రి నగరంలో 240 కుటుంబాలు వుండగలిగే స్థలము ఏర్పరచబడింది. దానికి తగిన కుటీరపరిశ్రమలకు కూడా వ్యవస్థ వున్నది. భవిష్యత్తులో ఎవరు ఏమి అవ్వాలి అనుకుంటున్నారో, ఆ నిమిత్తము విద్య యొక్క సముచిత ప్రబంధము వున్నది. పిల్లల శిక్షణ వ్యవస్థలో తరువాత, వారు ఉద్యోగం వేటలో అటుఇటు తిరుగవల్సిన అవసరము లేనివిధంగా కూర్చబడింది. వారు పెద్దవారై తమ తల్లిదండ్రులు, తోబుట్టువులకు సహాయపడుతూ ఆనాటి సత్యయుగ గ్రామీణ జీవితము జీవించగలుగుతారు.

# నవయుగ ఉద్యానం ఏర్పరచగలిగే విద్యావిధానము

ప్రాచీనకాలంలో బ్రహ్మపరాయణులకు మూడు గుర్తులుండేవి. 1 ఉచ్చస్థరీయ జ్ఞానము. 2. అత్యధిక సేవాపరాయణత 3. న్యూనతమ నిర్వహణ ఖర్చులు. సత్యయుగంలో నివసించే వేల మానవులను ఈ మూడు గుణముల ద్వారానే గుర్తించేవారు. ఈనాడు అంతా తలక్రిందులయ్యింది. సాధువులు అనబడేవారు వెండి బంగారు ఛత్రములతో ఏనుగుల సవారీ, వజ్ర-ముత్యముల భూషణములు ధరిస్తున్నారు. మనుష్యులు ఏమనుకొన్నా నిర్ధారిత మాన్యతలు మారవు. ప్రాచీనకాలంలోని స్పర్ధ ఎవరెంత ఎక్కువ జ్ఞానవంతులు, సేవానిరతులు, ఎంత తక్కువలో జీవించేవారు అనేదానిలో వుండేది.

గాయత్రిమంత్రంలోని 24 అక్షరములు ప్రతీకగా 240 బ్రహ్మపరివారములు, గాయత్రినగర్‌లో నివసించుటకు ఏర్పాట్లు చేయబడ్డాయి. భవిష్యత్తులో వారికి ఒక మండలము కార్యరంగముగా ఇచ్చి మండలాధీశుడిగా చేయబడతారు. ఇప్పటికి సుమారు 120 కుటుంబములు వచ్చివున్నాయి. ఈ సంవత్సరము సూక్ష్మీకరణ సంకల్పము పూర్తి చేస్తూ ఈ నగరంలో ఇంకా 120 కుటుంబాల స్థాపన చెయ్యాలి అని వున్నది. వారు బ్రహ్మచారి, బ్రహ్మచారిణి వలె జీవించినా అటువంటి ప్రతిబంధము ఏమీ ఏర్పరచలేదు. ఎందుకంటే ఆశ్రమ వ్యవస్థ నిర్వహించటానికి ధర్మపత్ని యొక్క సహకారము వుండాలి. ఈ పంక్తులు వ్రాస్తున్న రచయితకు అటువంటి ధర్మపత్ని లభించినది. అందువల్ల నేనెప్పుడు విచారశీలురైన ఆదర్శవాది యుగ్మములను తయారుచెయ్యమని అడుగుతున్నాను.

నా సాధన పూర్ణాహుతి క్రమము పూర్తిచేస్తూ నేను 240 బ్రహ్మపరివారములు వుండటానికి వీలైన కుటీరము లేర్పాటు చేశాను. కొంచెము తగ్గినది. దానికి సంబంధించినంతవరకు పరిజనులు కొంచెము ఉదారత చూపిస్తే సరిపోతుంది. ఆ

లోటు ఈ సంవత్సరము పూర్తవుతుంది. ఇక్కడ నివసించేవారిలో అందరూ తమ పిల్లల బాధ్యతలు పూర్తిచేసుకొని వానప్రస్థాశ్రమము స్వీకరించినవారే. కనీసము ఇక్కడికి వచ్చిన తరువాత అయినా సంతానోత్పాదన ఆపుచేయాలి. సంతానమును పెంచేవారు లోకసేవాసంస్థయొక్క ఆరోగ్యాన్ని పాడుచేస్తారు. అందువల్ల ఇక్కడ ప్రవేశింపగోరేవారు బ్రహ్మచర్యము పాటిస్తాము లేక కనీసము ఇంక సంతానోత్పత్తి చేయము అనే ప్రతిజ్ఞ తీసుకొనిరావాలి.

ఇక్కడ నివసించేవారికి కార్యపద్ధతి ఈవిధంగా నిర్ధారింపబడినది. 1) 5 గంటలు మిషన్ యొక్క కార్యక్రమాలు. 2) తన జ్ఞానవృద్ధి కొరకు 3 గంటలు అధ్యయన అభ్యాసం. 3) రెండుగంటలు ఆశ్రమ వ్యవస్థకొరకు శ్రమదానము.

ఈవిధంగా 10 గంటలు వ్యస్థత (busy), 14 గంటలు నిత్యకర్మ పూజ, ఉపాసన, విశ్రమ కాలము. 24 గంటలు ఈవిధంగా జీవించేవారు చెడు ఆలోచనాపరంపరలో ఇరుక్కోరు. దానికి సమయము దొరకదు. ఖాళీ మస్తిష్కము - సైతాన్‌ల యొక్క నివాసము. (Empty mind is devils work shop) ఆశ్రమవాసులందరూ అతి వ్యవస్థాపూరితమైన సమయసారిణి (Timetable) ద్వారా బంధింపబడి వున్నప్పుడు శారీరక-మానసిక పెడత్రోవలు పట్టే వీలు వుండదు. సహజంగానే సంయమ సువ్యవస్థిత దినచర్యే కదా!

వ్యక్తిగత దాన-దక్షిణల నడిగి జీవించుట నిషేధము. ఎందువల్ల నంటే ఈరోజులలో దానము యొక్క పాత్రతను కొలిచే సరియైన మార్గం లేదు. గాయత్రి నగరంలో ఉద్యోగము ఎవరికీ లభించదు. కానీ సగటు భారతీయ జీవితము జీవిస్తూ వుంటే ఎవ్వరికీ ఆకలిదప్పులు తీర్చుకొనుటకు, బట్టలకు లోటుండదు. ఆదర్శవంతమైన సమున్నత జీవితానికి అవసరమైన వస్తువులు అందరికీ లభిస్తాయి. ఇంతమాత్రమే నా పరిధి. నిజాయితీ యొక్క మర్యాద కూడా. ధనవంతుల వలె విలాసజీవితము గడపదలచుకొన్నవారికి దేశంలో ఉన్న పరిస్థితులు కనిపించుట లేదు అని అర్థము. అలా జీవించగలిగే శక్తి వారి న్యాయబద్ధమైన వ్యాపారం వల్ల లభించినా, వారి ఉద్యోగం నుండి నెలసరి ఆదాయము వలన వచ్చినా అది ఉచితము కాదు. మనము భారతదేశాన్ని, భారతమాత అని గుర్తించినప్పుడు ఇక్కడ నివసిస్తున్న వారందరూ

సహోదరులు అవుతారు. అప్పుడు ఒకరు ఆకలిచావులు చస్తూవుంటే ఇతను అన్న మెలా తినగలడు?

ఎవరి దగ్గరైతే సంచితసంపద వున్నదో వారు అదంతా తమ పిల్లలకు వదిలి సంస్థమీద ఆధారపడి బ్రతకాలనుకుంటారో అది సరాసరి అమానుషత్వ మని అనిపించుకుటుంది. ప్రతి ఆశ్రమవాసికి సరిపోయే డబ్బు, ఖర్చు తగ్గించుకోటానికి వారి నివాసవసతి, విద్యుత్తు ఖర్చు, పిల్లల ఖర్చు, బడి ఫీజు, ఒక జత వస్త్రములు, ఒక సెట్ పుస్తకాలు, ఒక సెట్ ఆటవస్తువులు అన్నీ ఆశ్రమము తరుపునుండి ఇవ్వబడతాయి. వీటికొరకు ఆశ్రమవాసి ఏమీ ఇవ్వనక్కర్లేదు. ఇంటిలోనే కూరలు మొదలగునవి పండించుకునే వసతి వున్నది. కూరలు తినలేకపోయినా ప్రతిదినము పచ్చడి యొక్క ఆనందము తెలుసుకొనగలము. రోగముల చికిత్స కొరకు చికిత్సాలయ వ్యవస్థ వున్నది. అన్నీ ఉచితము. ఈ ఖర్చులన్నీ కలిపితే చాలా ఎక్కువ అవుతుంది. ఒక స్త్రీపురుషుడు, ఒక పిల్లవాడుగల కుటుంబానికి రూ॥330 ఖర్చుకి ఇవ్వబడుతుంది. కుటుంబము పెద్దదైతే ఆ నిష్పత్తిలో ఖర్చుకు ఎక్కువ ఇవ్వబడుతుంది.

పురుషులకు సేవస్వాధ్యాయ సంబంధమైన మూడు పనులు ఒప్పుచెప్పబడ్డాయి. 1) ముద్రణావ్యవస్థ, టైప్, సాహిత్యమును వెదకుట, ఇతర భాషలను నేర్చుకొనుట - ఇవి స్వాధ్యాయవర్గము. 2) సత్సంగవర్గములో సుగమ సంగీతము, శాస్త్రీయ సంగీతము, సంభాషణా ఉపన్యాసములు ఇచ్చుట, దృశ్య, శ్రవణ విధానములతో ప్రచార కార్యక్రమాలను నిర్వహించుట. యుగసందేశమును వినిపించుట. 3) మూడవ వర్గంలో - ఆశ్రమవ్యవస్థలో భాగంగా తోటపని, భోజనాల వ్యవస్థ, శుభ్రపరచుట, రాత్రిళ్ళు కాపలాకాయుట మొదలగు ఈ కార్యక్రమాలన్నీ రోజుకు 5 గంటలపాటు ఆశ్రమసేవలో భాగంగా వెచ్చించాలి.

రెండు గంటలపాటు స్వయంగా చదవడటమేకాక భిన్న-భిన్న తరగతులలో చదువుతున్న బాలబాలికలకు. స్త్రీలకు, పురుషులకు వివిధ భాషలు నేర్పించుట, సంగీతము, నిర్ధారించబడిన చిన్నస్థాయి కుటీరపరిశ్రమల (small scale industry) గురించికూడా శిక్షణ ఇవ్వవలసి వుంటుంది. ఇవి రానివారికి నేర్పించి, అధ్యాపకుల సేవాశృంఖలలో నియుక్తులు గావింపబడతారు.

స్త్రీలకు ఎక్కువ విరామ అవకాశములు వుంటాయి. అందువల్ల ఆ సమయములో వారికి చదువు నేర్పబడుతుంది. సమానత, నిరాడంబరత కొరకు అందరూ పసుపు వస్త్రములే ధరిస్తారు. ఆభరణాలు ఎవ్వరూ ధరించకూడదు. మహిళలకొరకు కొన్ని గృహ ఉద్యోగములు స్థాపించబడ్డాయి. అందువల్ల వారు కొంత ఆర్జించుకొనవచ్చుకూడ.

గాయత్రీ నగర్ శిక్షా ప్రణాళిక ప్రభుత్వ కార్యక్రమాలకు భిన్నంగా వుంటుంది. ముఖ్యంగా పిల్లలతో ఉద్యోగము చేయించడం. వారికి ఆ అవసరము రాదు అనే ఉద్దేశ్యముతో ఈ ప్రణాళిక రచింపబడినది. ఇప్పుడుకూడా ఉద్యోగం గురించి కలలు కనేవారిని మూర్ఖులు అని అనాలి. ప్రతి సంవత్సరము ఖాళీ అయ్యే ప్రభుత్వ ఉద్యోగాలు ఒక విశేష వర్గము వారికి మాత్రమే లభిస్తాయి. మంచి మార్కులు వచ్చినా ఎవరైతే లంచమివ్వలేదో వారు చేతులు నలుపుకుంటూ వుండాలి. నేను వర్తమాన శిక్షాప్రణాళికలో సమగ్రమైన మార్పు రావాలని కోరుకుంటున్నాను. మనిషి దైనికజీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎలా నివారించాలో ఆ విద్య నేర్పాలి. అంతేగాక ప్రతి గ్రామంలో స్థాపించగలిగే small scale industries నేర్పించాలి. ఈవిధంగా ప్రభుత్వ ఉద్యోగం అనే మృగమరీచిక (Mirage) నుండి తప్పించుకొనుటయేగాక దాని ద్వారా నష్టపోయే సమయము, డబ్బు దైనందిన జీవితంలో వుపయోగపడే కార్యక్రమాలను నిర్వర్తించవచ్చు. ఇక్కడ ఒకటి నుండి పదవ శ్రేణి లేక తరగతి వరకు వున్నది. ఈ శిక్షాపద్ధతి ప్రభుత్వ విధానం కంటే భిన్నమైనది. 16-18 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి చదువు పూర్తవ్వాలి. దీని తర్వాత విద్యార్థి ఆర్థికంగా తన కాళ్ళమీద తను నిలబడాలి. ఎక్కడో అక్కడ చిన్నతరహా పరిశ్రమ స్థాపించడమో లేక పనైనా దొరికితీరాలి. దీనికొరకు మొదట గాయత్రీనగర్‌లో తనదైన ఔద్యోగిక కక్ష్య (Industrial cell) తయారౌతుంది. అక్కడ మొదట మన పరిజనులకు స్థాన మివ్వబడుతుంది. ఈవిధమైన ఉచ్చస్థరీయ వాతావరణంలో చదువుకున్న బాలబాలికలు మన ఆశ్రమంలోనే వుండి, ఒక్కొక్క ప్రజ్ఞాపీఠం నిర్వహించగలిగితే చాలావరకు మన ఆశ్రమ విద్యార్థి-విద్యార్థుల ఉత్పాదన అక్కడే వుపయోగించుకొనవచ్చు.

గాయత్రినగర్ యొక్క ఈ విద్యా ప్రణాళిక దేవత్వము ప్రతిబింబించే క్రొత్త కలాన్ని తయారుచేస్తుంది. ధరిత్రిమీద స్వర్గావతరణ కొరకు ఇటువంటి శిక్షా ప్రణాళిక అవసరము.

## గాయత్రీనగర్ యొక్క సర్వతోముఖీ శిక్షా ప్రణాళిక

ప్రతీవొక్కరు పేరు తెచ్చుకోవాలి అనుకుంటారు. కానీ తగిన మూల్యము చెల్లించాలి అన్నది మర్చిపోతాము. ఆరోగ్యానికి -సమయము, ధనము కొరకు - శ్రమ, మిత్రత్వము కొరకు - సౌహార్ద్రపూర్ణ వ్యవహారములనే మూల్యము చెల్లించవలెను. ఇది అర్థమైనపుడు అటూ ఇటూ తిరుగుట మాని, సవ్యమైన మార్గము ఎన్నుకొని అభీష్ట లక్ష్యము వైపు ప్రయాణించగలము. ప్రతి తండ్రి తన సంతానము తన కంటే యోగ్యులై, సుసంపన్నులవ్వాలని కోరుకుంటాడు. అయినా తన బాధ్యత లెట్టివో మర్చిపోతాడు. ఎక్కువ డబ్బు ఖర్చుపెడితే ఎక్కువ లాభము పొందగలడు అనేది ఆంశిక సత్యము.

లవ-కుశుల పాలన వాల్మీకి ఆశ్రమంలో, చక్రవర్తి భరతుడు- కణ్వాఋషి ఆశ్రమంలో, కృష్ణుని ప్రశిక్షణ --సాందీప ఋషి వద్ద, రామలక్ష్మణుల బల-అతిబల శిక్షణ ఋషి శ్రేష్ఠుడైన విశ్వామిత్రుని వలన జరిగింది. గురుకులముల ప్రాచీన పద్ధతిలో వున్న శిక్షా ప్రణాళికలో ఇనుము స్వర్ణముగా మారేది. ఇటువంటి గురుకులమే గాయత్రీనగర్‌లో స్థాపించాలని నా కోరిక. కానీ కాలము చాలా త్వరగా ముగింపువైపుకు సాగుతోంది. అందువల్ల ఈ కార్యమును నా అనుచరులకు-అనుయాయులకు వదలిపెట్టవలసివస్తుంది. నా అధ్యాపన-మార్గదర్శనము రాబోయే 16 సంవత్సరములు ప్రత్యక్షముగా లభించకపోయినా, ఈ లక్ష్యము కొరకు నా సంపూర్ణ సహకారము ఎల్లప్పుడు వుంటుంది.

ఆగంతకులకు నా ఆహ్వానము ఈ పంక్తుల ద్వారా పంపిస్తున్నాను. ఎవరికైతే ఇంతకుముందు నేను వ్రాసిన పద్ధతులు అంగీకారమో, వారు తమకు వున్న స్వల్ప బాధ్యతలనుండి ముక్తులై ఏదోవిధంగా ఏర్పాటుచేసుకొని ఇక్కడికొచ్చే ప్రయత్నము చేసుకోవాలి. ఈనాడు మనుష్యులు సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో ఆ ప్రయత్నాలు విచిత్రంగా వుంటున్నాయి. పరిస్థితులు మన కోరికలకు అనుగుణ్యంగా మారతాయి అనే ఆశ నిరాశే అవుతుంది. ఎటువంటి అవకాశములు మన ముందర

వున్నాయో వాటినే ఏదోవిధంగా అనుకూలపరచుకోవాలి. తీవ్రభావ స్పందన వుంటే ఒక సంవత్సరము పరిభ్రమణము కొరకు, 5 సంవత్సరములు సేవా సాధనముల కొరకు ఎలాగో అలాగ సంపాదించగలరు. నవయుగానికి అనుకూలమైన శిక్షణ నవనిర్మాణము. తను ఇతరుల జీవనక్రమమును సవరించి, చిన్నగా కనిపించినప్పటికీ, పరిణామాల్లో అద్భుతాలు సాధించగలిగే ఈ బృహత్కార్యమునకు సర్వస్వము అర్పించగలిగే లోకసేవకులు ఎక్కడైనా వుంటే తప్పక లభిస్తారు.

ఎవరికైతే భవిష్యత్తులో ఏదోవిధంగా ధనము నార్జించి తమ పిల్లలకు, లంచాలు పెట్టి విలాసమయ జీవితము అందించాలనుకుంటున్నారో ఆ గొప్ప వ్యక్తులకు నేను ఒకే మాట చెప్పదలచుకొన్నాను. రాబోయే కాల ప్రవాహంలో ఇటువంటి పరిస్థితులు వుండవు. కేవలము డబ్బు మాత్రమే గొప్పదనపు కొలబద్దగా చూసే రోజు లిక వుండబోవు. అంతేగాక పోతూపోతూ అనంత మానసిక వ్యధను కలుగజేస్తాయి. మంచిది ఏమిటంటే పిల్లల మేలు నిజంగా కోరగోరేవారు, వారి భవిష్య నిర్వహణ కొరకు ఒక వ్యావహారిక ప్రణాళిక వేసుకొని దానిద్వారా తమకేగాక పిల్లలకు కూడా కీర్తి చేకూరేటట్లు చేసుకోగలరు.

మీకు మళ్ళీ చెప్పనక్కర్లేదు. ఆ విషయానికి సంబంధించిన ఏకమాత్ర ప్రణాళిక గురుకుల విద్యాపద్ధతియే. అక్కడ జ్ఞాన, వ్యవహార, ఉపార్జన యొక్క సంతులిత వ్యవస్థ నేర్పబడేది. ఋషికాలీన యుగంలో గురువు-తండ్రి బాధ్యతలని, గురుపత్ని తల్లి-బాధ్యతలని స్వీకరించేవారు. అందువల్ల గురుకులములు సక్రమంగా నడిచేవి. ఇప్పుడున్న గురుకులములలోగానీ, బడులలోగానీ అధ్యాపకులు 45 నిమిషములు పాఠము అప్పజెపుతున్నారు. తల్లిదండ్రులకు పిల్లలకు మార్గదర్శనము చేసే సమయము లేదు. ఇలాంటి పరిస్థితులలో శిక్షణ స్థాయి పెరగాలి అంటే ఎలా సాధ్యము?

గాయత్రీ గురుకులంలో సంరక్షకులు కూడా వుండే వారి పిల్లలనే తీసుకుంటారు. నవయుగంలో పిల్లలు ఎలా వుండాలి అనే శిక్షణ బాలబాలికలు, తల్లిదండ్రులు ముగ్గురు కలసి ఒకేసారి తీసుకోవాలి. దానికొరకే ఇక్కడ ఏర్పాటు చేయబడినది. ఒంటరి పిల్లలను చేర్చుకోము అనే నియమము ఎందుకంటే ఏ పనిని ముగ్గురు(తల్లి-తండ్రి-విద్యార్థి) కలసి చెయ్యాలో అది ఏకాకిగా పిల్లవాడు చేయలేడు.

పిల్లలను ఎంత చదివించాలో అంతకంటే ఎక్కువ తల్లిదండ్రులకు శిక్షణ ఇవ్వాలి. ఎవ్వరితో పిల్లలు ఎక్కువ కాలము గడుపుతారో వారు నిరంతరము సుసంస్కార మివ్వగలగాలి.

గుర్తుంచుకోండి. ఉద్యోగము అనే ఆర్థిక పరావలంబన జీవితము యొక్క అన్ని క్షేత్రాలలోను పరావలంబనను అలవాటు చేస్తుంది. దానివల్ల మౌలికమైన (Fundamental) ప్రతిభ నశిస్తుంది. ఇది జీవితానికి నమ్మకద్రోహం చేయుట. వ్యక్తి శ్రామికుడవ్వాలి కానీ నౌకరు కారాదు. (Labourer but not a servant). ఇది గాయత్రీనగర్ విద్యాలయంలో కొన్నిరోజులు వుండి చేసి నేర్చుకొనవచ్చు.

గాంధీగారు basic education మీద చాలా మక్కువ చూపించేవారు. వారు చిన్నదనంనుండి పిల్లలు సంపాదించడము నేర్చుకొని, తల్లిదండ్రులమీద తమ బరువు మోపకుండా తమ శిక్షణతో జీవితము గడపగలగాలి అనేవారు. అటువంటి పద్ధతిలోనే దారిద్ర్యము, నిరక్షరాస్యతల విషవలయంలో ఇరుక్కొన్న ఈ దేశమును పతనపరాభవ ఊబిలోంచి బయటకు తీయుట సంభవము అవుతుంటే ఈ ఆదర్శమును ఎంతవరకు నిత్యజీవితంలో ఆచరణలో పెట్టగలమో ఇక్కడ చేశాము.

1) పిల్లల్లో స్వావలంబనము 2) సంరక్షకులకు తగిన ప్రశిక్షణ 3) కుటుంబ నిర్వహణ. ఈ మూడు ఉద్దేశ్యములు ప్రస్తుత శిక్షాప్రణాళిక ద్వారా సాధింపబడతాయి. అంతేగాక భౌతిక జీవితావసరాలను కూడా నవ్వుతూ తెచ్చుకొనగలుగుతారు. ఇంతకంటే ఎక్కువ లాభము చేతనత్వదిశలో, ఆధ్యాత్మికదిశలో పొందుతాము. అవి1. గుణ, కర్మ, స్వభావముల పరిష్కారము (refinemoment). 2. ఆలోచన, శీల (character), వ్యవహారాలలో ఆదర్శవంతంగా వుండటం. 3. చందనవనంలో పెరిగే మొక్కలకు ఆ సుగంధము లభించినట్లే, ఋషిపరంపర వికసించే అనుకూల వాతావరణము ఇక్కడికొచ్చినవారికి ఆ దివ్యత్వాన్ని అందిస్తుంది.

ఇంతవరకు విద్యాప్రణాళికలో మెరుగుదల కొరకు అనేక ప్రణాళికలు చేయబడ్డాయి. కానీ ఎందులోను సంరక్షకులకు కూడా కుటుంబ నిర్వహణ, వికాస విధానాలలో పిల్లలతోసహా బోధింపబడి, ఆచరణలో పెట్టించగలిగే ప్రణాళిక రాలేదు. పరిస్థితులకు అనురూపంగా మార్గం తెలిపినా వ్యక్తులకు గురువుగారు శరీరములో

వుండి అధ్యాపన, సంరక్షణ, మార్గదర్శనము చేయుటలేదు అనే నేను లేని లోటు కనిపించవచ్చు. ఇది సూక్ష్మదృష్టి కలవారు అనుకోరుకానీ, భౌతికదృష్టి కలవారికి అలానే అనిపిస్తుంది. శరీరము ధరించని అనేక దేవశక్తులు ఈ ప్రపంచంలో చాలా పెద్దపెద్ద కార్యములు నిర్వహిస్తున్నాయి. నేనుకూడా గాయత్రీనగర్ వ్యవస్థ, శిక్షణ పద్ధతిని నా పరోక్ష చేతులతో నిర్వహిస్తున్నట్లు కనిపిస్తే ఎవరూ ఆశ్చర్యపోనక్కర్లేదు. స్వావలంబి శిక్షణ పద్ధతికి ఇది ఒక మంచి ప్రారంభము, ఒక మంచి నమూనా.

సామాన్యంగా కొనసాగుతున్న కురీతులను, దుర్వ్యసనములను ఆడంబరములతో కూడిన కార్యములను అనుకరించుటయేగాక అధిగమించే ప్రయత్నము చేస్తారు. అందువల్ల నిత్యావసరములకు కావలసినదానికంటే ఎక్కువ సంపాదించుకొనేవారుకూడ పేదవారి వలె జీవిస్తున్నారు. వారికంటే చాలా తక్కువ సంపాదించినా సువికసిత జీవన పద్ధతిని పాటించేవారు, చాలా సుఖంగా జీవించగలుగుతున్నారు. మొదట ఉద్యోగము దొరకటం చాలా కష్టము. ఒకవేళ దొరికినా, కావల్సిన స్థాయికన్నా తక్కువది దొరుకుతుంది. అందులో నిరంతరము బదలీలు జరుగుతూ స్థిరంగా వుండలేరు. అందువల్ల విద్య, స్నేహాలు, సంబంధబాంధవ్యాలు కూడా శాశ్వతంగా వుండవు. విదేశాల మాట బాటవేరు. భారతదేశ అర్థతంత్ర సమాజతంత్రములో సామూహిక సహచర్యము, ప్రసన్నత నిలుపుకొనవచ్చు.

విద్యా ప్రణాళిక నీ విధంగా తయారచేశాను. ఇది ఒక స్థానీయసంస్థలో జరుగుతున్న ప్రయోగ పరీక్షణ కాదు. సాధనముల లేమి (scarcity) వల్ల ఈ చిన్న స్వరూపానికి ప్రయోగాత్మక రూపమివ్వగలిగితే, ఇది నిశ్చయంగా సఫలమై త్వరలో విస్తృత స్వరూపము దాలుస్తుంది. దీని సఫలత అనగా విద్యా సంవర్ధనము యొక్క మాహాత్మ్యము, ఆవశ్యకతను పూర్తిచేయుట.

# ప్రతిభావంతులకు మొదటి ఆహ్వానము

గాయత్రీనగర్ రానున్న నిర్మాణం యొక్క చిన్నదైన గొప్ప ప్రణాళిక. స్వయం పురుషార్థముతో తన ఉచిత అవసరాలను పూర్తి చేసుకొనుట, వర్తమానమును నవ్వుతూ నవ్విస్తూ జీవించటం, ఉజ్జ్వల భవిష్యత్తు యొక్క అద్భుత నందనవనం యొక్క బీజములన్నీ ఇక్కడ వున్నాయి. ప్రతి తెలివిగలవాడు దొంగతనము, మోసము చేయవలసిన అవసరము లేని ఉద్యోగమే కోరుకుంటాడు. అంతేకాక దేశ, ధర్మ, సమాజ, సంస్కృతుల కొఱకు ఆత్మసంతోష-లోకసన్మానము లిచ్చే కార్యములు, సేవా-సాధన కూడా జరగాలి అని కోరుకుంటాడు. ఈ తథ్యము లన్నింటినీ గూర్చి ప్రణాళిక వేయబడింది.

జనజాగరణ కొరకు గాయన, వాదన, ప్రవచనాల ఝంకారము గ్రామ-గ్రామానికి వెళ్ళాలి. గాయత్రీనగర్ నివాసులలో ఎవరి యోగ్యత ఏవిధంగా వికసితమయితే దానికి తగిన కార్యభారము అప్పగించి 8 నెలలు జీపులలో ప్రచారకార్యాల కొరకు బయటికి వెళ్ళాలి. నాలుగు నెలలు శాంతికుంజ్ గాయత్రీనగర్‌లో వుంటారు. సాహిత్యపరమైన అభిరుచి గలవారు ప్రెస్, టైప్‌రైటర్, సాహిత్య సృజన సంబంధ కార్యములలో నిమగ్నులవుతారు. అభినయ సామర్థ మున్నవారికి వీడియోలలో స్థానం ఇవ్వబడుతుంది. ఈ ప్రచారకార్యములలో ఆహ్మానించబడ్డ ప్రతిభలు తప్పక పనిచేయవలసివస్తాయి.

సమాజసేవకులకు అధ్యాపకులకు సాహిత్యసృజనంలో పాలుపంచుకునేవారికి దానికి తగిన శిక్షణ ఇవ్వబడుతుంది. కాని ఈ లాభం ఉద్యోగం కొరకు మాత్రమే పొందటం లేదు కదా అనే జాగ్రత్త తీసుకోబడుతుంది. మనం సగటు భారతీయ జీవితం జీవిస్తూ సంతోషంగా రాష్ట్ర నిర్మాణ కార్యాలలో సంలగ్నమయ్యే లోకసేవకులు కావాలి. గాయత్రీనగర్ యొక్క ఆర్థికావసరముల పరిపూర్తికి ముఖ్య ప్రణాళిక

దయాల్‌బాగ్, ఆగ్రా లాంటిది. అక్కడ వున్నవారు, వారి పిల్లలు, అక్కడే వుంటూ అక్కడ స్థాపించబడ్డ పరిశ్రమల ఆదాయంతోనే తమ ఆ జీవిక (బ్రతుకుతెరువు) సంపాయించుకొంటారు. ఈ ప్రక్రియ ఇక్కడా మొదలుపెట్టబడింది.

ఎక్కడైతే కడుపునిండా తిండి, స్వచ్ఛమైన బట్టలు, ప్రేమ, సహకారములున్న వాతావరణం, సన్మానములున్న, ఉజ్జ్వలమైన, ఉచ్ఛస్థరీయ మనస్సును ఆకర్షించే భవిష్యత్తు వుంటుందో అక్కడ వుండటానికి ఎవరు ఇష్టపడరు? నా ప్రత్యక్ష సంరక్షణ లేకపోయినా పరోక్ష సంరక్షణ అక్కడ నిరంతరము లభించుట వలన ఈ ప్రణాళికలో భాగస్వామ్యము పొందిన ప్రతివారు తమ భాగ్యానికి తామే మురిసిపోతారు.

మరి ఈ విజ్ఞప్తి (appeal) ఎందుకు? దీనికి కారణం సంస్కారవంతమైన, సువ్యవస్థిత కుటుంబాలు నివసిస్తే ఆగంతకులకు, దర్శకులకు ఉత్సాహం లభించి తమ తమ క్షేత్రాలలో కూడా ఇలాంటి ప్రయోగాలు ఆరంభిస్తారు. మొదటిలో చెత్తాచెదారం ఏకత్రిత మయితే సంఖ్య అయితే పూర్తవుతుంది గాని వాతావరణం నిర్మింపబడదు. ఏ ఆదర్శముల స్వప్నములు చూశానో వానియొక్క పూర్తి కాగలుగుతే, ఇప్పుడున్న విద్యాలయం అనేక రెట్లు వికసిస్తుంది.

నా కోరిక ఏమిటంటే, నా విజ్ఞప్తి యొక్క జ్యోతి శారీరికముగా- శ్రమశీలురు; మనస్సులో - బుద్ధిమంతులు, చరిత్ర (శీలం) లో ప్రఖర- పవిత్రులైనవారికి చేరాలి. ఇది కనుక జరిగితే ఈ ప్రణాళిక ముందు ముందు ఎంతో అద్భుతంగా రూపొందుతుంటే దానిని చూసి ఎవ్వరికీ నేను అదృశ్యమైన లోటు కనిపించదు.

ప్రార్థనా పత్రము : (దీని ప్రతిలిపి నింపి పంపించండి. జవాబు కొరకు ప్రతీక్షించండి)

1) ఏ తేదీలలో శిబిరంలో పాల్గొనదల్చుకున్నారో........

2) పేరు, చిరునామ, శిక్షా, వ్యవసాయము ....

3) ఉన్న దుర్గుణ- దోషములు ఉల్లేఖించండి.

4) మీ యోగ విశేషత తెలపండి.

5) మీ కుటుంబ పరిచయము.

# అనుబంధము -1

# ప్రచండ పురుషార్థం చేయగలిగే

# యుగసైనికులకు పిలుపు

కొన్నికోట్ల సంవత్సరములకొకసారి మాత్రమే వచ్చే ఈ యుగసంధి కాలము గురించి, దాని ప్రాముఖ్యతను గురించి మీకు వివరంగా చెప్పనక్కర్లేదు. అనేకమంది మహాత్ములు గత 5000 సంవత్సరములనుండి వారి వారి లక్ష్యము ప్రకారము తమ శిష్యసముదాయాన్ని ఈ విశిష్ట యుగసంధి దశాబ్దికొరకు తయారుచేస్తూవచ్చారు. భారతదేశంలో 'మహాభారత్' నిర్మాణము కొరకు కృష్ణుడు ప్రారంభించిన ప్రయత్నాలను ఈ 2000 సంవత్సరము పూర్తయ్యేంత వరకు నిరంతర ఘర్షణల రూపంలో తప్పవు. పృథ్వీమీద స్వర్గావతరణ కొరకు లేక పృథ్వినే స్వర్గముగా మార్చుట కొరకు చేసిన ప్రయత్నాలలో కబీరు, సమర్థరామదాసు, శ్రీరామకృష్ణపరమహంస, శ్రీలాహిరీమహాశయ, శ్రీమెహర్‌బాబా, శ్రీసత్యసాయిబాబా, శ్రీఅరవిందో, యుగద్రష్ట పండిత శ్రీరామశర్మఆచార్య మొదలగువారి విశిష్ట కృషిని సులభంగా గుర్తింవచ్చు. కానీ గీతలో చెప్పినట్లు మహాత్ముల ప్రయత్నాల వలన ఏర్పడిన సముదాయాలు తమ కార్యకలాపాలను ఆ మహాత్ములు జీవించిన కాలపరిమితికే అతుక్కొనిపోయి కేవలము వాగాడంబరము, కర్మకాండలు, ఆధ్యాత్మికత పేరుతో పురుషార్థహీనులై తమ నిత్యజీవితములోని యీ చిన్నచిన్న బాధ్యతలను కూడా గురువుల మీదికి, భగవంతుని మీదికి నెట్టివేస్తూ మానవ జీవితానికి ఆధారమైన ఆలోచనాశక్తి శూన్యులై జీవచ్ఛవాలుగా జీవిస్తూ పదభ్రష్టులై లక్ష్యహీనులై జీవిస్తున్నారు. నూతన యుగావతరణకు, భారతీయ సంస్కృతి పునరుద్ధరణకు అన్యోన్యాశ్రిత సంబంధమున్నదని భవిష్య ద్రష్టలందరూ ఖచ్చితంగా తెలుపుతున్నారు. భారతీయ సంస్కృతికి యజ్ఞము మేరుదండము వంటిది. అందువల్ల యజ్ఞమయజీవితవిధానాన్ని అనుసరించగలిగే జీవితవిధానమే, నూతన

యుగానికి నాంది పలుకుతుంది. ప్రతి మహనీయుడు, ప్రవక్త, గురువు, అవతారమూర్తి, తమతమ శిష్యులకు అందించిన సార్వత్రిక సహజపరమార్థిక జీవనవిధానమే మన ఋషిపరంపరలో యజ్ఞము అని పేర్కొనబడినది. ఈ యజ్ఞమయ జీవనవిధానాన్ని అనుసరించకుండా ప్రజ్జ్వలించబడిన అగ్నిలో భావరహితమైన యాంత్రిక స్వర ఆరోహ అవరోహణలతో కర్మకాండల వెనుకవున్న దర్శనాన్ని(గూఢ అర్థాన్ని) అర్థము చేసుకోకుండా చేసే ప్రక్రియ యజ్ఞము అని పిలువబడుతున్నది.

మహాకాలుని నిర్ణయానుసారము జరుగుతున్న ఈ దేవసంస్కృతి దిగ్విజయయాత్రలో పాలుపంచుకోవాలనే ఆర్తి కలిగిన ప్రతి వ్యక్తి తమ జీవితాలను యజ్ఞమయము చేసుకొనుటయేగాక, తమ పరిధిలోకి వచ్చే బంధుమిత్రవర్గములోకూడా యజ్ఞమయ జీవితాన్ని జీవించమని ప్రేరణ నివ్వాలి. దీనికొరకు యజ్ఞము అనే పదము యొక్క కర్మకాండపరమైన అర్థముగాక, ఆ పదము వెనుకనున్న ఋషుల దర్శనాన్ని అర్థము చేసుకోవాలి.

యజ్ఞము అనే పదము మూడు అర్థములలో వుపయోగించబడుతున్నది. **1) దేవపూజనము 2) సంగీకరణము3) దానము** అనగా ఆదర్శాలను జీవితములో నింపుకుంటూ, ఆ ఆదర్శాలకు అనువైన ప్రదేశాలతో, వ్యక్తులతో సంగతీకరణము చెందుతూ, తద్వారా లభించిన శక్తిసామర్థ్యాలను తనకంటే తక్కువస్థాయిలో వున్నవారికి పంచిపెడుతూ జీవించడము. ఇదే ఋషులు చెప్పిన యజ్ఞమయ జీవితము. పై మూడు భావనలు లేకుండా జరిగే ఏ ఆధ్యాత్మిక కర్మకాండయైన కాలయాపన, అనవసరమైన మానసిక క్షోభకు కారణమౌతుంది.

సంగతీకరణములో సహస్రము అనే పదానికి విపులమైన భావనాత్మక ప్రాముఖ్యత వున్నది. అందువల్ల యుగపరివర్తన సూత్రధారుల మౌదాము అని అనుకునేవారు రాబోయే వసంతపంచమినాటికి పూజ్యగురుదేవులకు సహస్రపరివార యజ్ఞానుష్ఠాన పరంపరను ప్రారంభించి 2011 నాటివరకు ఆ పరంపరను కొనసాగించే దీక్ష తీసుకోవాలి.

దీనికొరకు ముందు ఒకపదిమంది యుగశిల్పులు ఒక సమూహంగా ఏర్పడాలి. వారు ఒకే ఊరికి చెందినవారు కానవసరము లేదు. వీరు తమ జీవితాలలో 'మనము

మారితే యుగం మారుతుంది' అనే సూత్రాన్ని అక్షరాలా అమలులోకి తీసుకునిరావాలి. అంతేగాక తమ తమ వ్యక్తిగత జీవితాలలో అశ్వమేధ యజ్ఞానికి నాందిగా సర్వమేధ, నరమేధ, గోమేధ యజ్ఞముల దర్శనాన్ని ఆవిష్కరించుకోవాలి.

**1. సర్వమేధ యజ్ఞము** :- స్వయముగా సంపాదించిన సంపద, ప్రతిభ, ఆయువు, సమిష్టి ప్రయోజనాలకొరకు పూర్తిగా సమర్పితము చేయుట. ఈనాటి పరిస్థితులలో దీనిని సమయదాన, అంశదానములుగా ఆచరించాలి. కనీసము మూడుగంటల సమయదానము, రోజుకు మూడురూపాలయలను అంశదానంగా ఇచ్చితీరాలి. ఈ మూడు రూపాయలు ప్రతిదినము పూజావేదిక దగ్గర పెట్టిన జ్ఞానఘటములో వేయాలి. చిల్లరలేదని, మర్చిపోయాను అని అనకుండా మూడు రూపాయలు ఖచ్చితంగా ప్రక్కన పెట్టాలి. సమయదానము చేసిన మూడుగంటల కాలంలో ఒక గంటలు ఆత్మనిర్మాణ సాధన, ఒక గంట కుటుంబనిర్మాణ సాధన, ఒక గంట సమాజనిర్మాణ సాధనకు వినియోగించాలి. దీనికొరకు కావలసిన సూచనలు పూజ్యగురుదేవుల సాహిత్యములో లభిస్తుంది. ఈ మూడుగంటల కార్యక్రమ వివరాలు డైరీలో పొందుపరుస్తూ ప్రతిదినము సాధించిన లక్ష్యాలు, సాధించవల్సిన లక్ష్యాలు విశ్లేషణ చేసుకొనితీరాలి. నిత్యజీవితంలోని ఈ కార్యక్రమములే సర్వమేధయజ్ఞ దర్శనము.

**2) నరమేధము** :- అనగ వ్యక్తి సంపూర్ణ జీవితములో అలవాటుపడిన లోభ, మోహ, అహంకారము లాంటి కుసంస్కారముల పరిత్యాగము, పుత్రేషణ, విత్తేషణ, లోకేషణ లాంటి కోరికలనుండి విముక్తులగుట. ఆలోచనలలో ఉదారత్వము పెంచి, నిత్యజీవిత వ్యవహారాలలో ఆత్మీయతను నింపుకొనుట. జీవితములో ఈ యజ్ఞవిధానాన్ని నిద్ర లేచినదగ్గర్నుండి పడుకునేంతవరకు నిరంతరము సాధనవల్ల దర్శించవచ్చు. దీనికి నిర్దేశిక సూత్రముగా 'ప్రతిరోజు క్రొత్తజన్మ-ప్రతిరాత్రి క్రొత్తమృత్యువు' తీసుకోవాలి.

ఆత్మబోధ : ఇందులో నిద్రలేవగానే ఆరోజు చేయబోయే ముఖ్యమైన సంఘటనలన్నీ దృశ్యమానవిశ్లేషణ చేసుకుంటూ, తన పాత్రని ఒక ఆత్మవలె పూజ్య గురుదేవుని శిష్యులు ఎలా ఉండాలో స్పష్టంగా ఊహించుకోవాలి. ముఖ్యంగా ప్రతి సంఘటనలోను, ఆలోచనలలో ఉదారత్వము, సంబంధిత వ్యక్తులలో ఆత్మీయత

పెరుగుతుందో లేదో చూసుకోవాలి. మెలకువగా వున్న ప్రతిక్షణము S. I.V. A (సమయ, ఇంద్రియ, అర్థ, వాక్సంయమా) సూత్రాలు ఆచరణలో వున్నవో, లేవో చేసుకోవాలి. అనగా

**1) సమయసంయమనము** (S) - దీనికొరకు మెలకువగా వున్న ప్రతి గంట ఎలా వుపయోగించుకుంటున్నామో తెలిపే కాలనిర్ణపట్టిక వేసుకోవాలి.

**2) ఇంద్రియసంయమనము** (I)- అన్ని ఇంద్రియములను సంపూర్ణ నియంత్రణలో వుంచుకోవాలి. ముఖ్యంగా బ్రహ్మచర్యము అతి కఠోరంగా పాటించాలి. (గృహస్థులు శాస్త్రవిహితంగా జీవించాలి) పంచజ్ఞానేంద్రియాలు, పంచకర్మేంద్రియాలు నిర్ణీత లక్ష్యము వైపు వుపయోగించుకోవడము నేర్చుకోవాలి. దీనికి కావల్సిన విశ్లేషణ గాయత్రీ పంచకోశ సాధనలో లభిస్తుంది.

**3) విచారసంయమనము లేక వాక్సంయమనము** (V) : ఆలోచనలమీద, మనము మాట్లాడే మాట మీద 'అంకుశము' వుండాలి. సాధ్యమైనంతవరకు వాక్ వుపయోగించు కోకుండా కార్యక్రమాలన్నీ జరిగేటట్లు చూసుకోవాలి. స్వాధ్యాయ మప్పుడు, విచారగోష్టులలో తప్ప మిగతా కాలమంతా ఒకటి రెండు శబ్దములతో పని జరిగేటట్లు చూసుకోవాలి. చిన్నపిల్లలతో కాలము గడుపుచున్నప్పుడు ఈ నియమము వర్తించదు. మౌనంగా ఉండాలని అర్థంలేని గంభీరత తెచ్చుకోవద్దు. మొహం మీద ఎల్లప్పుడు చిఱునవ్వు వుంచుకోండి.

**4) అర్థసంయమనము** (A ) : అవసరము లేనిచోట ఖర్చుపెట్టగలిగినాకూడా, ఒక్క నయాపైసా అధికంగా ఖర్చుపెట్టకుండా వుండుట. రాత్రి పడుకునేముందు దినచర్య పుస్తకంలో ఈ నాలుగు సూత్రములను ఎంతవరకు పాటించాలో వ్రాసుకునితీరాలి.

<u>తత్త్వబోధ</u> :- దైనందిన కార్యక్రమాలలో చివరి అంశముగా తత్త్వబోధ అనుకరించాలి. ఈ విశాల విశ్వంలో మీకు లభించిన ఈ జీవితకాలాన్ని ఒక ఆదర్శవంతమైన వ్యక్తిగా ఎంతవరకు జీవించగలిగారో ఆరోజు జరిగిన ముఖ్య సంఘటనలను సింహావలోకనము చేసుకోండి. మనము అనుకొన్న స్థాయికి జీవించలేని క్షణాలను తిరిగి అవకాశము లభిస్తే ఎలా జీవించాలో స్పష్టంగా ఊహించుకోవాలి.

నిద్రలో శరణాగతిస్థితి పొందుతూ రేపటిరోజు ఎలా జీవించాలో స్పష్టముగా ఊహించుకుంటూ శయనించాలి. (నాటు-కోసుకో) అనునిత్యము ఈ తపోమయ జీవితము సాధకునికి నరమేధ యజ్ఞ ఫలితాన్నిస్తుంది.

3) గోమేధము : సాధకునిలో నిద్రాణమై వున్న సత్ప్రవృత్తులను జాగృతము చేసుకొనుట. దీనికొరకు పూజ్యగురుదేవులు మన కందించిన ఉపాసన, సాధన, ఆరాధన అనే త్రివిధ పద్ధతులను వుపయోగించుకోండి.

ఈవిధంగా సర్వమేధ, నరమేధ, గోమేధ యజ్ఞములు నిత్యము దర్శిస్తున్న (పాటిస్తున్న) పదిమంది వ్యక్తుల సమూహాన్ని ఏర్పరచుకోండి. పూజ్యగురుదేవులు నవంబరు 92 అఖండజ్యోతిలో ఇచ్చిన 8 ధ్వజములు, 8 పతకములలో ఒకదాన్ని మీ గుర్తుగా ఎన్నుకోండి. అవి - 1. అశ్వధ్వజం, వజ్రపతాక 2. మృగధ్వజం, త్రిశూలపతాక 3. మహిషధ్వజం, శక్తిపతాక 4. గరుడధ్వజం, కమండలుపతాక 5. వృషభధ్వజం, చక్రపతాక 6. అజధ్వజం, గదపతాక 7. మకరధ్వజం, దండపతాక

8. హంసధ్వజం, అంకుశపతాక

ఉదాహరణకు మకరధ్వజాన్ని ఎన్నుకుంటేదానిని మీ చొక్కా, ప్యాంట్, తలగడ మొదలగువాటిమీద ఆ గుర్తును ఎంబ్రాయిడరీ చేయించుకొండి. సాధ్యమైనంతవరకు మీరు వాడే దస్తులు, తలగడలు, పుస్తకాలు, పనిముట్లు, గదులలో ఈ చిహ్నామును ఎక్కువగా వాడండి. దాని వెనకాల వున్న ఆధ్యాత్మిక సంకేతాలను పూర్వము ఆ ధ్వజాన్ని వుపయోగించుకున్న వ్యక్తుల విశిష్టతను గుర్తించండి. మహాభారత కాలంలోని ఒక్కొక్క సేనానాయకునికి ఒకొక్క ధ్వజము లేక పతాకము ఉన్నట్లే 2011 వసంతపంచమి ఈనాడు జరుగుతున్న అభినవమహాభారతంలోని పది పదిమంది కలసి ఏర్పడిన వర్గములు ఒక్కొక్క ధ్వజాన్ని లేక పతాకాన్ని ఎన్నుకోవాలి. రేపు జరుగబోయే మహాయుద్ధములో మీరందరూ ఆ ధ్వజం క్రిందే వుంటే ఆ ధ్వజం ఇంగితం చేసే లక్ష్యముల కొరకు తమ సంపూర్ణ సామర్థ్యాన్ని వినియోగించుకోవలసి వస్తుంది. తమ సంపూర్ణ సామర్థ్యాలను వ్యక్తిగత, సమిష్టిగత సామర్థ్యాలను బలవంతంగా దేశనిర్మాణము కొరకు వుపయోగించుకొనే ప్రక్రియయే అశ్వమేధము. వ్యక్తిగత, సామూహికశక్తిని రాష్ట్రనిర్మాణముకొరకు, ఇతర రచనాత్మక కార్యక్రమాలకు

వుపయోగించుకొనుటకు నాందిగా సవితాసాధనకు సామూహిక ప్రయత్నాలు చెయ్యాలి. దీనికొరకు ముందు పది పదిమంది ఒక సమూహంగా ఏర్పడి తమ ధ్వజములను ఎన్నుకొని సర్వమేధ, నరమేధ, గోమేధ యజ్ఞ దర్శనములను తమ నిత్యజీవితములో ఈ సందేశము అందిన దగ్గర్నుండి పాటించండి. ఈ త్రివిధ మేధాయజ్ఞ దర్శనాలు మీకు పూర్తిగా అలవాటు కావాలి. వసంతపంచమినాడు మీ మీ ఊళ్ళల్లో ఉదయము పంచకుండీయజ్ఞము, సాయంత్రము అష్టోత్తరశతవేదీయ దీపయజ్ఞము నిర్వహించండి. దీనికి విస్తృత ప్రచారము చేసి అత్యధిక సంఖ్యలో జనాన్ని సమీకరించి సహస్రపరివార గాయత్రీ లఘు అనుష్ఠానము దీక్షలో పాల్గొనే కుటుంబాలను గుర్తించి వారి కుటుంబాలలో 9 రోజులలో వారి వారి గృహములలో మొత్తమ్మీద అందరూ కలసి 24,000 గాయత్రీమంత్ర జపము పూర్తయ్యేటట్లు చూడాలి. దీని పూర్ణాహుతిని ప్రతి కుటుంబము తన యజ్ఞకుండమును తానే నిర్మించుకొని, సమిధలు, హవనసామగ్రి, నెయ్యి, ప్రసాదము తానే సమకూర్చుకొని పూర్ణాహుతి చేసుకోవాలి. వీలైతే 1000 కుటుంబాలు సామూహికంగా యజ్ఞాన్ని చేయదలచుకొన్నట్లయితే యజ్ఞస్థలాన్ని ముందే నిర్ణయించుకొని ముందురోజు రాత్రికే అనుష్ఠానము చేసుకొన్న కుటుంబసభ్యులు స్వయంగా వచ్చి యజ్ఞకుండము నిర్మించుకోవాలి. దానికి కావల్సిన వస్తువులను తెచ్చుకొని శ్రమదానము స్వయంగా వారే చేసుకోవాలి. రెండవరోజు కావల్సిన వస్తువులు ఇంటిదగ్గరే సమకూర్చుకొని ప్రసాదంతోసహా అరగంట ముందే యజ్ఞస్థలానికి చేరుకోవాలి. షామియానాకు, వేదిక అలంకరణకు కావల్సిన ఖర్చు కొరకు ఒక్కొక్క కుటుంబమునుండి 5 రూపాయలు మాత్రమే స్వీకరించి రూ॥5000 కంటే ఎక్కువ ఖర్చుపెట్టవద్దు. ఈ 5 రూపాయలు కాక ఇంక ఏవిధంగానూ ధనమును స్వీకరించవద్దు. ఈవిధంగా చేసిన సహస్రకుండి యజ్ఞములో ఈ 1000 కుటుంబాలు కలసి ఏవిధమైన వ్యక్తిగత, పారివారిక, సామాజిక లక్ష్యములు 2011 సంవత్సరము నాటికి సాధించదలచుకున్నారో ఒక విస్తృతస్థాయి, నెలవారీ ప్రణాళిక ఆచరణాత్మకంగా రూపొందించుకొని, సహస్రకుండి యజ్ఞ పూర్ణాహుతిని నిశ్చయించుకోవాలి. అందువల్ల 2009 వసంతపంచమికి ముందే సహస్ర కుటుంబ సభ్యులు, ఈ యజ్ఞయోచన చేసే యుగసైనికులు కలసి అనేక గోష్టులు ఏర్పరచుకొని పాటించదలచుకున్న వ్యక్తిగత,

సామాజిక లక్ష్యాలను గమనంలో వుంచుకొని దానిని నెలలవారీగా విభజన చేసుకొని ఎవరికి ఏ కార్యక్రమము ఇవ్వాలో నిర్ణయించుకొని సహస్రకుండీ యజ్ఞ పూర్ణాహుతిలో ఈ సంవత్సర లక్ష్యాలను ఘోషణ చేయాలి.

పూజ్యగురుదేవులు అభినవ అర్జునులకు, హనుమంతులకు వాళ్ళ నిద్రను వదిలి కార్యోన్ముఖులను కమ్మని పిలుపునిచ్చారు. ఆ పిలుపును మీకు తిరిగి వినిపించి అత్యద్భుతమైనటువంటి ఈ కాలంలో అద్భుతమైన ఫలితాలను సాధించే వీరులుగా రూపొందుతారని ఆశిస్తూ ఈ ప్రణాళిక మీ ముందుంచుతున్నాను.

మీ

శ్రీరామకృష్ణ

# అనుబంధము - 2

## ఆధ్యాత్మిక సాధనలో అభిరుచి గల వ్యక్తులందరికి కొన్ని ముఖ్య విషయాలు

# చెయ్యవల్సిన ప్రయత్నాలు

**1. సమయసంయమము :** కనీసము 8 గంటలు సాధన, స్వాధ్యాయ కార్యక్రమాలకు వినియోగించాలి.

**2. ఇంద్రియసంయమము :** రసేంద్రియము, జననేంద్రియము పూర్తి నియంత్రణలో వుండాలి.

**3. వాక్సంయమనము :** సాధ్యమైనంతవరకు మౌనము, అవసరమొచ్చినపుడే మాట్లాడుట, అదికూడ ప్రేరణ ఇవ్వటానికి, ఉత్సాహం ఇవ్వటానికి ప్రయత్నించాలి.

**4. అర్థసంయమము :** ఈనాడు మనకు వ్యక్తిగతముగా వున్న ఖర్చులను బేరీజువేసుకొని, దానిని కనీసము 50% తగ్గించుకొనుటం, వీలైతే సణగకుండా, బలవంతము చేయకుండా కుటుంబములోని ఇతరసభ్యులకు కూడ ప్రేరణ ఇచ్చుట, నిత్యజీవితంలో క్రింద చెప్పబోతున్న నాలుగు నియమాలను Guiding Light గా ఉపయోగించుకొండి.

**1. ఇంగితజ్ఞానము** (Commonsense) 'సమఝదారి' : భౌతికజగత్తులో శ్రమకు తగిన ఫలితమే లభించినపుడు, ఆధ్యాత్మికజగత్తులో ఈ నియమాన్ని పూర్తిగా మరచిపోయి కేవలము Lip service ద్వారా జపం వల్ల అనంతమైన లాభాలు కలుగుతాయనే మూర్ఖత్వాన్ని వదలండి, సాధన చెయ్యండి. తదనుసారం సిద్ధిని పొందండి. రు. 1-00, 1-25 విలువ చేసే గోదానాలు చేయకండి.

**2. ధైర్యము** (Courage) 'బహాదురి' : పైన చెప్పిన 3 సూత్రాలు, 4 సంయమాలు పాటించటానికి అవసరమైన ధైర్యసాహసాలను ప్రదర్శించండి. ఎందువల్లనంటే సమాజము, కుటుంబము మీలో వచ్చిన మార్పును చులకనచేసి మాట్లాడినపుడు దానికి

తట్టుకొని, సాధనామార్గములో నిలబడుటకు, వ్యంగోక్తులను సహించటానికి చాలా ధైర్యము కావాలి.

**3. బాధ్యత** (Responsiblityగి) 'జిమ్మేదారి' : పైన చెప్పిన కార్యక్రమాలు చేస్తున్నపుడు వచ్చే చిరాకు కలిగించే పనులకుకాని, ఆనందపరచే సంఘటనలకుగాని పూర్తిగా వ్యక్తిగతమైన బాధ్యత స్వీకరించాలి.

**4. త్రికరణశుద్ధి** (Sincerity ) 'ఇమాన్‌దారి' : అన్ని కార్యక్రమాలను ఎంత తీవ్రంగా పాటించామో మనకి మనమే sincere గా ఎంచుకోవాలి.

నిత్యజీవితములో పై నియమాలు పాటించుకుంటూ; ఉపాసన, సాధన, ఆరాధన నిర్వరిస్తూ, 18 యుగనిర్మాణ సత్సంకల్పాలను అక్షరాలా పాటించటానికి ప్రయత్నించండి. పైన చెప్పిన 3 లక్ష్యాలు, 4 సంయమములు, 4 మార్గదర్శకసూత్రాలు, 3 సాధనాపద్ధతులు, 18 సత్సంకల్పాలు ఏ దేవతా ఆరాధకుడైనా, ఏ గురువు శిష్యుడైనా, ఏ సంస్థ సభ్యుడైనా తమ దేవతకుకానీ, గురువుకుకానీ, సంస్థకుకానీ ద్రోహము చేయకుండా పాటించవచ్చు. మీరు మారండి - మీ కుటుంబాన్ని మార్చండి - మీ స్నేహితులను మార్చండి - అప్పుడు సమాజము మారుతుందితప్ప మీరు మారకుండా ఒక సంస్థలో సభ్యత్వము వుండుటవలన ఇతరులకంటే మీరు చాలా గొప్ప స్థాయిలో ఉన్నాము అనే అహంకారాన్ని వదిలివేయండి.

***<u>ముఖ్యగమనిక</u>*** :- ముందు చెప్పిన లక్ష్యాలు పూర్తి, నిష్ఠ, శ్రద్ధ, ప్రజ్ఞతో సంపూర్ణశక్తిని ధారపోసి పాటిస్తాము అనే సమూహాలు మూడురకాలుగా ఏర్పడవచ్చు. 1) 24 మంది యువకులు/యువతులు (25 సంవత్సరముల లోపువారు), 2) 32 కుటుంబములు (కుటుంబములో ఒక వ్యక్తి దీక్ష తీసుకొని మిగిలినవారిని మార్చే ప్రయత్నము చేస్తే చాలు), 3) 108 విభిన్న వయస్సు గల వ్యక్తులు(వయస్సు 15 సంవత్సరముల నుండి ఎంతవరకైనా వుండవచ్చు)

ఈ సమూహాలు తమ జీవితములలో **<u>4 దిశానిర్దేశక సూత్రాలు</u>** (ఇంగితజ్ఞానము, ధైర్యము, బాధ్యత, త్రికరణశుద్ధి), **<u>4 సంయమాలు</u>** (సమయ, ఇంద్రియ, వాక్కు, అర్థ) పాటిస్తూ, **<u>18 సత్సంకల్పాల</u>**ను ఉదయము, సాయంత్రము చదవాలి.

ఈవిధమైన సమూహాలు ఎక్కడ ఏర్పడ్డా వారు ఎప్పుడు రమ్మంటే అప్పుడు, ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాను. కాని నేను వచ్చిన క్షణము నుండి తిరిగి వెళ్ళేంతవరకు ప్రతి నిమిషము సద్వినియోగ మయ్యేటట్లు కార్యక్రమము నిర్ణయించుకొని, నాకు ముందుగా పంపాలి. వాటిలో మీరు ఏ గురువు గురించి పూర్తిగా తెలుసుకొనదలచుకున్నారో, ఏ పుస్తకములను స్వాధ్యాయము కొరకు ఎన్నుకున్నారో, ఏ సాధనాపద్ధతి నేర్చుకొనదలచారో స్పష్టముగా వ్రాయాలి.

ఈ ఉత్తరానికి చాలా విపులమైన ప్రచారమివ్వండి. యుగసంధికాలము పూర్తయ్యేందుకు 6 సంవత్సరాలు మాత్రమే వున్నది.

శ్రీరామకృష్ణ

2.2.1994

‘ త్రివేణీ సంగమం వలనె సత్యం, శివం, సుందరం యొక్క సమగ్రసాధన వ్యక్తి, కుటుంబ, సమాజమనే త్రివిధ సంరచనతోనే సంభవము’.

‘ సూక్ష్మశరీర జాగృతి నిజానికి ప్రత్యక్ష, అప్రత్యక్ష జగత్తుల మధ్య ఇచ్చిపుచ్చుకొనే ప్రక్రియ నేర్పరచుతుంది’.

‘అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ పేర్లతో సంబోధించబడే చేతనత్వము యొక్క ఐదు ఆయామములను నియంత్రణలోనికి తెచ్చుకున్న సాధకుడు దేవపురుషుల శ్రేణిలోకి చేరుతాడు.’

‘.....సృష్టిలో అప్పుడప్పుడు జరిగే సంఘటనలకు, హఠాత్తుగా జరిగే మార్పులకు, రాబోయే పరిస్థితుల స్వరూపమునకు సూక్ష్మశరీరమే కారణము’.

‘....సూక్ష్మీకరణ సాధన వస్తుతః ఈ పరోక్షజగత్తుయొక్క దిగ్దర్శనము. దీనిలో పరిభ్రమణ చేస్తూ, తద్వారా విరాట్ సముదాయమునకు లాభము పొందించే ఉచ్చస్థరీయ ప్రక్రియ’.

' మానవ నాగరికత నేటి కింత మార్పు రావటానికి కారణాలు కొందరి వ్యక్తుల భావాలు, ఆయా కాలమాన పరిస్థితులలో చరిత్ర గతిని మార్చివేయటమే. వాటిలో ముఖ్యమైనవి 'ప్లాటో' యొక్క 'ది రిపబ్లిక్', 'అరిస్టాటిల్' యొక్క 'ఎథిక్స్', 'రూసో' యొక్క 'సోషల్ కాంట్రాక్ట్', 'మార్టిన్‌లూథర్' యొక్క 'ఎడ్రస్ టు ద జర్మన్ నొబిలిటీ', 'కార్ల్‌మార్క్స్' యొక్క 'దాస్ కాపిటల్'. వీటన్నిటి యొక్క మౌలికమైన సూత్రాలన్నింటినీ క్రోడీకరిస్తూ భారతీయ ఋషుల జ్ఞానము, నేటి వైజ్ఞానిక చేతనత్వము యొక్క సమన్వయ ప్రయోగమే ఈ సూక్ష్మీకరణ సాధన. '

ఈ ఒంటరి సూక్ష్మీకరణ తపస్సాధనలో నాకు యోగిరాజ్ అరవిందుల మాటలు స్మరణకు వస్తున్నాయి. వారు పరతంత్ర భారతములో యున్న విషమ పరిస్థితుల గురించి తన ఏకాంతవాసములో అభివ్యక్తము చేసిన శబ్దములను ఇక్కడ అక్షరాలా పొందుపరుస్తున్నాను -

'మనము గంభీరంగా ఆలోచించగలిగితే, మనకు మొట్టమొదట కావల్సింది శక్తి అని, ఆత్మబలమని అర్థమౌతుంది. శక్తి లేకుండా మనము కుంటివాళ్ళమే. భారతదేశవాసులందరు కుంటివాళ్ళు, ప్రపంచము మొత్తమంతయు కుంటిదే. భారతదేశము తిరిగి ఆ శక్తిని పొందవలసియున్నది. పునర్జన్మ తిరిగి తీసుకునిరావాలి. ఎందుకంటే సంపూర్ణ విశ్వముయొక్క ఉజ్జ్వలభవిష్యత్తు దీనిని కోరుకుంటుంది. సమస్త మానవ సమూహాలలో కేవలము భారతదేశానికే ఈ నియతి నిర్ధిష్టమైయున్నది. ఇది సమస్త మానవజాతి భవిష్యత్తుకొరకు అవసరము. ఆ శక్తి ఉపాసనకొరకు ఎల్లప్పుడూ మహామానవులు అవతరిస్తూనే వున్నారు. ఆ శృంఖలలో నేను ఒంటరిగా ప్రచండ పురుషార్థము కొరకు, నియోజితమైతే అది నా పరమసౌభాగ్యము'.

నిజానికి యోగిరాజ్ అరవిందల ద్వారా 1905 దరిదాపులలో వ్రాసిన ఈ పంక్తుల ద్వారా ఆయన మనస్సులో భారతదేశపు ఉజ్జ్వల భవిష్యత్తుకొరకు ఎంత ప్రచండ ఉత్సాహము వున్నదో తెలుస్తోంది. ఈ అంతఃకరణ ప్రేరణ పరోక్షజగత్తు నుండి వచ్చిన నిర్దేశములు, ఆయనను క్రాంతికారీ మార్గము(Revolutionary path) వదలి, తపస్సాధన ద్వారా వాతావరణమును వేడి చేయుటకు వివశుణ్ణి చేశాయి. నాయొక్క ప్రస్తుత సూక్ష్మీకరణ దినచర్య ఈ సాధనా ఉపక్రమములో సమతుల్యముగా భావిస్తే, అందులో అత్యుక్తి ఏమి లేదు. పరిజనులు దీనిని అంత గంభీరంగానూ తీసుకుంటారని ఆశిస్తాను.